శ్రీరస్తు.

# శుకసప్తతి

## ప్రథమభాగము

కదిరిరాజ్యప్రభువగు

పాలవేకరి కదిరీపతినాయక ప్రణీతము.

LIBRARY

శ్రీ రామా ప్రెస్సున

ముద్రితము.

1935

All Rights Reserved.

University of Hyderabad
LIBRARY
Acc. No. 29397
Dated 19.9.87
Hyderabad - 500 134.

T
81
K525

Printed at the
Sri Rama Press, Madras.
1935—750.

# ప్రథమముద్రణపీఠిక

ంథకర్త పాలవేకరి కదిరీపతినాయకుడు. కృత్యాది పద్యములు దొరకనందున నిక్కవి కాలనిర్ణయాదుల కిచట ననువుపడ లేదు. కదిరిరాజ్యమును బాలించిన ప్రభువు. ఈకదిరి యనునది నెల్లూరుమండలములోనిదని చారిత్రకులగు రావు బహద్దరు కందుకూరి వీరేశలింగము పంతులుగారు తమయాంధ్ర కవుల చరిత్రములో వ్రాసియున్నారు. మనకుఁ గడపజిల్లాలో నగపడుచున్నది. ఇక్కవికవిత్వము స్వభావసిద్ధములు సమయోచితములునగువర్ణనలతోఁ శ్రోత్రరుచులనుబుట్టించుచుఁ బ్రౌఢమై హృదయంగమమైయున్నది. సంస్కృతాంధ్రములు రెంటియందును సమాన ప్రజ్ఞకలవాఁడు. హంసవింశతియందువలె నిందలిగా వర్ణించి యుండ లేదు. కాని యవసరముకలిగినప్పుడు చమత్కారములను విడిచిపెట్టలేదు.

ఇప్పొత్తము మాకు మొదట పుదుక్కోటసంస్థానములోని పుస్తకభాండారమునుండి దివానుగారగు మహారాజశ్రీ దివాన్ బహదరు సీలంరామదాసునాయుడు, బి. ఏ., బి. యల్., గారిచే దయాపూర్వకముగా నంపఁబడినది. ఆతాళపత్ర గ్రంథము శిథిలమై యుండినందున శుద్ధప్రతి తేలక మద్రాసు గవర్నమెంటు ఓరియంటల్ మాన్యుస్క్రిప్టులైబ్రరీలోనున్న దానికొకప్రతి వ్రాసితెచ్చితిమి. అదియు నసంపూర్ణముగానే

యున్నది. ఆప్రతి విద్వచ్ఛిరోమణియు భాషాభిమానియునగు సి. పి. బ్రౌనుదొరవారివలన వ్రాయింపఁబడినది. అందు వారు చ్చటచ్చట వ్రాసిన తమ యభిప్రాయముల నీక్రింద నాంధ్ర తాత్పర్యముతో నుదహరించి ఫలితార్థమును గ్రహింపుఁడని పాఠకులకు విన్నవించుచున్నారము.

"This Sukasaptati or Tales of the Parrot in Telugu, being a series of amorous tales. Twenty in number, the book not having been completed, this is very rare and merits publication, as abounding in common colloquial expressions.

This edition was prepared under my directions in the year 1831."

(తా॥ ఈశుకసప్తతి లేక చిలుకచెప్పిన కథలు అనునవి తెనుఁగులోఁ గొన్ని చక్కని శృంగారకథలు. పుస్తకము పూర్తిగా లేదు. ఇవి యిరువదికథలు, సాధారణముగా వాడుక భాషలో వ్రాయఁబడినందున నిదియరుదైనదియు ముఖ్యముగాఁ బ్రకటింపవలసినదియును. ఈవ్రాఁతప్రతి నానియోగమువలన 1831 సం॥ న సిద్ధముచేయఁబడినది.)

మఱియొకతావున (గ్రంథాంతమున) నీక్రిందిరీతిని వ్రాయఁబడియున్నది.

## SUKASAPTATI.

A series of Telugu stories illustrating the various dialects of the Telugu language.

This valuable work is very rare indeed and I never met with a perfect copy. The present one has

been collected with five manuscripts procured with difficulty in various parts of this peninsula.

Had it been composed in times when Telugu learning was patronized, it would have been better preserved; but the compositions of a dark age however valuable are seldom preserved with any care.

This book, "The Seventy Tales of the Parrot" has the same title with the well known Sanscrit composition of which, however, it is not a translation but an imitation. The work seems incomplete, the author not having finished the whole, it is perfect as far as it goes. (Thus there are not in fact 'Seventy' Tales.)

The discrepancies in the various manuscripts of the book are very great indeed, whole lines being substituted one for another. It will therefore be very difficult to select a pure text.

The Hamsa vimsati is a work of the same description and the close resemblance in many passages shows that one must have been borrowed from the other.

Since writing the foregoing remarks I have persuaded Zuluri Appayya, a very eminent Telugu scholar to revise and correct the work. He has done this very carefully and successfully. He considers it to be superior in style and good taste

యున్నది. ఆప్రతి విద్వచ్ఛిరోమణియు భాషాభిమానియునగు సి. పి. బ్రౌనుదొరవారివలన వ్రాయింపఁబడినది. అందు వారు చ్చటచ్చట వ్రాసిన తమ యభిప్రాయముల నీక్రింద నాంధ్ర తాత్పర్యముతో నుదహరించి ఫలితార్థమును గ్రహింపుఁడని పాఠకులకు విన్నవించుచున్నారము.

"This Sukasaptati or Tales of the Parrot in Telugu, being a series of amorous tales. Twenty in number, the book not having been completed, this is very rare and merits publication, as abounding in common colloquial expressions.

This edition was prepared under my directions in the year 1831."

(తా॥ ఈశుకసప్తతి లేక చిలుక చెప్పిన కథలు అనునవి తెనుఁగులోఁ గొన్ని చక్కని శృంగారకథలు. పుస్తకము పూర్తిగా లేదు. ఇవి యిరువదికథలు, సాధారణముగా వాడుక భాషలో వ్రాయఁబడినందున నిదియరుదైనదియు ముఖ్యముగాఁ బ్రకటింపవలసినదియును. ఈవ్రాఁతప్రతి నానియోగమువలన 1831 సం॥ న సిద్ధము చేయఁబడినది.)

మఱియొకతావున (గ్రంథాంతమున) నీక్రిందిరీతిని వ్రాయఁబడియున్నది.

## SUKASAPTATI.

A series of Telugu stories illustrating the various dialects of the Telugu language.

This valuable work is very rare indeed and I never met with a perfect copy. The present one has

been collected with five manuscripts procured with difficulty in various parts of this peninsula.

Had it been composed in times when Telugu learning was patronized, it would have been better preserved; but the compositions of a dark age however valuable are seldom preserved with any care.

This book, "The Seventy Tales of the Parrot" has the same title with the well known Sanscrit composition of which, however, it is not a translation but an imitation. The work seems incomplete, the author not having finished the whole, it is perfect as far as it goes. (Thus there are not in fact 'Seventy' Tales.)

The discrepancies in the various manuscripts of the book are very great indeed, whole lines being substituted one for another. It will therefore be very difficult to select a pure text.

The Hamsa vimsati is a work of the same description and the close resemblance in many passages shows that one must have been borrowed from the other.

Since writing the foregoing remarks I have persuaded Zuluri Appayya, a very eminent Telugu scholar to revise and correct the work. He has done this very carefully and successfully. He considers it to be superior in style and good taste

to the Hamsa vimsati which, however, contains a greater variety of words and technical phrases.

He objects however very justly to the title of the work and proposed to say the THIRTY Tales of the Parrot not the SEVENTY Tales, for the book was never completed.

I have since obtained another manuscript (1839) which contains some additional passages.

(తా॥ ఈశుకసప్తతి ఆంధ్రభాషావైలక్షణ్యమును ప్రకటించు కథలుగలయొక తెలుఁగుగ్రంథము. ఈ యమూల్యగ్రంథముయొక్క ప్రతులు చాలనరుదు. నిందుప్రతి యొక్కడను నాకుదొరకలేదు. ఈదేశమునంగల యనేకస్థలములలోని యైదు వ్రాఁతప్రతులనుబట్టి యతికష్టముపై నీప్రతిని వ్రాయించినాను.

ఇది భాషకు రాజావలంబనము చక్కఁగఁ గలకాలములో వ్రాయఁబడి యున్నయెడల భద్రముగాఁ గాపాడఁబడి యుండును. అవలంబనలేని యిటీవలిదినములలో వ్రాయఁబడిన గ్రంథము లెంతవిలువగలవియైన జాగ్రత్తచేయఁబడియుండ లేదు.

“శుకసప్తతి” యనుపేరుగల ప్రసిద్ధగ్రంథ మొకటి సంస్కృతమునం గలదుగాని యాపేరునే యిదియుఁ గలిగి యున్నను దానికి భాషాంతరీకరణము మాత్రము గాదు. దాని ననుసరించి వ్రాయఁబడినది. ఈగ్రంథమసమగ్రముగాఁ గనఁబడుచున్నది. దీనింబట్టి చూడఁ గవియే దీనిని బూర్తిచేసినట్లు తోఁచదు. ఇందు డెబ్బదికథలు లేవు.

వివిధ ప్రతులలోఁ బరస్పరవిరోధములు చాలఁ గలవు. చరణములకుఁ జరణములే మార్పులుండుటచే నేది శుద్ధ ప్రతియో నిర్ణయించుట కష్టము.

హంసవింశతియును నిట్టిగ్రంథమే. చాలపద్యము లందు నిందును సరిపోలియుండుటచేత నొకదానిని గాంచి యొకటి వ్రాయఁబడిన ట్లెంచవలసియున్నది.

నే నీగ్రంథమును బరిష్కరించుటలో మిగులసమర్థతగల తెలుఁగుపండితుఁడగు శ్రీజూలూరి అప్పయ్యగారిసహాయమును బొందియున్నాఁడను. అతఁడు మిగులజాగ్రత్తగను జయప్రద ముగను నీకార్యమును జరపినాఁడు. హంసవింశతిలో జాతీయ పదములు విశేషముగా నీయఁబడియుండినను దానికంటె నీగ్రం థమే రచనయందును మాధుర్యమునందును హెచ్చుగానున్న దని యాతఁడు తలంచుచున్నాఁడు.

అయినను నీగ్రంథమున కీపేరు తగియుండలేదని యాతఁడు తలఁచియున్నాఁడు. అది సత్యము. దీనిని శుకస ప్తతి యనుటకంటె శుకత్రింశతి యనఁదగునని నుడివినాఁడు. ఎందు చేతననఁగా గ్రంథము పూర్తిచేయఁబడి యుండలేదు గనుక.

తెనుఁగులో శుకసప్తతియను నొకవచనకావ్య ఖంగ ములలో దొరకునుగాని యిది దానినిబట్టి వ్రాసినపద్యకావ్యము కూడఁ గాదు.

1839సం॥ లో మఱికొన్ని యెక్కువ పద్యములుగల ప్రతి నొకదానిని సంపాదించినాఁడను.) అని దొరగారు వ్రాసి యున్నారు

ఇంకను మఱికొన్ని పద్యములు వేఱొకప్రతిలో దొరకినను నవి తప్పులుకుప్పలును సందర్భహీనములునుగా నున్నవి. అవియైనను నాలగవయాశ్వాసము కడవఱకు లేవు. ఒక్కకథయైనఁ బూర్తికాలేదు. కావున నీ 4-వ యాశ్వాసములో 21 వ కథ కడకుఁ బూర్తిచేసి మొదటిభాగమని పేరిడితిమి. ఇందుఁ బెద్దకథలు 21 యును నుపకథలు తొమ్మిదియును గలసి ముప్పది కథలుగలవు. ఎక్కడనైన నెక్కుడుకథలుగలపుస్తకము దొరకినచో మాకుఁ బంపి యీకొఱఁత మావలనఁ దీర్పించి ఆంధ్ర భాషకు మహోపకారముం గావింపఁ బాఠకులం గొనియాడుచున్నాము

సుజనవిధేయుఁడు,

కొచ్చెర్లకోట రామచంద్ర వేంకటకృష్ణరావు,

సరస్వతీపత్రికాధిపతి, కాకినాడ.

# ద్వితీయముద్రణపీఠిక.

ఆర్యులు చేయుపనులన్నియు స్వార్థరహితములు నిహపరసాధకములును. వారు రచియించిన భారతాద్యుద్గ్రంథములు మొదలు కవిచౌడప్పశతకమువఱకు నీతిబోధకములును, ధర్మోపదేశకములును, దన్మార్గమున మోక్షసాధకములు నగుచున్నవి. ఆయాగ్రంథములయందలి విషయమేదైనను దుద కూహించి నచో నది యేదో ధర్మమునో నీతినో బోధించునదియై తీరవలయును. అందుఁ గొన్నింట ధర్మాదులు స్ఫుటముగా నగపడును, గొన్నింట నూహించినం దోఁప గర్భితములై యుండును. పంచతంత్రము, హితోపదేశము, విక్రమార్కచరిత్రమను ద్వాత్రింశత్సాలభంజికలకథలు, తదంతర్భూతములగు బేతాళపంచవింశతి, రేచుక్కపగటిచుక్కకథలు, హంసవింశతి మున్నగునవియెల్ల నీతిబోధకములే. పంచతంత్రాదులు కొన్ని స్త్రీపురుషసామాన్యము లగువిషయములం దెలుపును. హంసవింశతి, యీశుకసప్తతియుఁ గేవల స్త్రీలకొఱకే యని యూహింపవచ్చును. ఇందుఁ గామోద్రేకమునఁ బరదూతికాప్రేరణమునఁ దుష్ప్రోత్సాహితులై వలంబడఁ బోవుపడఁతులను సన్మార్గమునకుం ద్రిప్పుటకుఁగా ననేకోదాహరణములం దెల్పి శీలభంగము కాకుండఁ జేయుటయే ముఖ్యోద్దేశమైయున్నది. ఇవియన్నియుం బంచతంత్రమువంటికట్టుకథలే. ఈకట్టుకథలకు మూలము మహా

భారతములో భీష్ముఁడు చెప్పిన జంతుజాలవిశేషములకథలే కావచ్చును. మఱియు హంస, చిలుకచెప్పుటచేఁ బిట్టకథలునై యున్నవి. కల్పితములేగాని జరగినవై యుండ వలను లేదు. పచ్చి శృంగారము గుప్పించి కథచెప్పినను దుదకు నీతి కనఁబఱుపఁ బడుచుండును. అవి నీతికథలను బురస్కరించికొని నీతి తెల్పఁ బడుచుండును. ఒక్కదానిలోనికథలసామ్యమింకొక్కదానిలోఁ గనఁబడుచుండును. ఇంగ్లీషుభాషలో నిట్టికథలున్నవో లేవో కాని అరబ్బీభాషలో "అలఫ్‌లైలా" (అరేబియన్ నైట్సు) వేయిరాత్రులకథ లీరీతివియే. హిందూస్థానీలో "శుకశారికల కథలు" (తోతా మైనా) గలవు. వానిలో నొకటి పురుషదుర్గుణముల నెంచి వారల నిందించిన రెండవది పురుషులపక్షము వాదించుచు స్త్రీలయవగుణము లెన్నుచుండును. ఎవరిపక్షము వారు సమర్థించుకొనుట చిత్రము. మనకథలకన్నింటికి సంస్కృతములో మూలములు గలవు. బృహత్కథ, కథాసరిత్సాగరము నిట్టివానికి మూలములు కావచ్చును. ఇందే దేశము వా రే దేశము వారి ననుకరించిరో యూహించుట దుష్కరము. బుద్ధిమంతులు సర్వత్ర కలరు. ఏ దేశపుఁబండితునకైనను లోకమునకు నీతి బోధించుటకు ధర్మోపదేశము చేయుటకు సద్బుద్ధి పొడము చుండును. వారువారు బోధించుమార్గములు భిన్నములుగా నుండును.

ఈశుకసప్తతి పేరునకు డెబ్బదికథలనియున్నను మనకు దొరకినవి కొంచె మెచ్చుతక్కువ యుపకథలతోఁ గూడ

వానిలో సగమున్నవి. లభించినంతవఱకుఁ జాలమనోహరము లుగా నున్నవి. మొదట నేను శ్రీపోలవరము సంస్థానాధీశుల సరస్వతీపత్రికకై చెన్నపురి దొరతనమువారి ప్రాచ్యలిఖితపుస్తక భాండాగారములోని పెక్కు తాళపత్ర మాతృకలనుండి దీని కొకప్రతికను వ్రాసితెచ్చి ప్రకటించితిని. అప్పటికిఁ గృత్యాది పద్యములు లభింపలేదు. నాయుద్యమము నెఱిఁగియున్న బ్రహ్మశ్రీ మానవల్లి రామకృష్ణకవి, ఎం. ఏ., గారు తాము వివిధమండలములలో బహుభాషాగ్రంథ పరిశోధనముం గావింప నేగినతరి సంపాదించిన కృత్యాదిపద్యము లెనుబది మూఁడును బంపిరి. అప్పటికి సరస్వతీపత్రిక నిల్చిపోయినది. కావునఁ గొంతకాల మాపద్యములు ప్రకటింప నవకాశము లేక పోయినది. కాకినాడలో శతావధానులు తిరుపతిశాస్త్రి గారితనయులయొద్ద భద్రము చేయఁబడిన యీపద్యములను నేనే పరిషత్పత్రికలోఁ బ్రకటించుభాగ్యమునందితిని. ఆపద్య ములు గూడ నిందు మొదటఁ జేర్పఁబడి యథాస్థానమున శో భిల్లుచున్నవి. ఇందుఁ గొన్ని వ్రాఁతతప్పులును, లుప్తభాగము లును గలవు ఈపద్యములు లభించువఱకు గద్యములోని-

"శ్రీమత్కాదిరీనృసింహకరుణాకటాక్షవీక్షణ సమాగత కవితాధారపాలవేకరికులకలశాంభోనిధి సుధాకరతాడిగోళ్ల కరియమాణిక్యనృపవార్యక్షపౌత్ర... కదురథరామండలాఖం డలపుత్ర...కదిరీపతినాయక ప్రణీతంబు ... అనుమాటలంబట్టి విశేషములం దెలిసికొన నవుపడలేదు. ఆపాడిమాటలకు

వివరణ మిాకృత్యాదిపద్యములంబట్టి యిట్లు తెలియవచ్చు చున్నది.

చంద్రవంశక్షత్రియులలో నచ్యుతగోత్రజులు పాలవేకరివారను నింటిపేరుగలవారుండిరి. వారికి రాజధాని తాడిగోళ్లపురము. *మొదట పాలవేకరి పెదయోబళరాజు రాయలవారిచే నశ్వవారణరత్న నవరత్నహారాంబరాదులచే బహూకరింపఁబడి, పిదప అళియరామరాజు చేసిన యుద్ధములకుఁ గర్తయై "గదెరాకమున తెర్కు మొదలుగల్గు" బహురాజ్యమేలి సమగ్రమహాహవోగ్రసప్తకసహస్రచాపభృత్తై న్యజిత మదాహితెంగాగనుద్రుంద్రై" కోడుగలు మొదలగుగ్రామములను శ్రీఖాదిరినృసింహమూర్తికి సమర్పించి వన్నె కెక్కిన వాఁడు. ఈరాజుకుమారుఁడు నారవిభుఁడు. ఇతనికిఁ దొమ్మండ్రు సుతులు. వీరిలో నొక్కఁడగు నోబళుఁడు ప్రసిద్ధికెక్కెను ఈ నృపునియగ్రమహిషి బాలమ. ఈదంపతులకు, కరిమాణిక్య రాజుద్భవించెను. ఈతఁడు రామదేవరాయలసరిగద్దియం గూర్చుండుమన్ననంగాంచి యనేకబిరుదములంబడసెను. కరి మాణిక్యరాజునకు లచ్చమ్మ, రాచమ్మ, రంగమ్మ, భద్రమ్మ యని నల్వురుపత్నులు వీరియందు వసంతరాజు, రామరాజు, నారపరాజు, కదురరాజు నను నలుగురు సుతులు జనించిరి. వీరిలో వసంతరాజునకు రామరాజు తనయుఁడయ్యెను. ఈరామరాజు శ్రీరంగరాయలచే మత్స్యమకరధ్వజాదిచిహ్నములంబొందెను.

*శాసనములలో Tadigotla యని కనఁబడునదియే తాడిగోళ్లకావచ్చును.

ఈరామరాజుతనూజుఁడు రఘునాథరాజు. కరిమాణిక్యరాజు రెండవకుమారుఁడు రామరాజు. ఈతనితమ్ముఁడు నారపరాజు. నారపరాజు తమ్ముఁడు కదురక్ష్మాపాలుఁడు. ఈకదురరాజునకుఁ గదురమ్మయే దేవేరి యైనది. ఈసనామదంపతులకు కదురక్ష్మాపాలుఁడు, వేంకటరాజునని యిరువురుతనయులు. ఈయిరువురు సోదరులలోని కదురక్ష్మాపాలుఁడే యీశుకసప్తతిగ్రంథకర్త కదిరీపతి. ఖాదిరీశబ్దమునుండియే కదుర, కదిరిరూపములుకల్గినవి. ఈవంశావళింబట్టి వసంతరాజుకుమారుఁడైన రామరాజు (రెండవ) శ్రీరంగరాయలచే బహూకరింపఁబడినట్లు చెప్పఁబడినందున శ్రీరంగరాయలు 1572-85 నాఁటివాఁడని తెలియవచ్చుచున్నదికావున రామరాజుపౌత్రుఁడు కదిరీపతికవి 17-వ శతాబ్ద ప్రారంభమునాఁటివాఁడగునని తలంపవచ్చును.

ఈకదిరీపతికవి తనగ్రంథములో నన్నయభట్టారకుఁడు మొదలు తనవఱకుఁగలకవుల మర్యాదల నన్నింటిని బహువిధములఁ జేర్చినాఁడని యొక్కమాట చెప్పినంజాలును. స్వభావవర్ణనల కీతఁడు పెట్టినదివేరు, సామెతలగని, జాతీయములకు నిధి. అనఁగా ననఁగా నొకపురము-బిడ్డయో పాపయో చిదిమి పెట్టినయట్లు-పుడకలువిఱిచి - చింతాకుముడుఁగుతఱి - మూసినముత్తైము-మిట్టిమీనై యదల్చు-బడాపగలఁజూచి-ఎట్లు నోరాడనో-సీధర్మసత్త్రపుబ్రాహ్మణుండ - కడుపుచమ్మలుచుట్టు - పంటఁ

బగపట్టిక-ఇత్యాదిగా ననేకములు వాడినాడు. హాస్యరసము కడ కడుపు చెక్కలగునట్లు నవ్వువచ్చును. హిందూస్థానీపదములం బ్రయోగించెను ఇంగిలీసులముఖాములు, పరాసులు ననునితరభాషాపదములు గలవు. సంస్కృతవాక్యములు - "స్వామిద్రోహి మిదం ఛారం" "విపది ధైర్యమథాభ్యుదయే క్షమా." ఇట్టివి తెనుఁగుపద్యములలో సందర్భోచితముగా సులువుగా నుపయోగించును. సందర్భమునుబట్టి యొకచో వచ్చినపద్యములే వేఱొకచో వాడినాఁడు. ఈకవికున్న ప్రపంచజ్ఞాన మితరకవులలోఁ బలువురకు లేదు.

పురాణాదులు సూతుండు శౌనకాదిమునులకుం జెప్పినట్లుండఁగా నిటీవలిగ్రంథములను రచించినవారు చెప్పువాఁడొక్కఁడు, వినువాఁడొక్కఁడు నుండవలయునని నిర్బంధించుచున్నారు. కొందఱు దైవములకుఁ గృతియర్పించియు, నరులకు నొసంగియు, సూతుండు శౌనకాదిమహర్షులకుం జెప్పినదానినవధరింపుమని చెప్పఁదొడఁగిరి. దానినిబట్టి యిప్పటికలికాలపు పేదరాసిపెద్దమ్మకథలకుఁగూడ నేనారదుఁడో యేయింద్రుఁడో చెప్పినట్లుగా వ్రాయుచున్నారు. ఈశుకసప్తతికథలు కేవల (నీచ) శృంగారకథలు. వీనిని గౌరికి శంకరుఁడు రహస్యముగాఁ జెప్పినాఁడని "ధౌమ్యమహర్షివర్యుండు నిరవధికకుతూహలధుర్యుండై యిట్లనియె" నని వచించుట యంత సరసముగా

నున్నట్లు తోఁపదు. వ్రతకథలకును గొందఱీశివుఁడో యేవిష్ణువో లోకానుగ్రహకాంక్షతో నీవ్రతాచరణమునఁ బుణ్యము గలుగునని దారములేక మఱ్ఱియూడతోరము గట్టుకొన్నను, బియ్యపుపిండిలేక నివ్వరిగింజలు రెండునూఱి నైవేద్యము చేసినను జాలును, స్వర్గము చేతిలోనికి వచ్చునన్న చిట్టిచిట్టి వ్రతములు సెలవిచ్చినట్లు కలదు. అందేదో పుణ్యమో పురుషార్థమో యున్నదనుచున్నారుగావున వానికి నమస్కారము. ఇట్టినీరసకథలుకూడ నట్టిమహర్షులు నట్టియుత్కృష్టదైవతములు చెప్పినట్లు కల్పించుట యుచితముగానుండదేమో యని కొందఱికైనఁ దోఁపకమానదు.

హంసవింశతికర్త తనగ్రంథములోఁ బర్యాయపదముల నిఘంటువును గుదిగ్రుచ్చి కథకడ్డువచ్చునట్లుచేసి పాఠకులను బాధపెట్టినాఁడని కొందఱనుచున్నారు. కథ కానిఘంటువు కొంతవఱ కడ్డుతగులుచున్నమాట సత్యమే. ఈకవి యట్లు చేయక, అంతకంటె నెక్కుడుమాటలను సందర్భోచితముగ నందందుఁ జేర్చి కథ కడ్డురాకుండఁ జేసి పాఠకులమెప్పునకుఁ బాత్రుండయ్యె ననవచ్చును. ముప్పదికథలలోనె యిన్నిచమత్కృతులున్నవియే, డెబ్బదిలో నెన్నియున్నవో! అవి మనకు లభింపలేదయ్యెఁగదా యని విచారపడవలసివచ్చినది. ఈచక్కని వాగ్జాలము రాజిల్లు నీతనిముఖమున నేరామాయణమో, భాగవతమో మనము వినుభాగ్యముపట్టిన నెంతమనోహరముగ నుండునో గదా!

ప్రథమముద్రణములోని ప్రమాదములు కొన్ని యిందు సవరింపఁబడినవి. పాఠకులే యిందలివిశేషములను గమనింతురు గాక యని విస్తరింపలేదు.

ఇట్లు సుజనవిధేయుండు,

కొత్తపల్లి సూర్యరావు.

శ్రీ ర స్తు

# శు క స ప్త తి

## ప్ర థ మా శ్వా స ము*

### కృ త్యా ది

కమలాక్షి యై మెలఁగు
సీత తటిద్రుచి నొంద లక్ష్మణ
శ్రీకరబాహాదండమునఁ
జేర్చుధనుర్లత యింద్రచాపశో
భాకృతిఁ దాల్ప మేరుశిఖ
రాశ్రయనీరదలీల సింహపీ
ఠికమనీయుఁ డౌ జయప
టిష్ఠుని శ్రీరఘురాము నెన్నెదన్. 1

మ. ధర వామాంకమృగేంద్రపీఠి నెలమి న్వర్తించి ప్రాంచత్కృపా
కరవీక్షాంకురచంద్రిక న్సకలలోకశ్రేణి నీడేర్చుచుఁ

---

*ఈ ప్రథమాశ్వాసము కృత్యాది 88 పద్యములును టీకలు శ్రీ మానవల్లి రామకృష్ణకవి, ఎం. ఏ., గారిచే సంపాదింపఁబడి యాంధ్రసాహిత్యపరిషత్పత్రిక 18 సం॥ సంచికలోఁ బ్రకటింపఁబడెను.

వరసౌభాగ్యధురీణ యా జనకరాడ్వంశాబ్ధిజాత స్సువ
ర్ణరుచిస్ఫూర్తిసమేత సీతఁ ద్రిజగన్మాతం బ్రశంసించెదన్. 2

మ. మును శేషత్వముఁ బారతంత్ర్యమహిమంబుం దాల్చి లక్ష్మీ
ప్రియుం, గని సేవించి యతండు రాముఁ డయి లోకధా
త్రి నుండంగ నిం,పుగ శేషత్వముఁ బారతంత్ర్య
మహిమంబుం దాల్చి సేవించి మిం,చిన శ్రీలక్ష్మణదేవు
నాత్మఁ దలఁతుఁ శ్రీవాక్ప్రభావాప్తికిన్. 3

మ సిరులొప్పంగ రఘూద్వహుండు సుజనక్షేమంకరోద్వృత్తి
మై,నరుదార స్మణిభద్రపీఠమునఁ గొల్వై యున్నచో ఛత్ర
చా,మరముల్ మ్రోల వహించి చిత్తమలరింపం జాలి భక్తాలి
బం,ధురపాపౌఘభయఘ్ను లౌ భరతశత్రుఘ్ను ల్ననుం బ్రోవు
తన్. 4

సీ. పరిపక్వసహకారఫలమా సముద్దండ
మహనీయమార్తాండమండలంబు
తూలికాఘటితకందుకమా నభశ్చుంబి
దృఢతరద్రోణధాత్రీధరంబు
బిసకాండవిసరమా యసమత్రిలోకవి
ద్రావణాసురమహారాజబలము
క్రీడానివాసమా కృతశాంబరీభయం
కరవక్త్రవరగర్భగహ్వరంబు
తే. బళిర యీలీల యని సురల్ ప్రస్తుతింప
వలరి శ్రీరామచంద్రపాదారవింద
వందనానందరససుధాస్పందహృదయుఁ
డగుసుధీమంతు హనుమంతు నభినుతింతు. 5

క. వాణి న్వీణాపుస్తక
పాణిన్ శుకవాణి విపులభాసురపులిన
శ్రోణి న్బలభిన్మణిజి
ద్వేణిం గమలభవురాణి వినుతింతు మదిన్. 6

ఉ. ముద్దులుగుల్కు శైలసుతముందఱ శైశవలీల నాడుచో
నొద్దికనున్న తండ్రి తలయూఁచ జటామకుటాబ్జరేఖపై
నిద్దపునబ్జమోహమున నెమ్మిఁ గరాగ్రము సాఁచువేలుపుం
బెద్ద గణేశుఁ గొల్తు మదభీప్సితకావ్యకళానిరూఢికిన్. 7

మ. కవితాకన్యకల న్సువర్ణసదలంకార ప్రయుక్తిన్ యథా
ర్థవరప్రాప్తి నమర్చి కీర్తినిధులై యాచంద్రతారార్కమై
భువి వర్ధిల్లఁగఁ జేయుపుణ్యుల మదిం బూజింతు వల్మీకసం
భవులన్ వ్యాసులఁ గాళిదాసముఖులన్సత్కావ్యసంసిద్ధికిన్. 8

తే. ధృతి దురాచారమతి నేకదృష్టివలన
బహుపదార్థపరిజ్ఞానపటిమ లేక
కర్ణకటువుగ వదరెడు కాకవులను
గాకవు లటంచు నెంచి తృణీకరించి. 9

వ. ఇవ్విధంబున నిష్టదేవతానమస్కృతియును సకలసుకవిజన
పురస్కృతియును గావించి సమంచిత సకలరసానుబంధబంధు
రంబగునొక్క మహాప్రబంధంబు నకళంకరాకానిశాకరకర
నికరానర్గళగళిత సుధారసధారామాధురీధురీణ వాగ్ధోరణీ
నిబంధనంబుగఁ జెప్పంబూని యున్న సమయంబున నొక్కనాఁటి
శుభావహాగరీయం బైనవిభావరీతుర్యయామంబున. 10

సీ. మరకతంబులరొుప్పు మైనుప్పతిలనొప్పు
గోమువాఁ డెలనవ్వుమోముఁ వాఁడు
వనజాతములబింక మెనయుకన్గవపొంక
మమరువాఁ డొకవింతకొమరు వాఁడు
చికిలిక్రొంబగడంపు జిగిగుంపురవణంపు
మోవివాఁ డెనలేనిఠీవివాఁడు
మిసిమిబంగరుచేల పసమించుకటిలీలఁ
జెలఁగువాఁడు శుభాప్తి మెలఁగువాఁడు

తే. దివ్యకోదండశరకాండధృతకరాబ్జ
యుగమువాఁ డెన్న రానిసోయగమువాఁడు
జానకీలక్ష్మణులతోడ స్వామి రాముఁ
డెలమిఁ గలలోన నాచెంత నిలిచె నంత. 11

క. కని విస్మయసమ్మోదము
లెనయ న్భయభక్తియుక్తిహృదయుఁడనగుచుఁ
వినయస్థితి నల్ల జగ
జ్జనకున కే నతు లొనర్చి సంప్రీతుఁడనై. 12

* * * * *

క. ఈవిధమున మాయనుమతిఁ
గావించితి వేని సకలకవిబుధజనసం
జీవన మై నీవంశము
పావన మై వెలయు మత్కృపామహిమాప్తిన్. 13

వ. అని యద్దేవుం డానతిచ్చిన మహాప్రసాదం బని యంగీక
రించి యత్యంత భయభక్తి కరకమ్రనమ్రశిరస్కుండ నై

సాష్టాంగనమస్కృతులు గావించి యానందబాష్పంబులు
చిలుకఁబులకాంకితగాత్రుండ నై మేలుకాంచి యమందకంద
ళితానందనిష్యందహృదయారవిందుండ నై ప్రభాకరప్ర
భావిభాసురం బగుప్రభాతంబున సౌశీల్యాదిమాంగల్య
హేతుకాల్యకరణీయంబులు నిర్వర్తించి నిరంతరనితాంతతం
తన్యమానకాంతికాంతదంతురిత ద్వారబంధసందానితగంధ
సింధురకరానీతశాతకుంభకుంభసంభృతాంభో విజృంభమా
ణధారాభిషిక్తాంభోజవాసినీసంవాసితంబును నిశాత్యంతా
సమానవసవాసమాగతరోలంబకదంబవిలంబమానప్రసూన
మాలికాలలితనానాసూనవర్ణనీయవర్ణవిచిత్రచిత్రాంబరవితా
నవిద్యోతమానంబును బృందావనాళిందకళిందనందనీనంద
నోద్యానవల్లవసుందరీసందోహానందవిహారమాణ ముకుంద
క్రీడావిలాసచిత్రితభిత్తిప్రభాభాసితంబును వినూత్నరత్న
కంబళాస్తరణోపరిభాగవిన్యస్తప్రశస్తనిస్తులగాంగేయవిస్తీ
ర్ణోదీర్ణసూర్యపుటోపధానశయ్యారమణీయంబును నటనటీ
గాయనగాయనీనాట్యసంగీతసందర్శనాకర్ణనోత్కంఠాయా
తపురందరపురసుందరీసందోహావిభ్రాంతికృత్సాలభంజికాపుం
జరంజితవలభీప్రదేశప్రభూషితంబును వేదవేదాంగాద్యనే
కశాస్త్రరహస్యవిజ్ఞానధురీణవిపశ్చిన్మౌహూర్తికసుకవిగాయక
మంత్రిపురోహితవిలసితంబును భరతమతంగదత్తిలకోహ
లాంజనేయశార్ఙ్గదేవమతాదివివిధభరత శాస్త్రవిశారదకుశీల
వలలితంబును గమలరాగోపలఫలకాయమానచూతనూతన
పల్లవోల్లసితతోరణాలంకృతంబును హిమవాలుకాచూర్ణ
రంగవల్లీవిరాజమాన ప్రాంగణదేశదేదీప్యమానంబును సమం

చితానవరతాగురుధూపవాసనావాసితంబును నై విరాజిల్లు
నాస్థానభవనరాజంబు వందిమాగధబృందంబు లందంద
కైవారంబు సేయం బ్రవేశించి బంధుహితామాత్యసామంత
జనంబు లభ్యర్ణప్రదేశంబున వసియింపఁ బేరోలగంబున
నుండి సముద్భటవీరభటరాహుతసంఘంబుల కొల్వుగైకొని
భూసురాశీర్వాదభాసుర మంత్రాక్షతంబు లుత్తమాంగం
బునఁ ధరియించి విద్వజ్జనంబులకు నమస్కరించి స్వప్నప్ర
కారంబు విన్నవించిన విననవధరించి వార లిట్లనిరి. నీలనీరద
శ్యామాకృతియగు రఘుపతి ధనుర్బాణపాణియై మ్రోల
నిల్చుటం జేసి దిగ్విజయంబు సకలజగన్మాత యగు సీతసందర్శ
నంబువలన నిరంతరసంపత్పరంపరావాప్తి యగునిజాగ్రజన్మ
సేవాశుభలక్షణుం డగులక్ష్మణవిలోకనంబుకతన గురుభక్తి
యుక్తియును గలుగు నీస్వప్నంబు వివిధశోభనప్రయత్నం
బులు దెలుపుచున్నయది. నీయట్టికృతార్థున కిట్టిమహత్త్వం
బు లబ్బుట యాశ్చర్యంబె మహావంశసంభవుండవు ధైర్య
స్థైర్యశౌర్యౌదార్యగాంభీర్యలతాలవాలంబగు భవద్వంశా
వతారం బభివర్ణించెద మాకర్ణింపుము. 14

తే. సారమై శౌరికేళికాసారమైన
పాలమున్నీటివలన సంభవము నొందెఁ
గువలయామోదకారియై కుటిలచక్ర
హారియై సత్కళాధారి యైనరాజు. 15

క. ఆయమృతాంశుఁడు త్రిజగ
ద్గేయుం డగురాహిణేయుఁ గిల్బిషవారణో

పాయుఁ సంశ్రితనికరవి
ధేయు న్బుధనామధేయు ధీయుతుఁ గాంచెన్. 16

క. ఆతనికిఁ గల్గెఁ బురూరవుఁ
డతఁ డాయువుఁ గాంచె నహుషుఁ డాపుణ్యునకుఁ
సుతుఁ డతఁడు కనియెఁ దనయుం
దతవిభవోన్నతి యయాతిఁ దద్వంశమునన్. 17

మ. భువనాధారవిహారి యైనహరి యాపుణ్యాత్మునామంబుచే
భువి భాసిల్లు కులంబునన్ హరిహరాంభోజాసనుల్మెచ్చ సం
భవుఁడై ధాత్రినరాతిజాతిభయకంపంబెల్ల వారించి సం
స్తవనీయుండన నొప్పె నాతఁడు యదుక్ష్మాభర్త పొల్చున్
మహిన్. 18

ఉ. ఆరసికావతంసకుల మాత్మసముద్భవహేతుభూతమై
ధీరతఁ బాలవెల్లి జగతిం దగెఁ దన్మహిమం బపారగం
భీరఘనాఘసంభరణభీమబలప్రతిభాప్తిఁ గాంతు నం
చారయఁ బాలవేకరికులాఖ్య వహించె నుదంచితోన్నతిన్.

ఉ. ఆమహితాన్వవాయవసుధాధిపు లచ్యుతగోత్రపాత్రు లు
ద్దామభుజాపరాక్రమవిదారితఘోరమదారివీరులై
భూమి భరించి రానృపుల భూతి మహోన్నతి నేలె భోగసు
త్రాముఁడు తాడిగోళ్ళపురధాముఁడు శ్రీపెదయాబళుం
డిలన్. 20

సీ. తనమాట శకయుగంధరలాటనృపవరు
లైనయోక్తిఁ గడు గారవించి మెలఁగఁ

దనకీర్తి దశదిగంతరపూర్తి నేవేళ
నిండారుపండువెన్నెలలు గాయఁ
దనధాటి రిపుమహీధవకోటి కద్రిగం
హ్వరకుటీరములఁ గాఁపుర మమర్పఁ
దనదాన మర్థిలోకనిదాన మనఁ గర్ణ
ఖచరామరాగవైఖరులఁ బోఁపఁగఁ
తే. దనమహోగ్రప్రతాప ముద్దండచండ
భానుమండలి నోరయ సౌభాగ్యవిభవ
రాజ్యలక్ష్మీసహాయుఁడై ప్రబలె రూప
భావజనిభుండు పెద్దయాబళవిభుండు. 21

సీ. రాయదత్తాశ్వవారణరత్ననవరత్న
హారాంబరంబు లేయధిపుఁ డందె
నళిరామరాజేంద్రబలనద్రిపులఁ ద్రుంచు
కలని కేఢీరుండు కర్తయయ్యె
(?) కదె రాకమున తెర్కమొదలుగల్లు
బహురాజ్య మేశౌర్యమహితుఁ దేలె
గురుదేవతాపాదసరసీరుహార్చనా
పరత నేనిపుణుండు ప్రౌఢి గాంచె
తే. నతఁడు వెలయు సమగ్రమహామహోగ్ర
సప్తకసహస్రచాపభృత్సైన్యజితమ
దాహితెంగాగ నుద్రుండు(?)తాడిగోళ్ళ
జలధిచంద్రుండు పెద్దయాబళవిభుండు. 22
చ. పరచక్రేశుల నెంచిమూడ హనుమన్నాగారిచిహోధ్యులై
పరబాణాసనచాతురిం గనిరి తత్ప్రాగల్భ్య మెంతంచుఁ దా

నరచక్రేశత రాయదత్త హనుమన్నాగారిచివ్వాధ్యుఁడై
పరబాణాసనచాతురిం దనరె నోబక్షోణిపాలుం డిలన్. 23

సీ. శ్రీరొడుగ ల్మోదలైన గురుతరగ్రామము
ల్మహిమఁ జెన్నగు భోగమండపములు
సరసగు బాళించు వరధూపవాసన
ల్వివిధ రాజాన్న నివేదనములు
కట్టాణిముత్యాలగట్టిచౌకట్లజో
డరుదైన నవరత్న హారలతలు
కడుదీప్తి మెఱయు నఖండదీపజ్యోతు
లనుపమ సుప్రసూనార్చనములు

తే. మొదలుగాఁ గల్గుకైంకర్యముల నమర్చె
శ్రీకరుం డైనఖాద్రినృసింహమూర్తి
కెనయఁ బ్రహ్లాదుఁ డీతఁడో యనఁగ భక్తి
గలిగి పెదయోబళేంద్రుఁడు వెలయ జగతి. 24

క. ఆపెద్దయోబనృపతికిఁ
గోపకనద్భాస్వదంశుకుముదీభవదా
ఘోపాలసమదవదరి
క్ష్మాపాలకుఁడైన నారశౌరి జనించెన్. 25

సీ.

సలుపఁ డనుచు
జీవనం బొసఁగి రక్షింపఁ జాలుఘనుండు
చంచలాత్మకతగర్జించు ననుచుఁ

దాభోగిరై యనంతాభిధానుఁడు జగ
త్ప్రాణాపహారిరై

జ్యాజనవృద్ధికోర్వఁ డనుచు
తే జలజరిపుమేఘ శేషసూర్యుల హసించి
కాంచె నతచక్రభరణ మార్జించె ధైర్య
మవనిఁ బాలించె నిర్జించె నఘజనాళి 26

చ. యోంబవిభు నారనృపాలుని యోలగంబునం
గలితసుగంధమాల్యవసనంబులతో నెలవై నవక్కలా
కులె యొకరాయ మన్నదొర
త నుతింప ఫణీంద్రునకైన శక్యమే. 27

సీ. తొలఁగినఁ గడుసూతుదొరలననాయాస
వర్ధితదుఃఖాశ్రువర్షములకుఁ
గొలిచినసరి

ములకు
నాశ్రయించిన భూసురాగ్రేసరులు సేయఁ
దొడఁగిన సవనాగ్నిధూమములకు
నిడిన సత్రముల నభీష్టమృష్టాన్నభో
జనజనజయజయశబ్దములకు

తే.

నేమిటి కిందని తెలిసి దాఁటు
నేడువార్ధులు గడవెళ్ళఁ దాడిగోళ్ల
నారవిభుని యశఃకాంత నదతవింత. 28

క. మేరుగిరిధైర్యనిధియా
నారనృపాలకు

వారలఁ దొమ్మండ్రుసుతుల నతులితమతులన్. 29

క. ఆరమణీయయశోవి
స్తారులలో వినుతిఁ గాంచె సకలధరిత్రీ
భూరితర భారవహ .

30

సీ. వరదానవాగ్వైభవముల నీడనవచ్చుఁ
గర్ణుతో శేషదృక్కర్ణుతోడ
నంగసౌందర్యశౌర్యముల జోడనవచ్చు
మారుతో గిరిజాకుమారుతోడ

భవునితోఁ గమలసంభవునితోడ
కలితసాహిత్యకీర్తుల సరి యనవచ్చు
భోజుతో నిర్జితాంభోజుతోడ
తే. ననుచుఁ జదను గీ

స్నానదాన
ధర్మగుణముల శోభిల్లు తాడిగోళ్ళ
నారనరపాలునొబళనాయకుండు. 31

చ వననిధిమేటిదానము

లకువాఃపతి మీఁఱు సముద్రఖారివా
హానకమతేంద్రసైంధవుల కబ్జుఁడు మిక్కుటమాపగాధిరా
ద్వనధరపాళభృజ్జ 32

సీ. ఘనములై ముక్తిసాధనములై మానిపా
వనములై పొలుపొందు వనము లలర
శ్రుతులై పదార్థసంగతులై విలసదలం
కృతులై విరాజిల్లు కృతులు దనర
మురువులై మున్నీటిహరువులై చూడన
చ్చెరువులై వెలయు బల్చెఱువు లొనర
నయములై మణిహేమమయములై యుత్సవా
లయములై మనుసురాలయములమర

తే. ధరఁ బ్రతిష్ఠించి వెలసె సంగరధరోగ్ర
బహుళహాళహాళనిభకోపగహనదహన
భీమరిపుభూమివిభుమనోభీకరుండు
నారభూవరునౌబళనాయకుండు. 33

క. ఆవసుధాధిపుపట్టపు
దేవులలో సకలజలనిధిప్రావృతగో
త్రావలయదీనరక్షా
ప్రావీణ్యకళాప్తిఁ గాంచె బాలమ ధాత్రిన్. 34

సీ. మగనికి సకలసంపదలు గల్గ మెలంగి
కమలయై నెగడె నీకంబుకంఠి
ప్రజల సత్పుత్త్రులపగిదిఁ గన్గొని యన్న
పూర్ణయై తనరె నీపువ్వుఁబోఁడి
యోర్పుగల్గి యొకింతయును గోపమెఱుఁగక
ధాత్రియై వెలసె నీతరళనయన
సుచరిత్రధర్మ మెచ్చోఁ బాయ కలయరుం
ధతియై రహించె నీనలిననయన

తే. యనుచుఁ దనతోడి సతులెల్ల నభినుతింపఁ
బరఁగుఁ బరమపతివ్రతాభరణమగుచుఁ
దాడిగోల్లాబళశుమాధవునిరాణి
భవ్యసద్గుణనికురుంబ బాలమాంబ. 35.

క. ఆరమణీమణివలనఁ
గారవమున నోబవిభుఁడు గనియెఁ గుమారుఁ
ధీరుని నవమన్మథశ్రీ
గారునిఁ గరెమాణికేంద్రుఁ గరుణాసాంద్రున్. 36.

మ. కరెమాణిక్యనృపాలుకీర్త్యదధికిం గంజారితారాసము
త్కరము ల్ఫేనము లింద్రదంతి జలనాగం బీశతాలాంకని
ర్జరమాన్యావళి నీరుపాపగమి భాస్వద్రత్నసాన్వాదిభూ
ధరము ల్రత్నములబ్జజాండములు మత్స్యాండఁబు లయ్యెఁ
ధరన్. 37.

సీ. ఏవదాన్యుఁడు రామదేవరాయలసరి
గద్దియ నొడ్డోలగమున నుండె
నేమనుజాధీశుఁ డితరనృపాలరా
జ్యస్థాపనాచార్యుఁ డై చెలంగె
నేశురాక్రమవంతుఁ డెదిరిన శత్రుభూ
పాలుర నడవులపాలుపఱిచె
నేమహామహుఁడు శ్రీరామనామధ్యాన
నిష్ఠాగరిష్ఠప్రతిష్ఠ గాంచె

తే. నతఁడు చతురబ్ధివలయితకుతలభార
భరణవిభవప్రచురబాహుబలవిహారి

తాడిగోల్లాబళనృపాలతనయమౌళి
నీతిగీష్పతి కరియమాణిక్యనృపతి. 38

క. అలకరెమాణిక్యేంద్రుని
బలుధాటికి నల్కి యవనపతు లందఱు న
వ్వలయాచలపశ్చాత్స్థలి
నిలువఁగఁ బాశ్చాత్యు లనెడునియతి ఘటిల్లెన్. 39

సీ. తాళి చౌకళి కుంచె కాళాంజి చామర
ద్వయముము త్తైపుఁదురావాహానముపి
రంగిక త్తిమొదలౌ రామరాయత్కుమా
వరదత్త బిరుదాంకవార మంది
కదనభూతలభయంకరకరాగ్రసమగ్ర
కరవాలహతరిపూత్కరుఁ డనంగఁ
దాడిగోల్లన్వయోదధినిశాకాంతుండు
కరియమాణిక్యభూకాంతుఁ డలరు

తే. నభయదానార్థనతవినుతావనీశ
పాకభిల్లోచనానందబాష్పకణమ
రందబంధురపాదారవిందుఁ డగుచుఁ
జక్రవాళావృతాచలచక్రమునకు. 40

క. ఆకరెమాణికరాయ
క్ష్మాకాంతునికాంత లమిత కమనీయశుభ
శ్రీకాంతలు సంపత్ప
ద్మాకాంతలు నల్గు రెన్నఁ దనరుదు రెలమిన్. 41

తే. అందు లచ్చమ్మ లచ్చమ్మయగు గుణమున
వలపురాచమ్మ రాచమ్మ కలిమి కెలన
ధృతకురంగమ్మ రంగమ్మ పతిహితమున
నాసుభద్రమ్మ భద్రమ్మ యాదరమున. 42

శా. శ్రీకృద్ధికరెమాణికేంద్రుఁ డినథారేయుండు తేజోఘనుం
డాకాంతామణులందుఁ గాంచెనువసంతాధీశు రామాధిపుం
బాకారిప్రతిమానవైభవయుతు న్నారప్రభు న్నారదా
శ్రీకంఠాభయశోవిశాలుఁ గదురోర్వీపాలు లీలాంగజున్. 43

క. అం దగ్రజుండు వెలయుఁ బు
రందరభోగాఢ్యుఁ డమలరమణీయయశః
కందళజితముక్తాహా
చందనమందారుఁ డనవసంతేంద్రుఁ డిలన్. 44

చ. సమరదిలీపుఁ డైతగువసంతనృపాలునికీర్తిశౌర్యముల్
సమరసధర్మమార్గణవిశాలవితీర్ణమనంటి జంటగాఁ
గమలభవాచ్ఛభానుకరకాంతిత యెంతని పంతగించె నా
క్రమకలధౌతభూధరవికస్వరరూపము లేపుమీఱఁగన్. 45

క. అధన్యునకును సంభవుఁ
డై ధాత్రిభరించి భీకరాకృతి రిపురా
డ్భూధరసంభూతేంద్రా
ణీధవుఁ డన రాము మేదినీధవుఁ డలరున్. 46

మ. సమరక్షోణిని రామభూవిభుఁడు ఖాన్ల్లీల ఖండింపఁ ద
ద్విమతాధీశ్వరకంఠరక్తతటినీవేగాహతిన్నుర్ధ్వా

ర్ధి మహారావచరత్తటిద్రుశుకముల్ ద్వీపత్రుమాపాలనా
ర్థము గట్టించిన తోరణంబు లనఁగా రంజిల్లు నల్దిక్కులన్.

తే. ధాత్రి తనకీర్తి రంజిల్లు తాడిగోళ్ల
రామభూపతి శ్రీరంగరాయదత్త
మత్స్యమకరధ్వజాద్యుఁడై మధురధర్మ
భరణత రహించు రతిమనోహరునికరణి. 48

సీ. తనగుణాలతికాకదంబకంబునకు లో
కాలోకనగముపఘ్నంబు గాఁగఁ
దనశౌర్యచండభానుని కరాతిధరాధి
నాథులు ఘూకసంతతులు గాఁగఁ
దనదానసంతానమునకు శుభ్రాంశుధా
మములు భాస్వత్ప్రసూనములు గాఁగఁ
దనకీర్తిబాలకు వనజజాండకటాహ
మెల్ల ప్పటికి బొమ్మరిల్లు గాఁగఁ

తే. బరఁగు రణరంగరంగదభంగజవతు
రంగసారంగయోధశతాంగధుతప
రాగపరిభూతభీతారిరాజచయుఁడు
తాడిగోళ్లాపురీరామధరణివిభుఁడు. 49

మ. ధర రామక్షితిపాలు సెల్వున వసంతత్యాగకాలంబునన్
వరమాణిక్యపురాసులెల్ల భటవిద్వద్యాచకు ల్వచ్చి యం
దఱునొక్కుమ్మడిఁ గొల్లలాడి కొనిపోఁ దచ్ఛేషముం దానిజో
దరమం దుంచుక రిత్నగర్భ యను ప్రోద్యత్సంజ్ఞ చేమించదే.

క. ధామనిధితేజుఁ డగునా
రామనృపాలకుఁడు శరపరాభూతమహా

భీమరిపుస్తోమవపుః
స్థేముని రఘునాథవిభునిఁ జెల్వుగఁ గాంచెన్. 51

సీ. తనసదాచారంబు తనసదాచారంబు
సరణి నానాఘనోత్సవ మొనర్పఁ
దనశుభాలోకంబు తనశుభాలోకమ
ట్లతిలోకబాంధవోన్నతి ఘటింపఁ
దనకలావిభవంబు తనకలావిభవంబు
మాడ్కిని సర్వజ్ఞమౌళి నెనయఁ
దనసన్నిధానంబు తనసన్నిధానమ
ట్లనవద్యతర నిరంజనత వెలుఁగఁ

తే. బరఁగు యుద్ధధరిత్రీద్ధపటుపటహావి
జృంభణార్భటీదళితదిక్సింధురాళి
కుంభముక్తౌఘగుంభితకువలయుండు
రామభూపాలురఘునాథభూమివిభుఁడు. 52

చ. నరనుతమూర్తి యైనరఘునాథనృపాలునికీర్తిసంఘ మా
హారిశరజన్మ హంసభవ హారివిలాసము, తత్ప్రదాన మా
హారిశరజన్మ హంసభవ హారివిలాసము, తత్ప్రతాప మా
హారిశరజన్మ హంసభవ హారివిలాసము, ధాత్రి నెన్నఁగన్.

ఉ. ఆరఘునాథభూమివిభుఁ డంబరభూజసమానభవత్కన
ద్గౌరవకీర్తియై కొలువఁ గంసహరాంశభవుండు రామధా
త్రీరమణుం డనేకజగతీపరిపాలతఁ బూని సద్గుణా
వారణలీల సర్వజనవర్ణితదానకళాకలాపుఁడై. 54

క. ఆరామశౌరితమ్ముఁడు
నారనృపాలకుఁడు వెలసె నక్షత్రశర
ద్ధారాధరతారావర
హారామరతరుహిమాచలాంచద్యశుఁడై. 55

మ అరిపద్మంబులచే మహోత్పలకళోద్యద్వృద్ధిచిత్తంబులం
బరమాహ్లాదముఁ జెందవచ్చు మదిలో భావించి రేఱేఁడు భా
స్కరతేజుండగు నారభూవిభుని సచ్ఛత్రాకృతిం దాల్చి తా
నరిపద్మంబుల మైత్రి గన్గొనియె నాత్మాలోకమాత్రంబునన్.

సీ. సురసరిత్పురహారస్థిరశరద్ఘనవయ
శ్శరనిధిచ్ఛవికనచ్చటులకీర్తి
ఘనరటత్పటహనిస్స్వనవినిర్దళితశా
త్రవపురప్రకటవప్రనికరుండు
రణవిఖండితరిపుప్రభుగళస్రవదసృ
క్తతరసప్రకరపూరితపయోధి
సలిలభృజ్జలజభిజ్జలధికల్పకవిక
ర్తనసుతస్తవనీయదానయుతుఁడు

తే. మన్నెమాత్రుండె నిజపాదమంజుకటక
ఘటితపటురత్నపటల విస్ఫుటవిదృశ్య
మానమత్తారిరాజన్యమస్తకుండు
నారభూపాలుఁ డమితసన్నహనబలుఁడు. 57

శా. ఆపృథ్వీపతిసోదరుండు కదురక్ష్మాధీశవర్యుండు దో
షాపంచాస్త్రుఁ డనంతభూషణవిశేషస్ఫూర్తియుం బ్రాప్తల
క్ష్మీపాలత్వముఁగల్గి సజ్జనగణశ్రేయస్కరోద్యోగుఁడై
దీపించున్ శివకేశవాంశజుఁ డనన్ దివ్యప్రభావోన్నతిన్.

సీ. పద్మాప్తపద్మాప్తపద్మాప్తతుల్యుఁ డే
ఘనుఁడు సంపత్కృపాకలితరుచుల
హరిణాంకహరిణాంకహరిణాంకసముఁ డేర
సానాయకుఁడు బలైశ్వర్యకళల
హరిరాజహరిరాజహరిరాజనిభుఁ డేనృ
పాలుండు శౌర్యోక్తిభక్తిరతుల
మకరాంకమకరాంకమకరాంకసదృశుఁ డే
ఘనుఁడు దానాకారగౌరవముల
తే. నతఁడు గుణధాముఁ డభిరాముఁ డర్కధాముఁ
డమితజయభీముఁ డుద్దాముఁ డరివిరాముఁ
డతులవైభవసుత్రాముఁ డనఁగ భద్ర
నాముఁ డలరారుఁ గదురభూనాయకుండు. 59

క. సంగరజయుఁ డగుకదురనృ
పుంగవువాక్కీర్తులలరె భూస్థలిఁ హారజా
టాంగనటద్గాంగరట
ద్భంగాభంగోద్ధనినిదధవళద్యుతులన్. 60

చ. హరనరవాహవహ్నిహరు లాకదురేంద్రుని కీర్తిదానశౌ
ర్యరసకృపావిశేషముల కల్కి కృశించి కురూపిరై సదా
మొరయుచుఁ జాల నల్లనయిభూమిధరంబున మూలచట్ల సా
గరమున విశ్రమింప నొదుగం దిరుగంబడియుండఁ జూడరే.

క. ఆమహిమాధ్యునకుఁ బురం
ధ్రీమణియగు కదురమాంబ దీనావనరై
శ్రీమెఱయ మహిని వర్ధిలు
తామరసాక్షునకు వార్ధితనయ యనంగన్. 62

సీ. తారత్నగర్భాభిధానయయ్యును విభు
నప్పుల బాయి మోయంగఁ జేసెఁ
దాఁ గల్మి యొసఁగెడు తరుణియయ్యును నిజ
ప్రాణేశుఁ బసులకాపరిగఁ జేసెఁ
దా జనకజయయ్యు ధవునిఁ గారడవిలో
జనకవియోగాప్తి నెనయఁ జేసెఁ
దా హైమవతియయ్యుఁ దనమనోనాథునిఁ
బునుకపేరులు దాల్చుకొనఁగఁ జేసె
తే. నని ధరాదేవి నిందిర నవనికన్య
నచలజాతను నిరసించి యాత్మపతికిఁ
గీర్తితాభీష్టవైభవస్ఫూర్తులొసఁగు
వదనజితపూర్ణశశిబింబ కదురమాంబ. 63

తే. పరమగుణశాలికదురనృపాలమౌళి
కదురమాంబికయందు శృంగారనిధుల
నందనులఁ గాంచెఁ గదురభూనాథు నిన్ను
వేంకటాగ్రణినతిదానవిబుధమణిని. 64

చ. ఇననిభ తాడిగోళ్ల కదురేంద్రుని శ్రీకదురావనీశ నీ
యనుజుని వేంకటక్షితివరాగ్రణి నెన్నఁ దరంబె ధాత్రిపై
ననయముఁ దత్ప్రతాపజలజాప్తునిచే వలయాద్రిరాడ్వలం
ఘనమగు శత్రుభూభుజులు గాంతురు సత్పథసౌఖ్యసంపదల్.

సీ. అనిమిషావాససంప్రాప్తిఁ జెందనివారి
కనిమిషావాససంప్రాప్తి యొసఁగ
విషధరస్థలినుండ వెగటైనవారికి
విషధరస్థలినుండ వెఱఁగుమాన్పు

స్వస్థానవిహారణాసహ్యులౌ వారికి
స్వస్థానవిహారణాసహ్యా ముడిపెఁ
దతమహాబిలపదస్థలి లేనివారికిఁ
దతమహాబిలపదస్థితి గడించె
తే. నారతోలుదోల్త డాసి ఱొమ్మదిమి గదిమి
చించి చెండాడి గాసిఁజేసినదియయ్యొ
విమతతతిపట్ల కదురభూవిభుని వేంక
టాగ్రణికరాసి యెంతదయాంబురాశి. 66
చ. సరసతఁ దాడిగోళ్ల పురశాసనుఁడైతగు వేంకటప్రభుం
డరివిజయప్రయాణ సమయానకనాదవిధూతతారకాం
బరమున కాత్మఖడ్గహరిమర్దితశాత్రవహస్తిమస్తకో
ద్ధరుచిరమౌక్తికప్రతతి తారలపెక్కు ఘటించు నిచ్చలున్.67
సీ. నవనవాగతశీతపవనవారమహోగ్ర
దవలవావళి చేత దర్ప ముడిగి
తలతలావృతసుకోకిలకులాననగళ
త్కలకలారభటిచేఁ గడుఁ గలంగి
ప్రసనసారసితసారసరసాశనమత్త
భసలసాధ్వసముచే భంగ మంది
స్మరశరాసనసముద్ధురశరాకులమన
స్సరసరాగముచేత శయ్య నొరగి
తే. ధరణి నెఱఁగింతు రీరీతిఁ దాడిగోళ్ల
కదురవిభువేంకటేంద్రుని కదనధాటి
కలికి దుర్గమ కాననస్థలులఁ బడిన
యాత్మనాథులపైఁతమి నహితసతులు. 68

ఉ. శ్రీనిధి తాడిగోళ్లకదిరీపతినాయని వేంకటకుమా
జాని జయప్రయాణపటుసంభ్రమసంభృత భూరిభేరికా
ధ్వాన మమర్త్యలోకవనితాజనము ల్విని నూతనప్రియా
మానసుఖోన్నతుల్గలుగునో యని యెంతురు సమ్మదంబున్. 69

ఉ. ఆయనుజుం డఖండవిభవాఢ్యుఁ డమందముదం బొనర్ప నా
రాయణపుణ్యమూర్తి వయి రంజిలితీవు శుభైకశాశ్వత
శ్రీయుత తాడిగోళ్లకదిరీపతినాయక వేంకటాంబ య
త్యాయతకీర్తి పూరితదిగంతర పట్టపుదేవి వై తగన్. 70

చ. అమితయశఃపయోధి కదురాధిపుశ్రీకదురక్షితీంద్ర చి
త్రము విను మొక్కవార్త సమరస్థలి దుర్మదవద్విరోధిరా
ట్సమదభవద్భయంకరభుజప్రవిభాసికరాసిసంహతి [కున్.
న్విమతులకంఠరక్తము స్రవించి ద్రవించు మనంబు రంభ

సీ. మేఘుంబు లేనిక్రొమ్మెఱుఁగులు కుముదారి
లేనియొండలు వార్ధి లేనిబాడ
బములు సురాద్రి లేని మణిసానువు లర
ణ్యము లేని దావానలములు కొలను
లేని కెందమ్ములు మ్రాను లేనిచివుళ్లు
గని లేని కెంపులు మనసిజారి
లేనికన్మంటలై లీల నిండెను ధరా
స్థలి నారయ యుష్మత్ప్రతాపరుచులు

తే. దమానసమాకారకారాజదర్పహారణ
రణముఖాభీమభీమాబ్జరమ్యకీర్తి
కీర్తితాలోకలోకైకకీర్తనీయ
ఘనగుణకలాప కదురేంద్రుకదురభూప. 72

క. తతరణమున నీవిమత
క్షితినాథు లనంతధవముఁ? జెందరె భయసం
యుతులై నతులై హతులై
గతకల్మషతాడిగోళ్ల కదురనృపాలా. 73

చ. అమృతము శీతభానుగత మన్నది కాదు తృణస్థితం బటం
చమలమతి న్వచింతురు మహాత్ములు కాదని రేని నీరిపుల్
రమణఁ దదాప్తిమాత్రమున రక్షితులైమను టెట్లు ధాత్రిభూ
రిమహిత తాడిగోళ్ల కదిరీపతినాయక లోకపాలకా. 74

సీ. తనపేరురంబు ద్రొక్కినవాఁడు సిగ్గుచే
సరిగాక తలలెత్తవెఱవ లేదొ
తనతలఁ దన్ని నిల్చినవాఁడు సామ్యంబు
జెందలేక కృశత్వ మంద లేదొ
తన వాలుజడలనుండి నది దీటుకురాక
బెట్టుగాఁ బెను మొఱ్ఱవెట్ట లేదొ
తనుమోచి తిరుగఁజొచ్చినది తుల్యముగాక
ఘనభయంబునఁ బూరిగఱవ లేదొ

తే. తాను సరిచనఁదలఁచి నీధవళకీర్తి
కెనయఁగాలేక సగమయ్యె నీశుఁడతఁడు
వసుధ సర్వజ్ఞుఁ డెట్లు సర్వజ్ఞమౌళి
కంజశరరూప కదురేంద్రు కదురభూప. 75

క. ధర్మగుణకలితమార్గణు
లర్మిలి నీచర్యలెంచ నలరితివౌరా
ధర్మగుణకలితమార్గణ
నిర్మథితవిపక్ష కదురనృపహార్యక్షా. 76

సీ. కావ్యనైపుణిశబ్దగౌరవప్రాగల్భ్య
మర్థావనాసక్తి యతిశయోక్తి
నాటకాలంకార నయమార్గసాంగత్య
సాహిత్యసౌహిత్య సరసముద్ర
సకలప్రబంధవాసన సువాక్ప్రౌఢిమా
న్వితచతుర్విధసత్కవిత్వధాటి
లక్ష్యలక్షణగుణశ్లాఘ్యతాపటిమంబు
నైఘంటికపదానునయనిరూఢి

తే. గనిననీకు నసాధ్యంబె గణుతిసేయ
ధాత్రి శుకసప్తతి యొనర్పఁ దాడిగోళ్ల
ఘనకులకలాపకదురేంద్రకదురభూప
చెలఁగి వాక్ప్రౌఢి చేఁ గృతిసేయుమవని. 77

వ. అని విద్వజ్జనంబు లానతిచ్చిన నేను నమందానందరసభర
భరిత హృదయారవిందుండనై. 78

క. కుంభిన్యాత్మభవాకుచ
కుంభపరీరంభణాత్తకుంకుమపంకో
జ్జృంభితసంకుమదాగురు
శుంభద్వక్షునకు భానుసుతరక్షునకున్. 79

క. బంధురదశకంధరగ
ర్వేంధనజిద్గంధవాహహితునకుఁ బటుద
ర్పాంధకహారబంధునకుఁ గ
బంధాసురనిబిడతిమిరభాస్వంతునకున్. 80

క. చండద్యుతినిభమణిమయ
కుండలున కజాండభాండ కోదండకళా
మండలపండితదనుజా
ఖండలఖండనసమర్థఘన కాండునకున్. 81

క. భర్గేష్వాసనదళనా
నర్గళదృఢ బాహావీర్యునకుఁ బూర్వవచో
మార్గచరిష్ణుమునీశ్వర
వర్గప్రణుతానివార్యవరచర్యునకున్. 82

క. షడ్వదనజనకసుమనో
రాడ్వినుతచరిత్రునకును రాజద్గాత్ర
త్విడ్విజితాదిత్యునకు వి
రాడ్విగ్రహధామునకును రఘురామునకున్. 83

—• కథాప్రారంభము. •—

వ. అభ్యుదయ పరంపరాభివృద్ధిగా నాయొనర్పంబూనిన శుక సప్తతి యనుమహాప్రబంధంబునకుఁ గథాక్రమం బెట్టిదనిన.

క. వెలయు నలఘుప్రభావో
జ్జ్వలుఁ డింద్రప్రస్థపురి నసామాన్యమహః
కలితదృఢబాహుబలని
ర్దళితాహితరాజు ధర్మరాజు ధరిత్రిన్. 85

చ. అతఁ డొకనాఁడు నిండుకొలువై బలవైరిమహోన్నతిస్మరు
త్సుతుఁడుఁ గిరీటి మాద్రితనుజు ల్తనదండన యుండికొల్వరా
జతతికిరీటకోటివిలసన్మణిమంజులదీప్తిపుంజరం
జితచరణుండు ధర్మజుఁడు చెంత వసించినధౌమ్యు నిట్లనున్.

క. తెలివి గలభూసురుండవు
కులగురుఁడవు మాకు మానికుంజర! వినుమీ
యలఘుమతి నొక్క కార్యము
తెలియ న్వివరింపవే సుధీజనతిలకా! 87

ఉ. భామలచిత్తము ల్దెలియ బ్రహ్మకునైన వశంబుగాదు త
త్కామితయత్నము ల్దలఁప ధాత్రి విచిత్రములండ్రు కావున
న్నామది యేతదీయకథనంబు వినం గడఁగె న్మహీసుర
గ్రామణి! యానతిమ్మనుఁడు రాజబిడౌజునితోడ వేడుకన్.

వ. అప్పు డా ధౌమ్యమహర్షివర్యుండు నిరవధికకుతూహల
ధుర్యుండై యిట్లనియె స్త్రీజనంబుల చిత్తంబులు లోకా
తీతదుర్వృత్తంబులు, తదీయకృతసాహసకార్యంబు లని
వార్యంబు లగుట నిక్కువం బిందులకు నొక్క యితిహా
సంబు గలదు. తొల్లి మహాదేవుండు పార్వతీవరారోహ కతి
రహస్యంబున నానతిచ్చినతెఱం గెఱింగించెద సావధానుండ
వై యాకర్ణింపు మని యిట్లనియె. 89

సీ. సౌధాగ్రతలకేళిజాగ్రన్మృగేక్షణా
స్ఫుటదృశ్యమానేంద్రపురవరంబు
జగతీదిదృక్షుభోజగవర్గనిర్గమ
ద్వారాయితస్వచ్ఛవారిఖేయ
మబ్జినీకాంతశుద్ధాంతీభవత్క్రాంత
సంతతోదారకాసారవార
మిందిరాసుతభవ్యమందురానీకర
మ్యామోదకారణారామసీమ

తే. యంద మగు మేరుమందరాహార్యమధ్య
తలమహీమండలమున నుద్దామభీమ
మేదురోద్భటభటసింహనాదచలిత
దిగ్గజవరంబు పద్మావతీపురంబు. 90

క. ఆనగరి న్విభవప్రతి
భానగరిపుఁ డైన చిత్రభానుం డేలు
న్మానక మృదుకరడమరు స
మానకరవ మరుల గిరులయఱుఁతం జేర్పన్. 91

మ. కలలో నైనను బల్కఁ బొంకఁడు సమగ్రక్రోధయోధారిరా
డ్బలముం గన్గొని చీరికిం గొనఁడు దుష్పాండిత్యము ల్నేరఁడు
జ్జ్వలదుజ్జృంభశుభాంగవైఖరుల దేవన్మాత్మకందర్పుఁ డై
తలఁపం జొప్పడుఁ జిత్రభానుఁ డతఁ డేతన్మాత్రుఁ డేచూడఁగన్.

సీ. చంద్రమతీనాథుచందాన నలునిపై
ఖరిఁ బురుకుత్సునిగతిఁ బురూర
వునిమాడ్కి సగరులాగునఁ గార్తవీర్యుని
యనువున గయునట్టు లంబరీషు
పోలుపున శశిబిందువలె నంగుపోలికఁ
బృథునిభాతి మరుత్తురీతి భరతు
కరణి సుహోత్రునిహారువున రఘులీల
రామునిక్రియ భగీరథునిఠేవ

తే. శిబితెఱంగున మాంధాతచెలువమున య
యాతిరీతి దిలీపుమర్యాద రంతి
సరణిఁ బాలించి యలరు నాచక్రవాళ
వసుమతీచక్రమహీవల్లభుండు. 93

మ. అకలంక ప్రతిభా ప్రతాపవిభవుం డా రాజకంఠీరవుం
డొకనాఁ డంతిపురిస్సువర్ణవలభి ప్రోన్నీలమై కెంపుమా
నికపుంబొమ్మల నొప్పు పెండ్లిచవిక న్నీలంపుటాగద్దియం
బికవాణీనికరంబు గొల్వ సుముఖాప్తిన్నిండుకొల్వుండఁగన్.

క. ఇఱుకువలిగుబ్బచన్నుల
యెఱుకుంజవరా లొకర్త యెఱుకో యవ్వా
యెఱుకో యని తనచందం
బెఱుకపడంగా హజార మెలమిం గదిసెన్. 95

వ. అప్పు డప్పడంతుక తెఱం గమ్మహీంద్రుండు పరిచారికాజనం
బులవలన విన నవధరించి సమ్ముఖమ్మునకు రావించిన. 96

సీ. సవరనిపనివన్నె ఱవిక పిక్కటిలంగఁ
గులుకు పాలుబ్బుగుబ్బలు చెలంగ
ముంజేతులను ముఖాంబుజమున నొకవింత
పొలుపు దెల్పెడు పచ్చబొట్టు లెసఁగఁ
గుఱుమాఁపుపయ్యెంట చెఱఁగులో నిడుకొన్న
ముద్దుఁబల్కులచిన్నిబుడుతఁ డమరఁ
దరతరంబులనుండి తనయింట వెలయు పు
త్తడిపైఁడిబుట్టి మస్తమున వెలుఁగ

తే. బొమలసందున నామంబుభూతిపూఁత
సొన్నొసఁటఁ బుక్కిట విడెంబు కన్నుఁగొనలఁ
గాటుక రహింప వచ్చి యాక్ష్మాతలేంద్రు
చరణముల కొరగా మ్రొక్కి చక్క నిల్చి. 97

క. ఇది దారికట్టు మొనక
ట్టిది కాంతావశ్యకరణ మిది నీమది కిం

పాదవించు నో నరేశ్వర!
పదిలం బని తెల్పి కొన్ని బదనిక లొసఁగెన్. 98

క. తలఁపున నిది గారద మని
తలఁపకుమా సింగఁ దల్లతటిగొండ దరిన్
దలమోచి తెచ్చినవి యివి
తలనుంచుము పసిఁడితాయెతల నుంచి నృపా! 99

వ. అని విన్నవించిన యమ్మత్తకాశినీకరాంబురుహాదత్తం బగు
నయ్యుత్తమదివ్యౌషధత్రయంబు రయంబునం గ్రహించి
కరుణావలోకనపరుండై ప్రియవినయగంభీరభాషణంబుల
నిట్టు లనియె. 100

శా. ఏయేభూములు చూచినావె కొరవంజీ రూపలావణ్యరే
ఖాయుక్తిం దగు కొమ్మ లెందుఁ గల రీక్ష్మామండలిన్ హావభా
వాయత్తైకవిలాసవైఖరుల మేలందెవ్వరిం జెందు న [గన్.
య్యాయావార్తలు, తెల్పవే మది కమందానందముం జెందఁ

వ. అనిన విని యితండు చతుర్విధనాయికానాయకుండును బహు
విధశృంగారశేఖరుండును సకలకలాధురంధరుండు నగు నని
తనమనంబున వితర్కించుకొని యతని కిట్లనియె. 102

సీ. కల్కిచిల్కలపోల్కిఁ గనుపట్టు శృంగార
నటన గుల్కెడుతూర్పునాటి చెలులఁ
బలుగడిగిన ముత్యములఁ బోలి గరగరి
కలు వహించిన పాండ్యకమలముఖులఁ
జిత్రరేఖలఁ దొరసిలుచక్కఁదనముల
రాణించు కన్నడరాజ్యసతులఁ

బగడంపు జిగిసొంపు తగుతనుద్యుతి పెంపు
నలరెడు యవనశీతాంశుముఖులఁ

తే. గుందనంపుసలాకలయంద మొందు
నంధ్రకన్యల నిదిగాక యంగవంగ
కుకురుసౌవీరసౌరాష్ట్రకోకకుచల
వింతలన్నియుఁ గనుఁగొంటి విను నరేంద్ర! 103

తే. దేవ నవఖండమండలశ్రీవిజృంభ
మాణ మగునివ్వసుధఁ గల్గుమానవతుల
వరుస నందఱఁ గనుఁగొంటి వారిలోన
రేఖ గలయొక్కచెలి నేర్పరింతు వినుము. 104

ఉ. ఈనగరీవతంసముననే తగువైశ్యుఁ డొకండు శాశ్వత
శ్రీనిధిగేహుఁ డై మదనసేనుఁ డనంగలఁ డద్భుతైకశో
భానవమోహనాకృతి ప్రభావతి వానిపురంధ్రి యొప్పు నో
మానవతీమనోజ! యసమానవయఃపరిపాకవైఖరిన్. 105

మ. దాని ఘనాఘనద్యుతివితానకనద్ఘనకేశపాశముం
దాని లసద్బిసప్రసవధాళధళీచకితేక్షణంబులుం
దాని సుగంధగంధిలసుధారసబంధురమందహాసము
న్మానవనాథ! మెచ్చుటకు మర్త్యు లమర్త్యులునైన శక్తులే.

క. ఆమృదులోరువిలాసం
బామోహనముఖవికాస మాదరహాసం
బామెడ యానడ యాజడ
యామేని మెఱుంగురంగు నలవియె పొగడన్. 107

సీ. భుగభుగ వాసింపఁ బోసఁగు పుత్తడిబొమ్మ
మాటాడ నేర్చిన మణిశలాక
కలికి చేఁతలనొప్పు కమ్మక్రొవ్విరిబంతి
తగుజీవకళల చిత్తరువుప్రతిమ
గమనశృంగారంబు గనుపట్టు లతకూన
కలదొలంగని తొలకరిమెఱుంగు
కరచరణాంగసంగతి గన్న శశిరేఖ
హావభావములఁ జెన్నలరు సరసి
తే. యగునని గణింప వినుతింప నలవిగాదు
దానిచరణాబ్జనఖరేఖతోనుబోలఁ
గలరె యీలోకమున నున్న కాంతలెల్ల
విను మహీనాథ యేమని విన్నవింతు. 108

క. ఒకపాటిపేదసంసా
రికిఁ దగ దమ్ముద్దుగుమ్మ రిపురాణ్మణిమ
స్తకమకుటఘటితనవర
త్నకళాచకచకితచరణునకుఁ గాక నృపా! 109

క. అని విన్నవించినంతనె
మనమున నుప్పొంగి వైశ్యమహిళానవమో
హానరూపరేఖవిభవము
విని విస్మయ మంది మోహవిహ్వలమతి యై. 110

తే. ఎఱుకవగలాఁడి కోరినవెల్ల నొసఁగి
ప్రియవచోవైభవంబు గాన్పింపఁ బనిచి
కొలువు చాలించి బోటికఁ ల్గొలువ నంతి
పురి నొకానొక మణిసౌధమున వసించె. 111

ఉ. అంతట నవ్వణిగ్వరుని యంగనపైఁ దమి హెచ్చి యమ్మహీ
కాంతపురందరుండు రతికాంతధనుర్లతికావిముక్తదు
ర్దాంతశరాళికి న్మదమరాళికిఁ జండతరాళి కెంతయుం
జింతిలి వేదనావశవిశీర్ణమతి న్విరహార్తి నొందుచున్. 112

సీ. చెక్కిటఁ జేయి సేర్చి చింతాకులాత్ముఁడై
వనిత నే క్రియఁ దెత్తునని తలంచు
నిట్టూర్పు నిగిడించు నేఁ డయో శుకపికా
ర్భటికి కోర్వలేనంచుఁ బలవరించుఁ
దనలోన తానేమొ తలయూఁచుకొని మెచ్చుఁ
గలవరించుచు బయ ల్గౌఁగిలించుఁ
జిత్తరువుననున్న చెలువంపుఁబ్రతిమ న
ల్లదె ప్రభావతియంచు మదిఁ దలంచు

తే. నించు విలువంచి విరితూపు లేర్పరించి
పచ్చవన్నియచిల్కబాబావజీరుఁ
డుల్ల ముల్లోలముగఁ జేయఁ దల్లడించు
రాజముఖమీఁదిబాళి నారాజమౌళి. 113

ఉ. ఎప్పుడు చూడఁ గల్గునొకొ యిందుముఖీవదనారవింద మే
నెప్పుడు విందునో తెలియ దేణవిలోచన కల్కిపల్కు లిం
కెప్పుడు కౌఁగిలింతు నలయింతి కుచాద్రులురంబు సోఁక నా
కప్పుడుగాదె సౌఖ్యపర మందుటలంచు మదిం గణించుచున్.

క. ఉల్లము బెగడ ధరిత్రీ
వల్లభుఁ డిట్లున్నవేళ వనితామణులం
దెల్లగుణంబుల కిరవగు
పల్లవి యను పేరుగలుగుభామ సుబుద్ధిన్. 115

సీ. వసుమతీశ్వరుఁ డున్న దెసఁ జూచి పావడ
చెఱఁగున నెమ్మోము చెమట దుడిచి
సిగ పొందుగ నమర్చి చిన్నారివిడి కెంపు
తాయెతుల్చుట్టి కుళ్లాయి వెట్టి
చెవులయొంటులఁ జక్కసవరించి ముక్తావి
చిత్రహారంబుల చిక్కుఁదీర్చి
కలపం బలంది బంగరుగట్టికమ్ముల
వలిపె దుప్పటి వలివా టొనర్చి
తే. కేలుదమ్మికిఁ గపురబాగాలుఁ బండు
టాకుమడుపులు నొసఁగి లోకాభిరామ
వార్త లాకర్ణ్ని నొడివి యప్పార్థివేంద్రుఁ
బలుదెఱంగుల నలరించి పలికె నపుడు. 116

క. స్వామి యవధారు మీమదిఁ
గామించు మనోరథంబుఁ గడతేర్చెద నిం
కేమిటికిఁ జింత యన విని
భామామకరధ్వజుండు పల్లవి కనియెన్. 117

తే. వైశ్యభామిని లావణ్యవైభవంబు
విని విరహవార్ధి మునుఁగున న్మనుప నెట్టు
లంటు చేసెదో యమ్మచెప్పకంటి ననుచు
నిచ్చక మొనర్చి యుడుగర లిచ్చి పనుప 118

మ. చని యప్పల్లవి వైశ్యవల్లభుని భాస్వద్దివ్యగేహాంతరం
బున వర్తిల్లు ప్రభావతిం గనఁ దదంభోజాతరాజావలం
బనసౌభాగ్యము గన్న ధన్యవు ననుం బాటించి యేతేఱ నే
మి నిమిత్తంబో యటంచు నిర్మలసుధోర్మివైఖరిం బల్కనన్.

క. నినుఁ జూడఁగోరి వచ్చితి
వనవుడు సంతోషమయ్యె నని మణిపీఠిం
దను నిలుప రాజదూతిక
యనియెఁ బ్రభావతికి సముచితాయత్తమతిన్. 120

తే. ఎల్ల సౌభాగ్యములు గలయింట వెలసి
మిగులఁ జక్కనివారిలోఁ దగినదాన
వగుదు నీబంధుజనము నిన్నభినుతింపఁ
గాఁపురము చేసితివి మేలు కమలగంధి. 121

వ. అదియునుం గాక పురాణదంపతు లగునీయత్తమామల సుమతిహారదత్తుల నాదరించు నీవివేకంబునకు మెచ్చితి సాత్వాన్మనోజ్ఞం బగు నీమనోహరున కనుగుణం బగునంత రంగంబునకు సంతోషించితి గురుబుధ బాంధవదాసదాసీ జనంబులం బోషించునీమహత్త్వంబుఁ గొనియాడ శక్యం బగునే యని వెండియు. 122

సీ. గుట్టుతో సంసారి మట్టునఁ జొట్టాలఁ
దనియింతు వని హారదత్తుతోడ
ఘనురాల చల్లనికడుపుదానవు నీవు
సుకృతశాలిని వంచు సుమతితోడ
మదనసేనుఁ డనంగ మఱి నీకె తగు నెంత
చెలువుఁడ వని దానిసెట్టితోడ
విశ్వాసమున నింట వెలయుపాటిల్లఁ బూ
నెద రంచుఁ దగిన దానిసెలతోడ
తే. నిచ్చక మొనర్చి హితవరియేపుచూపి
గౌరవ గల్పించుకొని పరిశుద్ధురాలి

వలెనె తాఁ బోనిచో సారెపిలువనంపు
మచ్చిక యొనర్చె నమ్ముదిమాయలాఁడి. 123

క. అంత నొకనాఁడు రజనీ
కాంతశిలాఘటిత వేదికామధ్యమునం
గొంతతడ వుండి తగనే
కాంతం బగువేళ వైశ్యకామిని కనియెన్. 124

క. ఓమధురవాణి నీమను
వేమిటనుం గడమ గాక యెంతయు నొప్పెం
దామసుఁ డగువాగ్వనితా
కాముం డొకకొంత కొదవ గల్పించెఁ గదా! 125

వ. అది యె ట్లంటేని. 126

సీ. బింబోష్ఠి నీచంద్రబింబాననము వాని
బెడఁగునోటను ముద్దువెట్టఁదగునె
కాంత నీ సిబ్బెంపుగబ్బిగుబ్బలు వాని
పరుసుచేతుల నొత్తిపట్టఁ దగునె
యబల నీకనకోపమాంగవల్లరి వాని
కటికుమే నంటంగ నొఱయఁ దగునె
రామ నీమధురాధరప్రవాళము వాని
వికటదంతముల కొప్పింపఁ దగునె

తే. కొమ్మరో కుందనపుఁ గీలుబొమ్మకరణి
నొఱపుగలదాన వీవు వానరమువంటి
మగనితోఁ గూడి రతికేళిఁ బొగులఁ దగునె
తగదుగా ధాత యీరీతి తగులుసేయ. 127

తే. తానుభవింప నేరక తగిన ఘనుని
దండ నుండంగనీక నిధానమునకు
బూచి కాచుక యున్నట్లు పువ్వుఁబోఁడి
యెట్లు సంగత మయ్యె నీ కిట్టిమగఁడు. 128

వ. వినను మొకదవగా దిందుల కొక్క మహోపాయంబు
విచారించితి వినుము. 129

చ. వలపులతేనికి న్నవతువచ్చు విలాసము గల్గి యెల్ల వి
ద్యలఁ గలమేలిమిం దెలిసి యంగనలం గరఁగింప నేర్చి కో
ర్కులు సమకూర్పఁ జాలి కడుఁ గొండొకప్రాయము గల్గు
వాని ని, న్తులతరభోగభాగ్యములు చొప్పడ నీకొనగూర్తు
మానినీ! 130

క. అతని వివరింతు విను నీ
మతికి న్నమ్మతి యొనర్చు మనరాజు జగ
ద్ధితసుప్రతాపభాస్వ
త్ప్రతిభాభానుండు చిత్రభానుం డబలా! 131

సీ. భావజ్ఞమాళి ధాత్రీవరారోహావ
హాస్తలైకైక బాహార్గళుండు
చల్లనిరాజు సాక్షాత్కారనవమోహ
నాంగసౌందర్య లీలాంగభవుఁడు
దాక్షిణ్యశాలి యౌదార్యధైర్యావార్య
సకలసద్గుణగణార్ణవపరుండు
చేపట్టుఁగుంచ యుక్షణరంగదభంగ
శృంగారశాస్త్రప్రసంగలోలుఁ

తే. దమ్మహారాజదేవేంద్రుఁ డంతరంగ
మెల్ల నీసొమ్ముగ నొనర్చ నేమితపము
చేసితివొ నాపలుకొకింత చిత్తగించి
తలఁపు నెఱవేర్చు కొనవమ్మ కలికి కొమ్మ. 132

వ. అనిన విని సంభ్రమభయవిస్మయాక్రాంతం బగునిజస్వాంతంబు
నం గొంతతడవు విచారించి దరస్మితవ్రీడాభరంబు లీడుకో
డాడ వదనారవిందం బొకించుక వాంచి పంచశరశరప్రాయ
కటాక్షాంచలంబుల నొక్కించుక చాంచల్యం బంకురింప
నచ్చంచలాక్షి రాజదూతి కి ట్లనియె. 133

క. ఏనింతనాఁటి నుండియు
మానవతులలోన మిగుల మానవతిని నై
యీనాఁటికిఁ గడచితి నికఁ
నానోఁచిననోము లే మొనర్పం గలవో. 134

వ. అదియునుం గాక. 135

తే. అత్తయును మామ తలవరులై మెలంగ
మగఁడు పులివంటివాఁడు నెవ్వగ యొనర్ప
నమ్మ! యేఁ జెల్ల! యిక్కార్యమమరుటెట్లు
చాలుఁ జాలింపుమిఁక నీప్రసంగమనిన. 136

వ. విని తదీయవచనంబున స్వప్రయోజనావకాశం బయ్యె నని
తలంచి తదనుగుణం బగునట్లుగాఁ బల్లవి యి ట్లనియె. 137

ఉ. ఎక్కడి యత్తమామలు నికెవ్వరుఁ డెక్కడ వంశవర్తనం
బెక్కడ దొడ్డుకొం చెమునుటెక్కడనోలలితాంగిమోహము
న్నెక్కొనఁ జక్కనయ్య నొకనిం బిగికౌఁగిటఁ జేర్చి పెంపుసొం
పెక్కని దేటి ప్రాయ మిది యెన్నఁటికిం గలుగంగ నేర్చునే.

సీ. మగని ప్రక్కనె యుండి తగఁ జేరి జోకొట్టి
మోసపుచ్చని దేటి ముద్దరాలు
పసులగోడలనైన వసుధనిచ్చిన లేక
యొక్క నేరని దేటి యొప్పులాఁడి
తలవరు ల్గనుఁగొన్నఁ దప్పు నొప్పు ఘటించి
బొంక నేరని దేటి పువ్వుఁబోఁడి
దొరలు గద్దింపఁ గల్లరివార్త నిజముగా
నిర్వహింపని దేటి నీటుక త్తె
తే. యుత్తమామల గృహకర్త లగుచు మెలఁగు
నట్టిధూర్తుల నెల్ల నోరదిమి గదిమి
పొంచి యుపనాథుతోడఁ గ్రీడించి మించి
చక్కటికి దిద్దుకొనని దేసరసురాలు. 139

తే. ఆఁడుపుట్టునఁ బుట్టి యింతంతయైన
దిట్ట గాకున్న నది కడతేలు టెట్లు
చేలతనమున నీవింత గోలవేని
మానుమోబాల యిఁక నిన్నిమాట లేల. 140

వ. అనినఁ బులకానుషంగం బగునిజాంగంబువలన నంగీకృతభావం బెఱింగింప నయ్యంగనారత్నంబునకు నంగనాచియగు రాజదూతిక మఱియు మఱియు బోధించి చంద్రికాసక్తచకోరకంబునుంబోలె వైశ్యభామ కెదురుచూచుచున్న రాజపుంగవునకుఁ దదీయకథావృత్తాంతం బెఱిఁగింప మరలి చనునెడ నవ్వణిగ్వరునకు దైవయోగంబున నతిదూర ప్రయాణంబు సంభవించిన. 141

చ తనయిలువేల్పులై మెలఁగు తల్లికిఁ దంద్రికి భక్తియుక్తివం

దన మొనరించి ప్రాణసమతం దగు పెంపుడు ముద్దుఁజిల్క నె
మ్మన మలరించి విద్యుదుపమానశుభాకృతి నా ప్రభావతిం
గనుఁగొని పోయి రాఁదగిన కార్యముఁ దెల్ప నవీనదైన్యయై.

సీ. మలయుచో మధురాతిమధురాధరల వాఁడి
చిన్నారి గోరు నీచెక్కుమీఁద
నానుచో రంగస్థలాబ్జగంధులగబ్బి
మెఱుఁగుఁజందోయి నీయురముమీఁద
మించుచోఁ గాంచికాచంచలాక్షుల ముద్దు
మొనపంటిగంటు నీమోవిమీఁదఁ
జేరుచో నెల్లూరు నారీమణుల కెంపు
పసమించు నడుగు నీనొసఁటిమీఁదఁ

తే. నింట నుండిన నీసౌఖ్య మేల కల్లు
ననుచుఁ గన్నుల నూఁరార్చి యక్కుఁ జేర్చి
మోవిచిగురంట నొక్కి తమ్మల మొసంగి
పోయిరమ్మని పనిచె నప్పువ్వుఁబోఁడి. 143

క. ఈరీతి వణిగ్వల్లభుఁ
డారూఢిగ నోడ జేర మరిగినతఱి న
వ్వారిజముఖి కంతుశరా
సారవినిర్ఘాతజాతసంతాపమతిన్. 144

చ. మునుకొని మేరమీఱు వలపుం దనముం గలత్రోవ చూపఁగా
వెనుక రతీశ్వరుండు పదవే యని యొత్తులు వెట్ట నెమ్మదిం
బెనఁగొను లజ్జయుం బోదయుభీతియుఁ దన్నరికట్ట నంతలో
నినుఁ డపరాంబుధిస్నునిఁగె నీవెతలం గనలేని కైవడిన్. 145

తే. చరమదిగ్భామినీమనోహారతరాంగ
రాగవైఖరి మెఱసె సాంధ్యరాగ మెసఁగెఁ
గుసుమితనవీనజాతీనికుంజరీతి
నుడుగణంబులతోఁగూడ నొప్పె నభము. 146

క. తగనప్పు డజాండంబున
నిగిడెం గాఢాంధకారనిబిడమరీచుల్
జిగి కుందనంపుబరణి
న్మృగమదపంకంబుఁ గలయనించిన కరణిన్. 147

వ. అప్పు డయ్యొప్పులకుప్ప యగుప్రభావతీసతి విలాసవతీరతీ
శ్వరుం డగు నమ్మహీశ్వరునితో ననంగసంగరవాంఛ తరంగి
తంబై తురంగలించు తమకంబున. 148

సీ. నానావిధద్రవ్యనవ్యసంభారము
ల్గలగృహంబులకు బీగము లమర్చి
మొదవుల నన్నింటిఁ బిదికిన పాల్గాచి
యొనరఁ దోడంటుతో నుట్టిఁ బెట్టి
పనులు దీర్చిన తొత్తుపడుచుల నిష్టాన్న
తృప్తినొందఁగఁ జేసి యిండ్ల కనిచి
యత్తమామలు సుఖాయత్తులై పవళింప
మృదుపదంబులనొత్తి నిదురవుచ్చి
తే. జలక మొనరించి జిలుఁగు మేల్వలువ గట్టి
కలప మలఁది మితాహారకలనఁ దేలి
వీడియం బందుకొని యొక్కయూడిగంపు
బుడుత తనవెంట నడువ నప్పువ్వుఁబోఁడి. 149

క. తనకుం బ్రాణపదంబును
దనయునకుం జెలియుఁ దనకు దైవం బగుచుం
దనరు తనరాజకీరముఁ
గని యవ్వలఁ జనుట తగినకార్యం బనుచున్. 150

తే. కనకమణిపంజరశుకాగ్రగణ్యుఁ జేరి
కోరి యాత్మీయగాథాప్రకార మెల్ల
మెల్ల మెల్లన దరహాస ముల్లసిల్ల
నంతయును దెల్పఁ జిల్క యత్యాగ్రహమున. 151

క. కటకటఁబడి పక్షద్వయ
పుటచలన మొనర్చి మిగులఁ బొగులుచు మదిలో
నిటు నటు దెలియని చింతా
కుటిలస్థితి నింతి కనియెఁ గోప మెలర్పన్. 152

క. ఓహరిణనయన "స్వామి
ద్రోహ మిదంభార" మనుచుఁ దొలుతనె విబుధ
వ్యూహంబు పలుక వినమే
యోహో యీమాట వినఁగ నర్హమె మాకున్. 153

ఉ. *ఓవరవైశ్యవంశకలశోదధికల్పలతా లతాంగి నీ
వోవనివారిముందఱ నయో మగనిం గడకాళ్లఁ ద్రోచి నేఁ
డీవసుధేశునిం గలయ నెంచితి వెట్లు? పతివ్రతామణు
ల్యావులు పుత్తురమ్మ తలవంపులు చేయుదురమ్మ జాతికిన్.

సీ. దశకంధరుని మోహదశ విచారించెనే
సకలజగన్మాత జనకజాత

* ఓవరవైశ్యవంశకలశోదధిచారుహిమాంశురేఖ—శబ్దరత్నాకరము.

నవాంబుజభూపాలు మన్నన కొప్పుగానియునే
స్త్రీరత్నమైన శచీపురంధ్రి
యల సింహబలుని మాయలఁ జిక్కి చొక్కనే
విపులసద్గుణమాన్య ద్రుపదకన్య
శబరాధిపునిదురాశలకు లోనయ్యెనే
రతినిభాకృతి భీమరాజపుత్రి
తే. తొల్లిటి మహాపతివ్రతల్ దుర్మదాంధ
కాపురుషు లంగభవశరాఘాత వికల
చిత్తులై తమ్ముఁ జేరి యాచించినపుడు
సిగ్గు వోనాడుకొనిరఁటే చిగురుఁబోఁడి. 155

ఆ. ప్రాణహాని మానభంగంబు నగు నన
కెంతపనికిఁ జొచ్చితే మృగాక్షి
జగతి నీమనంబు "తెగువయే దేవేంద్ర
పదవి" యనెడుసుద్దిఁ బొదలఁబోలు. 156

క. పతిభక్తి గలుగుసతికిఁ
వ్రతములతో గొడవ యేల వఱలుసుకృతముల్
పతిభక్తి లేని చెనఁటికి
వ్రతములు చను వేయి యొక్కవ్యభిచారమునన్. 157

వ. కావునఁ గులాంగనాతిలకంబునకుఁ గలకంఠీసముచిత కృత్యంబు పాతివ్రత్యంబు నీవు వైపరీత్యం బగుప్రయోజనం బాచరించితి విట్టిన నిహపరంబులకు దూరం బగుదు వని సుభాషితంబులు పచరించిన నవ్వచనంబులు కర్ణపుటంబులకు జిలుఁగుటంపములుకులపొలుపు దెలుపఁ గలికి యులికిపడి యా క్షేపణంబుల నాకుకుఁజికణంబులు చిలుకఁ జిలుకం గనుం

గొనిన నప్పతంగపుంగవం బక్కటా! యిక్కురంగనయన కనంగతత్త్వంబు సంభవించె నిది పామంబునం గాని చక్కం బడ దని తలంచి లంబికావలంబనమహాయోగిచందంబునఁ గొండొకతడవు నిశ్చలధ్యాన పరాయణుం డై యుండి వెండియు నయ్యంగన కి ట్లనియె. 158

క. వినవమ్మ భామినీమణి
మనమున నీ కితరసంగమము ప్రియ మైన
న్మను గొంతి కమలబాంధవు
నెనసియుఁ బోన మెఱుఁగునట్లనే వర్తిలుమీ. 159

తే. కాక తలపెట్టిగొని యల గౌతమాంగ
నామణి సురేంద్రు నొకనాఁడు నంటుచేసి
యాపదలఁ జెంది సకలలోకాపవాద
మొందు టెఱుఁగవె యట్లు గాకుండవలయు. 160

క. నీపట్టు గలుగువాఁ డై
చేపట్టుంగుంచ మైన చెలువుని నొకనిం
జేపట్టి రతులఁ దేలక
యేపట్టున రాజు నిచ్చయించితి వబలా. 161

సీ. రాజులు కుటిలసర్పమహోగ్రతరమూర్తు
లధరబింబము పంట నదుము టెట్లు
సార్వభౌములు చండశార్దూలసమచిత్తు
లించు వేడుకఁ గౌఁగిలించు టెట్లు
*కువలయాధీశ్వరు ల్దవహుతాశనకల్పు
లండనుప్పొంగి పరుండు టెట్లు

* అవనీతలేశ్వరులాహుతాశనకోపులు—పాఠాంతరము.

నరవరేణ్యులు భద్రకరిమదాంధమనీషు
లెనసి బంధరతాప్తిఁ బెనఁగుకొట్లు
తే. చక్రవర్తులు మానసిర్వక్రవర్త
లతులతరగాఢసురతవేళాతివేల
తాడనచపేటము లోనర్పఁ దలఁచుకొట్లు
తెలిసి కలయికలోనఁగూడ మెలఁగవమ్మ. 162
క. వారలగుణానుగుణముగ
వారక కనుగలిగి నడుచువారల కెలమిన్
శ్రీరంజిలు జయ మొదవు ను
దారత నీవదు నెఱింగి యలవడు మబలా. 163
వ. ఇట్లుఱంగునఁ దత్తరంబు లేక వర్తిల్లుమని విన్నవించిన. 164
క. అభినవవినీతివార్తా
విభవం బభిరామశీల వినుచున్న తఱిన్
నభము నభమైనఁ గనుఁగొని
యిభగామిని నాఁటి కరిగి యిలుసేరుటయున్. 165
వ. అంత నద్ధరాకాంతుండు తదనంతరకథాక్రమం బెట్టిది యానతిమ్మనుడు. 166
తే. అవధరింపుము సకలరాజాధిరాజ
నతపదాంభోజుఁ డగు ధర్మనందనునకు
పరసవైదికలౌకికాచారవిహిత
హితకథారమ్యుఁ డగు ధౌమ్యుఁ డిట్టులనియె. 167
క. ఆగుణవతి మఱునాఁ డను
రాగాప్తిన్ రాత్రివేళ రమణీయకళా

భోగశుభాకృతి రతికి
శ్రీగులుక రాజసేవ సేయుట కెలమిన్. 163

చ. కలువలు కొప్పున న్నగు మొగంబునఁ గస్తురిబొట్టు పట్టుకు
చ్చలయును జంద్రకావిబురుసాపనివల్వయు మైరహింపఁగా
నలవడు మేల్మినుంగుపయి నంగరుచిచ్ఛట లొప్ప నప్పు డా
కలికి రమాకుమారు తురగంబుకడం దగఁ జేరె నంతటన్.

తే. చిలుక ముద్దులు చిలుక రాజీవనయన
నునుసయించి వచించు నోయబల నృపకు
లేంద్రుఁ గదిసెద నని వచ్చు టేనెఱుఁగుదు
సుభికి చనఁదగ దితిహాస మొకటి వినుము. 170

## ౼ మొదటికథ. ౼

క. అనఁగా ననఁగా నొకపుర
మొనరుం జంద్రవతి యనఁగ సుద్యోతవినూ
తనఖద్యోతనికేతన
ఘనకేతనరుచిరకనకకలశం బగుచున్ 171

తే. అన్నగరమేలు రత్నాకరాహ్వయుండు
వికటమత్తాహితవిఘాలుఁ డొకనృపాలుఁ
డతని నగరున నొదకాఁ డగుచు నొకఁడు
వెలయు వసుమంతుఁ డనుగొర చెలువుమీఱ. 172

వ. వెండియు నయ్యఖండతరసంపత్కుబేరుం డగునతండు. 173

శా. ఏయూరం దనయంగడు ల్నెఱయ నేయేబేరులెందైన నా
త్మాయత్తైకధనంబు సంచి మొదలై యత్యార్జనం బొందఁగా
శ్రేయఃకీర్తులు సంటిఘుల్లఁ దను సుశ్రీమించఁగా నిల్పె న[నన్.
య్యాయం బేర్పడఁ గోటికిం బడగ లెత్తైనం బ్రమోదంబు

చ. వలసిన వేషము త్తెలియవచ్చినవారును వాదుగల్గువా
రలు మఱి గుత్తగొల్లలును రత్నపరీక్షలవారుఁ గార్యము
ల్గలిగిన యింగిలీసుల ముఖాములుఁ జెంగట నుల్లసిల్లఁగాఁ
గొలువుననుండుఁ జూపఱలకుం గనుపండువు సంఘటిల్లఁగాన్.

క. *ఈళియు విళంగయును బం
గాళియు మొదలైన పేరుగలదీవులలో
మేలైనసరకు లాతని
కౌలునదిగు మాటనిజము గలవాఁ డగుటన్. 176

తే. అతనివలన మహీదేవుఁ డచట నొక్కఁ
డలఘువిద్యాధురంధరుఁ డగుఘనుండు
తగుఁ గళావంతుఁ డనువాఁడు తలఁప నతని
సరసవాక్ప్రౌఢి దొరలెల్ల సన్నుతింప. 177

సీ. వాళిపుట్టించు సుద్యత్సుధారసధార
లుప్పతిల్లఁ గవిత్వ ముగ్గడించి
రక్తిఁ గల్పించుఁ గర్ణరసాయనము గాఁగ
సమధికస్ఫూర్తి గీతములువాడి
యింపొనర్చు ధరాతలేశ్వరవరసభా
స్థలి సత్ప్రసంగవార్తలు ఘటించి
యద్భుతం బొసఁగు శబ్దార్థవైచిత్రిని
బంధనకావ్యవైభవము నొడివి

తే. యింతమాత్రంబె కాదు శ్రీమంతుఁడును ని
తాంతశుభవంతుఁ డగువసుమంతుఁ డలర

* ఈళియుం విళింద యును బం, గాళియుం.

దండ నౌకవేళ నీతిసంధానలీల
బుద్ధులన్నియుఁ దెల్పు నప్పుడమివేల్పు. 178

క. ఈరీతి సకలధర్మ*వి
చారుం డగునతనిమాట జవదాఁటక య
గ్గౌర మనుచున్నఁ దన్నగ
రీరత్నం బేలునట్టి నృపవరుఁ డెలమిన్. 179

తే. మంతుకెక్కిన యవ్వసుమంతు నునన
యించి ప్రియభాషణంబుల హితవొనర్చి
జలధి కవ్వలదీవులఁ గలసమస్త
వస్తువులు బొక్కసముఁ జేర్పవలయు ననుడు. 180

ఉ. రాజొనరించు మన్ననకు రంజిలి యవ్వసుమంతుఁ డష్టది
గ్రాజమనోభయంకరపరాక్రముఁ డానృపుతోడ నేన య
వ్యాజత దీవికేగి కలవస్తువు లన్నియుఁ దెత్తుఁ బంపుమో
రాజకులేంద్ర యంచు సుకరంబున మున్ను వచించిపిమ్మటన్.

క. తననగరుఁ జేరి సమధిక
ధనధాన్యసుపుత్రమిత్రదారాలయమం
దనమైన కాఁపురం బిది
యను వగునే విడిచి చనుట కని చింతిలుచున్. 182

ఉ. కారుమెఱుంగురాచిలుక కస్తురివీణ పదాఱువన్నె బం
గారము రస్తకుప్ప తెలిగంబుర వెన్నెలలోని తేట యొ
య్యారపుఁదెంకి యందముల కన్నిటికిం దగుపుట్టుఁగొమ్మ సిం
గారపుదొంతి యైనకులకాంతన యో యొడఁబాయనేర్తునే.

---

* విశారదుఁడగు—శబ్దరత్నాకరము.

తే. అనుచు మదిలోనఁ దలపోసి యడలునంతఁ
జెంతనాసీనుఁ డగుకలావంతుఁ డనియె
దొరలచెంగట వెనుకముందును దలంప
కార్యుఁడు వచింపఁ దగునె యేకార్యమైన. 184

క. మునుకొని తత్ప్రక్రితంబును
దనశక్తియు దేశకాలధర్మము నృపుప
ర్తనమును రాణువసంచును
గని మాటాడంగవలయుఁ గద సభలోనన్. 185

వ. ఇత్తెఱంగునం బ్రవర్తింపక దైవయోగంబువలనఁ బ్రమా
దంబని తలంపక రాజసన్మానంబునకు నుబ్బి తబ్బిబ్బుగాఁ బచ
రించిన భవద్వచనం బమోఘంబు గావింపవలయుం గాక
నిరర్థకం బొనరించినం గొదవ యగుంగదా సకలజనశ్రేయ
స్కరంబును స్వకీయ జనజీవనాధారంబును బహుప్రసిద్ధి
యునుం గలుగునట్లుగా రాజోచితకార్యంబు నిర్వహింపు
మని విన్నవించిన. 186

తే. సమ్మదంబున వసుమంతుఁ డుమ్మలించి
కూర్మిబంధుల నందఱఁ గుస్తరించి
గోలయుఁ బతివ్రతాధర్మశీల యగుచుఁ
బ్రాణపదమైన యిల్లాలిపజ్జఁ జేరి. 187

చ. మది వెతఁజెంద బేడిసల మార్కొనుకన్నులు నీరుబుగ్గలై
పొదలఁగ ఘర్మబిందుపరిపూర్ణతనూలత కంపమొందఁగా
మృదుమధురోక్తి తొట్రుగొన మేలుకవంబడ వెచ్చుమార్చున
మ్మదవతి నాదరించి వసుమంతుఁడు దా వలనాఁటి వేకువన్

క. పరికరముల మంకెనలును
బరిచారకు లరిదిపనులపట్టుగుడారుల్
సరిచేరు లైనగౌరలు
దొరయం జనవిభ్రుఁ డతనితో ని ట్లనియెన్. 189

క. చనుము బహుశ్రేయస్థితిఁ
గని పునరావృత్తి మహిమ గలిగి శుభాప్తిఁ
మను మింకొక్కటి తెల్పెద
వినుము మదీయప్రసంగ వివశాత్ముఁడవై. 190

తే. అతిరయంబున నొకకార్య మాచరించు
నతనియవివేక మఖిలాపదాస్పదంబు
తెలిసి సత్కార్యభాగవర్ధిష్ణుఁ డైన
ప్రాజ్ఞుఁడు కృతప్రలబ్ధసంపదలఁ బొదలు. 191

మ. అని పల్కన్విని యేతదర్థకృతపద్యం బప్డు తాళీదళం, బున
వ్రాయించి మెఱుంగుకత్తి గొఱలోఁ బొందించి తానత్త
ఱిం, జని పొంతం గనియె న్మహానటజటాఝాటస్ఫురన్నిర్గళ
ద్ఘనధారాపతనప్రకంపితమహాత్మాభాగ భాగీరథిన్. 192

వ. కని యప్పు డప్పుణ్యతరంగిణీజలంబులఁ గృతస్నానదానా
ద్యనుష్ఠానుండై కృతకృత్యుండగుచు నచ్చోటివాసి యిలా
వృత హిరణ్మయరమ్యకభారతప్రముఖబహువిధవర్షంబు లవ
లోకించి తత్తద్వైచిత్రంబుల కాశ్చర్యం బంది యవ్వలం
గడచి నడచి యనేక దుర్గవర్గకాంతారమార్గంబు లతిక్ర
మించి చనునప్పు డప్పురోభాగంబున. 193

సీ. స్వరునిష్ఠురాఘాతసంక్షోభమునకల్కి
మైనాకుఁ డెవ్వాని మఱుఁగుఁ జొచ్చె
మునికోపనిర్ఘాతఘనతరైశ్వర్యంబు
నగభేది కెవ్వాఁడు మగుడ నొసఁగె
సకలజంతువ్రాత సంరక్షణఖ్యాతి
జలధరం బెవ్వానివలనఁ జెందె
సంపత్కటాక్షలక్షణకన్య నలరించి
దనుజారి కెవ్వాఁడు ధారవోసె
తే నతఁడు ముంగలఁ గననయ్యె నంబుచరకు
ళీరముఖసత్వచటులసంచారజనిత
బహువిధాభ్రంకషోర్మికాభయదఘుమఘు
మారవశ్రీకరుండు రత్నాకరుండు. 194

క. అచ్చోటఁ గడలిరాయని
నచ్చుగ వీక్షించి కౌతుకాయత్తమతి
న్మెచ్చుకొని చేరనరిగె వి
యచ్చరజనవినుతమైన యవ్వలి దీవిన్. 195

తే. అందలివిచిత్రవేషభాషాభిరాము
లగుపరంగులతోడి నెయ్యమునఁ జిక్కి
చొక్కి బహువత్సరంబు లచ్చో వసించి
పిదపఁ బ్రభుకార్యభారంబు మదిఁ దలంచి. 196

సీ. నవవిధదివ్యరత్నంబు లేనుంగులు
గోవ తేజీ ల్పచ్చికుంకుమంబు
కస్తూరి వీణెలు కఱ్ఱజవ్వాది క
ప్పూరము బన్నీరుచెంబులు పటీర

తరులఖండంబు లందలపుఁగొమ్ములు జల్లి
సవరము ల్పాదరసంబు జాజి
కాయ యింగువ లవంగంబులు నోడపోఁ
కలు పంచలవణము ల్గంధకంబు

తే. కొచ్చివేఁపులు మానిసిక్రోఁతు లాది
యైన వన్నియు నోడల కనువుపఱచి
కడలి దాఁటించి చెల్లెలికట్టఁ గడచి
యంత నెఱవేఱి తనయూరిచెంతఁ జేరి. 197

తే. పటకుటీరాంగణములలో బహువిధైక
వస్తువులు కుప్ప లొనరించి వసుమతీంద్రు
చెంత కానుక లిడ నెంచు నంతలోన
నంబుజవనీమనోహరుం డస్తమించె. 198

మ. వసుమంతుం డపు డంతరంగజనితవ్యామోహభారంబున
న్వెసఁ బ్రాణేశ్వరిఁ జూడఁగోరి త్రిజగద్వీరుండు మారుం
డు తీవ్రసుమాస్త్రప్రహారీ హాళాహాళి యొనర్పం దద్వి
యోగవ్యథా, వ్యసనాప్తి న్నిలుపోపలేక విరహావ్యాప్తి
న్వేగం బొందుచున్. 199

చ. అడలుచుఁ దాళరానివిరహార్తి మెయిం దురిటిల్లు దానికీల్జడ
పస దాని వేడిసపిసాళికనుంగవ దాని యంచరా, నడుపులు
దాని మోవిరుచినాణెము దాని మెఱుంగు దాని సున్నెద
గును గుబ్బచన్నుఁగవ పెంపుఁ దనూలతసొంపుఁ జూడమిన్.

వ. వెండియు. 201

మ. ముకురంబుల్ నునుఁజెక్కు లక్కలికినెమ్మోమా మఱిం జంద్ర
మా,మఱు మేలైతగు గుబ్బచన్నులకు బొమ్ముం జాల దా
కన్ను లా,వికచాబ్జంబుల సేలు నయ్యబల నివ్వేళ న్విలో
కింపకే, నకటా యేగతి సైఁచువాఁడ నని మోహాక్రాంత
చేతస్కుఁడై. 202

చ. ననునెడబాయలేనియొలనాఁగ వియోగభరార్తి నిప్పుడే
యనువున నున్నదో నిజగృహం బెటులయ్యెనో యొంటిపా
టునం, గనఁదగునంచుఁ దీక్ష్ణతరఖడ్గధరుండయి గూఢవర్తనం
బున వెసఁజేరె నంతిపురముం దను నన్యు లెఱుంగనట్లుగాన్.

ఉ. ఆరసికాగ్రగణ్యుఁ డపుడయ్యవరోధవిచిత్రకేళికా, గార
ము సొచ్చి చొక్కటపుఁగంకటిపై నొకమోహనాంగశ్రం
గారునితోడ దీపకళిక ల్వెలుఁగ న్నిదురించుచున్న య,న్నీ
రజగంధిఁ జూచి యెదనెగ్గురనంగడు విస్మితాత్ముఁడై. 204

క. కనుఁగొనల నిప్పు లురులఁగఁ
గనలుచు శివశివ యిదేమి కారణ మెటులం
గనువాఁడ నేరితో నే
మనువాఁడం గొఱఁతవచ్చెనని చింతిలుచున్. 205

క. కాంతల నమ్ముదురే ధీ
మంతు లిసీ సుతనులతలు మాయామృగముల్
వాంతలు జగజంతలు నిసు
మంతయు లోకాపవాద మరయరు మదిలోన్. 206

మ. నిలువెల్లం గనకంబు ముద్దుపలుకు ల్నిర్యత్సుధాబిందువు
ల్వాలపుంజూపులు చంద్రికారుచులటంచున్నమ్మి యున్నట్టు

లిక్కలకంతులుబ్బవి సాభిమానలని వక్కాణించితిం గానిదో
షలతాదోహదలై ప్రవర్తిలుట యోజం గానలేనైతిగా.

వ అని బహువిధంబుల వితర్కించి. 208

క. రెండొకటికిఁ గంటిఁగదా
దండించుట నీతి యొఁగదా యని కడును
ద్దండతరచండమతియై
ఖండా యొఱదుస్సివైచి కర మెత్తుటయున్. 209

తే. మును గళావంతుఁ డానతిచ్చినసుభాషి
తము లిఖించినచీటి దోర్దండచండ
మండలాగ్రంపుటొఱలోన మాటియుండె
గాన నది నేల వ్రాలుటఁ గని యతండు. 210

క. ఇది యేమో యని కేలం
గదియించి ప్రదీప్తదీపకళిక వెలుఁగునం
జదువుచుఁ బ్రాక్తనవిద్వ
త్ప్రదనీతిశ్లోకమగుట భావించి వెసన్. 211

"తే. అతిరయంబున నొకకార్య మాచరించు
నతనియవివేక మఖిలాపదాస్పదంబు
తెలిసి సత్కార్యభాగవర్తిష్ణుఁడైన
ప్రాజ్ఞుఁడు కృతప్రలబ్ధసంపదలఁ బొదలు." 212

వ. అని యివ్విధంబునం గననైనఁ దచ్ఛ్లోకం బరసి నిజవధూ
మణిం దిలకించిన. 213

ఉ. మూసినదీర్ఘవేణి కుఱుమూసిన చేలచెఱంగలంక్రియా
వాసముగాని మేను వసివాఁడిన ముద్దుమొగంబుఁగాంచియు
న్యోష సరసీరుహాక్షి మదయోగభరంబున నిట్లు ఖిన్నయై
గాసి వహించి యున్నదని కంది వెస న్వసుమంతుఁ డత్తఱిన్.

మ. మది నొక్కించుక శాంతినొంది యిటులో మాద్యద్విరోధి
వ్యథా, స్పదశౌర్యంబగు వాలుసేర్చి సతిపజ్జం జేరి నిద్రించు
నీ, మదనప్రాయుఁడు నన్నుఁ బోలిన జగన్మాన్యైకరేఖాంగ
సం,పదఁ జెన్నొందినవాఁ డిదేమొ యనుచుం భావించి
తానాత్మలోన్. 215

క. ఈనాఁ డయ్యెడు కార్యము
గానేరదె తేపటంచుఁ గడునెమ్మది న
మ్మానధురంధరుఁ డతఁడా
స్థానస్థలమునకుఁ జనియె జలజాతముఖీ. 216

ఉ. అంత లతాంతచాపలత యంగభవుం డపు డెక్కుడించెఁ ద
త్కాంత ప్రభాతమయ్యెనని కాంతనిశాకరకాంతమందిరా
భ్యంతరవర్తియై తపనుఁ డస్తగిరీంద్రముపొంతఁ జేరుప
ర్యంతము వేఁగి వేగ విహాగ్రణి మ్రోలవసించి వేడుకన్.

క. కడమకథ నుడువు మనినం
బడఁతికి శుకలోకపట్టభద్రుఁడు తెలిపెఁ
వడి నాఘనుఁడు నిశీథిని
గడతేఱె ప్రభాత మగుటఁ గని యన్వేళన్. 218

వ. యథోచిత నిత్యకృత్యం బగుసత్కర్మకలాపంబు నిర్వర్తించి
తదనంతరంబ. 219

తే. లీల రత్నాకరుండు నిండోలగమున
నుండి తనుఁ బిల్వఁబంప నమ్మండలేంద్రుఁ
జేరి నానావిధద్వీపచిత్రదేశ
వివిధవార్తాప్రసంగము ల్విన్నవించి. 220

క. తెచ్చిన సమస్త వస్తువు
లచ్చుపడ సమ్ముఖమున నలవడ నిడి త
న్మెచ్చి కొలువెల్లఁ బొగడఁగ
నచ్చో వివరింపఁ దొడఁగె నధిపుం డలరన్. 221

రగడ.—

దేవ యవలోకింపుమిది తెలిదీవిఁ బొడమిన పద్మరాగము
పావనం బొనరించుఁ దను వనపాయరుచి నల పుష్యరాగము
తళుకుఁ దుష్మిదతాళి కగునని తలఁపుమీ యీశౌపునీలము
వెలఁదులకుఁ జేర్చుక్కతుదనొదవించుమురువగునీప్రవాళము
గొప్పలగు చౌకట్లకని చేకొంటి మివెకట్టాణిపూసలు
చెప్పఁ జూపఁగరావు మక్కాసీమ వీగుజరీతివాసులు
ఎత్తుకెత్తు మెఱుంగుకుందన మిచ్చి తెచ్చితి మీసిరాజులు
హత్తివాయుమనోజవంబుల నలరు నీసామ్రాణి తేజులు
కురుచలైనను నిచ్చమదమునఁ గొఱలు నీయేనుంగుగున్నలు
దొరయ నొకపరిపాటి దొరలకు దొరకవీవిడికెంపుమిన్నలు
కలువడంబులఁ గలయ వివి చొక్కంబులగు కస్తూరివీణెలు
తెలిసి వేయువరాల విలువలు దీర్చితిమి యీరుద్రవీణలు
నిలువునిలివెఁడు సోగవగ పెన్నెరులకివి సమకట్టు జల్లులు
పిలుపులను గడుఁబ్రోదిసేయఁగఁ బెరిఁగినవి జవ్వాది పిల్లులు
గమ్మరని పన్నీరుతొలఁకెడుఁ గంటివేయివి గాజుబుడ్డులు

చిమ్మి రేఁగెడు కప్పురపురవఁ జెందునీ యేడాకు టనఁటులు
వహిఁ దోలంగక నీటిపైఁ జనువరుసనీయందలఁపుఁ గొమ్ములు
బహువిధమ్ములఁ జదువు నివిగోఁ బంచవర్ణము లగుశుకమ్ములు
పంచలోహపుగట్టిపనులను భద్రమైనవి యివె పిరంగులు
కంచుమించుగ నడవి మెకములగదుమునివిగో బలుసివంగులు
అల్ల నేరెడుపాగుజలములనై నయవియపరంజిలప్పలు
మొల్లముగ రజతాద్రి కెనయై మొనయు నీ తెలివెండి కుప్పలు
పట్టుపిడి కేఁడు నెనయు జీనువుపట్టురవలివె జవిడికట్టులు
యిట్టలపురతివేళఁ గవకివ లెసఁగునీ బకదారిపిట్టలు
చికిలిపుత్తడి క్రొత్తహరువులఁ జెందు నివిగో సూరెపానులు
ఒకటఁగస్తురిమెకము లుండుట కొప్పు నీదంతంపుబోనులు
ఎసఁగ నన్నములోని విసముల నేర్పఱుచునీ సింగిలీకలు
అసమశౌర్యధురీణులకు బిరుదందు రల్లవె హరిచెయీకెలు
సొగసు పటికంబుల నమర్చిరి చూడుమీసొగటాలచందము
పగడముల నీలముల నిరుగడ బలములవె చదరంగమందము
గాలికన్నను వేగఁజను చులుకనివి యివె కొల్లారుబండులు
మేలిమిగ రాహుత్తులకు నియమించినవి సింగాణివిండులు
త్రొక్కినారు పదేసిమణుఁగులు తూలుతనీకుంకుమపుగోనెలు
మిక్కుటపుఁ గస్తూరివలపుల మించు పునుఁగిడఁదగినపూనెలు
మలయగిరికూటమునఁ గల వీమంచిసిరిగందంపు మ్రాఁకులు
తళుకుఁ దళుకున మించునివె నిద్దంపుమగతాపిడులబాకులు
ఆనవాల్గ్రోలుటకుఁ దగు నీయబ్బురపు నెలతాలగిన్నెలు
పూని యుడిగ మొనర్పనేర్తురుపొంత నీయుడిగంపుఁగన్నెలు

తీవి నలఖర్జూరములఁ బురుడించునల్లవె యోదపోఁకలు
శ్రీవెలయు గేదంగితేకులచెలువు గల వీపండుటాకులు. 222

క. అని గౌర పలుదెఱంగుల
వినిపించి యొసంగు వస్తువితతుల నెల్లం
గొని యొంచుకొని నృపాలుఁడు
మనమున నుప్పొంగి సబహుమానప్రౌఢిన్. 223

చ. విడిగల కెంపురారవల వింతపసుల్గలతాళి వజ్రపుం
గడియములు న్నపాణులచొకాటపుచౌకళికట్టువర్గము
ల్గడుఁ బ్రియ మొప్పనిచ్చి కుతుకస్థితినవ్వసుమంతు నప్పుడ
య్యోదయుఁడుపంపనింద్రవిభవోన్నతుఁడై యతఁడింటికేగినన్

తే. అతనిపాణిగృహీతి మోహానతరాతి
రూపవిఖ్యాతి రతి రీతి నేపుఁజూపి
వెలయు గుణవతి తనప్రాణవిభునిరాక
కుబ్బి సంతోషరసవార్ధి నోలలాడి. 225

సీ. పసుపు నల్గుఘటించి పైఠాణిసవరించె
జిగిమేని కొకవింత సిరి జనింపఁ
గడల రేఖ లమర్చి కాటుక దీర్చె వా
ల్గన్నుల కొకవింత కాంతి మెఱయ
నిలువుటద్దము చూచి తిలకంబు దిద్దె నె
మ్మొగమున కొకవింత ముద్దు గులుక
జవ్వాదిపదనిచ్చి క్రొవ్విరుల్ముడిచెఁ బె
న్నెఱివేణి కొకవింత హారువు లెసఁగ

తే. మఱియు నిలువెల్ల నొకవింత యొఱపు నెఱప
నింటఁగలచొక్కటపుసొమ్ములెల్లఁ దాల్చి
వినయలజ్జాభయంబులు నెనయఁ బ్రాణ
నాథునకు మ్రొక్కి నిలిచె నానలిననయన. 226

తే. అంతనతిలోకచారిత్రుఁ డగుసుపుత్రుఁ
డతివినయభక్తి తాత్పర్యయుతము గాఁగ
హితబుధాశ్రితగురుపురోహితులతోడ
జనకుకడ నిల్చి సాష్టాంగవినతిసేయ. 227

ఉ. ఎత్తి దృఢాంకపాళిఁ గదియించియు నిన్నటి యర్ధరాత్రి నీ
చిత్తజరూపుఁ డీయబలచెంతఁ దమిన్నిదురించుచున్నవాఁ
డిత్తఱి నన్నుఁ జేరి భయ మించుక యేనియులేక వీని దు
ర్వృత్తిసువృత్తు లేనెఱుఁగు టెట్టులొకో యనిసంశయింపఁగన్.

క. కులవృద్ధు లప్పు డాతని
కళయొఱిఁగి భవత్ప్రయాణకాలంబున నీ
కులకాంతాతిలకంబీ
యలికచ నెలమసలియుండు టది యెఱుఁగవొకో 229.

తే. అంత నీశ్వరుకరుణాప్తి ననుదినప్ర
వర్ధనంబైన తద్గర్భవనధి వలన
నవతరించె నితండు నీయాత్మజుండు
కనుఁగొను మటన్న సంతోషకలితుఁ డగుచు. 230

క. సతిపాతివ్రత్యంబును
సుతునిగుణాఢ్యతయుఁ దెలిసి చుట్టపువారల్

మతి సమ్మతించునట్లుగఁ
జతురుండై మెలఁగె నతఁడు సరసిజాక్షీ. 231

తే. ఇత్తెఱంగున మన సెట్టి యింటిమీఁది
బాలినైనను నినుఁజూచు బాలినైన
నింతలో వచ్చె నేని నీవింట లేమి
కేమనుచు బొంకఁగలవు పూర్ణేందువదన. 232

క. ఈకథ వింటివి గద య
స్తోకమతిని దెలిసికొమ్ము సూత్రప్రాయం
బై కనుఁగొన నయ్యెడు కా
ర్యాకార్యము లని వచింప నటు వేగుటయున్. 233

క. తెక్కలు విదిల్చి లావులు
ముక్కుకొనం దువ్వి మోదమునఁ గంధరముల్
మిక్కిలి దిక్కు గనుంగొనఁ
గొక్కొరొకో యనుచుఁ గోళ్లు కూయం దొడఁగెన్. 234

క. ముడిఁగె దొగ లడఁగె జక్కలు
విడిగెఁ బయోజమ్ము లుడిగె వెన్నెలలటు గ్రుం
కడిగె నెలవడిగెఁ గత్తిం
గడిగె మరుం డినుఁడు తూర్పుకడఁ బొడమునెడన్. 235

తే. అంత నయ్యింతి యింత యంతనఁగరాని
వంతఁ దన యంతిపురిఁ జేరి కంతునిసిత
కుంతహతిఁ గొంతగుంది సాయంతనాప్తి
నెంతయు దురంతవిరహాసంక్రాంత యగుచు. 236

సీ. మెఱుఁగంచు కమ్మలు నిరసించు మితిలేని
వెలనొప్పు మణుల కమ్మలు ధరించి
సూలచేకటు లొకమూలవైచి సిరాజి
గనుపుల గల్లచేకటులఁ దాల్చి
యక్కచె వాదుల యరతుబొట్టట వెట్టి
పుత్తడి మెడనూలి బొట్టమర్చి
చిఱుతపాప్పలిరోసి సరిగంచుపసరు పా
ప్పలికుచ్చెల చెఱంగు వలువగట్టి
తే. సేస కొప్పునఁ గపురంపుచిత్రకంబు
గళమునఁ గుచాద్రులను దళుక్కగందవొడియు
వలవు గులికెడు సింగార మొలుకముద్దుఁ
జిలుకకడ నిల్చెఁ గోమటికులుకులాఁడి. 237

తే. చెంతనిటు నిల్చియున్న యక్కాంతఁ జూచి
చిలుక యొకవార్త వివరింపఁ దలఁచినపుడె
కలికి నన్న పుడారాజతిలకుఁగూర్చి
మిగుల నుపకార మొనరింపఁ దగుననుండు. 238

ఉ. కాంతరొ యెట్లు కాఁదగిన కార్యము లట్లగు మున్నళావతీ
కాంతకు మోహానాంగు నుపకాంతుని నమ్మణిమండనఘమా
కాంతుని నేనె కూర్చి యుపకార మొనర్చితి నే తలంపనొ
క్కంతయు నంతరాయ మగునే విధివ్రాసినవ్రాఁత కిమ్మహిన్.

## రెండవ కథ.

వ. అది యెట్లంటేని విను మీప్రకారంబునకుం దగిన జగద
సాధారణం బగునొక్క గాథకలదు వివరించెద నిది సావ
ధానంబుగా నాకర్ణింపు మని యి ట్లనియె. 240

క. కమలాకరమను నొకపుర
మమరు సురప్రజనుతధ్వజానీకమరు
ద్భ్రమదభ్రచయప్రమదా
సుమదామకటాక్షజనితసూనశరంబై. 241

ఉ. ఆపురి రాజ్యలక్ష్మి కిరవై మణిమండనుఁడేలు భూప రే
ఖాపరమన్మథుండు చతురబ్ధిపరీతధరాధురంధరా
రోపభుజార్గళుండు చతురుండు సమస్తమదాభియాతిసం
తాపకరప్రతాపుఁ డొకనాఁడతఁ డెంతయు సంతసంబునన్.

క. ఒక చక్కఁ జక్రసమకుచ
లోకదండం దండనాథు లొకచో శకచో
శకలింగ వంగ గూర్జర
కుకుర నృపుల్గొలువ నిండుకొలువగువేళన్. 243

ఉ. కొమ్ములు మ్రోయ మంటితమకుల్వెస బోరుకలంగఁ బార్శ్వ
భాగమ్ముల నల్ల నల్ల ప్రజ గ్రమ్ముకొన న్వెస బాగిలంపు మొ
త్తమ్ములు ముంగలన్నడువ దర్పమెలర్పఁగఁ జెంచుపాళెగాఁ
డమ్మనుజేంద్రుఁ గొల్వొనకు నచ్చెరువందఁగ వచ్చెఁ జెచ్చెఱన్.

తే. కుఱుచవగ కేలుగవమోడ్చి కోరసిగయుఁ
గూడ ఱొమ్మును మోఁకాళ్లుగూడ వంచి
కొలువు దొరలించుక హసింపఁ గువలయేంద్రు
చరణకంజమ్ములకు మ్రొక్కి చక్కనిలిచి. 245

సీ. నివ్వరిప్రాలు తేనియ పాలపండులు
కారెనుములపెర్గు చాలుకప్పు

పునుఁగుఁజట్టంబులు పునుఁగు కఱ్ఱిజవాజి
కమ్మకస్తురి పచ్చకప్పురంబు
నేకలంబులకోఱ లేనుంగుకొమ్ములు
బురుడుజింకలు పెనుపులుల గోళ్లు
హారిచ యీకలు నెమ్మిపురి జొంపములు తెల్ల
సవరము జల్లులు జాగిలములు

తే. పిగిలిపిట్టలు డేగలు బెట్టుడుతలు
పట్టుజిట్టలు ఫణిఫణాభద్రకుంభి
కుంభవరదంష్ట్రిదంష్ట్రికాకోటిగళిత
కలితముక్తాఫలంబులు కాన్క చేసి. 246

తే. సామి నావిన్నపము విని సారి వెడలి
యొక్కమలచెంత గడెతడ వున్నఁజాలుఁ
జెండు బెండాడి మెకముల బెండు పఱచి
దేవరకు వేడ్క పుట్టింతు దేవునాన. 247

క. అని విన్నవింప వినియ
మ్మనుజేంద్రుఁడు సబహుమానమహిమఁ బుళిందుం
బనిచి నిజాంతగపురికిం
జని యాఖేటకవిధాన సత్వరమతియై. 248

సీ. పసరుపట్టుహిజారు మిసమిసలుఱుత కా
ల్తెఱుగు టంగికి వింత యొఱపు నింపఁ
గాశ్మీరపంకసంకలితాంగదీధితు
ల్కప్పుదుప్పటికిఁ జెంగావు లీన
జాళువాజిగి జిరాసరిపెణల మెఱుంగు
చిలుకతాళికి నొక్క సిరి యొసంగ

సిగతాయెతులనిగ్గు జిలుగు తాపిత సన్న
సరిగ జంటకుళాయి కొలుపు నెఱప

తే. నుదుటఁ గస్తురిరేక వీనులఁ గిరీటి
పచ్చరాపోగులుఁ గృపాణి పాణి నలరఁ
బాదముల జీవదంతపుఁ బావలూఁది
రాజకందర్పుఁ డంతగపురంబు వెడలె. 249

తే. సరిదొరలు దండ నొరయ నాస్థానమండ
పమున నిలుచున్న యంతలోఁ బాదరసము
జోక గలతేజి నిండుసంజోకఁజేసి
యెదుట నటు దెచ్చి నిల్పె సాహిణి యొకండు. 250

క. మనమలరఁగ నత్తురగముఁ
గని కనుదమ్ములనె మ్రొక్కి కర్ణపుటరసా
యనసౌవిదల్లసాహో
నినదం బెసఁగంగ నెక్కె నృపుఁడు నిపుణుఁడై. 251

సీ. భేరీమృదంగశంఖారావములు మాఁగ
ధస్తవార్భటుల దిక్తటము లద్రువ
బిరుదకేతనపరంపరలు శిలోత్తాల
తాలవృంతములతో మేలమాడఁ
దెల్లపావడల దీధితులు ముక్తామణి
చ్ఛత్త్రకరుచులపైఁ జౌకళింప
సాంబ్రాణి పొగలు నిచ్చలపు ధూమ్రంపుఁ ది
త్తుల దుమారములతోఁ గలసి మెలఁగఁ

తే. చామరద్వయచలనసంజాతవాత
కందళంబులు వదనారవిందఘర్మ
కణము లడఁపఁగ వెడలె నల్లడలఁ గదియు
సేనతో నద్ధారాసునాసీరుఁడంత. 252

వ. ఆఖేటసమయసముచితసముత్సాహసన్నాహబహువిధచమూసమేతుండై చనునప్పుడు. 253

సీ. వంకులు గుదియలు వలత్రాళ్లు మ్రాకులు
బిసలు మాఱమ్ములు పెద్దవిండ్లు
పచ్చుకట్టెలగురు ల్బలుతుపాకులు నెద్దు
లేనుంగులు సివంగు లిట్టిపోతు
పిడుకకుంపటు లాకుతడికెలు ప్రోగుత్రా
ళ్ళాడిగోడ్డండ్లు మవ్వంపుటురులు
పాఁదిగువ్వలు మోటుపలకలు పోటుగుం
జలు చిక్కములునురుల్జాగిలములు

తే. బిగురుగండెలు గాలపుఁజివ్వవెదురు
లాదియగుసాధనంబులు నలవరించు
కొని వాటావాటి నడలతోఁ బిసుఁగులెల్లఁ
గదిసి నడిచిరి యమ్మహీకాంతునంత. 254

వ. అప్పు డప్రతిభాప్రభావుండై. 255

సీ. మంజులద్రుమలతాకుంజంపుజస్థలీ
ఘుటఘుటార్భటిలుతత్కిటికులంబు
బహుమహీధరగుహాగృహావినిర్నిద్రము
ద్రానిర్యదురుమృగేంద్రవ్రజంబు

గండమండలవినిర్గతగళద్గంథాను
చరదళిప్రోల్లసత్కరిఘటంబు
సరభసోద్ధతపరస్పరహతాహతభగ్న
ఖురవిషాణోగ్రకాసరబలంబు

తే. చండతరఘోరశార్దూలసంఘ చటుల
చంక్రమక్రమదృగ్గాత్రజాతహారిణ
ధావనం బగు నొక్కమహావనంబు
మన మలరఁ గాంచి చొత్తెంచె జనవిభుండు. 256

తే. పొలము చోపుడు వెట్ట నన్నెలవరులకు
సెలవొసంగిన నృపమౌళిచిత్త మెఱిఁగి
చెంచు లాఖేటకక్రియాచుంచు లగుచు
నట్టు లొనరింప నప్పు డత్యద్భుతముగ. 257

మ. చకితేభంబు సముద్యమన్మృగమనాశ్వాసవ్యథాకీర్ణగం
డక మత్యంతహతాల్లుఠద్గవయమాఢౌకాయమానస్థలా
వృక మాక్రోశనకృన్మృగేంద్రము రణద్భిభత్సకృత్కోలము
త్సుకభిద్భావతరక్షువై గహన మచ్చో ఘూర్ణతం జెందఁగన్.

సీ. వడిగాలివడి నిల్వ వసపోక బలితంపు
సరిపెణ ల్దునియ వేసరక నిగుడుఁ
బట్టెడ సడలించుపర్యంతమును దాళ
కతులరోషాప్తి నిట్టట్టుఁ బెనఁగుఁ
బదియు నిర్వదియు ముప్పదియు నల్వది చొచ్చి
కదుపులు చెదరఁ జీకాకు సేయుఁ
గటికి నెత్తురులతోఁ గంద లుర్లి పడంగఁ
జేరి పందులపాల చేర్లు గఱచు

తే. నేలికలు వెంట వెస వంట నేపురేఁగి
కోపు మీఱి జవోద్వృత్తిఁ గూడఁ బఱచి
యొందుఁ జొచ్చినఁ జొరనీయ కీడ్చి తెచ్చి
సలుగులనుగూల్చెనొక కొన్ని జాగిలములు. 259

తే. భటుఁ డొకఁడు వింటఁ జొఱుకంటఁ బంది నేయ
మిట్టిపడి మించు మెఱసిన ట్టట్ల తూఱి
యది భయదఘుర్ఘురారావ మడర నతని
రెండుతొడలును వెసఁ గత్తిరిలఁగఁ జంపె. 260

క. కొంతాన నొకఁడు బెబ్బులి
గొంతానం *గ్రుచ్చి మెచ్చుకొని తను దెలుపఁగా
వంతుకుఁ గడువడి నొకఁడొ
క్కొంతయు బెదరక పిడెమున నెలుఁగుం బొడిచెన్. 261

క. బొఱియవడ వేఁపు లొకకిటిఁ
గఱచి కఱచి కూల్చినపుడు కండలు ప్రేవుల్
మెఱయుఁ దమయేలికలకుం
గుఱిమేరయుఁ బాళ్లమర్చుకొనుపొంకమునన్. 262

సీ. వల చంగునను దాఁటి వడి నేగు నొకలేటి
కొంకి కొంకక త్రొక్కి కూల్చె నొకఁడు
కలగుండు వడ రొప్పిగవినుండి కుప్పించు
పులి గుండె లవియంగఁ బొడిచె నొకఁడు
పాదహత్తుకొని సముద్దవృత్తిఁ జనుహత్తి
కొమ్ములంటఁ బెకల్చి కొట్టె నొకఁడు

* జిదిమి మెచ్చుకొనఁ జేసినచోట—శబ్దరత్నాకరము.

పేరెండ నొకకొంత నోరెండుకొనియుండు
గండభేరుండంబుఁ గదిమె నొకఁడు

తే. వెండియు నొకండు నిశితోగ్రమండలాగ్ర
చండతరధారనుద్దండశరభకాండ
శశగవయఖడ్గముల నెల్లఁ జక్కుసేయఁ
గండ లురులఁగఁ గడుదులఁ జెండె నొకఁడు 263

క. ఈరీతి వేటకాండ్రని
వారణమృగపఙ్క్తి నెల్ల వడిఁ దఱిమెడిచో
ధీరుఁ డలరాజచంద్రుఁడు
కోరుకు లెసఁగొలుప సుభటకోటులకంటెన్. 264

మ. పులులం ద్రుంచికడుందులందునిమిదుప్పుల్నుగ్గునూచంబులై
పాలియం జేసి వరాహసంఘముల రూపుల్మాపి సింగంపుగుం
పులనెల్లం దెగటార్చి యేనుఁగులతోఁ బోరాడి భల్లూకముం
దలి నిట్టట్టొనరించియుండునెడ దండన్విస్మయం బొప్పఁగన్.

ఆ. ఒక్కనక్క వల గతుక్కనఁ గొఱికి తా
నవలఁ జనఁగ వెంటఁ దవిలె బలము
వసుధ నక్కఁ గన్నవాఁ డెల్లవేటకాఁ
డనెడువార్త నిక్కమయ్యె ననఁగ. 266

వ. అట్టి యెడ. 267

ఉ. కోఱలు చప్పరించి కనుగొల్కుల నిప్పుకలొల్క నల్కమై
బోరున రొప్పి పైఁబడినపోతరపుంగిటి నొక్కకేలున
న్నోరట బిగ్గఁ బట్టి దృఢముష్టిహతి న్వడినొంపఁజూచి కే
ల్జాఱుటఁ బాఱె నష్మికము జాగిలముల్వెస వెంటనంటఁగన్.

ఉ. వాలి నృపాలమౌళి చతురంగబలంబుల ప్రాపు గోరకం
జాలపరాక్రమించి జవసైంధవము న్వడిఁ బోవ నూకి త
త్కోలము వెంటనంటిచనఘోరవనిన్వెసమాయమయ్యెఁగాఁ
బోలు ననంగ నమ్మికము పోవుటకున్మదిఁ జింతనొందుచున్.

క. మును వెనుక తెలియ కత్తఱి
వనమండలిఁ దిరుగునతని వరవీరభటు
ల్లనుఁ జూడఁడు ననుఁ జూడం
డనువారలు వెంట నంట నర్వాలు గామిన్. 270

సీ. దుర్గమసమ్మర్దకర్దమస్థలములఁ
జనరాక మదసామజముల డించి
చటులనికుంజపుంజములఁ గాలాడని
కతనఁ గంఖాణసంఘముల నునిచి
తండోపతండమై గండోపలము లుండు
పథములందుఁ గొలారుబండ్ల నాఁగి
వంకలో నలునంక లంకమలర్దాఁట
సమకూడమికి నందలములు డిగ్గి

తే. దారి తెలియక ఘోరకాంతారభూమిఁ
జెట్టు కొకఁడైరి యారాజసింధురంబు
పాలుపుఁ గనుఁగొనవలసి యుమ్మలికవాడమ
నక్కడక్కడ సామంతు లరసి యరసి. 271

క. కలగుండు వడి పాలంబున
నిలువంబడి మ్రాఁకులట్లనే యున్నతఱిఁ
జలరుహబాంధవుఁ డస్తా
చలశిఖరముఁ జేరె నంత సంజ జనించెన్. 272

సీ. కకుబబ్జముఖులకుఁ గస్తూరిపూఁతలై
భూభృదౌఘముల కంబుదము లయ్యె
భూరి ఘోరారణ్యములకు గజంబులై
యారామములకుఁ బికాళు లయ్యె
పార్శ్వపక్షులకు నిర్యద్ధూమరేఖలై
వరనదంబులకు శైవలము లయ్యె
భవనంబులకు నీలిపట్టు మేల్కట్లులై
కొలఁకుల కెలదేఁటిగుంపు లయ్యె

తే. ననఁగ సకలజగద్భీషణాయమాన
లీల వన్నియలను నొక్క నీలిమింగె
ననుట నిజమై యశేషవర్ణాంతరములఁ
గప్పుకొని యొప్పు చిమ్మచీఁకటులు నెఱసె. 273

వ. అంత. 274

చ. పరువడి ఖేకము ల్మొఱయఁ బ్రాగ్దిశనుండి కడంగి తెమ్మెర
ల్నెరయఁదళుక్కటంచు నడునింగిఁ గడుమ్మెఱయఁ గఘనౌఘు
ముల్, తఱుచుగ దక్షిణం బొరయఁ దక్షణలక్షణము ల్గణించి
నేఁ, దరయ మహోగ్రవృష్టి గురియంగల దంచు నృపాలుఁ
డెంచఁగన్. 275

సీ. గళదవర్గళగళద్గళదుద్ధతధ్వను
ల్గిలకొట్టి మందూకములు చెలంగ
ధగధగత్ప్రజ్వలత్ప్రటుతటిల్లతికాళి
మిసమిస మ్మెఱసి యాకసము నిండఁ

చిటచిటార్భటిసముద్భటనిరాఘాటసం
ఘటనమై కరక లొక్కటను రాల
ఘుమఘుమారావసంకులకులాచలగుహా
కుహరమై పెనుగాలిగుంపు వీవఁ

తే. పెళపెళారని పెడిదంపుఁబిడుగు లురల
ఘనఘనాఘనసంఘము ల్గ్రమ్ముకొనఁగ
ఝల్లుఝల్లునఁ బెనుజల్లు చల్లుచుండ
బోరుబోరున వర్షంబుధార లురిసె. 276

వ. వెండియు నయ్యఖండతరధారాపరంపర లొండొండ మెండుకొని వసుంధరామండలంబు బెండుపడఁ గురియుచుండ మహీధరశిఖరశిఖాభ్యంతరంబులం బాఁదు లురిలి పడు బృహచ్ఛిలాతండంబుల మహారావంబునకు గహ్వరీస్థలసింహకిశోరంబులు గర్జించు కహకహారావంబులకు వెఱవక యక్షీణ మహానిక్షేపసంరక్షక బ్రహ్మరక్షోగణంబుల దురాక్షేపణంబులకు భీతిలక శాకినీడాకినీ ప్రముఖ బహువిధ భూతబేతాళగణంబుల కోలాహలంబులకు శంకింపక యమ్మహారాజమార్తాండుండు కరాగ్రనిశిత కౌక్షేయకంబు నొఱవెడలి జళిపించినం బొడము ధగద్ధగాయమానప్రభాపటలంబులకుఁ దోడుసూపు విద్యుల్లతానికాయంబులవలనం జెట్టుగుట్టల సందులం దెరువు కనంబడ నక్కుటిలంగట నొక్క వటమహామహీరుహంబుం జేరం జని. 277

ఉ. ఆన్నృపపుంగవుం డటు మహాతరుమూలము డాసి తేజి నెం
తే నికటోర్వి డిగ్గి సముదీర్ణపరిస్ఫుటఖడ్గపాణియై

తానపు డేపున "న్విపది ధైర్య మథాభ్యుదయే క్షమే"తి వా
ర్తానిపుణస్థితిం ధృతిధురంధరుఁడై యొకఁ డుండె నెమ్మదిన్.

తే. ఆదిగర్భేశ్వరుండైన యవ్విభునకు
మ్రానుపడి మేను బహుళతరగ్లాని నొంది
కన్నుగూర్కెడునంత నగ్గహనభాగ
మేలు బేతాళుఁ డతిదుర్నిరీక్షుఁ డగుచు. 279

క. అనరప్రచార మమితం
బనుపమగాఢాంధకార మతిఘోరతరం
బనఁదగు మత్కాంతారముఁ
గననోపునె నుదుటఁ గన్నుగలవాఁ డైనన్. 280

వ. అని యనేక రోషానలజ్వాలాభీల వికటీకృత భ్రుకుటీలతా
కుటిల వదనుం డగుచు నచ్చోటికిం గదసినతనిం గనుంగొని
తదీయావయవంబులం గననగు సార్వభౌమముద్రికాముద్రి
తంబు లైన సాముద్రికంబుల నిరీక్షించి సకలశుభలక్షణ
లక్షితుం డితం డెవండో యని తనమనంబున వితర్కించుకొని
స్వకీయానుచరులతో ని ట్లనియె. 281

ఉ. ఈసుకుమారదేహుఁ డిపు డీవని నుండ నుపేక్ష చేసినం
దోసమువచ్చు మీరితనిఁ దోడ్కొనిపోయి చిరత్నరత్నకో
శాసమమైన యొక్క నృపహర్మ్యమునం బవళింపఁ జేసి సం
త్రాసము చెందకుండఁగొనిరండు ప్రభాతమువచ్చునంతకున్.

వ. అని నియోగించిన నంగీకరించి యతనిం గ్రహించుకొని
తదీయపరిచారకులాక్షణంబ కాంబరీవిడంబనంబునం గుకురు

కరూశ కాశ్మీర మగధ మత్స్య మాళవ మహారాష్ట్ర
సౌరాష్ట్రాది బహువిధదేశంబు లవలోకించుచున్నంత నక్క
ళింగమహామండలంబున. 283

క. కటక మనఁదగు నాకానాక
పుటభేదన మహితహృదయ పుటభేదనమై
కటకలిత దానధారా
స్ఫుటకరకరటీసహస్రములఁ దనరారున్. 284

క. అందు వెలుఁగొందు నయనా
నందం బగు రాచనగరు నముచిభిదుపలా
మందపరిస్పందరుచిం
గ్రందుకొనినసౌధమొకటిఁ గని యాలోనన్. 285

చ. చికిలికిరీటిపచ్చల రచించిన చిల్కలకోళ్ల నంద మా
సకినెలపట్టెమంచమున శయ్యపయి న్సుఖనిద్రఁ జెంది యిం
చుక తనుఁ దా నెఱుంగకను జొక్కెడు తన్నృపు నల్లుఁ
డైన పెండ్లికొడుకు నేచి చూచి యచలీలమెయిం గడనుంచి
యచ్చటన్. 286

తే. లీల మణిమండనుని బవళింపఁజేసి
కడకడల నుండునంతఁ దత్కటక మేలు
చారుచంద్రమహారాజచంద్రతనయ
కూర్మి మెఱయుఁ గళావతీకోమలాంగి. 287

క. ఆరాత్రి పెండ్లి యగుట న
పారమహావిభవ మొప్ప బలవైరినిభుం

జేరుటకు నిజవయస్యా
ప్రేరిత యై మితము లేని శృంగారమునన్. 288

సీ. చలువ దువ్వలువకుచ్చెలయంచు ముత్తెము
లుదనఖప్రభకు సలాము సేయ
అవికకట్టడపు దోరపుఁ నిగ్గుజంటీలు
తనులతాద్యుతికిఁ గైదండ యొసఁగ
సొగసు నిద్దపుఁగమ్మమగతాలధళధళ
ల్పొలాక్షిరుచికిఁ బరాకు దెల్పఁ
గమ్మనెత్తావి చొక్కటపుఁ గస్తురిబొట్టు
చికురసందీప్తి కిచ్చకము వలుక

తే. రవల మట్టెలసద్దు దుర్వారపాద
కటకనినదంబు మొలనూలుగంటరొదలు
నడఁచి కొనలేని నడలతో నధిపుఁ డున్న
కేళిసౌధంబు గదిసె నక్కీరవాణి. 289

తే అపుడు తనవెంట వచ్చు వయస్యలెల్ల
నొక్కొకనెపంబుననె యొక్కరొక్కరరుగ
వసుమతీంద్రు నిరీక్షించి ముసుఁగుతోడ
నిదురవోవంగఁ జూచి యన్నీలవేణి. 290

క. ప్రాణేశ్వరుండు కడుని
ద్రాణత నున్నాఁ డిదేమొ తనకన్నులకు
న్రాణింపనొ యితనికి మగ
పోణిమియే లేదొ యనుచుఁ బొక్కుచు మదిలోన్ 291

ఉ. అండజయాన కూర్మివిభునందన యొక్క తివాసు మీఁదఁ
గూర్చుండి విపంచి మీటుకొనుచుండెడు వంతట నవ్వాసుం

ధరా, మండలనాథమాళిమణిమండలుఁ డాయ్యన మేలు
కాంచి యు,ద్దండత దండనుండెదు లతాలలితాంగి నొకింత
చూచినన్. 292

ఉ. అగ్గజగామినీమణి ముఖాంబుజ మించుక వాంచి తమ్మివూ
మొగ్గల నేలు వూపచనుముక్కులఁ బయ్యెదఁ జక్కఁ జేర్చు
చుం, దిగ్గున లేచి నిల్చి యువతీమకరాంకశుభావతారు స[న్.
మ్మగ్గుణవారు నానృపకుమారుఁ గనుంగొన నాతఁడాత్మలో

క. ఈరామామణి యెక్కడ
నీరత్నవిచిత్ర సౌధమెక్కడ నిటకేఁ
జేరుట యెక్కడ నని యని
వారణను మహాద్భుతప్రవర్తన మతియై. 294

ఉ. ఈమదిరాక్షి నేలు విభుఁ డెవ్వఁడొకో ననుఁజేరఁగారణం
బేమియొ దైవమా యనిన నెంతని మెచ్చెదఁ దెల్లవాటిన
న్నామక భాగ్య మెట్లయిన మంచిది నేఁటికి దీనితో రతి
శ్రీమహనీయవైభవముఁ జెందెద నంచు వినిశ్చితాత్ముఁడై.

తే. అలజగన్మోహనాంగి నొయ్యారమెసఁగఁ
జూచి కడుదిట్టయగునట్టి రాచపట్టి
చెట్ట వట్టి నిజాంకంబుఁ జేర్చఁ జూచు
నంతనయ్యింతి విభుతను,శ్రాంతిఁ దెలిసి. 296

క. కుందనపు బిందియలనిర
వందిన పన్నీట జలక మారిచి బిలుఁగుల్
పొందుగ నమర్చి నృపసం
క్రందనునకుఁ గలపములఁది కడుభక్తిమెయిన్. 297

క. సారతరంబుగ మధురా
హారంబుల నానవాల నధికక్షుధార్తిం
దీటించి వేగమె రాజకు
మారున కాతరుణి యాకు మడుపు లొసంగన్. 298

తే. సరసురాలైన యలచారుచంద్రతనయ
నెలమి కళలంటి యలరించి యలవరించి
ప్రౌఢతరబాహ్యసురతసంబంధములను
భారవశ్యంబు నొందించి పార్థివుండు. 299

సీ. పూవుగుత్తులవంటి పూపచన్నులు గోళ్ల
నదిమినఁ గిచకొట్టు నట్టివేళ
మెఱుఁగనంటులవంటి చిఱుదొడ ల్పుడికిన
నంగంబు పులకించు నట్టివేళ
మృదుపల్లవమువంటి రదనాంశుకము పంట
నంట నొక్కినగెంటు నట్టివేళఁ
బొన్నక్రొవ్విరివంటి పొక్కిలిగిలిగింత
లలరింపఁ బిట్టాడు నట్టివేళ

తే. నదరనీయక యక్కున నదిమి చెక్కు
చిదిమి నెమ్మోము మోమునఁ జేర్చి బుజ్జ
గించి యుపలాలనారతిక్రీడవలనఁ
మగువ నలరించె నారాజమన్మథుండు. 300

క. అంత నవరసికుఁడగున
కాంతుని మన్ననలవలన గడిదేఱి వెసం
గాంతామణి తనమదిలో
నెంతయుఁ గసివోని వలపు హెచ్చినకతనన్. 301

ఉ. చెక్కిలి నొక్కిన న్మగుడఁ జెక్కిలి నొక్కు రదచ్ఛదార్తిఁ బ
లొక్క చుఱుక్కనః న్వొసఁగనుంగొనుఁ గ్రూరకటాక్ష
దీప్తిఁ జే,రక్కునఁ జేర్చి గుబ్బచనులంటఁ గవుంగిట నొత్తు
నప్పుడా, చక్కెరబొమ్మ మూర్మలయు చైవులకు న్విభుఁడుల్ల
సిల్లుచున్. 302

సీ. కొత్తక్క మడుపుటాకులు మోవి కందిచ్చి
యధరాధరము పంటనంట నొక్కి
కచకొట్టు బకదారి కివకివ ల్చెవిఁగుల్కి
కుదురుగుబ్బ లురంబుఁ గదియఁ జేర్చి
యతులితోత్కంఠఁ గంఠాశ్లేష మొనరించి
బహుబంధసురతసంభ్రమముఁ జూపి
పారవశ్యసుఖానుభవసంపదలఁ దేల్చి
యుపచారములఁ గొంత యుబుసుపుచ్చి

తే. వలచి వలపించి జీవితేశ్వరుని కేళి
మెచ్చి మెప్పింపఁ జాలి యమ్మీననయన
యందఁ బాయనిచో మణిమండనుండు
వెసఁ బునారతరతిసౌఖ్యవిభవుఁడైన. 303

చ. పులిపులియయ్యె నంగలత పాకె సుధాధరబింబ మింతికి
న్నలినలి యయ్యెఁ గౌను జఘనస్థల మెల్లను నజ్జునజ్జునై
గులగులయయ్యె గబ్బినునుగుబ్బలు ముద్దుమొగంబు వాఁడె
గెం,దలిరుకటారివాని బెడిదంపు దురంబు విభుం డొనర్పఁ
గన్. 304

తే. రసికశేఖరుఁ డారాజు రాజవదన
కందికుందిన నెమ్మోముకళ లెఱింగి

కదుఁ బ్రియమెలర్పఁ గౌఁగిట నిడుముకొని సు
ఖానుభవలీలఁ బవళించె నంబుజాక్షి. 305

ఉ. అత్తటిన త్తలోదరి రతాంతపరిశ్రమ మొందెఁ గావునం
జిత్తజువంటి నాయకుని చెక్కునఁ జెక్కు నురఃస్థలంబునం
గుత్తములైన గబ్బిచనుగుబ్బలుఁ గంఠమునం గరాబ్జముల్
హత్తుకొనంగఁ జేసి చెలువార వెస న్నిదురించె నంతటన్.

క. తెలతెలవాఱుటఁ గని ని
స్తులధృతి వైతాళభటులు తొలుతటి మగనిం
జెలిప్రక్కనునిచి సామ్రా
ట్కులమణి మణిమండలేంద్రుఁ గొని చని రబలా. 307

క. అని తెల్పునెడఁ బ్రభాతం
బెనయుట రవిరథతురంగహేషారవమో
యనఁ బక్షిరవము సెలఁగె
న్ననిచింతాక్రాంత యగుచు వెస నిలుసేరెన్. 303

క. ఆకాంతామణి కుముద
వ్యాకోచం బెసఁగు వేళ నలనాఁడు ధరి
త్రీకాంతుఁ జేరనరుగుట
కేకమతిం జిలుకఁ జేరి యిట్లని పలికెన్. 309

ఉ. శ్రీమకరందబిందునికరోపమరమ్యసుగంధమాధురీ
శ్రీమృదువాణి కీరకులశేఖర యల్ల కళింగరాజక
న్యామణివార్త యేతెఱఁగున న్వినవయ్యెను దక్షనోవిభుం
డేమి యొనర్చెనో యచటి కేఁగనొకో మణిమండనుం డొగిన్.

క. అని పల్కఁ జిల్కదొర యి
ట్లనియెం బళి మేలు జాణవౌదువటంచున్
వనితారత్నంబున కా
వనితామణిమందనుండు వడి నేగుటయున్. 311

తే. మెల్లనె కళావతీసతి మేలుకాంచి
ప్రక్క వేఱొక్క మగఁ డున్న బాగుఁ దెలిసి
యక్క యిది యేమి చోద్యమో యనుచు మిట్టి
పడి కళావికరై యొండుకడకుఁ జేరి 312

క. పువ్వారుఁబోణి మదిలో
నెవ్వెఱపడి చూచుచుండ నృపుఁ డుపవడమై
జవ్వాదులతిక యో యన
నవ్వేలఁది వడంకఁ జూచి యతఁ డిట్లనియెన్. 313

క. మదనాగయాన మగతు
మ్మెదయంటిన కమ్మదమ్మి మెఱుపుగలిగియు
న్నది నీముఖాంబుజంబిది
కొదవగదా క్రొత్త పెండ్లికూఁతున కనుచున్. 314

సీ. చికిలి చందురుకావి చిగురాకునునుమోవి
నంటిన మొనపంటి గంటుఁ జూచి
నెఱికురు ల్చెదరి క్రొవ్విరిసరు ల్వసివాడ
నొప్పు దప్పిన గొప్ప కొప్పుఁ జూచి
వలిచన్నుగవ యిక్కువల మిక్కుటంబులై
గుదిగొన్న నెలవంకగుంపుఁ జూచి
తెలివాలుగల డాలుగలసొగకనుదోయి
నింపుగుల్కెడు నిద్రమంపుఁ జూచి

తే. యిది సదాచారమే రాజసదన మిదియు
యిది కులాంగనయే యంచు మది నొకింత
సందియము దోఁప నారాచచందమామ
యాగ్రహోదగ్రవిగ్రహుం డగుచు ననియె. 315

తే. నీజనని పుణ్యజనవర్ణనీయసాధ్వి
నీజనకుఁ డెన్న నభిమాననియతధనుఁడు
నీనగరు పోతుటీఁగకు నిలువరాని
దయ్యు వెల్లాటకత్తె వీవాట యరిది. 316

శా. నీజాడల్గని యోర్చుకోఁ దగునటే నీలాహివేణీ మహా
రాజశ్రీజన మీవగ ల్విడిన నారా యంచు ని న్నెత్తురే
యేజాతి న్నినువంటి దంట గలదే యిద్ధాత్రిలో నంచు వి
భ్రాజన్మానధురంధరుండు నృపుఁ డుగ్రవ్యగ్రరోషాత్ముఁడై.

క కులుచవగ చిక్కటారిం
బరికింపక గొంతుచిదుము పనిఁ దలఁచి నరే
శ్వరచంద్రుఁ డాతలోదరి
కురు లొయ్యన నొడిసి పట్టుకొనియె లతాంగి. 318

తే. అప్పు డాబారి గడతేఱనగు ప్రయత్న
మెట్లు చింతింపవలయు రాకేందువదన
యడుగు దప్పినచోఁ దప్పుఁ బిడుగటంచు
నొడువ మును విందువే కద పుడమిలోన. 319

చ అన విని మందహాసరుచిరాస్య ప్రభావతి వల్కె నీవగ
ల్గని విని యున్నవారి నడుగందగు నోకుకసార్వభౌమ యే

మనఁగలదాన నీవ కలయర్థముఁ దెల్పు మటన్నఁ గీర మి
ట్లను నలభూభుజంగవరు నంగన యప్పు డవార్యధైర్యయై.

క. విడు విడువుమనుచుఁ గ్రొమ్ముడి
విడిపించుక బలిమి నొడిసి విభునిక రాసిం
గుడుసువలిగుబ్బచన్నుల
నడుమను మొన సేర్చి తెంపునన్వ్రేలుతతిన్. 321

తే. నృపకులేంద్రుఁడు వెఱఁగంది నెలఁత కేలి
వాలు కడఁ బాఱవైచి యోవాలుఁగంటి
గోల విటువంటి తెగువ నీకేల యనుచు
నెఱికురులు చక్కముడిచి కన్నీరుఁ దుడిచి. 322

ఉ. లాలనమాచరించి నవలానడుగన్న ప్రుతోడఁ బల్కు జే
తాళునిబోలు నొక్క పెనుదయ్యము నన్న గలించి పట్టి యా
భీలతనింత చేసి వెఱపించి చనె న్నినుఁ బల్కరింప వా
గ్జాలత చాలదయ్యెఁ గలగంటినొ నెవ్వెఱఁ జెంది యుంటినో.

క. నీవే మొకొ లయొనర్చితి
వీవగనది సోఁకుడగుచు నేచఁ దొడంగె
న్నీవేగఁ దత్ప్రతిక్రియఁ
గావింపక యున్న నెట్లు కడచెద ననినన్. 324

తే. అట్టు లగునని తద్దోష మపనయింప
నభయకరమంత్రతంత్రము లాచరించి
రాజబింబాస్యఁ గూడి యారాజు నేక
కంతత వహించె నోకంబుకంఠి! యనిన. 325

చ. విని వెఱఁగంది క్రొత్తకథ వింటిని నేఁడిది చిత్రమంచు నె
మ్మనమున మెచ్చునంతరవిమండలమయ్యుదయాద్రిఁ జెందినం
గని కనుదమ్ములన్ నిదుర గ్రమ్ముకరా నిలుసేరి ప్రేమన
వ్వనరుహగంధి సంజకడవచ్చి శుకాగ్రణి చెంతనిల్చినన్.

క. మదిరాక్షి యేతత్కథ
కొదవయగుట తగదు కడమ గూడఁ బలికెద
న్మదమున విని పొమ్మని య
మ్మదనునిసామ్రాణి పలికె మధురతరోక్తిన్. 327

క. మణిమండనవిభునినభో
మణిచండనిభు న్విభాసమానైకవనాం
గణముననిడి యవ్వీరా
గ్రణులాశుభవార్త యేలికకుఁ దెలుపుటయున్. 328

తే. అతఁ డతనిధైర్యచర్యాసహాయశౌర్య
బహువిధగుణంబు లెంతయుఁ బ్రస్తుతించి
సంధి యొనరించి యమ్మహాసార్వభౌము
ననునయించుట తగుకార్యమని తలంచి. 329

సీ. జనభయంకరసరోషజ్వాలికాధగ
ద్ధగదుగ్రరుచుల నెమ్మొగము వెలుఁగ
సకలపిశాచశిక్షారక్షణాక్షీణ
కౌక్షేయకము భుజాగ్రమునఁ దనర
శాకినీఢాకినీలోకలోకాతీత
బలపరంపర కెలంకులను నడువ
మనుజకోటికరోటిమాలికాభసితచ
ర్మాంబరంబులు మేన డంబు సూపఁ

తే. గోరమీసలు మిడిగ్రుడ్లుఁ గుటిలతరక
రాలదంష్ట్రాయుగంబు నుత్తాలబహుజ
టాలజాలంబు నెరయ బేతాళుఁ డపుడు
నిలిచె నాభూవిభునిముంగాల నలఘులీల. 330

ఉ. అంతకుమున్న యన్నరవరాగ్రణి మేల్కని విస్మయోదయ
స్వాంత మెలర్పఁ గన్నులవెసంబొడసూపుమహాప్రతాపుఁ డీ
యంతకరూపుఁ డీతఁ డెవఁ డంచు మనంబున నెంచునంత న
ప్పొంత వసించి యమ్మహివిభు న్వినయోక్తుల నాతఁ డిట్లనున్.

క. బేతాళనాయకుఁడనో
భూతలవల్లభ మహాప్రభుత్వము గలని
న్నీ తతిఁ గనుఁగొనుటకుఁ బ్రే
మాతిశయత వచ్చినాఁడ ననిన సుముఖుఁడై. 332

వ. యథోచితప్రత్యుత్థానాభిగమనంబు లాచరించి కుశలంబడిగి
సుఖం బున్న యనంతరంబ యద్ధరిత్రీపాలునకు బేతాళుం
డి ట్లనియె. 333

ఉ ఓచతురాగ్రగణ్య భువి నున్ననరేంద్రులలో భవన్నిభుం
డీచతురబ్ధివేష్టితమహీ న్నహి యంచు జను ల్నుతింప నీ
యాచరణం బెఱుంగక మహాగహనాంగణభూమి నొంటిమై
నేచి చరింప నీతి యగునే తగునే యిటువంటి కృత్యముల్.

సీ. అన్యరాజన్యరాజ్యస్థితుం డగువేళ
సరిదొర ల్పంధింప దొరయువేళఁ
జొరులు కనఁ బయల్పచరింపఁ జనువేళ
నారాముములఁ గేళి నలరువేళ

సరగున దుర్గము లాసాధింపఁ జనువేళ
వైరిభూభుజు లెత్తివచ్చువేళ
గుఱు తెలుంగనిజను ల్గొల్వవచ్చినవేళ
మృగయావినోదాప్తి మెలఁగువేళ

తే. మండలేశ్వరుఁ డుద్దండదండనాథ
చండభటవీర సామంతమండలంబు
లండనుండక వెస నొంటి నుండెనేని
గొదవ యగునండ్రు నీతికోవిదులు తలఁప. 235

తే. మత్తకరిదండ నెరయైన మావటీఁడు
బుద్ధియెఱుఁగని కొమరుని పొంతదాది
యతులగర్వాంధుఁ డగురాజునండ నాప్త
మంత్రి యొకవేళ నైననేమఱుఁ దరంబె. 236

క. బల మనఁగ నృపుని దేహము
బలమునకు న్నృపవరుండు ప్రాణం బగుటం
బలమును నృపుఁడును ధాత్రీ
తలనాయక భేద మనఁగఁ దగునే జగతిన్. 237

చ. అనుపమధైర్యశౌర్యనిధియానృపుఁడైనను జైత్రయాత్రగాఁ
జనునెడ దోఃప్రతాపబలసంఘములం ఘను లౌనిజాప్తులం
జనువుఘటిల్ల గొల్లముదుసల్లఁ గులాగతనీతిమార్గవ
ర్తను లగుపెద్దల న్నగరిదండఁ బ్రచండతనుంచఁగాఁ దగున్.

వ. అదియునుం గాక దినదినప్రవర్ధమానుం డగుభూనాథుండు
ధారుణీతలంబు నిర్వైరమండలంబును నిశ్శేషజారచో
రంబును నిబిడీకృతగ్రామకూపతటాకకుల్యారామంబును

గావించి సన్మంత్రి మంత్రాలోచనంబునఁ బ్రవీణుండై యేకా తపత్త్ర ప్రభావంబుఁ గాంచి ద్వివిధవిరోధిశిక్షాదక్షుండయి శక్తిత్రయాలవాలుం డగుచుఁజతురుపాయసామర్థ్యంబునుం గలిగి పంచతంత్రంబుల మర్మంబు లెఱింగి షడ్గుణైశ్వర్య ధుర్యుండన వెలసి సప్తవ్యసనంబుల వర్జించి యష్టభోగంబు లకుం దగిన నవనిధానంబుల భాండాగారంబులు నియ మించి పదిం బదియుఁగా రాజ్యపరిపాలనంబు సేయునతండు పార్థివరత్నం బండ్రు కావున నీ వేతద్విధంబునం బ్రవర్తిల్లు మని మఱియు ని ట్లనియె. 339

చ ఇది మొద లింక నెం దయిన ని ట్లొకరుండవుఁ బోకు పోయిన న్మదనమనోహరాంగ మణిమండన నీగురువాన యంచుఁ బ్రే మదొరల విన్నవించి నృపుమన్నన గాంచి యతండు వోవన య్యదనునఁ బ్రాగ్వియోగబలమవ్విభునింగని చేరిమ్రొక్కి నన్.

క. అందఱుఁ గృపార్ద్రవీక్షా మందరుచిం గప్పుకొని యమానుషమహిమం జెంది ముదమంది రాజపు రందరుఁ దతఁ దూరుసేరె రాజీవముఖీ. 341

తే. అని శుకాధ్యక్షుఁ డీరీతి నద్భుతైక గాథ వివరింప నంతలోఁ గమలబంధుఁ డుదయపర్వతశిఖరాస్థిఁ బొదల నంతి పురవరంబున కరిగె నప్పువ్వుఁబోఁడి. 342

## — మూఁడవకథ. —

చ. అలయలినీలవేణి విరహాతురయై మఱునాఁటిరాత్రి రా
చిలుకపటాణి నెక్కడి వజీరునిఁ బోలిన యానృపాలునిం
గలయఁ దలంచి మేన నయగారము గీల్కొనఁ జేసి చేరె ని
ర్మలగుణశాలి యైన శుకమండలమౌళి సమీపభూమికిన్.

తే. అప్పు డారాజకీర మి ట్లనుచుఁ బలికె
మగువ మగవానిమేలు నమ్మంగఁ దగదు
మది నొకానొక యెడ రోష మొదవె నేని
నేర్పుగలదూతి యొకరీతిఁ దేర్పవలయు. 344

క. పతి సేవగించుసతికి
న్నతి నొల్లనిపతికి బద్ధసఖ్యము గలుగ
న్మతి నిర్వహించి కూర్చిన
చతురిక యగు దూతికాప్రసంగము వినుమా. 345

వ. అని యి ట్లనియె. 346

తే. అభ్రచుంబితమణిగణాదభ్రవప్ర
మై విజయభవన మనువీ డవనిఁ గలదు
ములికినాఁడను సీమఁగోమలులచూపు
ములికి నాటిన మరుఁడు దా మూర్ఛ నొంద. 347

క. ఆరాజధాని వెలయు ను
దారుం డనురాజు ప్రోవఁ దన్నృపుచెంతం
ధీరుఁడు తన ముక్కాకలఁ
దేటిన దళవాయి యొకఁ డలిస్థిరబలుఁడై. 348

మ. పలికిం బ్రాణపదంబు బంధులకు నాకల్పప్రకాండం బన
ల్పితశౌర్యాబ్ధికిఁ గ్రేవ రాహుతులకు న్వైన్యాసర్గి శత్రు సం
తతి నెంతేఁ దెగటార్చి తన్మదమహోద్దండైక వేదండచం
డతురంగంబుల నెల్ల వస్తువులు దండన్నిల్పు నాథ ర్తకున్.

తే. భీమబలశాలి దృఢవర్మనాముఁ డైన
ఘనుఁ డతండు నిజస్వామి కనువుపఱచు
రాజపరమేశ్వరాష్టదిగ్రాజకుల మ
నోభయంకరబిరుదైక వైభవంబు. 350

క. ఇత్తెఱఁగున బహుమహిమో
దాత్తపరాక్రమము మెఱయఁ దగునాతనికిన్
మత్తరిపుదమనశౌర్యా
యత్తుం డొకకొమరుఁ డలరు నతినిపుణుండై. 351

చ. చదువులమేలు సాముపన చక్కఁదనంబు తెలుఁగు సంపదం
బొదలెడు మేల్మి పేర్మిగల భూరిభుజాబలశౌర్యధైర్యము
ల్పదయతయు న్వివేకసరసస్థితు లాకృతిఁ జెందెనో యన
న్మదనమనోహరుండు సుకుమారవరుం డతఁడొప్పు నప్పురిన్.

తే. అతని కేలిక యైన యయ్యవనిభర్త
కూర్మికొమరున కొనరించుగో మొనర్పఁ
దల్లిదండ్రులు లోచనోత్సవము నొంద
నవ్విభుం డొప్పు జయకేతనాహ్వయమున. 353

వ. వెండియు నమ్మహాప్రభుకుమారుండు. 354

సీ. ఒకవేళ యవనచోళకళింగశకవంగ
గూర్జరు ల్గొలువంగఁ గొలువు వాసంగు

నొకవేళ విగళన్మదోద్దండవేదండ
హయపరంపర నెక్కి యాడు దివురు
నొకవేళ దండనాయకచమూనాయకు
ల్తాళిపై నడువ వాహ్యాళి వెడలు
నొకవేళ రిపునృపాలకజాలసాలదు
ర్గమదుర్గహరణైకకార్య మరయు

తే. మఱియు నొకవేళ ధీరసామంతమంత్రి
పుంగవులతోడ విభునిసమ్ముఖము చేరి
తెలుపఁదగువార్తలన్నియుఁ దెలియఁజేయు
ననఘ గుణశీలుఁ డాబాలుఁ డహరహంబు. 355

క. కంతునిభరూపరేఖా
వంతుఁ డతం డిట్లు మెలఁగ వనితాజనతా
స్వాంతమనోహరకరమై
యంతట యౌవనముఁ దోఁచె నవ్విభుమేనన్. 356

ఉ. ఔర విలోచనాంబుజము లద్దిర ముద్దుల నెమ్మొగంబు సిం
గారము బాపురే బవరిగడ్డము మేలు నురఃస్థలోరు వి
స్తారము చాఁగురే యెగుభుజంబులపొంకమటంచుఁ బ్రేమచె
న్నారఁగ నారులెల్ల ననయంబుఁ గనుంగొని సంతసింపఁగన్.

తే. వానిఁ దనివారఁ జూడనివనజగంధి
చూచి తలయూఁచి మెచ్చని సురుచిరాంగి
మెచ్చి విరహార్తి నొందని మీననయన
గలుగ దొకతైన నవ్వీటిచెలులలోన. 358

క. ఈలీల నతఁడు వర్తిల
ఖాళిం దన్నృపతిమౌళి పరిణయకార్య
శ్రీలలితుని జేయుట కిది
వేళ యితని కగు నటంచు వెసఁ దలఁచుటయున్. 359

తే. అతని జననీజనకు లపు డంతరంగ
మున మహోత్సాహమునఁ బొంగి యనుపమాన
మానసంపత్కులాభిజాత్యానుకూల
మమరు సరిమన్నె దొరలయిం డ్లరసి యరసి. 360

క. లావణ్యా మంగరేఖయు
శ్రీవిలసల్లక్షణంబు శృంగారకలా
ప్రావీణ్యంబును గలకుల
పావనయగు నొక్కకన్యఁ బరికించుటయున్. 361

చ. అలజయకేతనుండు రుచిరాంగతిరస్కృతమీనకేతనుం
డెలమి మదిం దలిర్ప దయనేలికయుం దలిదండ్రులయ్యెడం
దలఁచిన కార్యభాగ ముచితజ్ఞులచే విని నీతికార్యవ
ర్తులగు నియోగిపుంగవులతోడ రహస్యమొనర్చియిట్లనున్.

ఉ ఎక్కడిబోలి పెండ్లియగుటెట్లు సదుగఖతరాజవంజవం
బక్కజ మే సహింపఁగలనా లలనం గలనైనఁ జూడఁ దా
దృక్కథలాలకించి విను టెన్నఁడు లేదిది మీ రెఱుంగరే
యక్కట భామినీజనవిహారత మానధురీణుఁ డోర్చునే.363

సీ. కాలకూటజ్వాలఁ గబళింప నగుఁగాని
యతివలతోడ మాటాడ నగునె

పులులమీసముల నుయ్యాలలూఁగ నగుఁగాని
వారిజాక్షులచెంతఁ జేర నగునె
దంభోళిహతిసముద్ధతి కోర్వనగుఁ గాని
లేమలపల్కు లాలింప నగునె
బడబాగ్నిఁ బిడికిట నొడియంగ నగుఁ గాని
కుసుమగంధులపొందుఁ గోర నగునె

తే. కటకటా మూర్ఖమర్కటకరతలస్థ
కల్పతరుసూనమాలికాకల్పుఁ డగుచు
సరసుఁ డగుమర్త్యుఁ డంగనాజనమహోగ్ర
ఘోరసంసారవిషధిలోఁ గూలనగునె. 364

క. అని విడనాడఁగ నాతనిఁ
గనుఁగొని యోనృపకుమారకంఠీరవ యే
యనువున నొనరింతుము నీ
మన మలర నటంచు మంత్రిమణు లవ్వేళన్ 365

సీ. గార్హస్థ్య మిందిరాకాంతాకటాక్షవీ
క్షణలబ్ధికిఁ బ్రధానకారణంబు
సంసార మర్థార్థిజనమనస్సంతాప
కార్పణ్యము లడంపఁ గల్పశాఖి
దాంపత్య మతిశుభ్రతరజగత్పరిపూర్ణ
వరకీర్తిలతికాలవాలభూమి
యాజవంజవము దివ్యైకలోకానీక
పథము నందించుసోపానరేఖ

తే. ఘనతరకుటుంబ మఖిలోపకారకంబు
గాన సుచరిత్ర యగుకన్యకను వరించి

మానవిఖ్యాతిలాభసంపన్నుఁ డగుట
యొంతయిన నొప్పు నట్లు గా దేని హాని. 366

తే. హరిహరహిరణ్యగర్భాదు లగుమహాత్ము
లెల్ల నెప్పుడు సంసార మిచ్ఛగించి
పుత్రపౌత్రపరంపరాభ్యుదయవంతు
లగు టెఱుంగవే యేకవీరాగ్రగణ్య. 367

వ. అని యనేకప్రకారంబులం బచరించిన నమ్మనీషివరుల విశేష
వచనంబు లంగీకరింపక దురంతచింతాపరతంత్రస్వాంతంబునం
గొంతతడవు విచారించి యంతగపురంబుఁ బ్రవేశించి యావ
నారంభసంరంభంబునం బొడముదురాలోచనంబున విజృం
భించి దూరం బరయక యతం డర్ధరాత్రంబున. 368

తే. వేగఁ జనియెద నిక నొక్కవింత దేశ
మునకు భామాజనంబుల మోముఁ జూడ
నోపలేనని తీవ్రసంతాపహృదయ
మున రయోద్ధతి నయ్యంతిపురము వెడలి. 369

చ. పలుచనిదంతపుం దళుకుపాదుకల న్పదలించి కుంచితాం
ఘ్రుల వలిపంపుఁ జేల మునికొంగొక యించుక యెత్తిచిత్త
మిం, పలరఁగ నొక్క యందలము నందుఁ దగం జనియె
న్విభుండు క్రేవలఁ దగ నొంటరీలు గొలువం గరదీపతతు
ల్వెలుంగఁగన్. 370

వ. ఇవ్విధంబున. 371

క. జనపాలునకును జననీ
జనకులకుం జెప్పకతేఁడు చని కనియును గం

ధనిబంధ సైంధనాచల
మునకు సమీపించు పాండ్యభూమండలమున్. 372

తే. కాంచి యచ్చటఁ బాండ్యభూకాంతరత్న
పాలితంబై నవరత్నకీలితైక
గోపురం బై నగంధవతీపురంబు
వెలయు నప్ప్రాంత నొక దేవనిలయ మొలయ. 373

మ. కని యంతం భ్రమరస్ఫురత్కమలినీకాసారతీరంబు నం
గనువింపై యనువొంది చైత్రరథశృంగారంబు గన్పట్టు ది
వ్యనవీనద్రుమపుంజరంజితమహోద్యానంబునుం గాంచి స
జ్జనమాన్యుండతఁడందు నిల్చె నొక ద్రాక్షాకాయమానస్థలిన్.

తే. అప్పుడయ్యాలదోఁటలో నతనిసరసుఁ
బరిజనంబులు పరిపక్వఫలసుగంధ
కుసుమరసపల్లవంబులఁ గొల్లలాడి
యుల్లముల్లాసమును బొంద నుండువేళ. 375

క. తుకతుకనపుడలవనపా
లిక యగుబాలికమృగాంకలీలారేఖా
ప్రకటితకోపవిశంకట
వికటనటద్భ్రూకుటీసువిభ్రమ ముఖరై. 376

సీ. నిండారఁ బొడమిన బొండుమల్లియతావి
క్రొవ్విరు లెవ్వరో కోసినారు
ప్రబలంపు గాడ్పుచే రాలిన యెలమావి
దోరపం డ్లెవ్వరో యేఱినారు

వాటమౌ దవనంపుఁదోఁటకంపవెలుంగుఁ
దొలఁగివో నెవ్వరో త్రోసినారు
దట్టమై సులిగొన్న యట్టిపందిరిద్రాక్ష
తీవ లిం దెవ్వరో త్రెంచినారు

తే. కంటి మాయయ్య రావలెఁ గద యి దెవ్వ
డిందు నేనెత్తు వెలిపువ్వు లెత్తుకేలఁ
బట్టుకొనె నంచుఁ జిడిముడిపడుచుఁ గాఁపుఁ
బడుచువగలాఁడి యప్పుడప్పుడ్జుఁ గదిసి. 377

క. తనతేజీ లున్నవి యని
వనవాటిం గనుఁగొనంగ వచ్చిన లక్ష్మీ
తనయుఁ డన నొప్పు జయకే
తనవిభు వీక్షించి మోహాతరలేక్షణ యై. 378

క. తనతండ్రి యున్నయెడకుం
జని తద్వృత్తాంత మంత చతురతరోక్తిం
గనినట్లు తెలుప విని య
వ్వనపాలకుఁ డద్భుతైకవశమానసుఁడై. 379

ఉ. ఎచ్చట నుండునో మొదల నెవ్వఁడొ యెవ్వరివాఁడొ వీఁడు నేఁ, డిచ్చటి కేగుదేరఁ గత మెయ్యదియో యని తత్కథాక్రమం, బిచ్చజనింపఁ బాండ్యజగతీశ్వరు నీశ్వరసన్నిభు న్నము,ద్యచ్చతు రాస్యుఁ గాంచి వినయంబునఁ దద్విధ మెల్లఁ జెప్పినన్. 380

తే. ధన్యుఁ డా రాజలోకమూర్ధన్యుఁడతని
రూపయౌవన విభవప్రతాపములకు

నాత్మ మెచ్చి తదాలోకనాభిలాష
నప్పుడుద్యానవనవాటి కరుగునంత. 381.

చ. మితపరివారుఁడై రణసమిద్ధభుజుండు జయధ్వజుండు త
త్క్షితిపతిమౌళిసమ్ముఖముఁ జేరి విధేయత మ్రొక్కి నిల్చిన
న్మతిఁ గుతుకం బెలర్ప నసమానలసత్కుసుమానమన్మహీ
జతతియెడ న్వసించి సరసస్థితి నాతని కాతఁ డిట్లనున్. 382.

క. ఓవత్స నిను మనంబున
భావింపఁగ సార్వభౌమపర్యాయశుభ
శ్రీవిభవము గననయ్యెడు
నీవెవ్వరివాఁడవయ్య నృపకులతిలకా. 383.

ఉ. నీపరిణద్ధకంధరయు నీదువిశాలవిలోచనంబులు
న్నీపటుదీర్ఘబాహువులు నీవిపులోరుకవాటవక్షముం
జూపు రె సర్వభూవలయపాలనముం గలిగించి మించఁగాఁ
జూపుచునున్న వేల యిటు లొంటిఁ జరించెద వంచుఁ బల్కిన.

తే. అప్పుడాజయకేతనుం డతనితోడఁ
దనకులాచారగోత్ర సూత్రములు నొడివి
ప్రేమఁ దనతల్లిదండ్రులు పెండ్లిసేతు
మనఁగ విని యొల్ల కేవచ్చి తవనినాథ. 385

చ. అనవిని పాండ్యమండలమహాప్రభుఁ డల్లన నవ్వి యోసుధీ
జనవర పెండ్లియొల్ల మనుజాద్యమతు ల్గలరే జగంబునం
విన నిది వింత యిందు కొకవేఱు నిమిత్తము గల్గియున్న నె
మ్మనమున సంశయింపక క్రమంబున నాకెఱుఁగంగఁ జెప్పుమా.

వ. అని యడిగిన నప్పాండ్యమహీమండలేశ్వరున కప్పూర్వ
చరిత్రుం డి ట్లనియె. 387.

తే. విను పరా కింతలేక నా విన్నపంబు
పూర్వభవమున నే నొక్క భువనమోహ
నాద్భుతసరోవరంబులో నధివసించి
రాజహంసంబ నై యుంటి రాజచంద్ర. 388

క. అప్పుడు మత్కులకామిని
తప్పనిప్రేమం బతివ్రతారత్నమున
న్నెప్పు డెడసనక కంటికి
రెప్పవలెం గాచి తిరుగు రేలుం బవలున్. 389

వ. అదియునుం గాక. 390

సీ. ఆఁకలి గొనునప్పు డబ్జనాళములలో
నూటి కొక్కటి తెచ్చి నోటి కొసఁగు
గమనించుతఱి మందగమనశృంగారాప్తి
నంటు వాయక వెంటవెంట నెయిదు
నుబుసుపోవనివేళ నుల్లోల కల్లోల
డోలికామాలికాకేళిఁ దేల్చు
బడలియుండినవేళ నొడలితాపము దీఱ
వలితెక్కసురటిగా ద్పలవరించు

తే. ముచ్చటలు దెల్పు రతికేళి కెచ్చరించు
సన్న దెలిపి విలాసప్రసన్నవదన
యగుచు వర్తించు నేను నావగఁ జరింతు
వరట మదికింపు దొలఁక భావజ్ఞతిలక. 391

తే. ఇట్లు వర్తించుచున్నచో నెలమి నన్నుఁ
గొలిచి విహరించు రాయంచ బలఁగమెల్ల

గెలన నొకపైఁడి నెత్తమ్మికొలను జూడ
నొప్పునని తెల్పెఁ దద్వీక్షణోత్సుకమున. 392

మ. చని యద్దివ్యసరోవరంబున యథేచ్ఛాలీలవర్తించు హం
సనికాయంబులతోడఁ గొంతతడ వంచల్లీల వర్తించి త
త్కనకాంభోరుహవిభ్రమద్భ్రమరఝంకారధ్వనిం దత్తటీ
వనవాటీవిహారద్విచిత్రవిహగవ్యావృత్తి నీక్షించుచున్. 393

తే. మఱియు నచ్చోట విహరించు తఱిని మంద
మందగంధవహాప్తి మై మఱచియుండు
నంత నను నెచ్చరింపక యరిగె బంధు
తతి మనంబున నిల్లాండ్రఁ దలఁచికొనుచు. 394

ఉ. అంతట నాళికుంతబల మవ్వరటాతతిఁ జేరి మోహసం
క్రాంతత నంబుజోత్పలకులాయముల న్విహరింపఁ జూచి వి
భ్రాంతతనొంది మత్ప్రియుఁడు రాని తెఱంగిది యేమొ
యంచు మత్కాంత ననుంగనుంగొనని తాపమున న్విరహాబ్ధి
మగ్నయై. 395

తే. అమ్మ నేఁ జెల్ల; నెవతెయో యవలనొక్క
కొమ్మ నాప్రాణవిభు నేలుకొనియె నేమొ
కాకయుండిన ననుఁ జేర రాక యున్నె
యని ప్రలాపించి కనుమూసె నాతిణంబ. 396

క. ఈవార్తలు సవసవగా
నే విని ప్రాణేశ్వరి యిదే నను నొంటిం
జోవిడిచి చనుట తగదని
భావించి వియోగవహ్ని పరితప్తుఁడనై. 397

తే. నాఁటి యలహంసజన్మంబు వీటిఁబుచ్చి
మగుడ మానుష వేషసంభవుఁడనైన
నేఁటికిని దద్వ్యథూటిపై నెనరువాయ
నైతి నిఁక నేమనందుఁ బాండ్యక్షితీంద్ర. 398

ఉ. కావున నాఁడు నేఁ డితర కాంతల నేరిఁ బరిగ్రహింపనో
భూవర యంచుఁ దెల్ప నృపపుంగవుఁ డౌనని మెచ్చి బంధుసం
భావితలీల నాఘనుని భావ మలర్చి విశేషవస్తు సం
భావన లెల్ల నిచ్చి యులుపా లొనరించి పురంబుఁ జేరినన్.

వ. అంత. 400

తే. గరిమఁ దత్పాండ్య రాజన్య కన్యయైన
కాలికానామబాల యవ్వేళ నిజపు
రోపవనభూమి మునివృత్తి నొదిఁగియుండు
నలజయధ్వజవిభు వార్త లాలకించి. 401

చ. నలనిభుఁ డీజయధ్వజుఁడె నావిభుఁ డంచుఁ దలంచునంతలో
వలపులతేఁడు కెంపుజిగివంపుమొగంపుఁబటాణినూకి క
న్నులు గలవింట నప్పుడు వినూత్నశరావలు లేసి యార్చె న
మ్మెలఁత మెఱుంగుగబ్బిచనుమిట్టల హారలతల్ చలింపఁగన్.

క. అంత నలయింతి విరహా
క్రాంతమతి న్నిమిష మొక్కకల్పంబుగ న
త్యంతతరదురవగాహన
చింతం దంతన్యమాన చిత్తాంబుజయై. 403

శా. మారుం జేరొక్కనిదూఱు గంధవహుఁ బల్మాఱుం దుటా
రించి వేసారుం జైత్రునిఁ గేరుఁ గేళివనసంచారార్థ మై

తెల్పినం, జాలుం గేకి పికాళిసంఘములు వాచావైఖరిం
బోరుఁ ద,న్నారీరత్నము తజ్జయధ్వజసముద్యన్మోహసంక్రాం
తయై. 404

తే. అలహారిద్రానిభాంగి సౌధాగ్రసీమ
నుండ కవనికి డిగియె రేయొండ కళికి
ప్రాణసఖు లెల్ల నెండకుఁ బశువు దలఁకి
నట్లు నీవేల తలఁకెద వనుచుఁబలుక. 405

*క. భావ మెఱిగింప నేరక
యావెలఁదుక యున్నఁ జెలువ లవ్విధ మెల్లన్
భూవల్లభునకుఁ దెలిపిన
నావేళ సమాత్యహితకృతాలోచనుఁ డై. 406

ఉ. కన్నియ యీజయధ్వజునిఁ గాని వివాహ మొనర్ప నొప్పదే
ధన్యుఁడు నైనవాఁడు వనితాజనతైకపరాఙ్ముఖుండు సా
మాన్యమనీషి కీవగ యొనర్చుట కెద్ది తెఱంగు తెల్పుఁడో
మాన్యచరిత్రులార! యనిమంత్రులతో విభుఁ డానతిచ్చినన్.

క. ఔసఁగ దిది యనుచు మంత్రులు
గుసగుసలంబోవ రాజకుంజరుతోడన్
వెసమృదులవాణి యనఁదగు
బిసరుహముఖి యొకతె విన్నవించెం బ్రీతిన్. 408

ఉ. ఏలవిచార మింతుల నొకింత యెఱుంగని ఋష్యశృంగునిం
బాలికలందఁ జేరి యొక బాలికఁ బెండ్లి యొనర్చి భామినీ

---

*క. ఆవివరమెల్లఁ దాండ్య, క్ష్మావల్లభుఁ డెఱిఁగి కాలికాబాలికకుఁ
దివివివాహ మొనర్చుట, నావేళ సమాత్యహితకృతాలోచనుఁ డై.

లోలునిఁ జేయువార్తమహిలో నుడువ న్వినరే మొ యట్లనీ
శాలిక నాసమగ్రగుణశాలికిఁ బెండ్లి యొనర్తు నావుడున్.

తే. ఆవిభుండు ప్రమోదసద్భావుఁ డగుచు
సెలవొసంగిన నిరుమ్రోలఁ జెలులు గొలువ
నవ్వరారోహనాందోళికాధిరోహఁ
జేసి కార్యప్రవర్తనోల్లాస మెసఁగ. 410

సీ. నేల జీరకయుండఁ గేలఁ గుచ్చెలఁ బూను
కొని యూడిగపుసతు ల్గునిసి నడువ
మదమెత్తు పస్వ్వతో మంత్రాక్షతము లీయఁ
బాల్పడి భూసురభార్య లెదుర
నొక్కకీ లోరఁగుపై నునిచి యేకాంతంబుఁ
దెలుపుచుఁ గూర్మి నెచ్చెలులు సనఁగ
జయకేతనునివార్త సారె విచారించి
వచ్చి ప్రగ్గడకత్తె లెచ్చరింప

తే. సొంపుతోఁ బౌరకామినుల్గుంపుకూడి
యమ్మ యిదిగాక సౌభాగ్యమనుచు మెచ్చ
నప్పు డుద్యానవనవాటి కవ్వధూటి
నెలమిఁ దోతెచ్చి యాచెంత నిలుచునంత. 411

చ. విలపిల నాజయధ్వజుని బెద్ద లెదుర్కొని రాకురాకుఁడో
యళికచలార భీతహరిణాయతనేత్రల మత్ప్రభుండు నా
వలనను జూడ నోడుననువార్త వచించిన మందహాసకం
దళవదనం బెలర్పఁగ ముదం బలర న్మృదువాణి యిట్లనున్.

క. మునుమున్న తద్రహస్యము
వినియున్నదిగాన ప్రౌఢవృత్తి నలసుధీ
జనములతో నను గాంతా
జనరత్నము మధురరసవచస్ఫుటఫణితిన్. 413

ఉ. ఈయెలదోఁట నుండఁదగ దింకొకచక్కి వసింపనేగుఁడో
ధీయుతులార! పాండ్యనరదేవతనూభవకేళికాగృహ
ప్రాయత నిందునెప్డు నిరపాయమున న్విహరించుచుండు నే
డాయెలనాఁగ గ్రుమ్మరుటకై యదెవచ్చెఁ దలంగుఁడి త్తఱిన్.

తే. ఇంతమాత్రంబె కాదు పూర్ణేందుముఖులు
సమ్ముఖంబునఁ గార్యప్రసంగవశతఁ
బెండ్లియనుమాటఁ జేర్కొన్నఁ బెనిమి టనిన
మిట్టి మీనై యదల్చు నమ్మీనానయన. 415

క. ఇది యేమినిమిత్తమొ యని
మది నెంచితి రేనిఁ దత్క్రమంబంతయు నీ
యదన వివరింతు వినుఁడిం
పొదవం దొల్లింటిజన్మ మొదవినవేళన్. 416

ఉ. తానొక హంసియై సరసతన్నిజవల్లభుఁ డుల్లసిల్లఁ జి
త్తానుగుణోన్నతి న్మెలఁగు నంతటిలో నొకనాఁడు చెంత నిం
పైనసరోవరంబుఁ గని యచ్చటికేగి విభుండు నిర్నిరో
ధానుపమానసౌఖ్యవిభవాప్తి మెయి న్వెసరాక చిక్కినన్.

క. మగఁ డేల రాఁడొ యింకొక
మగువం దగులుకొని నన్ను మఱచెనొకో మనం
బగలెడు నని దిగులొందుచుఁ
దెగువం బ్రాణములు విడిచె దీనాననయై. 418

ఉ. వావిరి నప్పవిత్రకులవార్ధిసుధాకరరేఖయీధరి
త్రీవరకన్య యై యవతరించి విభుం డొనరించి నయ్యవే
ఈవిధ మెన్ను చున్న దని సారె వచించిన మంత్రు లద్భుతం
బై వెలయం జయధ్వజున కత్తెఱఁగెల్ల నెఱుంగఁ జెప్పినన్.

క. వినినంతఁ బెన్నిధానముఁ
గనుఁగొన్న దరిద్రుఁ బోలి ఘనుఁడా జయకే
తనుఁ డలతలోదరీమణి
తనసొమ్మని తలఁచి యతులితత్వరమతి యై. 420

తే. సమ్మదాశ్చర్యమోహము ల్పొందడింప
నుద్దవిడి లేచివచ్చి యమ్ముద్దుగుమ్మ
యొద్ది యొద్ది యటంచు నయ్యెంచుఁబోణు
లలరఁ జని పాండ్యనృపకన్య యండఁగదిసి. 421

చ. నినునెడఁబాయఁజాల దరుణీ యని నీయనివార్యవిభ్రమం
బనిమిషులందునైనఁ గలదా యని దాయనిరూఢి నెంచి న
న్మనసిజబాధకోర్వఁదరమాయని మాయనిమోహదాహమే
యనువునదీర్పువాఁడనహాహాయని హాయనిచేరి మ్రొక్కినన్.

క. వనితాలలామ లజ్జా
వినమన్ముఖకమలతం బ్రవీణత లేమిఁ
గని రాజదూతి యనియెం
గనికరమున నక్కుమారకందర్పునకున్. 423

చ. పసిరికపాముపంటి దని పల్కుదురీయలివేణివేణి న
ప్పసమును నిండుగుండలయి ఖాసిలు నీలలితాంగి గుబ్బ లీ
ముసిముసినవ్వులాడి కరము న్పసమూసిన ముత్తియంబు నీ
కుసుమసుగంధి కేవలము గోలసుమీ యనమీఁదలంచుమీ.

చ. అనుటయు దండనాథసుతుఁ డానృపకన్యకనాదరించెఁ ద
జ్జనకుఁడు సమ్మతించె సరసస్థితిఁ బెండ్లి యొనర్చి వైభవం
బెనయఘటించి యొక్కవిమలేందుశిలామయసౌధమందుఁ జే
ర్చిన నెనరొప్పఁగా విడిద చేసుక యంత వసించి వేడుకన్.

క. మును నేనొనర్చు నేరము
మనమున నెంచంగఁ దగదు మగువా యనుచుం
గనకాంగి నూఱడిలఁగా
నని సెజ్జం గారవించి యధికప్రౌఢిన్. 426

సీ. కాశ్మీరపంకసంకలితాంక మై పొంక
మగుబాహుమూలంబు లంటియంటి
వరమృగీమదపత్త్రవల్లరీరుచి నొప్పు
నుదుటుసిబ్బెపుగుబ్బ లొత్తియొత్తి
నానావిధబహుప్రసూనైకగంధంబు
నివ్వటిల్లెడుకొప్పు దువ్విదువ్వి
తాంబూలరసరక్తిమంబైన యమృతంపు
బింబాధరము ముద్దువెట్టిపెట్టి

తే. ఘనజఘనకంబు కంధరకదళికామ్రు
దూరువులవాఁడి కొనగోళ్ల నొరసియొరసి
యొలమి నలయించి మించి యయ్యలరుఁబోఁడి
నతనుసామ్రాజ్య మేలించె నవ్విభుండు. 427

క. ఈమాడ్కి నమితభోగ
శ్రీ మెఱయఁగ నొక్కనాఁడు చిత్తమున నిజ
స్వామియఁ దలిదండ్రులఁ దను
గోమించిననడతఁ దెలిసికొని యతఁ డలమిన్. 428

తే. మామతోఁ దెల్పి కాంతాలలామయైన
కాళికాకన్యతోఁగూడ సకలసైన్య
మిరుగడలఁగొల్వఁ దనపురీవరముఁ జేరె
నేలికయుఁ దల్లిదండ్రులు నిచ్చ మెచ్చ. 429

క. పతి సేవగించుసతికిన్
సతినొల్లనిపతికి బద్ధసఖ్యము గలుగన్
మతినిర్వహించి కూర్పఁగఁ
జతురిక యగు దూతి వలయు జలజాక్షులకున్. 430

వ. కావున నేతత్ప్రయోజనసంధానకారిణి యగు నీరాజ
దూతిక తాదృగ్విచక్షణలక్షణోపలక్షిత యగుఁగదా యిత్తె
ఱంగెఱుంగక యున్నఁ గార్యభంగం బగు ననివచియించు
సమయంబున. 431

తే. విమలతరతారహారము ల్వెస నొకింత
చల్ల నగుటయు నలశరచ్చంద్రవదన
సదనసంచారమున కేగ జలజహితుఁడు
చరమగిరిఁజేరె నంతలో నారపుమిాఱె. 432

చ. కులికెడుగుబ్బచన్నసిఁడి కుండలు నిండిన కుంకుమంబు జో
బ్బిలవలిపంపు మేల్రవిక పిక్కటిలన్ వెలిపట్టుచీర ము
ద్దులు వెలయింప వింతవగదుప్పటి పైవలెవాటమర్చి పా
వలు మునివ్రేళ్ల మెట్టి శుకవర్యునిమ్రోలలతాంగి నిల్చినన్.

క. అతఁడేఁ బుంద్రేతురస
ఖ్యాతరుచిన్ రాజకీరకంఠీరవ మా
కాతరనేత్రకుఁ దెల్పెన
లితంబగు నొక్కకథ యతిప్రీతి మెయిన్. 434

క. ఓనీలవేణి మదిలో
మానవుఁ డొక్కటి తలంప మఱిదైవము తాఁ
బూనుఁ బెఱకార్య మొక్కటి
కానఁ దదీయాజ్ఞవలయుఁ గార్యార్థులకున్. 435

వ. అత్తెఱంగునం బ్రవర్తిల్లనియట్లయినం దొల్లిటిసమయంబున గుణవల్లభుండను మహీసురవల్లభుండు భల్లూకనఖభల్లహతుండైన యట్ల యగు నది యెట్లనిన వివరింతు నాకర్ణింపు మని యి ట్లనియె. 436

## నాలుగవకథ.

సీ. అప్రతిమప్రభుం డగణితైశ్వర్యధు
ర్యత్వసాక్షాన్మహారాజరాజు
రూపరేఖామన్మథోపమానాంగుండు
ధరణీధరోద్దండధైర్యశాలి
యాత్తరక్షణుఁడు సత్కీర్తికల్లోలినీ
డిండీరితసుధాంశుమండలుండు
నత్యూర్ధతప్రభావాంకుండు సకలస
జ్జనవర్ణనీయశోభనచరిత్రుఁ

తే. డలరు నొకరాజు కర్ణాటకాంగవంగ
నృపమకుటఘర్షితాంఘ్రిసీరేరుహాగ్ర
నఖరశిఖరుండు భువిఁ గీర్తి ముఖుఁ డనంగఁ
దనరి యంశుమతీపురాధ్యక్షుఁ డగుచు. 437

తే. అతఁడు కమలాక్షియను ప్రియురాలివలనఁ
గన్న లీలావతీనామకన్య నెలమిఁ

ప్రోదిసేయంగ నలయించుచుం బోణి వెలయు
మలయుపరువంపు జవ్వనం బలము కతన. 438

క. చిత్తరువు ప్రతిమయో తెలి
ముత్తియమో కమ్మపైఁడి బొమ్మయొ యన న
మ్మత్తచకోరాక్షి శుభా
యత్తమతిన్మోహనాంగి యై యుండునెడన్. 439

చ. చెలి నునుగబ్బిగుబ్బలకు సిబ్బెపు తళ్కొకవన్నె వాలుగ
న్నులకు మిటారిచూ పాకవినోదము గెందలిరాకు మోవికిం
గలికి తనంపువావ్యకచో కాటము మేని మెఱుంగు తీఁగకుం
దలఁపు వహింపఁజేయు నెఱతావియొ కానొకవింతయైతగున్.

వ. ఆసమయంబున. 441

తే. అన్నగరమందు నెపుడు పురాశ్రితుండు
పల్లవాగ్రేసరుఁడు గుణవల్లభుఁడను
పేరు గలవాఁడు గలవాఁడు ధీరజనవి
రోహితుం డగు నొక్క పురోహితుండు. 442

వ. వెండియు నతండు. 443

ఉ. శాంతులొనర్చి గండకలుషంబుల నెల్లనడంచు శత్రుకా
లాంతకరూపమైన జపమాచరణం బొనరించి యమ్మహీ
కాంతునకు న్శుభంబు లెసఁగఁ జయముఁ సమకూర్చుపారసి
ద్ధాంతి యితండటంచు విబుధప్రకరంబు మదిఁ గణింపఁగన్.

క. అలకాలజ్ఞకులాగ్రణి
యొలయుం దద్రాజకన్య నేలాగుననో

కలఁగన్న యట్టు లొకనాఁ
డలవోకం జూచి మన్మథాజ్ఞావశుఁ డై. 445

క. అందని మ్రానిఫలం బిది
యందుకొనుట యెట్టులొక్కొ యనుచు మనమునన్
దుందుడుకుచే ధరామర
కందర్పం డతఁడు మేలు గలవాఁ డగుటన్. 446

తే. అంత నత్యంత కాముకుం డగునతండు
ఛాందసుఁడు గానఁ దనమనస్తాప మెల్లఁ
దెల్లమి యొనర్పఁ దగదంచుఁ దెలియనేర
కల్ల నగరింట నొకదాది ననుసరించె. 447.

ఉ. ఈనరనాథకన్యపెఱుఁ దించుక ముట్టఁగనిచ్చి మేనునా
మేనున నంటఁ జేర్చి రుచి మించిన మోవి యొసంగె నేని భూ
దాన హిరణ్యదాన ఫలదానము లిచ్చినయట్ల విప్రుఁ డెం
తైనను దాన యోగ్యుఁడుగదాయని నన్ప్రతికించునావుడున్.

తే. అది దిగుల్పడి యెట్లు నో రాడె నార
పలుక నీరీతి నో వెట్టి బాఁపనయ్య
ముక్కుఱయుఁ గమ్మలును దాల్చి మురియుచున్నఁ
జూడఁజాలక యిట్లాడినాఁడవేమొ. 449

క. అన విని తత్పదయుగళం
బునఁబడి నీధర్మసత్రపుం బ్రాహ్మణునిన్
నను మన్నించిన నీకే
నొనరించిన ధర్మ మెల్ల నొసఁగెద నీకున్. 450

వనవాటి న్విహరింపఁ బంపఁడొ కృపాస్వాంతైకవాత్సల్యవ
ర్తనముల్ చూడఁగ రాజనీతియె నరేంద్రాయంచు బోధించు
చున్. 463

తే. *మానుమీ మోహమని తెల్పి మానవేంద్రు
చిత్త మొగ్గించి యొకమాటఁ జేసి రాచ
కొమిరె నిదురించుతఱి మందసమున నుంచి
వీడువెడలించుకొని తెచ్చువేళ నెదుట. 464

సీ. కలశోద్భవానీత కలితపుణ్యసమేత
యఖిల జగత్పూత యైనమాత
జడధినాయకు నేలుబడి గన్నయిల్లాలు
నిఖలపుణ్యపుఁజాలు నిలుచుప్రోలు
అభ్రఘుట్టనఖేలనాభీలకల్లోల
యఘతూలికాజాల మడఁచు కీల
ఫణిలోకవిజ్ఞానపాటవాంతర్మీన
వినుతసత్య వితానమునకు సోన
తే. యధిపతి సమాగమార్థప్రయాణసమయ
సమధికోత్తుంగ భంగసంచారజనిత
ఘనగరుధ్వానపటుపటాత్కారసార
భూరిసితపక్షభేరి కావేరి వెలయు. 465

ఉ. ఆవరవాహినింగని దురన్వయు లచ్చటి మంత్రులెల్ల లీ
లావతియున్న పెట్టియ నలంఘ్యతరం బగు తజ్జలంబునం
బోవిడిపించి భూవిభునిపొంతనె యొప్పటియట్ల యుండి రా
హా వివరం బెఱుంగని దురాత్ములకృత్యము లట్టివే కదా

* 'మంత్రులందఱుఁగూడి యామానవేంద్రు' అని పాఠాంతరము.

వ. కావున. 467

క. నృపతి యగువాఁడు విద్యా
నిపుణుఁడు బహుకార్యభారనిర్వాహకు డాం
తపరజనమర్మభేదన
కపటమతిన్మంత్రిఁ జేయఁగానగు నబలా. 468

వ. అది యెంతైనం గల దత్తెఱంగునకు నిమిత్తంబేమి యట్లుండ.
నిమ్ము తదనంతరవృత్తాంతంబు వినిపింతు నని యిట్లనియె.

క. జనకుఁ డగువార్ధిరాజుం
గనుప్రేమం దల్లియైన కావేరికడం
జనుకమలపాణి యనన
వ్వనజాయతనేత్ర యేఁటివడి నేగుటయున్. 470

చ. తను మునుజూచి మోహపరితాపము గన్న పురోహితుండు
గ్రక్కున నిదివేళ యీకుసుమకోమలితో రతికేళివైభవం
బనువుగఁ గోర్కె దీర్చుకొన నంచు మనంబున నెంచి తత్తటీ
వనతలకుంజమంజులనివాసము నన్వెస నొంటి నుండఁగన్.

వ. ఆసమయంబున. 472

తే. ఒదిఁగి యలమందసములోన నున్నరాజ
కన్యకామణి మేల్కాంచి కలవరించి
బహువిధంబుల విలపించెఁ బంజరమునఁ
జిక్కువడియున్న క్రొత్తరా చిలుకవోలె 473

సీ. జనకు నెమ్మనము వజ్రప్రాయ మాయెఁగా
మాయుగావించి యీమూఢ్కుఁ బనుపఁ

దల్లికి వీనులెంతయుఁ జల్లనాయెఁగా
నాయగాథప్రయాణంబు విన్న
దాదియపఖ్యాతిఁ దలఁపలేదాయెఁగా
దాయగాఁబోలు నింతయు సహింప
నాళీజనశ్రేణి కాత్మ కింపాయెఁగాఁ
బాయఁగారాని యీబారినొంద

తే. నకట! నాయీడు రాచకన్నెకలకెల్లఁ
గడఁగి నన్నాడుకొన నోరు గల్గె నేమ
నందు నిఁక నెందుఁజొత్తు నాహావిధాత
వ్రాఁత యవిలంఘ్యమనియెంచు వడిఁ దపించు. 474

క. అన్నిలవేణి యివ్వగ
నున్నంత సమీపభూమి నొకరాజు శుభా
భ్యున్నతుఁడు రశికశేఖరుఁ
డెన్నఁగ హిమధామనాముఁ డేపుదలిర్పన్. 475

తే. అతులితోత్సాహమున వేఁటలాడియాడి
కడఁగి యచ్చోటనే వీడువిడిసెఁ గానఁ
గర్ణయుగమునఁ దత్కన్యకాప్రలాప
కలకలధ్వను లాలించి జలదరించి. 476

మ ఇదియేమో మదపాళిమెల్ల వగ నట్టిట్టి వెతం జెంద ని
న్నదిలోన న్వనయ్యె నాఁడు మొటి కాంతారత్న మిందెవ్వ
తో,మది నూహింపఁగరాని దుర్దశ వహింపంబోలు నేఁడీవిప
త్పద మేమో వివరించుఁ డంచుఁ గరుణాపారీణచేతస్కుఁడై.

ఉ. భూరిజలప్రచారులగు బోయలఁ బంపిన వారలాపయగ
పూరమున న్నెలంగు కలముం బలె నుండెడు మందసంబు న

త్రీరము సేర్చి యందు సుదతీమణి యుండు బెట్టింగి యద్దరి
శ్రీరమణుం గనుంగొని విధేయతఁ దత్క్రియ మెల్లఁ దెల్పినన్.

క. విని యప్పు డానృపాలుఁడు
కనుకనినమ్మందసమునఁ గలకలవాణిన్
మన మలరఁ దోడి తెండని
తనదాదులఁ బంపె నోసుధాకరవదనా. 479

ఉ. అంత నతిత్వరైకమతి నజ్జరఠాంగన లేగి యమ్మహీ
కాంతుననుజ్ఞఁ బెట్టెఁ బిగఁగట్టుల నెల్ల సడల్చ రోహిణీ
కాంతుని రేఖఁ గ్రమ్మియిలు గప్పటఁ బాసి రహించినట్లు త
త్కాంతతనూవిలాసరతికాంత తళుక్కనఁ గెంతనిల్చినన్.

క. కని యత్యంతకుతూహల
మునన జ్జరఠాంగనాసమూహము వెసన
వ్వనితారత్నము కులగో
త్రనిరూపణమున్వచింపఁ బ్రార్థించుటయున్. 481

చ. కరతలసక్తగండఫలకస్థలయై చిగురాకువంటి వా
తెఱవసివాఁడ ముద్దువగఁ దిన్నని మోమరవాంచి దీనతన్
సుకసుర స్రుక్కి యుస్సురనుచుం దనవర్తన మెల్లఁ దెల్పినన్
సరసతఁ గొందఱందు నృపు చక్కటి కుద్ధతి నేగి వేడుకన్.

క. ఓరాజకులశిఖామణి
యారాజీవాక్షి చెల్వ మతిచిత్రము శృం
గారవతి యువతినృపక
న్యారత్నము దానిఁబోల నతివలుగలరే. 483

చ. చిఱుదొడలంద మాచికిలిచెక్కుల చొక్కట మామెఱుంగు
వా, తెఱసొబ గావినీలమణిదీధితులన్నునుఁగొప్పుచంద మా
గురుతరశాతకుంభమయకుంభకుచంబులగుల్కుబింక మా
తెఱవకె యొప్పు నత్తెఱవ దేవరకే తగనొప్పు భూవరా.

క. అని తెలిపి రాజు చిత్తము
కని క్రమ్మఱి రాజకన్యకం దెచ్చుటకై
వినయోక్తుల నంతరయెల
ర్చినఁజింతాజలధిమగ్నచిత్తాంబుజ యై. 485

సీ. ముకురద్యుతికపోల మకరికాలతలతోఁ
గమ్మకస్తురి చిత్రకమ్ము చెదర
వక్త్రగంధానుధావన్మిళిందములతోఁ
గప్పుపెన్నెఱికొప్పు కంప మొందఁ
గర్ణికాకుసుమరింఖన్మరందంబుతో
నిడువాలుఁగనుదోయి నీరు చిలుక
గళదనర్గళఘర్మకణపరంపరలతో
వలితముత్తెపుసరుల్దొరసి యూడఁ

తే. బీనవక్షోరుహములు లేఁగొను ఘనని
తంబ మలరఁ బదంబు లందంద వడఁక
నడఁకువదలిర్ప నన్నరేంద్రాగ్రగణ్యు
కెలని కేతెంచె నలరాచకలువకంటి. 486

క. వచ్చుటయు రాజు చూచి వి
యచ్చరవరకన్య యేమొ యని మెచ్చుతఱిన్
మచ్చరమున నమ్మదనుఁడు
పచ్చని విలుఁబూని పంటఁబగవట్టెఁ జెలీ. 487

తే. ప్రేమ నవ్వేళ నేకాంతసీమకరిగి
సరసుఁ డైనట్టి యమ్మహీశ్వరవరుండు
లీలదళుకొత్త లీలావతీలతాంగి
నించువిలుకానిరాజ్య మేలించి మఱియు. 488

క. ఆరామయండఁ బాయక
యారాజవరుండు నిజపురాంతరగపురముం
జేరి సుఖంబున నుండె ను
దారతరోత్సాహుఁడై సుధాకరవదనా. 489

మ. అని రాచిల్కలఱేఁడు పల్కునెడ నుద్యద్ఘోరగాఢాంధకా
రనివృత్తిం జగమొప్ప నూరుజవధూరత్నంబు వీక్షించి యొ
య్యనఁ గేళీగృహసీమ కేగి రవియస్త్రాద్రిప్రవేశంబునం
దినవేళం దమి రేఁగి భూవిభుని నర్థిం జేరఁ జారుక్రియన్. 490

క. శృంగారరస మెసంగఁగ
బంగారపుబొమ్మవంటి బాలిక యపు డ
య్యంగజరాజతురంగము
చెంగటి కేతెంచి వాగ్విచిత్రప్రౌఢిన్. 491

క. శుకసార్వభౌమ నేఁ డీ
సకలజ్ఞుం డైన రాజు చక్కటికరుగన్
సుకరమయి యున్న దీదిన
మిఁక వేగమ తెల్పు మవలి యితిహాసంబున్. 492

మ. అనుచుం జిల్కలఱొల్కువల్కు విని యత్యానంద మింపొం
ద నిట్లనియెం గీరకులప్రభుండు హేమధామాఖ్యుండు తా
నూరికిం, జనుచో నెచ్చెలియున్న మందసములోనం గ్రూర

సక్రోధచం,డనిరాతంకము నొక్కభల్లుకము నుండం జేసి
గర్వోన్నతిన్. 493

తే. అమ్మహావాహినీజవాభ్యంతరమున
విడిచి చనెఁ గాన నది నీటివెంట నరుగఁ
దొలుత నమ్మందగమనపై వలపుఁజెంది
పొంచికొనియున్న యవ్విప్రపుంగవుండు. 494

క. కనుఁగొంటి నదె నిధానము
గనుఁగొన నొక మాళ్లబిందె గలిగెఁ గదా యే
మనవచ్చు దైవయత్నం
బని తలఁచుచు మోహావశత నవ్యగ్రమతిన్. 495

మ తనశిష్యుల్వెనువెంటరా నడిచి యుద్దండస్థితిం దన్నదీ
వనమధ్యస్థలినున్న మందసము తేవం దెచ్చి తత్తీరమం
దునవీనద్రులతానికుంజమున మెచ్చుల్గుల్కుచో నుంచి య
త్యనురాగంబునఁ గామినీగమనమోహావేశనూనచేతస్కుఁడై.

సీ వలుదలై మెఱయు పార్వణపు ముద్దులవంటి
వలిచన్ను లెన్నఁడు వ్రచ్చికొందుఁ
బుణ్యాహపల్లవంబులఁబోలు కెమ్మోవిఁ
గడువేడ్క నెన్నఁడు గఱచికొందుఁ
గొనలు గల్గిన దర్భకోటి నేలెడునెఱు
ల్గట్టిగా నెన్నఁడు పట్టుకొందుఁ
బంచామృతముఁ గ్రిందుపఱచు వాక్సుధ చెవు
లనివంద నెన్నఁడు ద్రావికొందు

తే ననుచు నేఁగోరికొని యుండు నట్టితలఁపు
లన్నియు ఫలించెఁగా నేఁటికని తలంప

వీని జన్మంబు కిష్కింధలోన నేమొ
కావలయునంచు శిష్యవర్గము గణింప. 497

క. వేదము చదివినఫలముఁ
వాదించినఫలము సంధ్యవార్చినఫలముం
బైదలి నీకు నొసంగెదఁ
గాదనినం బ్రహ్మహత్యఁ గట్టుదుఁ జుమ్మీ. 498

తే. అని యనన్వయరీతి నెన్నైన వదరి
పదరి యొక్కింతయును నీతి మది గణింప
కతనుఁ డనుమృత్యు వెనకొల్ప నల్లమంద
సమునఁ గల చీలలన్నియు సడలఁజేసి. 499

*సీ. అవునవే నను వివాహముగమ్ము విద్యాంసు
రాల వయ్యెదవు శీతాంశువదన
వివరింతు నొక చిన్న విన్నపం బాలింపు
మభిమతార్థంబు నీకగు మృగాక్షి
యలయింపనేటికే యకట నీశిష్యప్ర
శిష్యుండ నగునన్నుఁ జిగురుఁబోఁడి
పంచాస్త్రుఁ డిదె నేఁడు బాధించుచున్నాఁడు
బ్రదికింపవే నన్నుఁ బంకజాక్షి

---

* రాజాపేఁటదగ్గఱ మద్దిరాలలోఁ దెచ్చిన ప్రతిప్రకారము.

సీ. అవునవే నను వివాహముగమ్ము విద్యాంసురాలవయ్యెదవు శుభ్రాంశువదన
అవునవే నను మనోభవకేళి నేలవే సోమిదమ్మవుసువె కోమలాంగి
అవునవే నామాటలాలింపవే పురోహితురాలవౌదువే యిగురుఁబోణి
అవునవే నను బొందు మదిరశ్రాద్ధాలయామాశనము లింక వల్లవవన

తే. బ్రాహ్మణో త్తము నిపు డింత భంగపఱచు
టెంతయు నధర్మ మని చెంత కేగునంత
నుల్ల మగలంగ నయ్యుగ్రభల్లుకంబు
గుటగుట యటంచు రొప్పి యక్కుటిలుఁ గదిసి 500

క. మెడఁబట్టుకొని తనూలత
జడియం గుదియించి నేలఁ జదికిలఁబడి య
మ్మడియఁడపు డెంత పొరలిన
విడువక మృత్యువుకొనర్చె వింటు లతాంగీ. 501

క. అని కీరకులశిఖామణి
యనుగాథ కృశావధాన యై విని యయ్యం
గన యిది విచిత్రతరమా
ననుచుం దరహాసితవదనయై యుండు తఱిన్. 502

---

తే. యేల నన్నింత యేచఁగ నేల నిను, వనిత నీధర్మ నక్రపు బ్రాహ్మణుఁడను
మనలనమ్మినవాఁడు బ్రాహ్మణుఁడటంచు, నేఁటికైనను దయఁజూడు నీరజాక్షి.

వ. అని మఱియును.

సీ. గోదానఫలదాన భూదానఫలములు చేరునంతటికైనఁ జేరుఫలము
వివరించి తెల్పెద విన్నవం బాలింపు మభిహితార్థంబు నీ కగుచు గాక
ఆలయింప నేఁటికే యకట నీకిష్టుండ నగు నన్నుఁ గాఁ జూడు మిగులఁ బోఁడి
పంచాస్త్రుఁ డిద నేఁడు బాధించుచున్నాఁడు త్రిప్పింపవే నన్నుఁ బంకజాక్షి

తే. బ్రాహ్మణో త్తము నిపు డింత భంగపఱచు
టెంతయు నధర్మ మని చెంత కరుగునంత
యుల్ల మలరంగ నయ్యుగ్రభల్లుకంబు
గుటగుట మటంచు రొప్పి యక్కుటిలు నొరసి.

మ. ప్రకటాకాశవిభుం డహర్ప్రభుని మత్ప్రాప్తైకనక్షత్రమా
లిక నీవేటికి దాఁచినా వనుచు హాళిం బల్కుచో నాతఁడ
త్యకలంకస్థితి నగ్నితప్తచటులం బౌలోహఖండంబు సా
త్త్వికరీతిన్ వెసనెత్తినట్లు రవి కీవిం బ్రాగ్దిశం దోఁచినన్. 503

క. అంతటఁ దననగరునకుఁ జని
కాంతాతిలకంబు ప్రొద్దుగడువమి నెంతో
చింతిలుచు నుండునెడ భా
స్వంతుఁడు పశ్చిమపయోధి వడిఁ గ్రుంకుటయున్. 504

క. కలధౌతరత్నరశనా
కలితబహుళక్షుద్రఘంటికాతతి మెఱయన్
వలతేని భద్రగజమనఁ
జెలి యారాచిల్క చెంతఁ జేరినయంతన్. 505

చ. కనుఁగొని యోసఖీజనశిఖామణి నేఁడొక గాథఁ దెల్పెదన్
విని చను మన్యనాయకుని వేడ్క మెయి న్రమియింపఁ బోవు
చోఁ, బెనిమిటిఁగన్న యంత నొకబింబఫలాధర ధైర్యవర్త
నం, బనుపడంగఁ దెల్పు టనయ న్వివరింతు నటంచు
నిట్లనున్. 506

## అ యి ద వ క థ.

క. *కనువిందై యొకపురవర
మనువందున్భువి మదేభహయభటరథ రం
జనమై యఖర్వరిపుభం
జనమై పొలుపారుచు న్విశాలం బనఁగన్ 507

---

*కనకాంగీ కనకస్థల,మనఁగా నొకపురము గరము నలరును హర్మ్యశ్రీ
గ్రనికాతహారిమణితిమిరో, జ్జ్వలితరమాగేహసౌధశాలంబగుచున్. అని పా.

క. ఆనగరీవరమేలు మ
హానటనిటలస్థలీబృహద్భానుమహా
శ్రీనిర్జితసమదరిపు
క్ష్మానాథుఁడు భీమసేన జనపతి కడఁకన్. 508

క. ఆరాజు రమ్ము పొమ్మని
గారా మొనరించి మనుపఁగా మోహనుఁడ
న్పేరుగలవాఁడు తగుగుణ
వారిధియగు నొక్కబచ్చువాఁ డవ్వీటన్. 509

ఉ. మైనపుటంటు పల్వగలమచ్చులచా లొరగల్లు కల్లెలుం
దూనిక నాలుగేన్బొరలతోఁ దగువ్రత్రములోననున్న నా
నానగరోద్భవంబులగు నాణెము లుండెడుసంచిఁ గొంచు వే
రానకువచ్చు నన్న యధురంధరుఁ డంగడికిం గణింపఁగన్.

తే. *ఆతని కనుకూలవతి రూపవతియునైన
భామినీమణి దనరు సౌభాగ్యసీమ
యాత్మనాయకపాదసేవాభిరామ
నవ్యగుణవతి శుభవతీ నామ యొకతె. 511

ఉ. ఆలలితాంగి పుష్పవతియై దివసత్రయముం గ్రమించినన్
నాలవనాఁడు దాగురుజనంబులు కుంకుము సంకు పొంకముం
బోలెడు చల్వయుంబసుపుముద్దయుఁగైకొని తోదరామహా
కేళిరథాంగరైన నదికిం జని మజ్జనమాడి వేడుకన్. 512

---

*అతనికులకాంత నవమోహనాంగవిజిత, కాంతరతికాంత రుచిరరేఖానికాంత
కమలు వరపాదకమల సేవానిధాన, వ్య యగుణాభిధేయ శుభవతీనామధేయ.

ఉ. అత్తరియొసంగ నొక్కకబళాన్నముఁ గైకొని వీటికారుచుల్
క్రొత్త మెఱుంగులీను రదకోరకము ల్గబళించి తేని ప
ల్లొత్తులు బట్టబైట నిడనోపుచు వాతెఱ నీనె గట్టఁగా
నత్తరలాక్షి చూపులు నిజాంఘ్రుల నిల్పుచు వీథినేఁగఁగన్.

వ. ఆసమయంబున. 514

చ. చిటిలిన గంధముం దళుకుచెంపను వ్రేలు రుమాలు జాఱుదు
ప్పటియును నిద్రదేఱుముఖపద్మము చెక్కిటికాటుమూఁపు చెం
గట నులిగొన్న జన్నిదము కన్నులకెంపు లతాంతవీటికా
పటిమ రహింపవచ్చె వరభద్రుఁడునా విటుఁడొక్కఁడత్తఱిన్.

ఆ. వచ్చి మదికి మెచ్చువచ్చు నచ్చెలి బడా
పగలఁ జూచి వింత పదమువాడి
కేకరించి కొన్ని పోకలఁ బోయి య
చ్చేడెచూపు దన్నుఁ జేరకునికి. 516

క. నొగులుచు మరుబరిగోలలఁ
బొగులుచు నయ్యిందువదన పొందునుగూర్పం
దగువారు లేరు దీనికి
నగువారే కాక యని ఘనం బగుచింతన్. 517

సీ. తనమాట యేమెఱుంగనియంగనకు జార
మమకార మొనరించు మందు గాఁగఁ
దనప్రౌఢి సందు గానని సుందరికి గోడ
చివ్వన దాఁట నిశ్రేణిగాఁగఁ
దననేర్పు గురుభీతతతనితంబకు సాహ
సక్రియ కభయహస్తంబుగాఁగఁ

దనబుద్ధి బొంకనేరని పంకజాతీక
ధవునివాకట్టు మంత్రంబుగాఁగ
తే. నమరు నప్పీట నన్నపూర్ణాభిధాన
మదనమాయామహాస్థానమంత్రసాని
దానితో మాటలాడి చూతము విచార
మేల యని వేళగని దాని యింటికడకు. 518

చ. చని వరభద్రుఁ డల్ల గుణశాలిని జూచుటఁ దెల్పి దానిమో
హనమగు రూపమెంతకొనియాడెద నేఁడు దురంతకంతుకుం
తనిహతిఁజింతవంతఁబడి కాంతలకాంతము చందమొందె నా
తనువిదెచూడు వేఁడుకొనెదన్న నుఁగూర్పుముదాని నేర్పునన్

క. నాకనఁగాఁ గనకము భా
మాకనుఁగొనఁ జిల్ల పెంకు మాత్రము దానిం
జేకూర్చిన నాతనువిదె
నీకుం గైవస మొనర్తు నీతోడు సుమీ. 520

మ.*అని సూచించినమంచిదంచు విని యయ్యబ్జాతీనింగూర్ప నా
తనికింబాసయొసంగిపీడ్కొలిపితత్కార్యార్థమూహించిమో
హనుగేహంబునకుం బ్రయోజనకళతవ్యాపారముల్ దెల్పికొం
చునిరూఢంబగు రాకపోక లొనరించున్నాయ డాయింపుచున్.

క. అంతట నాశుభవతి కది
యంతింతనరాని యంతరంగంబున నా
ద్యంతమధుకోక్తచాతురి
సంతతము న్వింతసంతసం బెసఁగించున్. 522

* అని తెల్పన్విని మంచికార్యమని పాఠాంతరము.

క. ఆలలనామణి కాగ
య్యాళి యొకానొక్క వేళ నక్కఱతో సు
వ్వాలుశ్శోభనములు ధవ
ళాలు స్మోదమైన పాటలం దగ నేర్పున్. 523

చ. వనజదళాయతాక్షి మగవాఁడు పరాంగనపొందుఁ గోరువాఁ
డని విన వేమొ యట్టిచవు లంటినచో మఱిచౌకసేయఁడే
నిను నటుగానఁ బూని మగనిం బెఱత్రోవలఁ బోవనీకు నే
ర్పునని బుద్ధిగాఁ గఱపు ముద్దియ సందియమందకుండఁగన్.

క. అంతట నొకనాఁ డొక వెల
యింతియు మోహనుఁడు నప్పులిచ్చినపనికై
మంతనమాడఁగ నమ్ముది
జంతయు వెనఁబోయి వానిసతికిం జెప్పెన్. 525

తే. చూపి యిన్నాళ్ళ నిటువంటి సుద్దిగాదు
కాదటందువు గద దానికాళ్ళమీఁద
సాగఁబడి మ్రొక్కి యిల్లాలిఁ జక్కఁజూడఁ
గావుమని బాసలీయఁగాఁ గంటి నేను. 526

ఉ. బిడ్డయొపాపయో చిదిమిపెట్టినకైవడినున్న నిన్నుఁదా
సడ్డయొనర్పకవ్యాలఁబిశాచమువంటి గరాసుఁగూడె నీ
యెడ్డెఁడు గుట్టుతోడ నిఁక నేనియు నాపలు కాలకించు నే
నొడ్డెద దీనికిం దగినదొక్కయుపాయము తోయజాననా.

క. తిట్టిన మొట్టినకైవడి
నెట్టింగని పొడిచినట్లు చేకూడమఱిక
నెట్టుకొని నేఁటినుండియు
గట్టిగ వేఱొకనిఁ గూడఁగావలె నీవున్. 528

చ. తెలియదుగాక నీకు సుదతీ రతినైపుణిఁ జూపవచ్చునో
కలకల నవ్వవచ్చునో వికాసపుముచ్చటఁ దెల్పవచ్చునో
బలువగ పారువాపలుకు పల్కఁగవచ్చునో కుల్కవచ్చునో
చెలువునిచెంగటం బరునిచెంగటఁ బోలెఁ గురంగలోచనా.

క. కొసరువగమాట లలుకలుఁ
గుసిగుంపులు తిట్లు మోరికొట్టులు జారుం
డసమసుఖంబుగఁ గైకొను
బసవెద్దగు మగఁడు మండిపడుఁ గుసుమాంగీ. 530

తే. నేరెఱుంగనియట్టి జంతువులుసైత
మంబుజానన యిచ్ఛావిహార మందు
బ్రతుకనేర్చిన తనువొక్కపతికొసంగి
బంగరమువంటి మనసుఁ గెంటంగ నేల. 531

క. అని చెలి పుడకలు విఱిచినఁ
గనుఁగొని యదిక్రొత్తగుమ్మ కావున మనసొ
గ్గిన నదియును నేనొక్కనిఁ
గొనివచ్చెద నూరిబైటి గుడికడ కనుచున్. 532

క. చింతాకు ముడుఁగుతఱిఁ ద
త్కాంతంగొని తెచ్చి మేరుకార్ముకగేహో
పాంతమున నిల్పి మఱితా
నంతట వరభద్రుఁ బిలువనరిగె న్వేగన్. 533

తే. అరిగి యతఁడింట లేకున్న నాత్మఁబొగిలి
కొదవవచ్చె నటంచు నమ్ముదిపిపాలి

తిరిగి చను దెంచుచోఁ గాంచెఁ దెరువులోన
వానిఁబోలిన నెఱసీటు కాని నొకని. 534

క. కని పోలివోవనిమగనా
లిని గూర్చెద నీకుఁ జాలలేవడిఁ బాల్గా
లినయది యనుచుం బిలిచినఁ
జని యాతఁడు కాంచె నాబిసప్రసవాస్యన్. 535

క. కనుఁగొని తనయిల్లాలని
మనమున నతఁడెఱేఁగె నంత మగువయు నాథుం
డని తెలిసెం దత్సమయం
బున నాశుభవతి మతెట్లు బొంకఁగవలయున్. 536

క. తెలిసిన నేగుము తెలియని
యలవైనం బోకు కొంచెమా పరపురుషుం
గలయుటలు నిలువనాడం
గలదానికిఁ జెల్లుఁగాక కరివరగమనా. 537

వ. అని యివ్విధంబునం గీరసునాసీరుండు పలికి యూరకుండిన
నవ్వైశ్యాదృశ్యమధ్య యతిధ్యానాధీనయై యలఘ్యనిక్షిప్త
వీక్షణంబున నున్నమితభ్రూలతంబుగాఁ గొంతతడవు విచా
రించి భూతలాధిపానీతయగు రాజదూతిం గనుంగొని యిం
దేమైననుం దెలియునె యనియడిగి ముఖవికారంబునం దాని
యజ్ఞానం బెఱింగి రెండవచంద్రమండలంబునుం బోని తన
ముఖం బెత్తి చిగురాకుమఱుఁగునం బొడముమొగ్గయుం
బోలె మధురాధరంబుచాటునఁ దలసూపుదరహాసకందళం
బుతో నచ్చిలుక కిట్లనియె. 538

తే. అరయ నిక్షేప మొంచినయట్టివారె
తెలియవలెంగాక యొకరికిం దెలియందగునె
యింత యేమిటి కిపుడు నీయిడినచిక్కు
నీవె విడిపింపు మన శుకం బిట్టులనియె. 539

ఉ. అప్పుడు తద్వ్యథూటి చలితాధరయై వరుం గుప్పుతెప్పునం
జప్పుడుగా నదల్చి పరసారసగంధులం బొందనంచు నా
కొప్పనిబాస నిచ్చితి వహోయిటు లెంతకు నెత్తుకొంటి విం
కెప్పనికైన నమ్మందగునే ననుం జంపంగఁజూతు వింతటన్.

ఉ. నీమదిం జూడంగోరి తరుణీజనధర్మముగాకయున్న చో
నేమని దీనిచేత నిటకేం బిలిపించిన వచ్చి తన్యభా
మామతి నిప్పుడిట్లు పరమానినియైన రమింపవచ్చి నా
తోమదిమోహమగ్నగతిఁ దోఁపంగ నుండుట కిచ్చగించితో

క. చుట్టాలకుం దెల్పుదు మది
దొట్టినకినుకం దలాన్లతోఁ జెప్పుదుం గూ
పెట్టుదు దొరముందఱ నను
బట్టకు మని పఱవ నతండు బరువగుభీతిన్. 542

తే. పాదముల వ్రాలి నేనేమిపాప మెఱుంగ
నీమహాదేవునాన పూర్ణేందువదన
రవ్వయొనరింపవలదంచు రమణిందోడు
కొనుచు గుట్టునం దనగృహంబునకుం జనియె 543

క. అని చిలుక పలుకం గుతుకం
బున నారా యెంతబొంకు బొంకెను మృగలో
చన యని ప్రభావతీసతి
యనుపమమతి మెచ్చుకొనియె నవనీనాథా. 544

వ. అనిన నద్ధరాకాంతుండు తదనంతరగాథాప్రకారం బెవ్విధం
బని యనుడు. 545

శా. విశ్వామిత్రమనఃప్రియంకరకరావిర్భూతదానక్రియా
శశ్వత్తోషితధారిణీసుర సురేశస్తుత్యశౌర్యాతిల
బ్ధైశ్వర్యోజ్జ్వలవైభవోన్నత నతాయాసాపహృద్ధీమహో
ఝాశ్వాస్త్రాసవిరామ రామబలగర్వారంభనిర్వాపణా. 546

క. ధారాధరవర్ణ సుధా
ధారాపరిపూర్ణవాక్య ధారావిబుధా
ధారానిజకాక్షేయక
ధారాదళితాహితవసుధాధరధారా. 547

మాలినీ.—

జలధరనిభదేహా సజ్యకోదండబాహా
ఖలదనుజవిదారీ కంధిదర్పాపహారీ
కులగిరిసమధైర్యా కుంభినీనాథవర్యా
సలలితగుణజాలా జానకీకేళిలోలా. 548

గద్యము. ఇది శ్రీమత్ఖాదిరీనృసింహకరుణాకటాక్షవీక్షణసమా
గతకవితాధార పాలవేకరికులకలశాంభోనిధిసుధాకర తాడి
గోళ్లకరియమాణిక్యనృపహార్యక్షపౌత్ర పవిత్రచరిత్ర కదుర
ధరామండలాఖండలపుత్ర విద్వత్కవిరక్షణానుసంధాయక
ఖదిరీపతినాయక ప్రణీతంబైన శుకసప్తతియను మహాప్రబం
ధంబునం బ్రథమాశ్వాసము.

శ్రీరస్తు.

# శుకసప్తతి

## ద్వితీయాశ్వాసము.

శ్రీరామాంక ధరాజా
తారామవసంతసంతతామితవిభవో
దారా మాధుర్యవచో
ధారా మార్తాండధామ దశరథరామా. 1

తే. అవధరింపుము సకలరాజాధిరాజ
నతపదాంభోజుఁ డగు ధర్మనందనునకు
సకలవైదికలౌకికాచారవిహిత
హితకథారమ్యుఁ డగు ధౌమ్యుఁ డిట్టులనియె. 2

ఉ. అంతటఁ దెల్లవాఱిన దినాంత మొకానొకరీతిఁ గాంచి త
త్కాంత మెఱుంగు గుబ్బకవకస్తురిపూఁతను రంగుచెంద వె
న్నంతయు వేణికారుచుల నందగొనం గయిసేసి నీలచే
లాంతర దృశ్యయై హరిశిలావృతహేమశలాకఁబోలుచున్.

క. జనవరసురేంద్రుకడకుం
జనఁ జూచినఁ జూచి చిలుకజాబిల్లి యనుణ్
మనమున నొకకథఁ దలఁచితి
విని పొమ్మా కొమ్మ యింత వేగిరమేలా. 4

## ఆ ఱ వ క థ.

తే. అనుచుఁ దెలుపఁ దొడంగె నోయంబుజాక్షి
మదన మనుపట్టనం బేలు మదవదరిస
మూహములఫాలతలముల మోడ్పుఁగేలుఁ
బెనచ నేర్పిననందనుం డనెడు రాజు. 5

క. ఆరాజశిఖామణి దే
వేరి శశిప్రభ యనంగ వెలయు న్నిగులం
బౌరందరమణిబృందము
దూఱం దరమైన నెఱుల దొరలెదు సిరులన్. 6

సీ. మగువసోయగపు నెమ్మొగ మెంచఁ గొలువున్న
వెలిదమ్మివానికిఁ దలము గాదు
పడఁతి నితంబబింబము నెంచఁ బుడమిమో
పరియైనవానికిఁ దరముగాదు
కలికి నెన్నడు మెన్న ఖచరుల కొజ్జయై
వఱలెడువానికి వశముగాదు
నలినాయతాక్షి లేనడ లెంచ నంచవ
య్యాళికత్తెకు నైన నలవిగాదు
తే. భామినీమణి గబ్బినిబ్బరపుగుబ్బ
కవనుతింపంగ నల్లబంగారుకొండ
వింటివానికిఁ గూడ దవ్వోలఁదిమూర్తి
వర్ణన యొనర్ప నింక నెవ్వారు గలరు. 7

క ఆపడఁతియు నందనధర
ణీపతియు న్నిజమనోజనితసంతోష

వ్యాపారాపారసుఖం
కేపార నెలఁగుచున్నయెడ నప్పురిలోన్. ౮

క. దేవాలయంబు కలదు త
దావాసమున న్వసించు నంతర్గలిత
శ్రీవత్సునకు రథోత్సవ
మావిష్కృతమయ్యెఁ బశ్యదఖిలామరమై. ౯

వ. ఇత్తెఱంగున నభంగనభోమధ్యరథ్యాధ్వనత్సముద్యధ్వజంబును నదభ్రమేరు భ్రమావలమానభానుకంబును నిజాంతరదంతురితమహారజిక పాణవికదుర్గమమర్దలధ్వాననృత్యమానవైమానికమానినీనికరంబును నగరథోత్తమంబుపై మధువిరోధి యధివసించినం దదుత్సవాలోకనాయాతనానాజనపదవ్రాతంబులతో నదృష్టపూర్వం బగుట నాఁగలందగు దారుకల్పితదారకాకారంబునకు దేవతామనీషం జేసి గోరంటయంటునం గెంపుసొంపు గ్రమ్ముకొను కేలుదమ్ము లెత్తిమ్రొక్కు నెడ నందులకుఁ గ్రొత్త గుమ్మలనియాతతాయు లొత్తుకాండ్రునుం దారును లేని జగడంబుల బహుళంబు లగు తుములంబులు గల్పించి గుంపులు చేసిన నాసందునం దమతమ జనంబులం గానక కాందిశీకులైనవారల మీవారిం జూపెద మని తోడుకొనిపోయి విజనస్థలంబుల నొడంబడకుండినఁ బుడమిం బడవైచి యీలువుగొని విడిచినం గ్రమ్మరి తమ్ము నన్వేషించునత్తమామలం గలసికొని కేలుగుట్టిన దొంగలం బోలె మెలంగు ముగ్ధాంగనలును బూర్వానుభూతలగునుపభర్తలం బ్రయత్నంబులం గాంచి కనుసన్నలఁ గొన్ని చిన్నెలు నెఱపిన నదిగని రోషకషాయితాత్ములై

యాక్షేపించుచు స్వజనంబులు సొచ్చి సమ్మర్దబాహు
ళ్యంబునం బోలి వెలమచ్చెకంటుల నంటుగల్గుటం జేసి వారల
నవ్వులకుం ద్రోసిచనినం జేయునదిలేక యిచ్ఛావిహారవిరోధి
యగు నిజకులాచారంబులం దలంచుకొని యుస్సురను
విదగ్ధముగ్ధేందుముఖులును, బరపురుషభోగాయత్తచిత్త
లగుటం గ్రందుకొను సందడిం బడి కంటికిం బ్రియంబైన
వానిం గామించియు గోరంజీరియుం గొంత యాసతీర్చు
కొని యంతట నతం డెఱింగినం గలంగి తొలంగి చన
వెండియు నతండు వెంటంబడిన నదరంట జంకించు కామిను
లును, దైవనమస్కారంబులు దూరంబుచేసి పదుగురైదు
గురు గుమిగూడుకొని కోడెకాండ్ర రూపాధిక్యహైన్యంబు
లుపన్యసించు సామాన్యకన్యకలును మఱియుం గటిఘటి
తార్ద్రవసనఖండంబులతోం బొర్లుదండంబు లిడువారలకు
మార్గక్షుద్రశిలాకలాపంబు లవ్వలం ద్రోచివైచి యెండ మెం
డునం బెండుపడకుండ గడితంపుపచ్చడంబు లుల్లెడలవడువు
నంబట్టువారును నిట్టసిగలు మిట్టిపడ లలాటపట్టికలం బెట్టిన
పట్టెవర్ధనంబులు వర్ధమానఘర్మజలంబులం గరంగ భక్తి
పారవశ్యంబున నాయాసం బెఱుంగక వర్తించుభాగవతు
లకు వ్యజనవీజనంబుల దయాభాజనంబు లగుచు వీచు
వారును నాగంతులకు శీతలోదకంబులుం బానకంబులును
నీరుమజ్జిగయుం దెచ్చి కైకొనుం డని ప్రార్థించి యిచ్చు
వారునుం గలుగు రాజవీథుల వెంచేయు నప్పుడు 10

క. చెప్పెడి దేమిఁక నొకచో
దెప్పరమగు నుక్కుజీను దిగవైచిన వే

నెప్పుడొని కదలకుండెడు
కప్పలి తీరునను దేరు గదలక నిలిచెన్. 11

సీ. ఇలుకుమ్రాఁకులవైచి యేలెల్ల యనుచుఁ దో
పించిన నింతైనఁ దెగల దయ్యెఁ
జూడవచ్చినవారిఁ బిడించి వెనుమోముఁ
బట్టింప నింతైనఁ బాఱదయ్యెఁ
దమతమభక్తి యెంతయుఁ బురికొల్పఁగా
జనులు ప్రార్థించిన సాగదయ్యె
నిమ్నోన్నతక్షితిని సమంబుగాఁజేసి
జన్నెలమీఁదెత్త సడలదయ్యె

తే. భాగవతులెల్ల నుపవాసపరత స్రుక్కఁ
దెరలి చూపఱులెల్లఁ బందిళ్ళ సేర
నేగుదెంచిన నృపులెల్ల నిండ్ల కరుగఁ
జేరి యధికారులెల్లను జిన్నవోవ. 12

క. ఆకార్యము విని నందన
భూకాంతుం డేను మ్రొక్కఁబోకునికిఁ జుమీ
యీకొదవ గలిగె నని తన
రాకాచంద్రాస్య వెంటరా నరుదెంచెన్. 13

ఉ. అ త్తఱి శాటదార్లపరపైన భువిం బడువారి నెత్తుఱు
న్మత్త గజంబుఁగన్న గరిమన్నొలత్రాడని గట్టినట్టివా
రెత్తిరిత్రాణొద్ది పరువెక్కుడి వేడుకలంచు నంతను
దృత్తర మయ్యె వీథి ధవళాతులచే నవరోధముం బలెన్.

తే. వెంటనరుదెంచు తనమచ్చెకంటితీరు
సొట్లు శోధించి క్రీఁగంటఁ జూచికొనుచు
నీటువాటిల్ల నరిగలనీడఁ బెండ్లి
నడల నవ్వీథి కరిగె నప్పుడమితేఁడు. 15

క. ఆవేళ శశిప్రభ రే
ఖావిభవముఁ జూచి పౌరకమలేక్షణలా
వా వుట్టిపడినయట్లన్
దేవునిఁ గన మఱచి యిట్లనిరి తమలోనన్. 16

తే. ఆఁడుఁదనమెల్ల నొక్కటై యట్టిపట్ల
నింతి యొప్పులకుప్పయై యొసఁగకున్న
నిమ్మహారాజు చేపట్టునేల యిట్టి
పడఁతి గల్గుట నీతఁడే భాగ్యశాలి. 17

క. అని పొగడుచుఁ గనుఁగొన న
వ్వనితలలో డాఁగి యాధవళలోచనఁ గ
న్గొనిరయి నొకవర్తకుని నం
దనుఁడు ప్రవీణుఁడనువాఁడు తత్సమయమునన్. 18

క. చూచినయంతనె మదనుం
డాచపలుని నడ్డంగిచె నాతరువాతన్
వాచాగోచరదుర్మద
వైచిత్రిం బొగడ దండ వైచెం బెలుచన్. 19

క. ఈరీతి నతఁడు బహుమో
హారూఢిం బొగులుచునంత నానృపతి నను

ప్కార మొనరించి పోవం
దేరొకనిమిషంబులోన నెలవున కరిగెన్. 20

క. ఆతరువాతఁ బ్రవీణుఁడు
జాతరవాతతమిళిందసమితికి సుమశే
ఖాతతవారికి నిజకర
శాతరవారిజమరీచికలకే దలఁగన్. 21

క. ఆందోళన మొందుచు న
య్యిందుముఖిం బొందకున్న నిందవుగద యీ
బొందికిఁ బ్రాణము లని య
మ్మందుం డొకనేర్పు తనదు మదికిం దోఁపన్. 22

క. ఆరూఢి యశోదయనం
బేరుపడిన పేదరాలి పెద్దమగృహముం
జేరం జని యాయవ్వయు
రారమ్మని ప్రియ మెలర్పఁ బ్రముదితుఁ డగుచున్. 23

చ. సడికొడిగట్టు లేని కనుచాటు మెలంకువతీఁగబోడ్లకుం
గడుపులు దించ నింతులకుఁ గాంతవశీకరణార్థమంత్రముల్
నొడువఁగఁ బల్లవాళిగతి లోకపుపూఁతలు మేఁతలీయనే
కడమయు లేక నింటఁగడకట్టితి నిన్ గొనియాడశక్యమే. 24

క. నీ కీవఱకెన్నఁడు వ
క్కాకున కీలేదు నిర్దయామతి నేలా
కోకొమ్మాయని పిడికెఁడు
రూక లొడింజల్లి యాతురుండై మఱియున్. 25

క. నందననృపాలుసుందరి
యందముఁ గనుగొంటి మొన్న నదిమొద లెదలోఁ
గందర్పదర్పమార్పమ
దిం దెలియువ శరణుసొచ్చితి న్నీకిచటన్. 26

క. అని దీనాలాపములా
డిన నవ్వుచు నయ్యశోద దెప్పరమగు నీ
పని దైన నే నృపాంగన
నినుఁగూర్చెదఁ జూడు నాదు నేర్పని పలికెన్. 27

క. రాకాశశాంకవదన ప
రాకా యిఁక నయ్యశోద రాజాంగనతోఁ
నేకై వడిఁ గూర్పఁగవలె
నాకాముకుఁ దెలిసె నేని యానతియిమ్మా. 28

క. అని చిలుక తేనియలు బోఁ
రనియెడు జడివాన వెలిసినటువలెఁ బలుకం
దనయంతనె తానిల్చిన
విని కోమటిచిటుకులాఁడి వెస నిట్లనియెన్. 29

క. ఓ రామచిలుక మాకీ
మారాము ల్కెట్లు తెలియు మగవారమె నీ
దారిఁ బలుపోకలం గడి
దేఱం దరువాతిగాథఁ దెలియం జెపుమా. 30

చ. అనవుడుఁ జిల్కతేఁడు విడియంపుదువారపుఁ గెంపుఁగన్నెఱ
వ్వని నునుదొండపంటి బిగివాతెఱజాఱిన ముక్కునిగ్గు వా

సఖ నెడసేయఁ గుంకుమవసంతము సల్ల కథావిశేషము
ట్లని తెలుపందొడంగె వసుధాధిపుఁడూతికచిన్నఁబోవఁగన్. 31

సీ. నడునెత్తి మట్టిపాలిడి తాలిక లొనర్చి
కడలుకొల్పిన గొప్పజడలదిండు
నలికభాగమునఁ జింతాకు వెడల్పుగఁ
బొసఁగించుకొన్న విభూతిరేఖ
సందిట నిరువంక నొందుపైఁడి కుసుళ్ల
నందంబు నొందు రుద్రాక్షపూస
కటితటిఁ గాసెపై గట్టిగాఁ బిరుచుట్టు
గట్టినకుఱుమాపుఁగావికోక

తే. నాగబెత్తంబుఁ దామ్రపునందిముద్ర
యుంగరము జన్నిదపువాటు యోగపట్టె
యమరజంగమురా లయ్యె నఖిలపల్ల
వావలీకృతసమ్మోద యయ్యశోద. 32

క. ఈలీలఁ గ్రొత్తజంగము
రాలై తనవెంట శిష్యుఁడై యొక్కఁడు రా
నాలలన యిల్లు వెడలెఁ
గోలయుఁ బలె నొక్క పెట్టకుక్కం గొనుచున్. 33

చ. వెడలి పురంబునం గలుగు వీథులవీథుల సౌధయూథముల్
బడిబడిఁ జొట్టి యాశునకభామఁ గనుంగొని యిట్టిపుట్టు వె
క్కడనులభించె నీకుమమకారము గానము మేలు హింపఁగాఁ
దడఁబడనన్నె లుంగవుగ దాయనుచుం జరియించి యొంతయున్

క. ఆనందసాఖ్యాధరణి
జానియగారంబు బలుహజారముఁ జేరం

గా నరిగి కృతప్రత్యు
త్థానత బహువిధములందుఁ దనుసేవింపన్. 35

తే. వారితోఁ గాశికాక్షేత్రావాస ననియు
నిపుడు రామేశ్వరంబున కేగుచున్న
దాన ననియు ఫలాహారమాననీయ
ననియు వసియింప వైరాగ్య మారఁ యనుచు. 36

తే. వారుచెట్టునఁ దనదాన యారఁబండి
నట్టి పరువంపురసదాడియరఁటిపంటి
గొలలు చక్కెర నెయ్యి మక్కువ నొసంగ
నన్నియును సన్న చే శిష్యుఁ డందుకొనియె. 37

క. చూపట్టఁగ గోమయమునఁ
జేపట్టొనరించి జడలఁ జెక్కినలింగం
బాహేకలాఁడి గైకొని
వేపికడన్నిలిపి భక్తివివశయహోలెన్. 38

క. ధూపంబు కడ్డివత్తులు
దీపంబు నొసంగి తనకుఁ దెచ్చినఫలముల్
చూపి యుపహారమిచ్చి ని
శాపతిధరుఁ గుక్కనొక్కసరిగాఁ గొలువన్. 39

చ. గుమిగొని పైలపైలఁబడికొంచు భటావళిచూడఁబోవ వె
చ్చము గొనిపోవుదాదులు నిజంబు గనుఁగొని యాశశి
ప్రభా, రమణికిఁ దెల్ప నాయమ నిరంతరవిస్మయమంది చూ
తమా,క్రమమని వారిచేఁ బిలువఁగాఁ బనుపం జని మ్రొల
నిల్చినన్. 40

తే. ఆశశిప్రభ జంగమురాల యేమి
కారణం బిటు శుక్ల లింగంబు నొక్క
సరిగఁ బూజింప నిది వింతసరణి గాఁగ
దోఁచుచున్నది తెల్పుమా దాఁచకనిన. 41

క. ఆమాయలాఁడి యప్పుడా
కోమలి మొగము గని గోడుగోడున నేడ్వం
గా మఱియు వెరవుదోఁపఁగ
నామంజులవాణి యనునయాలాపములన్. 42

క. ఊరార్చి యడుగ నమ్ముది
చేరజమిది విన్న నీకుఁ బెనుదుఃఖంబౌ
నేరితినైన మఱి వినఁ
గోరిన నన్నొంటినడుగు కువలయనయనా. 43

క అనుమాట విని వయస్యా
జనములు కడకరుగ నవ్విశాలేక్షణతో
మనకథ యవితథముగ విను
మని యంతన్మాయజోగురా లిట్లనియెన్. 44

చ. మునుపటిపుట్టున న్మనము ముప్వుర మొక్కతె కుద్భవింప నం
దనఘచరిత్రయైన మన కగ్రజనాథునిఁ గాని తన్నుఁ గో
రినమగవారలం దననిరీక్షలకుం బ్రియులైనవారలం
దనివిదొరంగఁ గూడనికతంబున నీగతిఁ బుట్టిఁ గుక్కలై. 45

క. నీవపుడు వీఁడు వాఁడని
భావింపక కుడిసివైచి పరులం బొందక
దేవేరి వైతివా వసు
ధావల్లభమణికిఁ గేళితత్పరమతివై. 46

క. ఏనపుడు కోరివచ్చిన
వానిన్రమియించుట న్భవానీపతిసే
వానిరతియు జాతిస్మర
తానూనత్వంబుఁ గల్గి హర్షముఁగంటిన్. 47

క. కావున సహోదరీ మై
త్రీవిధి నీవేపితోఁ జరింతుఁ శివపూ
జావేళనైన నని యనఁ
గా విని యారాజముఖి వికాసోన్ముఖయై. 48

ఉ. గ్రక్కున మ్రొక్కి పూర్వజనికాలసహోదరలైనమిమ్ము నే
నక్కఱదీఱఁ గంటి నొకయక్కకు నిట్టి యవస్థ వచ్చెనే
యక్కట నేననన్యరతనై యొకరాజును గూడియుంటి ని
క్కెక్కడవచ్చునొక్కొ యిఁక నెత్తుభవంబున నిట్టిదుర్దశల్. 49

సీ. అక్క నాకిచ్ఛావిహారంబు గూడ దీ
పట్టున దొరచెట్టఁబట్టియునికి
నింకొక్కజన్మమం దేనియు జాతిస్మ
రత్వవిఖ్యాతిచేఁ బ్రబలవలయు
నప్పటి కన్యవ్రతాభావజనితమై
శునకత్వ మెడలించుకొనఁగవలయు
నటుగాన ననుఁగోరినట్టి చక్కనిచిన్న
వాని దోతెంచి నావాంఛదీర్పు

తే. మాతఁ డవరోధగమన మెట్లనుచు వెఱచి
యొడఁబడకయున్న నాప్రాణ ముత్తరింతుఁ
దనకుఁ గానని యేనంటి ననుచు ధైర్య
మిచ్చి తోడ్కొని ర మ్మిప్పుడేగు మనిన. 50

చ. చని యదిరొయొక్కనాఁ డరిదిజంగము తాలయి శిష్యుఁగాఁగఁ
గైకొనుచుఁ బ్రవీణుఁ దెచ్చి రొయనఁగూర్చినఁ బెచ్చుతమి
న్నశిప్రభా,వనరుహాపత్రనేత్రయును వాఁడును వేడుకమీ
ఱఁ గేళికిం, బనుపడి సౌఖ్యమొందిరి ప్రభావతి వింటె
యశోద నైపుణిన్. 51

క. ఈరీతి నేర్పుగలిగినఁ
బోరాదో మగనికన్నుఁ బొడిచినరీతిన్
రారాదో లోకములో
వారికినీ కనుటగాదు వారిజనేత్రా. 52

మ. అని యారీకృతమూకభావుఁడయి కీరాధ్యక్షుఁ డుండంగ వై
శ్యనియిల్లాలతివిస్మయాంబునిధియందోలాడుచిత్తంబుతో
డనిజంబౌనె యశోదవంటిది నిరూఢప్రౌఢ చేకూర్చినన్
జనితస్వైరవిహారధీరసురతేచ్ఛాభకాముకశ్రేణికిన్. 53

క. అని తెల్లవాఱవచ్చుటఁ
గని నిద్దురకరిగెఁ గీరకారణజన్ముం
డును నేఁటికిఁ దక్కెఁ గదా
కనకాంగికి మాన మని సుఖస్థితి నుండెన్. 54

ఉ. అంతటఁ జక్రవాకవిరహప్రదమౌ సమయంబు వచ్చినం
గంతుఁడు రాజదూతిసలికన్నను మున్నుగ హెచ్చరింప సం
భ్రాంతమనోజ్ఞయై యలప్రభావతి యింద్రశిలావిభూషణా
నంతరుచిచ్ఛటల్ పెనకులై తనచూపులనంటి కొల్వఁగన్. 55

క. కలపంబునలఁది కస్తురి
తిలకము పొలుపొంద రత్నదీప్తము లగుపా

వలు మెట్టి మేలిమిం గురు
వలువమరం గట్టి వింతవగ గనుపట్టన్. 56

తే. రాజు తొలునాఁటిరేయి విరాళిఁగొనుటఁ
దెలుపుచును వెంటవచ్చుదూతికయుఁ దాను
సరస కేతేర నక్కిరసార్వభౌముఁ
డరిది యపరంజిపసులపంజరము వదలి. 57

క. చను వేళ నిలిచి పొమ్మని
యనరా దవశకున మనుట నైన స్త్రీపై
నెనరునఁ దెలిపెద నొకకథ
కనకాంగీ వినిన నేర్పుగలుగు స్త్రీకున్ 58

వ. అని పలికి యాభామినీ మేదురావలోకనాసారంబునం దదీ
యాంగీకారంబు నెఱింగి యప్పతంగపుంగవుండు హాసం
బుతో నిలిపాసం బిట్లని చెప్పం దొడంగె. 59

## ఏ డ వ క థ.

తే. అమర సౌవీరదేశంబునందు విటత
రంగితాభంగమోహాంబురాశి చంద్ర
కార్యకృద్వారభామాప్రకాశమాన
లపనమండల మగువిశాలాపురంబు. 60

క. ఆపురము నరోత్తముఁ డను
భూపాలుం డేలు నతనిప్రోపున వైశ్యుం
డేపారు నొకఁడు ధర్మ
వ్యాపారం బలర విమలుఁ డనునామమునన్. 61

ఉ. ఆతనియాలు డీలుపడనట్టిమనోజునివాలు వాలుకం
జాతముచాలు పూలుగలసంపగిక్రొమ్మల గీలుగ్రాలు ము
క్తాతతిడాలు మేలుకొనుకల్వలతావలమేలు జాళువా
జోతులజాలు జాలుకొనుచూపులఁ జూపఱనేలుప్రోలునన్.

క. దానికి మోహానయను నభి
ధానము దగు విమలుఁ డాసుధాకరముఖతో
నానావిధసౌఖ్యప్రద
సూనాయుధకేళి నింపుసొంపు వహింపన్. 63

తే. వానికై చంద్రరేఖ యన్వారవనిత
మునుపు తోడసోఁక కుండియు మోహమందు
వానియిల్లాలికై ధనవంతుఁ డనెడి
వన్నెకాఁ డట్టి మదివట్టి వలపుఁజెందు. 64

క. అంతట నొకనాఁ డలధన
వంతుం డేరీతి వైశ్యవనితామణితోఁ
గంతురణకేళిఁ దేలం
గాంతుం దైవకృపకలిమిగా కని మదిలోన్. 65

సీ. అవ్వీట నమరుగా హాలావికృతహాస
కహకహధ్వనిసంగ్రామగంగ
యాయమ్మపురుషుఁ డభ్యర్థియైనవధూటి
నబలకార్యార్థిని యైనపురుషు
బలివెట్టికొలువ వారలకోరుకు లొసంగు
నటుగాక నొకవెలయాలి నంపి
యద్దేవికర్పింతు నని యెంచె నాచంద్ర
రేఖాబ్జముఖయు నారీతిఁ దలఁచె

తే. నిష్టమొనరించి తమి నెలయించి యొకనిఁ
గాళికాభుక్తిచేసి నాకాంక్షదీర్చి
కొందు నని చూచె మఱి యొనఁగూడె దైవ
ఘటన నయ్యిద్దఱకును సంగమసుఖంబు. 66.

తే. కల్పితాన్యోన్యవిరహంబు కంతుసమర
సముదితాళీక దైన్యవాచావిధంబు
సకలధనశాంబరీనిరాశాగుణంబ
ఖండగతినొప్పెఁ దద్వంచకద్వయంబు. 67

సీ. కల్పితప్రణయవిగ్రహాకాలవైదగ్ధ్య
జనితమాయాతాపసంభ్రమంబు
ప్రతివాక్యశపథపారంపరీవిజ్ఞాపి
తాత్మీయకృతకమోహాతిశయము
దంభేతరానుబంధనిబంధ నిహ్నవ
జల్పితసూనృతశపథశతము
కపటనిద్రాజాతకైతవోత్స్వప్నప్ర
ణామవాచామిథోనామధేయ

తే. మురుతరచ్ఛద్మసప్రయత్నోపగూహా
నసకృదతులితకృతవశాంతరదశంబు
సౌఖ్యముఖ్యత్వవంచనాసమ్మదంబ
ఖండగతి నుండె నవ్వంచకద్వయంబు 68

తే. ఇవ్విధంబున నయ్యిద్ద ఱెనసినట్ల
యుండి యొకనాఁటిరేయిఁ బ్రచండకుసుమ
కాండభండనమున సరికట్లఁ బెనఁగి
సుప్తిఁబొందిరి తెమ్మెరలూర్చరనాడ. 69

క. ఆమీఁదఁ జంద్రరేఖా
భామామణి లేచి యులికిపడి భయమున సు
శ్రీమించఁగ ధనవంతుని
తో మాటలఁ దొట్రుపాటు దొలకం బలికెన్. 70

క. ఓరీ నాయాకారము
కూరిమిపటమునను వ్రాసికోరా యది నా
మారుగఁ జూడర నాబం
గారయ్యా నీవు చల్లఁగానుండు మిఁకన్. 71

క. అనవిని మది నిది వంచన
మని కని ధనవంతుఁ డింతయాగడమే మ
ఱ్యేనాకో నామీఁదానే
నను జంపితి తెలుపు మనమనం బలరారన్. 72

క. కలగంటి నీవు వేఱొక
కలకంఠిం గూడినట్లు గావున నీకఁగాఁ
గలుగును బ్రాణత్యాగం
బెలమిం జేసికొన నిశ్చయించితి మదిలోన్. 73

చ. కనుఁగొనఁజాల వేఱొకతె కౌఁగిట నీవు సుఖింప నిప్పుడే
కనివిని వాసనావశత భావిభవంబున నైనఁ జెందెదన్
నిను నటుగా దటన్నఁ బరనీరజనేత్రలఁ బొందనంచు నిం
పునఁ జను దెంచి గంగగుడిముందటఁ బాస యొసంగుమిత్తఱిన్.

క. అని చంద్రరేఖ పలుకం
గనుఁగొని నగవలర నట్లకానిమ్మని యా
ననబోఁడి వెంటరాఁగా
ధనవంతుఁడు గంగగుడి కుదగ్రత నరిగెన్. 75

సీ. కాఁపుగుబ్బెతలు పొంగళ్లు వెట్టినపాల
కడవచాటికలపొక్కళ్ళతాలు
దొరలు దెప్పించి బంతులుగట్టి యర్పించు
పొట్టేళ్ళ నెత్తురు బురద రొంపి
కోర్కి చెల్లినభుజంగు లొసంగఁ బెఱికిన
కుక్కుటపటలంపు తెక్కగుంపు
మంత్రముల్ ఫలియింప మాంత్రికుల్ పయిజోతి
వన్నెయుంచిన పంచవన్నెకోళ్లు
తే. పరఁగ గుగ్గులగురుధూపపరిమళంబు
శాకినీడాకినీభూతసంభ్రమంబు
చరదితప్రాణమృత్తికాతురగచయము
నలమ నాగంగగుడిఁజేర నరుగునపుడు. 76

క. తనుదునుమఁ దలఁచు తత్కా
మినికన్నను మున్నెయతఁడు మిసిమికటారిం
దునిమి బలియొసఁగె సాహస
మెనయం దలమొత్తిబాస యిచ్చెద ననుచున్. 77

సీ. బలుకప్పు నెరిగొప్పు పైనొప్పు బుడుతజా
బిల్లితో మృదుతనూవల్లితోడ
నునుపైఁట తెరచాటుగొనునీటుగుబ్బచ
న్కట్టుతోఁ గపురంపు బొట్టుతోడఁ
గరుణారస ముదారగతిమీఱఁ జూపట్టు
చూపుతో రతిఁగేరు రూపుతోడఁ
దలిరాకుజిగి జోక వెలినూకఁగల మేలి
కేలుతో నెలదేఁటి డాలుతోడఁ

తే. కెంపు పవడంపు బిగిసొంపు నింపుముద్దు
మోవితో గుమ్మురను నిండుతావితోడ
సంతసము వింతగా ధనవంతుచెంత
శాంతయై రుద్రకాంత సాక్షాత్కరించి. 78

క. మెచ్చితి వరమడుగుమనం
దచ్చిత్రదయాత్వమున కతం డలరి సము
ద్యచ్ఛరిత విమలునాకృతి
యచ్చొత్తినరీతి నొసఁగు మని వేఁడుటయున్. 79

క. ఇచ్చితిఁ బొమ్మని కాళిక
విచ్చేసిన యపుడె యతఁడు విమలునిరూపం
బచ్చుపడఁ దాల్చి యందుల
కచ్చెరుపడి యింటికరిగె నతిగాఢగతిన్. 80

ఉ. అంతట నోడబేరమునకై విమలుండు చనంగ నెమ్మదిఁ
వంత దొలంగఁజేసి ధనవంతుఁడు వాని గృహంబుఁ జేరె న
త్యంతధనంబుతోడఁ గల మంబుధిలోనమునింగె నయ్యెడఁ
దంతురవీచికల్దరికిఁ దార్చిన వచ్చితి నంచుఁ బల్కుచున్. 81

క. ఊరిదొరబేరులెల్లను
నూరార్పఁగ నిల్లు వచ్చియుండెడువానిం
జేరి నిజనాథుఁడని క
న్నీరు వడిందొరఁగ మోహినీసతి పలికెన్. 82

ఉ. అక్కట ప్రాణనాథ ధన మంబుధిఁ గూలినఁ గూలనిమ్ము వే
ఱొక్కతెఱంగునం బడయనోపమె విత్తచయంబు లేనిచో
నిక్కడిపేదవారి మన మెవ్వరిఁ బోలుదు మింతె చాలుఁ బో
గ్రక్కుననక్కజమ్మగ మొగంబులు చూచికొనంగఁగల్గెఁగా.

తే నేఁటి కీపాటి నీవు నాత్రాటిమహిమ
నింటి కేతేరఁ జల్లగాఁ గంటి నింక
నిదియె పదివేలు వైభవం బెల్లనాఁడు
నల్లపూసలు చెవియాకు నాకుఁ జాలు. 84

క. అని ధైర్యమిచ్చి తగమ
జ్జనభోజనములను దృప్తి సలిపి దినాంతం
బున నాతండును దాఁగే
లినిశాంతముఁ జేర నరిగె లీలాపరతన్. 85

క. ఈకైవడి నెచ్చెలి తన
యాకాంక్షలు దీర్ప నిర్భరానందముతో
నాకోడెకాఁడు చివురుం
జేకత్తివజీరు సడ్డసేయక యుండెన్. 86

తే వచ్చె విమలుండు నిస్తులవస్తుచయముఁ
గొనుచు నింటికి వచ్చిన ఘోరకలహ
మయ్యె ధనవంతునకు వాని కాగృహంబు
నాదియన నాదియనఁగ నొఁ గా దనంగ. 87

క. పురజనులు తమ్ముఁగనుఁగొని
యిరువురియాకార మొకటి యేర్పఱుపఁగ నె
వ్వరివశ మనుచుం జూడఁగ
దొరముందఱఁ బడిరి వాదుతోడ న్వారల్. 88

క. ఆదొర యేగతి వారల
వాదుడుపన్వలయు వింటివో వినలేదో
పైదలి యనినఁ బ్రభావతి
మోదము వెలిఁజిలుకఁ జిలుక మొకరికిఁ బలికెన్. 89

తే. వింటి నంతయు మేదినీవిభుఁడు వారి
కలహ మేరీతి నుడిపెనో తెలియరాదు
ధర్మసంకట మిదియేల తడవు సేయ
కవలికథఁ దెల్పుమయ్య కీరాగ్రగణ్య. 90

చ. అన విని చిల్కపల్కు వినవమ్మ ప్రభావతి యన్నరేశ్వరుం
డనఘుత మోహినిం బిలువనంపి భవత్పతి నిన్నుఁ బెండ్లియా
డినతఱి నుంకువే మొసఁగె డెందమునం దలపోసి తెల్పుమా
కనవుడు నూఱుమాడలనె నావిమలుండును నట్ల పల్కనన్.

క. ధనవంతు నట్ల యడుగం
దన కది తెలియమికి సిగ్గు దా నమలిన నా
తని వెడల నడిచి ప్రమదం
బున నాదంపతులఁ గూర్చి పొమ్మని యనిచెన్. 92

క. ఇంతటి నేరుపు గలిగినఁ
గాంతా కడతేలు జారుఁ గదియుట లేదా
కాంతుం డెఱిఁగిన నాతని
పొంతకు నే మొగముతోడఁ బోయెదు చెప్పుమా. 93

క. అని చిలుక యూరకుండినఁ
గనుఁగొని యక్కలికి దీపకలికలతోడం
దనమోము వెలుకపాఱం
జనియెన్నిదురింపఁ గేళిసదనంబునకున్. 94

తే. పల్లవియుఁ దెల్లవాఱ నప్పార్థివేంద్రు
కడకుఁ జని చిలుక సేయు విఘ్నములఁ దెలిపి

యతఁడు ప్రార్థించి పుత్త్రిక నరుగుదెంచెఁ 95
కోలఁతి చెంతకు నంతకుఁ బ్రొద్దు గ్రుంక.

ఉ. గందపుఁబూతఁబోలు నవికందగగుబ్బలమీఁటు వారపుం
జందెపువాటుమాటు బురుసాపని పయ్యెదనీటుఁ జాటుసే
యందగు మేల్ముసుంగమరనల్లఁ బ్రభావతివచ్చె మీనుడాల్
పొందినరాచవాని యొఱలోనికటారిఁ దుటారమాడుచున్.

ఉ. వచ్చినఁ జూచి కీరమురువారముమీఱ ముఖారుణద్యుతుల్
బచ్చెనపన్న నానృపతిపాలికిఁ బోయెదవేమొ పొమ్ము నీ
యిచ్చకు వచ్చినట్లు రమియింపుమొ కానొక మాటపుట్టినన్
నెచ్చెలి లేదుబంతియను నేర్పన దిద్దుకొనంగఁ జాలినన్. 97

చ. వదినెలపోరుమాన్ప నిజవల్లభు నిద్దుర పుచ్చ మామనో
రదమఁగ నత్త గారికి భయం బొనరింప మఱందినూరకే
గదమఁగఁ దోడికోడలి కొకానొకనిందఘటింపవచ్చుఁబో
కదిసిన నేర్పుచేత బెళుకన్వెరవొందిన జారకాంతకున్. 98

## ఎనిమిదవకథ.

ఉ. ఇందులకొక్క గాథ గలదింతటిలోఁ బలిపాటిపోవఁడో
యిందునిభాననా వినుమ యిందిరకుం దిరమైన యిల్లు సం
క్రందనరాజధానికెనగాఁ దగుశూరవరావలోక మా
రందసమాఖ్యచే నొకపురంబు పరంతపరాజు ప్రోవఁగన్. 99

తే. అచట జనవల్లభుండన నమరు నొక్కఁ
డంగసౌష్ఠవమున రతి యాననంగ
వలరు మొండైన నిందుప్రాయంబుకలిమి
రష్టమీఱుచు నాతని గేస్తురాలు. 100

తే. వీటఁగల కోడెకాండ్రెల్ల వింతరతుల
జవులమరగించి భయము లజ్జయును దీర్ప
జారవిద్యలఁ గడు గడిదేఱి యామి
టారి విడివడ్డమరు తేజి దారిమీఱి. 101

క. తిండికతంబునఁ గండలు
మెండుగఁ దాఁ బెంచి మగఁడు మెదలఁ డనుచు ను
ద్దండత నది మిండనికిఁ
వండిన కుడు మనఁగ దుడ్డువైఖరి మెలఁగున్. 102

చ. పలుమఱు నేటినీటి కని బానిసఁ బిల్చెద నంచు ఱోలురో
కలికని కూరగాయ కొనఁగావలె నంచొక లేనికార్యమే
పలుకుచుఁ గోడెకాండ్రకనుపండువుగా నడయాడువీథిన
వ్వాల నిఁక మాట లేలతలవాకిటఁ గాఁపుర మయ్యె దానికిన్.

చ. కలయని వింతవాఁ డెదురుగా నడతేరఁగ దాసి యవ్వలం
బెళుకుచు నమ్మచెల్ల తరుణీ చెఱఁగించుక సోఁకె దానికిం
దలఁపున నేమిసేయునొకొ దా యని నెచ్చెలితోడఁ బల్కి మె
చ్చులు దులకింప వాఁడుతనుఁజూచినఁబక్కున నవ్వు వీథులన్.

తే. తనదుచిన్నెలకై యాసఁ దడవుసేయ
నడుగవచ్చిన మనసురానట్టివారి
రట్టుగావించి మగనాలిఁ బట్టఁ డాసి
కూర మొఱ్ఱోయటని దుమ్ము తూరుపెత్తు. 105

క. కంటికిఁ బ్రియ మగువానిఁ
గెంటని తమకమునఁ గామినీభూత మనఁ
వెంటఁబడి కౌఁగిలింపక
నింటికిఁబో దవ్వధూటి కెంతటి తమియో. 106

క. పతిఁ బ్రక్కఁబండినప్పుడు
రతికొంగక నిదురవోదురా యయ్యో నా
చతురుఁడ గుఱకలు చాలుక
గతి చెప్పు మటంచు వానిఁ గడుబాధించున్. 107

క. ఇట్టివగ నడుచుతనవగఁ
జుట్టములకుఁ దెలుపు మగని సుద్దులు విని యా
దిట్ట చని వారితో మఱి
యొట్టువిడుం దన్ను నాథుఁ డోల్లఁడటంచున్. 108

తే. మఱియు నమ్మాయలాఁడికోమటి నెలంత
లందఱును గువ్వకోల్గొని యగడుసేయ
వారిఁ గూర్చుండఁ బెట్టి నావ ర్తనంబు
దెలియదే కద యీకంచుఁ బలుకఁ దొడఁగు. 109

ఉ. అన్నె మునున్నె మే నెఱుఁగనమ్మ మతిం బతినాదుపాలికిం
బెన్నిధిగాఁగఁ జూతు మెఱమెచ్చులుగావారునెట్టివానినేఁ
గన్నులనైనఁ జూడ నిదికల్లయొ సత్యమొ చూచుచున్నవాఁ
డన్నలినాప్తుఁ డింకొకటి యారజ ముట్టిపడ న్మెలంగుదున్.

తే. అట్లు మెలఁగుట యేమిటి కంటిరేని
నింక నెక్కడిసిగ్గు మాయింటి యతని
కాసపుట్టింప మెలఁగుదు నట్టులయ్యు
బూచివలెఁ జూచునను వానిఁ బొడిచి త్రోయ. 111

చ. కలిగినవాఁడుగా మరునికన్నను వన్నియగల్గువాఁడుగా
కులమున మేటిగా సవతిగోరము గానమటంచునెంచి వే
డ్కల కెదురేగుదు న్మగఁడుగల్గియు లేని విధంబుసేసి తా
నెల గలనైన నన్నుఁ గరుణింపఁడు భోగము వారిపొందునన్.

క. నాసుద్ది యింతగనిమది
దోసమనక తనదుసెట్టి తొత్తులకేమో
బాసలఁట బండికండ్లఁట
చేసన్నఁట విన్నవారు చెప్పిరి నాతోన్. 113

తే. పాన్పు కెక్కించి తనప్రక్కఁ బవ్వళింపఁ
గోరినేఁ జూడ తేలు తాఁగుడిచి కట్టి
యూరకే యిల్లు వెడలునాయుసులుతాఁకి
దీపములునైత మల్లాడుఁ దెలివలార. 114

సీ. పతిపత్నినని మేనఁ బసుపువూసికొనంగ
సొగసులాయని ముంతపోగ ఘటించుఁ
బెనిమిటి గలదాన నని కాటుక ధరింప
వేడుకలాయంచు విటిచికట్టు
ముత్తైదువనటంచుఁ బత్తి బొట్టువహింపఁ
జిన్నెలాయని కాలఁజేతఁబొడుచు
ధవసంగత నటంచుఁ దులదువ్విముడిచిన
ముఁరువులా యని ముద్దిమూతి నులుచుఁ

తే. బొలుపు దిగనాడి నేచిన్నఁబోయి యున్న
నతని కెక్కడ కీడానో యనుచు నాతఁ
డెంత చేసిన నేమాన కింటఁగలుగు
సొమ్ము మెయిఁబూని కాననిచోటుఁ గందు. 115

క. ఇల్లిలనుండ నింటం
బల్లియు నను జౌకసేయు పలుకులు వినరే
యొల్లెడ లోకములో మగఁ
డొల్లనియాసతిని మారి యొల్లదనంగన్. 116

ఉ. నాకనరాదుగాక మలినత్వము పోగయి సేయు బోకలన్
రేకల నన్నుఁ బోలఁగలరే కలకంఠులు నేరరా యహో
పోకలు వారబాలికల పోలిక వారలమాయచేత నన్
జౌక యొనర్చు నాథుఁ డది చాలక దిట్టును గొట్టు నెప్పుడున్.
చ. కటకట నన్ను దూఱెదరుగాక వివేకము లేక మీకు ని
చ్చట మగవారు లేరొకొ దచర్చయొనర్పఁగ నాఁడుదానికే
మిటి కని నాథుఁ గూర్చువిధి మీర లెఱుంగ రెయిట్టిపోఁడిమే
యటమటమైనఁ దాళవశమా నెఱప్రాయపుఁబూవుఁబోడికిన్.
క. అని చిత్తిని మగఁడొల్లని
తను వేటికిఁ దనకటంచు దయవుట్టఁగ బో
రున బాష్పంబులు తెలిగనుఁ
గొనలం గురియంగ గోడు గోడున నేడ్వన్. 119
తే. వార లెల్లను బంగారువంటి నిన్నుఁ
బాసి పలుగాకులకుఁ గొంగుపఱచు చెలుల
నంటివర్తింప వానికేమాయె ననుచు
నంతయు నిజంబనుచు నిండ్ల కరుగు నంత. 120
క. జనవల్లభుండు బాంధవ
జనముల వెసఁగూర్చి భార్యచందము దెలుపన్
విని వారంద ఱిదేమని
నెనరున గద్దింపఁ జిత్తినీసతి కదకన్. 121
తే ఇంత యేటికి నీ రేయి నితఁడు పడుక
టిల్లువెలువడి యెక్కడికేగుఁ దలుపు
మూసి గడియ బిగించెద మోసపోక
తెల్లవాఱిన మీరది తెలిసికొనుఁడు. 122

క. ఏనిల్లు వెడలిపోయినఁ
దాను గవాటంబె మూయఁ దలఁపఁడె యంతన్
దానం దెలియదె తనవగ
నా నేరము సెప్పఁ దేటి నగుఁబాటిచటన్. 123

క. అన విని వారిది యగునని
చనుటయు నానాఁటి రేయి శయ్యాపయిన్నా
థుని ప్రక్కనుండి తమిరేఁ
గినఁ జిత్తిని చనియెఁ దలుపు గిఱు కనకుండన్. 124

తే. అంత నిద్దుర లేచి వైశ్యాగ్రగణ్యుఁ
డనుఁగుటిల్లాలు లేకుంటఁ గని కవాట
బంధన మొనర్చి తానుండెఁ బాన్పుమీఁదఁ
బంత మీడేఱ ననుచున్న యంతలోన. 125

చ. చనుఁగవజోడు పోటొక భుజంగునకుం బదఘాత మొక్క జా
రునకుఁ గటాక్షనీలమణిరోచు లొకానొక తేరకానికి
న్మనసిజకేళి యొక్క యుపనాథునకు న్గలిగించి వేగు జా
మునఁ జను దెంచెఁ జిత్తిని సముజ్జ్వలకేళిగృహంబుఁ జేరఁగన్.

తే. వచ్చి యరరనిరోధంబువలనఁ జూచి
కాంతు చేష్టయెఱింగి చేగడియ దివియఁ
గూడ దెత్తఁగ రాదింకఁ గోరివచ్చు
చెనఁటి మట్టాలచేత బజీతనగుదు. 127

క. అని యెంచి వరుని వాకిటఁ
గనుపం దానిల్లుసొచ్చి యరరముమూయం
దవతప్పుఁ దప్పఁ జిత్తిని
వనితా యేత్రోవ త్రొక్కవలయుం జెపుమా. 128

తే. అనఁ బ్రభావతి రసభంగ మగు నిదేల
మాటిమాటికి నడిగి నామన్కిఁ గొనఁగ
వినఁగఁ జిడిముడి పడియెడువీనుదోయి
చిలుక నాతోడ నీవది తెలుపు మనిన. 129

ఉ. కీరము కెంపుసొంపునడఁగించు మెఱుంగులముక్కుటెక్కుచె
న్నారఁగఁ బల్కుఁ గల్కి వినుమత్తఱిఁ జిత్తిని చిత్తవీథిలో
ధీరతఁ బూని లేనితెగదెంపు వహించుచుఁ బల్కెనల్కతో
నేరము లేనిదానికరణిన్బతి యింపున నాలకింపఁగన్. 130

తే వెడలిపోయితి నివ్వీథి వెంట నరుగు
పెండ్లివారలఁ జూడ నాపిన్నతనము
గూల నింతటిలో వట్టి కోపమెత్తి
తలుపు బిగియించె మగఁడేమి తలఁచినాఁడొ! 131

క. చుట్టాలచెంత నాకున్
అట్టొనరింపంగఁ దలఁచెనా యందుకు వా
రెట్టును జాలరె కా సడి
గట్టఁగలరె నొసటఁ గన్ను గలవారైనన్. 132

ఉ. ఏనటువంటిదాననె యహీనపతివ్రత నేను గల్గఁగా
వానలుఁ బంటలుం బుడమివర్తిలు నింత యెఱుంగ లేక తా
నే నను రవ్వచేసినఁ దృణీకృత మింతె శరీర మొక్కమ
ట్టైన ననూనదుఃఖ మెనయన్ దనకాఁపుర మెత్తిపోవదే.

క. కానీ బహుతరతోయా
నూనంబైనట్టి బావి యున్నది నేను
న్నానంచు మిగులఁ జప్పుడు
గానపుడే యగ్గయాళి గ్రక్కునఁ జనియున్. 134

క. చని నూతిలోపలగుభు
ల్లన నొకగుండెత్తి వైచి యల్లనఁ గనుచా
టున నిలువఁబడిరొ నిజమని
జనవల్లభుఁ డాత్మలో విచారముదీరన్. 135

క. ఎత్తెదగాకని చనియె
న్మత్తచకోరాక్షి కేళిమందిర మపుడు
ద్వృత్తిఁ జోరభాతి మూసిన
ముత్తెమువలెఁ దలుపుమూసి మొక్కలమిడియెన్. 136

క. అదిగని నివ్వెరఁగున నె
మ్మదిగానక తద్వరుండు మ్రాన్పడి యుండెం
జదికిలఁబడి యంతట రవి
యుదయించిన వచ్చి బంధు లొక్కటఁ జూడన్. 137

తే. వారితో నది యోయన్నలార కంటి
రా వితవితగ నన్నింత యట్టు సేసి
తానె తొత్తులకాంక్ష మదంబుకతన
నిల్లుపట్టక తిరిగెడు నివ్విధమున. 138

క. అని పలుక వార లలుకక
జనవల్లభుఁ దిట్టి వానిజాతికి వెలిగా
నొనరించిపోయి రోచ
క్కనికొమ్మా యింతనేర్పు గలిగినఁ బొమ్మా. 139

క. అనినఁ బ్రభావతి తనయా
త్మనె యారా యాఁడువారి తల్లియ యనిచి
త్తినిఁ బొగడి తెల్లవాఱుటఁ
గని చనియెంగేళిలసదగారంబునకున్. 140

వ. చని యథోచితవిధంబునం బ్రవర్తిల్లెఁ దదనంతరంబ క్రమ
క్రమంబున. 141

చ. హరనటనాతివేగగళితాలికలోచనవిస్ఫులింగమై
సరసిజబంధుఁ డస్తగిరిచక్కటి వ్రాలఁ దదీయకీచకో [నం
త్కరములు గాలు క్రొందగుపొగల్బలెఁ జీకఁటి పిక్కటిల్లె
బరమునమించుఁ దత్త్రుటితమౌక్తికముల్బలెఁ జుక్కలొప్పఁగన్

చ. అపుడు ప్రభావతీరమణి హారమణీఘృణి ధోరణీప్రసూ
నపటలయు న్నవనీలవసనభ్రమరాళియు నై లతాకృతిం
గపురువహించి వచ్చిన శుకంబు "మనోరథసిద్ధిరస్తు తే
చపలవిలోచనే" యని యసహ్యపు దీవననిచ్చి యిట్లనున్.143

## తొమ్మిదవ కథ

ఉ. వింటివె యొక్కవింతకథ వీనుల కింపు ఘటింపఁజాలు ని
ష్కంటకరాజమౌళి దొరగా విదిశాపురి మించు నందునే
వెంటఁ గొఱంతవోని పృథివీసురుఁ డొక్కఁడు సోమశర్మ వే
రింట నెసంగు భార్యయయి రేవతిపేరి వధూటి గొల్వఁగన్.

సీ. గాదెలఁ గొలుచు ముక్కారుఁ బండెడు మళ్లు
నత్తోఁపు నడబావు లండ దొడ్డి
యాకుఁదోఁటలగుంపు పోఁకమ్రాఁకులుగుత్త
చేలు గొత్తైలకదుపాలమంద
చెఱకుగానుగమొద లైడకవర్ధిలు నేర్పు
బానిస ల్బడవాళ్లు బంటుపైద
పారిగోడలు గొప్పపడసాల మేల్మచ్చు
గారముంగిలి వింతగాని పొరుగు

తే. రాగి నగలు సదాచారరతియు దేవ
పూజ నిత్యాన్నదానంబుఁ, బూసబొట్టు
చిదురఁ జల్లిన తులసెమ్మచిన్నితిన్నె
గలిగి కనుపట్టు నాతనికాఁపురంబు. 145

తే. *ఇట్లు వర్తింప నాతని యింతి గర్భ
కలితయై చిట్టుముల బయకలు మొగమునఁ
దెలుపుఁ గనిపింపఁ దొమ్మిదినెలలు నిండి
పసిఁడిరేకనఁదగు నాఁడుపడుచుఁ గనిన. 146

తే. పురుడు వెడలినవెనుక నాభూమిదేవుఁ
డాశిశువు జన్మనక్షత్రమగసి ఋన్నుఁ
దైసురార్చన మొనరింప నరుగుదేర
కున్నఁ గనుఁగొని రేవతియువతి చేరి. 147

క. ఇదియేమి మీఁద లిత్తతిఁ
జదివితి రేమేమొ పడుచుజాతకమునకై
†యదిమొదలు చిన్నఁబోయితి
రెద నడరెడు భయము నుడువుఁ డేలాదాఁపన్. 148

క. అన విని యిది యేమియు లే
దనఘగుణా! మీఁద జారయగునిది యటుగా
వునఁ జింతించెదనన బతిఁ
గనుఁగొని యమ్మగువ నగవుగలమొగ మలరన్. 149

---

*గీ. కలిమి యాతని కులకాంత గర్భచిహ్న
కలితయై చాలముద్దులు గులుకు మొగము

† యదిమొదలు చిన్నఁబోయితి
రిదియంతయుం నాకుఁ బలుకుఁ డేలా దాఁచన్

క. *పొలెండ యేటి మాటలు
మేలే యిది ప్రదికినట్టైమీఁదటఁగద యా
జోలి యెట్టులైన నైదువ
రాలై మనపడుచుగాఁగ నమరినఁ జాలున్. 150

క. అని చని యాయమ జననీ
జనకులకుం దెలుప సంతసంబున వారల్
విని మనుమరాలుగావున
ననువారము దాని జారయని పిలుచుటయున్. 151

తే. ఊరివారెల్ల రావె యోజార యనఁగ
నదియె పేరయ్యె నాజార కంబుజాక్షి
యంత నది యింతయై యంతయై వినూత్న
పేశలాకారయై మించి పెండ్లి కెదుగ. 152

తే. అడుగవచ్చినవార లయ్యబలరూప
శీలకులగుణ విఖ్యాతి చాల మెచ్చి
జారయను పేరు విన్నంతఁ జాఱుటయును
బీఁట మీఁదిటి పెండ్లిండ్లు పెక్కు లెడసె. 153

చ. పొలుపుగ మోసులెత్తుచను పూపలు రొమ్మున నిక్క నాఁకట
న్నలమలమాడఁగా జెఱఁగుమాసిన దోసము వచ్చునంచు న
గ్గలికలతల్లి కూడదఁగఁగట్టె మహీసురజాతిధర్మముల్, దెలు
పుచుఁ బెండ్లిపేరకట దేవుఁ డెఱుంగు మెఱుంగుబోఁడికిన్.

---

క. *పోలెండ యేటిమాటలు, జాలిం బడనేల మనము నరగునదీనిం
బోలంగ నొక్క తెఱఁగునఁ బాలింత మటన్న నతికిఁ బతి యిట్లనియెన్.

క. బాల యిది యాయమ వలరుచు, మేలిమిగా బ్రతికినట్టి మీఁదటఁ గదయా
జోలి యెట్టులైన నైదువ, రాలై మనపడుచుగాఁగ నమరినఁ జాలున్.

క. వేతేపనులకువచ్చిన
వారిం గని పడుచు నడుగ వచ్చిరటంచుఁ
గా రాబుకూఁతునకు సిం
గారించుం దల్లియాప్యకమలం బలరన్. 155

క. ధరణీసురమాత్రుఁడు వే
రరయక యరుదెంచి పెండ్లి యాడినఁజాలుఁ
వరదక్షిణతో నిచ్చెదఁ
దరళేక్షణ ననుచుఁ దండ్రి తలచున్మదిలోన్. 156

తే. వార లీరీతి నుండిరో వామనయన
యంత బుధవంత మనునగ్రహారమునను
వినయవిఖ్యాతి మించు గోవిందుఁ డనెడు
బ్రహ్మచారి చతుర్వేదపారగుండు. 157

తే. ఆతఁ డుపనీతుఁడైన యనంతరంబ
తల్లిదండ్రులు వోవ సంతాప మెడలి
యప్పురివరమందె విద్యార్థి యగుచు
నఖిలవిద్యలుఁ దనకుఁ దానభ్యసించె. 158

క. అంతట నవ్వటుమణికిం
గంతుపరబ్రహ్మతావిఖండనచణవే
దాంతతిరస్కృతికరణా
నంతం బైనట్టిజవ్వనం బరుదెంచెన్. 159

వ. ఇవ్విధంబున సంప్రాప్తయౌవనుండై యతండు సమావర్తన
హోమంబుల వ్రేల్చువారలం గనుంగొని మోముప్రేల్చియుఁ
గల్యాణకంకణధారులం గనుంగొని యేకారియు నాకబలి
సంవిధానంబు లాచరించువారలఁ గనుంగొని గ్రుక్కిళ్లు

మ్రింగియు నూతనవధూయుక్తులై యూరేగువారి నిరీక్షించి మనంబునం గుందియు నార్తవశోభనపరాయణులైన వారలం గనుంగొని ఖిన్నత్వంబునొందియు వివాహవాంఛాధీనుండై కన్యార్థియై పోయి యొక్కచోట నక్షత్రానుకూల్యంబులేక మనోవైకల్యంబునందుచు నొక్కయెడ జాతివిరోధం బైన వెలవెలం బాఱుచు నొక్కచాయ రాశిమిత్రత్వంబు చాలకుండినం బెండువడుచు నొక్కదారి గణవైపరీత్యంబైన నత్యంతం బనుతాపించుచుం బుడమి యెల్లం జెల్లందిరిగి యలబ్ధమనోరథుండై యుండి వెండియు. 160

తే మునుపు చదివిన శాస్త్రసమూహ మెల్ల
నూఁచముట్టుగ నొజ్జల కొప్పగించి
యుద్వహనకేళి చింతింపుచునికిఁ జేసి
పలుకు నిద్దురలోఁ బెండ్లికలవరింత. 161

క. ఊరెల్లఁ బిలిచి రేని య
పారంబగుచింత మునిఁగి పలుకం డదిగోఁ
జేరె వివాహమఁటన్నం
దోరంబగు కాంక్ష నోరునోరె తెఱచున్. 162

తే. ఇట్లు చింతించి యవ్వటుఁ డేగుదెంచి
సోమశర్మగృహాళిందభూమి కొక్క
నాఁడు గ్రాసార్థమై రాఁగ వానినామ
మన్వయంబును నడిగియు నక్కుటుంబి. 163

క. మనయింటఁ గన్నె యున్నది
యనఘా యిది యేమి పెండ్లియాడదవే మీ

కును మాకును బంధుత్వం
బనుతరమై బ్రహ్మనుండి యమరినదరయన్. 164

క. అని యనియు ననకమును వే
యనఘా యే బ్రతికితిని మదన్వయ మిదిపా
వనమయ్యె ననుచు నవ్వటుఁ
డనితరగతిఁ దత్పదద్వయంబున వ్రాలెన్. 165

తే. ఆతఁడును బొంతనము లెల్ల నరసి లెస్స
యున్నవని పల్కె యారేయి యొక్కలగ్న
మేర్పఱిచి యిరుగుపొరుగు నెఱుఁగకుండఁ
దనతనూభవ నతనికి ధారవోసె. 166

ఉ. అంతట దానిపేరు విని యల్లుఁడు మెల్లన మామగారి నే
కాంతమునందుఁ జేరి వినయంబున నీయభిధాన మెట్టులీ
కాంతకుఁ గల్గెఁ దెల్పుమనఁగా విని యాతఁడుదానిపూర్వవృ
త్తాంతముఁ దెల్పి దీనిఁ జెడుగై పడనీయక కాచికొమ్మనన్.

తే. మంచిదని నాగవల్లట మించినపుడె
యాలిఁ దోడ్కొని తనయగ్రహారమునకుఁ
బోయి తనగృహమధ్యంబు పోతుటేఁగ
కైన బొలయక యుండంగ నలవరించి. 168

క. తలయంటు నలఁగుఁ బెట్టున్
జలకములార్చు న్నెఱుంగు చలువలు గట్టుం
దిలకంబుదీర్చుఁ గలపం
బలఁదుం గోవిందుఁ డయ్యొయారికి దినమున్. 169

తే. ఇట్లు పోషింప నాశారదేందువదన
కలిమి దళుకొత్తు బెళుకుఁగన్నులును ముద్దు
లొలుకు నవ్వులు గులుకుగుబ్బలమెఱుంగుఁ
జిలుకుటెక్కులుఁ దగువయశ్రీనెసంగె 170

వ. అంత. 171

సీ. వీథి నేగెడు ప్రౌఢవిటుఁడు పాడెడువింత
యేలపదా లట్టె యాలకించుఁ
బొరుగింటిమగవాని పొలుపైనఁ బెనుగోడ
యివ్వలఱోటిపై నెక్కి చూచు
నాయివారములకై డాయువారలతోడ
జోలిద్రవ్వుచుఁ బెక్కుసుద్దులాడు
వరుసతో మాటాడవచ్చువిప్రులమ్రోల
రాకపోకల నొయారంబు నెఱపు
తే. నింటికేతెంచు నెదురింటి యింతితోడ
దానిహృదయాధినాథువర్తనము లడుగు
రతు లెఱుంగకమున్నె యారాజవదన
వ్రాఁత తప్పింపఁజేయ నెవ్వరితరంబు. 172

తే *ఆగృహంబున నిచ్ఛావిహారమునకు
మనసు పరువులువాఱ నేమాడ్కి నైన
సందు గానక యినుపపంజరములోని
చిలుకపోలికఁ దలఁకు నక్కులుకులాఁడి. 173

క. ఆలలన జారలీలా
లోలితమతి యొడుపుటెట్టులో జాణవు నీ

---

*** అనుదినంబును నిచ్ఛావిహారమునకు.**

వాలోచన మెయిఁ దెలుపుము
బాలాయనఁ జిలుకతోఁ బ్రభావతి పలుకున్. 174

క. *మగువయొ విడిచెద ననిన
న్మగవాఁడా నిలుపువాఁడు మానము నీవే
వగఁ జెప్పెదవో విని తగఁ
దగ దనియెదఁగాని తెలుపు తత్కథ యెల్లన్. 175

చ. అన విని మంచిదంచు విహగాగ్రణి యిట్లను నట్టిభార్య వ
ర్తనమున కార్తినొందుమతిఁ దద్ధరణీసురమౌళి యొక్కనాఁ
డనుపమవైభవం బలర నార్తవశాంతి యొనర్చి నిత్యశో
భన బహులాభకారి యగు బ్రాహ్మణభోజన మైనపిమ్మటన్.

తే. చిఱునగవుతోడ నిజకాంతఁ జేరఁ బిలిచి
నీకు నేర్పడువారలు లేక యునికిఁ
దెలుపవలెఁ గద కేళిమందిరమునొకట
తోయజామోద లెల్లను డాయువిధము 177

క. మొగమున మసిబొట్టులు కర
యుగమునఁ గప్పెరయుఁ గత్తియు న్వ్రేలునెఱుల్
దిగమ్రింగెద ననుపలుకులు
దగఁ జేరఁగవలయుఁ గేళిధామంబునకున్. 178

తే. అనిన నంగీకరించి తానానతిచ్చి
నట్ల యేతెంచుదానితో నతను కేళి
దేలి ప్రతిరాత్రమును నట్టి తెఱఁగుమీఱఁ
బడుకయిలు సేరఁగా నేఱుపఱచె నతఁడు. 179

* మగువలవగలునువలపులు, మగవాఁడా నిలుపువాఁడు మానమునీవే.

ఉ. అంతటఁ గొన్ని నాళ్లరుగ నయ్యురగాయతవేణి యేటికిం
గాంతుఁడు వోవ వీథిఁబొడకట్టిన కేశవనామభూసురుం
జంతతనంబునం దలుపు చాటున నుండి కరారవిందసం
భ్రాంతిని సన్న చేసి వలరాయని బారికి లోనొనర్చినన్. 180

తే. ఆతఁ డదియాదిగాఁగ నయ్యబలమగని
మొఱఁగి చావడిలోనిల్చి మొగముసూపుఁ
జిన్నలకు లోఁగు కంచంబు చెంత పిల్లి
కరణి నెదురింటివాకిటఁ గాచియుండు. 181

క. గోవిందుఁడు సవసవగా
నావిధ మించుక యెఱింగి యాత్మోపాయ
శ్రీ వెలయింపఁగఁ దలఁచిర
సావేశమ్మున మెలంగు నంగనతోడన్. 182

క. ఎల్లుండి సమారాధన
చిల్లరవెచ్చములు గొనఁగ శీఘ్రమె యిదె యీ
పల్లియసంతకుఁ జనియె
నెల్లిటికరు దెంతు పదిల మిల్లని పలుకన్. 183

చ. అది మదిఁదోఁచు వేడుక బయల్పడనీయక వేఁడికంటినీ
రొదవఁగ మోమువాంచనతఁ డో చెడుఁద్రిమ్మరిసమ్మదాశ్రువు
ల్గద యివి యంచు నాత్మను దలంచుచుఁ జింతిలనేలతే పె వ
చ్చెదనని బుజ్జగించి యతిశీఘ్రమునం బురి నిర్గమించినన్.

క. అతఁ డూరు వెడలిచను ద
య్యతివ పదింబదిగఁ దెలిసి యపుడాయెదుటఁ

ధృతినిల్చినకేళవుతోఁ
బతి యరుగుట తెలిపి గూఢభంగిన్మఱియున్. 185

క. ఈరేయి నన్ను నిలువున
నీరుగఁ గరఁగింపవలయు నేఁడున్నవి నీ
నేరుపు లన్నియు నని నయ
గారపువగలాఁడి యనుపఁగా నతఁడరిగెన్. 186

క. రవి గ్రుంకెఁ బంకజాత
చ్ఛవి డొంకెఁ జక్రవాకచక్రోల్లాసా
రవ మింకె జారరతమా
నవిబొంకె న్సాధునీతి నాథునితోడన్. 187

క. అంతట నగ్గోవిందుం
డెంతయుఁ గనకుండఁ బడుక యిలు సొచ్చి తద
భ్యంతరమున వస్తుసమా
క్రాంతం బగు నటుకమీఁదఁ గదలకయుండెన్. 188

తే. అంతటను గేళవుం డూరి యలబలంబు
మట్టుపడఁ జూచుకొని మాటుమణిగె ననుచుఁ
గటికి చీఁకటి నెఱనేస్తకాఁడుఁ దాను
ధృతి యొసంగఁగ దాని మందిరముఁ జేర. 189

చ. ఎదురుగ వచ్చియు న్బడుకటింటికిఁ దెచ్చియు మోవి యిచ్చి
యుం, గుదురుమెఱుంగు గబ్బివలిగుబ్బల గ్రుచ్చియు నాత
గానికిన్, మద మొదవించి యమ్ముదిత మున్పటికై వడిఁ గేళి
గేహముం, గదియఁ దలంచి లేచి చని గ్రక్కున రాకటు
తామసించినన్. 190

క. నన్నిచట నుంచి చనియెం
గన్నియ మఱి రాక తడసెఁ గపటోపాయం
బెన్నొకొ యెవ్వఁ డెఱుఁగుఁ బ్ర
సన్నాంబుజముఖుల యింద్రజాలము లెల్లన్. 191

తే అనుచుఁ దద్భూసురుం డెంచునంతలోన
సురియ నిప్పులు రాలుకప్పెరయు మొగము
మీఁద మసిబొట్లుఘించ నమ్మెలఁత రాగఁ
జూచి దిగులొంది యిదిగోఁ బిశాచి యనుచు. 192

తే అతఁడు పరువెత్త నిదియేమి యాఁగ పోకు
పోకుమనుపల్కుతోడ నప్పుడది నడచి
వెంటనే యంట నీదయ వేగఁగాలి
పోవనిమ్మంచుఁ దనగేహమునకు నేగ. 193

తే. అంతలో దానిపెనిమిటి యటుక డిగ్గి
గూఢముగ నేగి పెరటి బల్లోడదాఁటి
వెలుపటికి వచ్చి యెవ్వరే తలుపుతెఱవ
వేయనుచుఁ బిల్వనచ్చెల్వ వేషమడఁచి. 194

క. గడియ సడలింప నతఁడ
ర్యోడ నవ్వగలాఁడిఁ దప్పకిఁటుంచి యిదే
మడరెఁ బరపురుషవాసన
చెడుగా నొడువుమని కాలఁజేతం దన్నెన్. 195

చ అదిమొద లవ్వధూమణి పరాప్తికి దండము వెట్టి వాసనా
భ్యుదయము నాయకుం డెఱుఁగుకో యని యెంతయుఁ గేళి
వాఖ్యసం, విదితతదీయమూర్తులయి వేడుక కాంద్రది తల్లి

తోడుగా, మది గణియించిరో చెలి సమర్పణమయ్యెనె వాని
నైపుణుల్. 196

క. అనినఁ బ్రభావతి యిదిగా
దనవచ్చునె పురుషులే యుపాయపరుల్ వా
రిని గెలువఁ దరముగా దని
యినుఁడుదయింపంగఁ బడుకయింటికి నరిగెన్. 197

క. అంతఁ గ్రమంబున నలినీ
కాంతుం డపరాబ్ధి మునుఁగఁగాఁ బుణ్యజనా
త్యంతార్తికరణపాపం
బంతయు వెడలె ననఁ దిమిరమడరెం దఱచై. 198

చ. అనుపమలీలనప్పు డసితావరణాంబరదీప్తిగుప్తయై
తనులత మబ్బులోని తెరతళ్కులమించు నదల్పుదూతిఁ దో
డ్కొని చనుదేరవచ్చునల కోమటికోడలికొమ్మఁ జూచి యి
ట్లను శుక ముత్పలాశముకుళాంచలచంచలచుంచుచంచువై.

చ. పనివడి రాజుఁ జేరఁ జలపట్టినదానవు చేరకుందువే
విను మఱి రాచవారు మదవిహ్వలు లించుక నేరకున్నఁ గో
పనియలిచేత మొక్కపటుపం దమకింపుదు రట్టులైన నా
థునియెడ కొంకఁగా వెరవు దోఁచినఁ బొమ్ము సరోజలోచనా.

— పదియవకథ. —

తే. అమ్మ దీనికి నొకయితిహాసమలరు
వినుము ధనపాలుఁ డనురాజు వెనుప వెలయు
మేదురోద్భటభటసింహనాదచలిత
దిగ్గజవరంబు పద్మావతీపురంబు. 201

క. అందు సువేషుండను ధృతి
మందరనిభుఁ డొక్కఁడమరు మరు గ్రొవ్విరితూ
పుం దెగడి సుమతియను వే
రందినసతి యందగత్తె యై వర్తింపన్. 202

తే. ఆతఁ డిల్లాలిపై మోహమతిశయిల్లఁ
జెల్లుగాఁ జెల్ల విడిచి వర్తిల్లు కతన
నరయఁ బాటించుకొని గణనాథుఁ డనెడి
బంటువానికి మానముఁ బ్రాణమిచ్చు. 203

తే. కూర్మిఁ జూపట్టుఁ జేపట్టుఁగుంచ మగుచు
వాఁడు వర్తింప సెలనీటు వగలుపూన
నొంచి యించుక యైన నాసించదొరుని
రతులకాసించదా చేడె ప్రాణవిభుని. 204

క. తలనొప్పి కడుపుకుట్టుం
బలుగురుపుం గాళ్లతీపు పాటించుచు న
చ్చెలి మూల్గుఁ బాన్పుమీఁదం
జెలువుఁడు దత్తచ్చికిత్స చేయన్నగుచున్. 205

క. *మున్నె కొలువున్నవానికి
జన్నె విడిచి యన్నెలంత చక్కనివరు నే
మన్నా రావన్నా పో
వన్నా యనుఁగాని యోయి యన దెంతైనన్. 206

క. కనుచాటుతిండి నడిపిన
పనులం గండలును బెరిఁగి బకుతం డ్రిహిడిం

* తిన్న నిత్రాయయుండువానికి.

బుని కొడుకన గణనాథుఁడు
ఘనబలమున బిరుదుజెట్టి కైవడి మెలఁగున్. 207

సీ. చెప్పనిపని నీళ్లు చేఁదెదనని పోవు
సంతకుఁ బొమ్మన్నఁ జింతసేయుఁ
జేఁటఁ గైకొని యాళ్లు చెరిగెదనని పోవు
దండు వొమ్మన్న సంతాపమందు
వలదన్నఁ గందులు గొలిచిచూడఁగఁ బోవు
నగరికిఁ బొమ్మన్న దిగులుపడును
నొనరవేఁపగ నెండు సెనఁగ లెత్తఁగఁ బోవు
నూరికిఁ బొమ్మన్న నులుకుఁ జెందు
తే. నింటిలోపలి పనుల నెన్నైనఁ జేయుఁ
గడపదాఁటెడు పనియైనఁ గళవళించుఁ
బెట్టుపోఁతల సొగసాని సెట్టిసాని
యింటికడనుండి నట్టాడు బంటువాఁడు. 208

క. యిది యేమి సెట్టి యెఱుఁగఁడె
కద పెంచినచనువుబలిమికడఁ బనిముచ్చై
యెదురాడుచున్న వాఁడని
మది నెంచుచుఁ బొడము కినుక మగుడ నడంచున్ 209

తే. అంతనయ్యూరిదొర ముత్తియములఁ జూచి
తెమ్మని సువేషు దవ్వులదీవికేగు
మనుచుఁ గట్టడసేయఁగా నతఁడు వచ్చి
పయనమెఱిగింప సుమతి సంభ్రమమునొంది. 210

సీ. *మలయుచో మధురాతిమధురాధరలవాఁడి
చిన్నారిగోరు నీచెక్కుమీఁద
వాసుచో రంగస్థలాబ్జగంధులగుబ్బ
మెఱుఁగుఁజందోయి నీయురముమీఁద
మించుచోఁ గాంచికాచంచలాక్షుల ముద్దు
మొనపంటినొక్కు నీమోవిమీఁదఁ
జేరుచో నెల్లూరు నారీమణులకెంపు
పసమించు టడుగు నీనొసటిమీఁద

తే. †నింటనుండిన నీసౌఖ్య మేల కలుగు
ననుచుఁ గన్నుల నూరార్చి యక్కుఁజేర్చి
మోవిచిగురంట నొక్కి తాంబూల మొసఁగి
పోయిరమ్మని పనిచె నవ్వూవుఁబోఁడి 211

తే. అంత బుడిబుడి యేడ్పుతో నడలుదాని
బుజ్జగించి సువేషుఁ డప్పుడె ప్రయాణ
భయసముత్కంపితగ్లాని బంటువాని
నింటికడ నిల్పి పైనమై యేగుటయును 212

చ. ఇపుడుగదా తపంబు ఫలియించెనటంచు మహానురక్తిభా
వపరత రేఁబవళ్లు తలవాకిలి వేసినయట్టు లుండ స
న్నపువిరిదమ్మితేకువసన న్మరుతూపులఁదుప్పు మించఁగా
నపరిమితప్రమోదరసులై రమియించిరి వారలిద్దఱున్. 213

* ఈపద్యము 39-వ పుటలో వాడినాఁడు

† నింట నేయుండఁ బెలుమచ్చికంటినంటఁ, గూడకల్లాడు నీకనుమూలఁదయ్యొ
నృపలి వయనంబు చెప్పుట నీవుళోఁడు, పోడుములుఁగల్లు నీఁక నేమి పోయిరమ్ము.

క. ఇంటి మగఁ డయ్యె దానికి
బంటుతనం బుడిగి వాఁడు బానిస యయ్యెన్
నంటున బోఁటియు వానికి
నింటన్ మేలువడి సాఁగ నిచ్చం బరఁగున్. 214

క. ఈరీతి మెలఁగువారల
దారుల్వని రాజుకొడుకు ధవళాఖ్యకుం
డౌరా గగ్గోలుగన
న్నారిపయింబడుదు నని ఘనం బగుప్రేమన్. 215

క. ధనముల జాలెలు రతనపుఁ
బనితగు నొకవరుససొమ్ముఁ బనిచిన గణనా
ఘనకీవచ్చుఁగదాయవి
యని కోమటికొమిరె వాని యప్పనఁగొనుచున్. 216

ఉ. అమ్మక చెల్ల నేను వెలయాలనొ త్రిమ్మరినై పురంబునం
ద్రిమ్మరఁ జూచెనో తనకుఁ దేటమిటారపునిండుఁబ్రాయపుం
గొమ్మలు లేరొ నాముదుకగోకయుఁ గోమటియుద్దవీఁకయున్
సమ్మతమయ్యె నే యని యసత్యపుఁదక్కులుతక్కు వెండియున్.

క. రమ్మను మిచ్చుటికిది
కానిమ్మని యనకున్న నగరమేలెడిదొర దా
నెమ్మదిఁ గనలుచు దండుగఁ
దెమ్మనినన్నెట్టి యేడఁ దెచ్చు న్వెఱతున్. 218

క. అని పనిచిన దూతికయుం
జని తెలుపన్రాజసుతుఁడు చరమాంబునిధిన్
మునుఁగ రవి నెఱయుచీఁకటి
గనుఁగొని కేలుట్టిపడఁగఁ గట్టాయితమై. 219

వ. తలవరులెంతనంత వెడదాఁటులతో గగనంబు చించులీ
లలవిలసిల్లి వెంటఁ బదిలంబుగ రాఁ జని యాడిగంబులఁ
వెలుపలనిల్పి తానొకడ వేగ నగారము సొచ్చి యోరవా
కిలియయియున్న తల్లలితకేళినిశాంతముఁ జేరి యచ్చటన్.

క. కనియెం బాన్పునఁ గినుకం
బెనఁగొని కాట్లాడుపికిలిపిట్టలచందం
బున సుమతియు గణనాథుఁడు
మనసిజరణకరణకేళిమగ్నతనుండన్. 221

క. కనుఁగొని యిది ననుఁ బిలువం
బనిచియు వేఱొకనిఁ గూడఁ బాడియె యని యె
ఱ్ఱనికనుఁగవతో ముడిచిన
కనుబొమ్మలతోడఁ జేరఁగాఁ జని వేగన్. 222

క బెడిదపుటడిదముఁ గైకొని
గడితపుటొఱడుస్సి వాఁడిఖడ్గము చేతం
దడఁబడ మొదలంటంగా
జడఁగోసి యతండు వేగఁ జనియె లతాంగి. 223

క. అమ్మలునాఁడె సువేషుఁడు
క్రమ్మర యయ్యూరియేటికడనుండి ప్రమో
దమ్మునఁ దనరాకనుగుం
గొమ్మకుఁ దెలుపుమని బంటుకొడుకుం బనిచెన్. 224

ఆ. వాఁడువచ్చి మగఁడువచ్చినాఁ డనువార్తఁ
దెలిపినపుడె భీతిఁ గలఁగె సుమతి
నెఱులపోకకింక వరునితో నేమని
బొంకవలయుఁ దెలుపు పువ్వుబోఁడి. 225

చ. అనినఁ బ్రభావతీరమణి యద్దిర యయ్యెడ బొంకుటెట్లు నే
కనినదిగాదు విన్నదియుఁగాదది తెల్పినఁ దెల్పు లేకయుం
డిన మఱియూరకుండెదవు నేనిటువంటి వెఱుంగఁజాలుచాల్
దినమును రాజుఁజేరఁజనఁదీరక నీకథ వించునుందు నే. 226

మ. అనినంగీరము కోపమేల వినవమ్మా కొమ్మ యమ్మాడ్కిఁ దె
ల్పినబంటుంగని యూరుజాబ్జముఖి మేల్వేయేండ్లు వర్ధిల్లు చ
క్కనినానాథుఁడు వచ్చెనంచుమనుగల్గన్వచ్చియామేలు వా
ర్తనిజంబొందఁగఁ దెల్పితంచు మదిమేరల్మీఱు ధైర్యంబునన్.

తే. కాకి కట్టినఁ దోడన కాళ్లి పలికెఁ
బొలిచె నట్టింటఁ గుమ్మరిపురువు మెలఁగి
యిన్నియును గల్ల గాకుండ నేగుదెంచె
హృదయనాయకుఁడోయన్న యిదియె చాలు. 228

క. అని పతితో నేనటకుం
జను దెంచినదాఁక మీరచట నే యుండం
బనిగలదనుమని పనిచినఁ
జనియెన్వాఁడంత నవ్విశాలేక్షణయున్. 229

క. ఇల్లలికి ముగ్గువెట్టి మ
హోల్లాసము పల్లవింప నొక్క మెఱుంగుం
బల్లెమునఁ గోసివైచిన
యల్ల జటాఖండ మిడియు నలరులతోడన్. 230

ఉ. ఐదువరాండ్లతోఁగదలి యాత్మమనోవిభుఁడాయఁబోయి యు
పైఁ బదలివేణితోఁ జెలఁగుపక్షిర మూరతిభంగిఁ ద్రిప్పి యా
మోదముఁజూపెనాతఁడదిముందఱఁ దెల్పుమటంచు వేడ్కఁగా
నాదయితుం గనుంగొని దృగంచలమం దుదయించు సిగ్గునన్.

వ. చెదుకలగాంచి దానిఁ జని చెప్పితిఁ బెద్దలతోడ వారలు
య్యెడననుఁ జూచి నీదుహృదయేశుఁడు వచ్చెనటంచు విన్న నా
థుఁడు నెనరొందఁ గీలుజడఁ గోసి నివాళియొనర్పు మప్పుడే
కడమయు లేదటంచనిరి కావుననిత్తఱి నట్లచేసితిన్. 232

'. నెఱులనఁగ నెంత తేపే
పురిగొని తెగబాఱఁ దేసి పొడమెడు మీఱే
మురువుగ జడ యల్లెదరీ
కరణిస్మిరరుగు దేరఁ గాంచుట చాలున్. 233

వ. అననతఁ డింతభక్తిగలయంగన యింట వసించి నాకుశో
భనములు గోరఁ గాఁగదయపాయము చెందక క్షేమలాభము
ల్లని యిలుచేరుటంచును దలంచి వధూమణియుక్తుఁడై నికే
తనమున కేగె వింటివి గదా సుమతీస్ఫుటచాతురీస్థితుల్. 234

వ. అనవుడుఁ జిల్కఁ జూచి వణిగగ్రణి రాణి సుపాణిము త్తెపు
న్నిసుకులురాల నవ్వి యొక నీరజలోచన యట్లొనర్చినన్
వనితలకెల్ల వచ్చునపవాదశతం బని పల్కునంతలో
నినుఁ డుదయింపఁగాఁ బడుకయింటికి నేగె నసిద్ధయత్నయై.

ఉ. అంతఁ గ్రమంబున న్రవి నిజాంతరశౌరిని మామగారిగే
హాంతముఁ జేర్చుదారి నపరాంబుధిఁ గ్రుంకనవారితోత్సుక
స్వాంత ప్రభావతీవికచవారిజలోచన చేరి నిల్చినం
గంతుపతాణియుం గతలకారితనంబున మీఱి యిట్లనున్.

చనియొద వక్కఱతో న
య్యామ ప్రక్కకుఁ ద్రోవ నొక్క యిక్కట్టైనం
గని మొక్కవోక గ్రక్కునఁ
జనుదేఁ నుపాయ మెఱుఁగఁ జాలుదే బాలా. 237

వ. వ్రతదర్శనమాయాతం బగునొక్క పురాణవృత్తాంతంబు గల దంచు మాటలఁ బీఁటవెట్టి యాసెట్టిపట్టితోఁ జలపట్టి పచ్చ చట్టుపలపిట్టదిట్ట యిట్టనియె. 238

## పదునొకండవకథ.

క. *నలినావాసం బనఁగాఁ
గల దొక పుర మబ్ధికన్యకామణికిం దా
వలమై మదసారంగో
జ్జ్వలఘుంకారవిదళితదిశాభాగంబై. 239

క. ఆనగర మేలు దుర్దమ
సేనుం డనునృపతి యతనిచెంతను శూరా
ఖ్యానుఁ డనునొక్క రౌతు మ
హానతరిపుభీతిహేతువై వర్తిల్లున్. 240

సీ. గిఱునామము చిన్నికోరమీసలు చెంపఁ
బనిమట్టుసిక బొందు పట్టునూలు
వెనుకకట్టురుమాలు వెడఁదగాయపుఁగాయ
దారిఁ గాన్పించు గందంబుఁబూఁత
కమ్మిపంచెయు గట్టికమ్మిదుప్పటి వల్లె
వాటు కెంగేలిలో వంకవంకి
పట్టుచేనపరంజిపరుజుతోఁ దగుకత్తి
పలుచని బచ్చెనపావుకోళ్లు

* క. గంగాతీరముచెంతను, బొంగడుసంపదలచేతఁ బూర్ణంబగుచున్
శృంగారఖనియై యిదియనఁ, జెంగల్వపురంబు పేరఁ జెలఁగుచునుండున్.

తే. చికిలిచేసిగట్టు సరిపెణ ల్రక మెసంగు
నుంగరంబులు నొకవింత యొఱపు నెఱప
నేలి నాతనికొలువున కేగుదెంచుఁ
జూపఱు నుతింప నయ్యాయుధోపజీవి. 241

క. అతనికిఁ గలహాప్రియ యను
సతి గల దయ్యతివ నడచుచందములెల్లన్
మతినరయ నతనిపాలిటి
ప్రతిబంధపుఁ జెరఁటాలు పంకజవదనా. 242

క. ఆరమణినడత యొకటియుఁ
జేరొకటియుఁగాక యుండఁ బెనుదుఃఖముగాఁ
బోరాడ విసివి వేసరి
శూరుఁడు స్త్రీహత్యఁజేయఁ జూడనికతనన్. 243

తే. వెడలనడచినఁ బ్రతిరాజవీర మనెడి
పురమునందున్న పితృగేహమునకుఁ బోవఁ
దలఁచి యయ్యింతి డింభకద్వయముతోడ
నరిగెఁ బథికులచే మార్గ మరసికొనుచు. 244

వ. ఇవ్విధంబునం గతిపయప్రయాణంబుల నరిగి యొక్కనాఁటి పయనంబున నది మార్గంబుదప్పి కాలిత్రోవంబడి యత్యుద్ర నిద్రావిరామసమయసముదితహర్యక్షకిశోరతుముఘారావసమాకర్ణనాతిభీతగర్భప్రవదర్ఘకానవలోకి పలాయమానధేనుకావితానంబును,దదీయశ్రవణపవనచలితకీచకానోన్యకర్షణసంజనితధనంజయశిఖాభిముఖధావనాశార్దూలంబును, దదీయ భీషణాకారవికారావలోకనమాత్రత్రస్తతటాక గాహనపరాయణవరాహంబులును, దదీయ పతనచలితజలజాగ్రసము

త్పతద్రథాంగసముత్తుంగపక్షపుటపటపటాత్కారసంభ్రాంత సకలశకుంతంబును, వెండియు వలీముఖపరికంపితశాఖాగళిత కుసుమరసవిసరంబులపై ముసురుఁగొనుసమభసలంబుల వినీలంబైన నేలయుఁగురంగనాభికాసద్యస్స్రుతమృగమదపంకిలంబైనభూమియు నభేదత్వంబుఁ జూపఁ బరిస్రుతప్రసవపరాగంబును, సప్తచ్ఛదరంభాస్తంభపతితరజోవ్రజంబును వేఱులేకమీఱుఁ దరణికిరణవిదారితవేణుముక్తముక్తామణులును నచిరప్రసూతకుండలివనితాండంబులు నఖండంబులై మెండుకొనఁ గాసరంబులకు వాసరంబులును, గవయంబులకు నిలయంబులును, దుప్పులకు నెప్పును, జమరవాలంబులకు విభ్రమస్థానంబును, భల్లుకంబులకు నుల్లోకంబును, ఖడ్గసంతానంబునకు నిశాంతంబును, మయూరంబులకు జయారంభస్థానంబును నై సురసరణ్యానీతాగ్రయగు నొక్క యరణ్యానిం బ్రవేశించి కించిచ్చలనంబులేక యయ్యాకాశమధ్యయభ్యగ్రఝురీమధ్యంబునం గూర్చుండి మార్గాన్వేషణంబు సేయుచున్న సమయంబున. 245

తే. చెంతబారెఁడులోనికుంజాంతరమున
నొక్కబెబ్బులియుండి యయ్యువిదఁ జూచి
కూర్చెనాహారమూఁకలిగొన్న నాకు
దైవమని యంతలో వేఱుతలఁపు వొడమ. 246

క. ఇదినాపద మిదినానద
మిదినాపాద చేరవెఱతు రెవ్వరు నేఁడీ
మదవతికి నెన్నిగుండెలో
కదలకనే యున్నయునికి కార్యమెఱుంగన్. 247

ఉ. ఈవన మెల్ల నేలెడు మృగేంద్రుఁడు సైతము సాపరాధుఁ డై
సేవకుఁ డార్తినామయుఁగుఁ జెందినచో మదనుజ్ఞ మీఁదసం
భావితుఁ జేసి వాని బహుమానముతోఁ గొనిపోవుఁ గాని తే
జోవిభవంబు చూప వెఱచుం బలవంతుఁడ నేను గావునన్.

తే. అట్టినన్నుఁ జేరి భయంబులేని
పొలుపుతోనున్న దీపువుఁబోణి చెంత
ననుచుఁ గవుకునఁ బట్టరా దరయవలయు
యోజనయొనర్చి సేయుట రాజనీతి. 249

క. కార్యాకార్యము లెఱిఁగిన
యార్యుఁడు నామంత్రి జంబుకాగ్రేసరుఁ డా
ధైర్యనిధి సుమతినాయకుఁ
డర్యమపదభక్తుఁ డెచటి కరిగెనొ యెఱుఁగన్. 250

తే. ఆతని రావించి నావిచారానువృత్తిఁ
జెప్పుదునొ దీని నేటి విచార మింకఁ
గమిచి నామేనిరక్తమాంసములఁ బీల్వ
సాఁగె నతిగాఢతరలుఠజ్జాఠరాగ్ని. 251

క. అని తెంపు చేసి కనకనఁ
గనుఁగొనల న్నిప్పు లురలఁగా వాలము భూ
మినిఁ దాటించుచుఁ దద్గళ
మును జూచుచు గుఱక యుఱుకఁ బోనటు లున్నన్ 252

క. అబ్బెబ్బులిఁగన వచ్చెం
దబ్బెబ్బు లికేమిసేయుదాన ననుచున
బ్బిబ్బోకవతి మనంబున
నబ్బురమును భయముఁ ద్రొక్కులాడఁగ నుండెన్. 253

క. ఆకలహప్రియ పులిచే
నేకరణిం బ్రదికి యూరికేఁగఁగవలయుఁ
రాకేందువదన తెల్పఁగ
దే కందముగాని నీయతిస్థిరబుద్ధిన్. 254

క. అనినఁ బ్రభావతి యిఁకనే
మని తెల్పుదు నాకుఁజూడ నగపడియెన యా
వనితపులివాతి; కేగతి
వినిపించెదొ దాని బ్రదుకువిధ మిఁకమీఁదన్. 255

ఉ. నావుడుఁ జిల్కపల్కు లలనా విను మత్తఱి నవ్యాఘూటి ప్ర
జ్ఞావతియాట నిప్పులి నిజంబుగ నన్గనుఁగొన్న యప్పుడే
చేవదలిర్పఁ బైఁబడక చింతయొనర్చుచుఁ జేలుపోయి నే
నేవగదాననో యనుచు నీయెడ భీతియుఁ జూపఁగాఁదగున్.

క. అనుచుఁ దనూజులనిద్దఱఁ
గొనగోటంగిల్లి వారు కోయనియేడ్వం
గనుఁగొని యూరార్చువిధం
బున నిట్లను వినివినట్టివూనిక దోఁపన్. 257

తే. ఏలయేడ్చెద రాఁకటి కేమియొల్ల
రకట పులిమాంసమేకాని యన్నలార
మీకొఱకు వ్యాఘ్రములఁ జంపిమీఱుకతన
దూఱుమఱివ్యాఘ్రహంతయ నేర్పఁగంటి. 258

క. ఇలువాసి మీకు గ్రాసపు
పొలవాసిం గూర్ప రోసి భువిఘోరమృగా
వలికిందలఁకక యడవిం
బులికిం బులినగుచుఁ దిరిగి పులిపులినైతిన్. 259

తే. ఐన నేమయ్యె నిచ్చోట నరయుచున్న
దానఁ బులులున్నవో యని కాన నింక
రెండుగలిగిన మీయిద్దఱికిని జాలుఁ
గాక యొకటుండినఁ జెఱిసగంబు గలదు. 260

కం. అని పలుక జళుకు మదిఁ బెనఁ
గొనఁగా మేనెల్ల ముచ్చికొనుచుం బులి మె
ల్లనె యవలికిఁ జని వెసఁ జం
గుననచ్చటిలతలు ద్రెంచికొనుచుం బాఱెన్. 261

కం. అనినఁ బ్రభావతి మదిఁ బ
ర్వినని వ్వెఱ ముక్కుమీఁద వ్రేలిడి తలయూఁ
చి నిజంబుగ మగువలెపో
ఘనసాహస లనుచుఁ బ్రొద్దుఁగని పల్లవితోన్ 262

కం. కనుఁగొంటివె యదిచక్కఁ
మనసిజనృపకీర్తిరుచిసమాజపుమొక్కఁ
మినుకులకులములయిక్కఁ
వినుచక్కం జొక్కమైన వేగుంజుక్కన్. 263

తే. అనుచుఁ గేళిగృహంబున కరిగె మఱి గ్ర
మక్రమంబునఁ దరణిబింబంబు వ్రాలె
నపరవారాశిఁ దనుఁజూచి యచటిమీన
కోటిపలలం బటంచు ముక్కులను బొడువ. 264

మ. తనమేనం దగఁదోఁచుసొమ్ము లయినం దజ్జ్యోతి లోఁగొం
చు న,ల్లనిమేలౌ బురుసీసుకప్పడము చాలన్మించ నేకెంచెఁ
బ,చ్చనివిలాక్కనిజయాస్పదం బగుబిరాసంజోకతేజీవిధం,బున
నవ్వేళఁ బ్రభావతీసుదతి చూపు ల్వన్నె లంబర్వఁగాన్. 265

క. చనుదేరఁ జిల్కతక్కర
మున వ్రాలి మెఱుంగుఁబోఁడి ముక్కుకొనఁ జొఱు
క్కున గిరి కడమకథయుఁగ
విని పోయినలెస్స గాదె విమలేందుముఖీ. 266

వ. అని పలికి రాజసంభోగసమారంభవిజృంభమాణాధీనం బగు
నమ్మానవతీమానసంబుఁ ద్రిప్పి చెంగటం జెలంగు మెఱుంగు
టపరంజిపీఁటపయిం గూర్చుండిన యక్కురంగనయన తరం
గితనిజవాంఛాఫలరసవీచికలం బ్రార్థింప నింతింతతరితీపు
చూపుచుఁ గీరపుంగవం బిట్లనియె. 267

మ. వినుమారీతిఁ బదాభిఘాతపతితోర్వీజాతమై భీతిపీడని
శీఘ్రంబున దూరమేగి దగదొట్టన్ వ్యాఘ్రమాదండ ను
న్ననిగండోపలమెక్కి యక్కలికి యందం బందు నల్దిక్కులం
గనుపింప న్వెడగుండెకాయ లదరం గాలూఁదలేకున్నెడన్.

తే. కనియెఁ దన్మంత్రియైనసృగాలమౌళి
సుమతినామకుఁ డారీతిఁ జూచి యచట
కేమిటికి వచ్చెనో వానినేలినాతఁ
డనుచుఁ జెంగటిపొదఁ జేరి యాత్మలోన. 269

సీ. తనయున్కి యెఱుఁగ కుద్ధతిఁ జెంతఁ జను లేటి
గొదమపైఁ బెట్టదు క్రూరదృష్టి
దగ్గఱ గంతులు తగ వేయుచున్నట్టి
కుందేళ్లఁ బట్టని యందమేమొ
చెంగటఁ దిరుగుచుఁ జెంగునదాఁటెడు
దుప్పులఁ బట్టక తప్పనేమొ

మొక్కలంబునఁ జేరి సొక్కుచుఁ దిరుగాడు
మనుబోతుఁ బట్టంగ మఱచె నేమొ
తే. యనుచుఁ దనలోన నూహించి యాత్మఁ జెదరి
చూచి ధైర్యంబు వదలక చోద్యమంది
చెంతఁ జేరఁగ భయమంది చాలఁ గలఁగి
తలుచు భ్రమవొంది యంతటఁ దాన తెలిసి 270

ఉ. నాలుక వ్రేలవైచి వదనంబు వివర్ణవిధంబుఁ జెందఁగా మ్రోలఁ,
జెలంగియాడెడు రురుప్రముఖాంబుల మీఁద నేమియుఁ
వ్రాలనిచూడ్కి గుండెయదర న్నిలుపోపక యున్నయట్టిశా
ర్దూలకులేంద్రుఁ జూడ భయదోషముఁ జెందినరీతిగన్పడన్.

క. నాయంతమంత్రి యుండి య
పాయం బగునట్టివేళ నధినాథుసుఖ
శ్రీయుతుఁ జేయక యుండుట
నాయమె యిదిపోదు పతిమనంబలరింతున్. 272

క. అని తలఁచి సుమతి చేరం
జని పులికిం గేలు మొగిచి సవినయముగ న
వ్వనినుండి యుబుసుపోకం
జనుదెంచితి రేమొ యిచటి జాడలుచూడన్. 273

క. దొరలైనయతఁడు మఱచియుఁ
బరభూమికిఁ బోవరాదు పనిగల్గినచో
నురుతరనిజభటయుతుఁడై
యరుగందగు లేకయున్న నాపద లొదవున్. 274

క. అసహాయశూరులరు గను
క సముత్సాహంబు వొడమఁగా వచ్చితిరి
వ్వసుధయును గంటిరేకద
వసతికిఁ బోవుదము తడయ వలదిచ్చోటన్. 275

చ. అనఁ బులి యాతఁ డచ్చటిమృగాళికకోరవచో విశేషముల్
వినినది లేదుగాన బహువింతలు తెల్పెద వంచు నెంచి నె
మ్మనమునఁ దోఁచుభీతిని నమందతరస్వర మొప్ప నాతనిం
గనుఁగొని పల్కు దైన్య మధికంబుగ దిక్కులు పాఱఁ
జూచుచున్. 276

క. విను తల్లికి నే మరలం
జనియించితి నేఁడు నీదుసల్లాపకథా
వనధిం దేలఁగఁ బుణ్యాం
బునికిం బ్రదికితిని కీర్తిభూషణమూర్తీ. 277

ఉ. సిగ్గులచేటు సుమ్మది వచించిన నాపుడు వౌట నీకు నే
నిగ్గురుభీతిహేతు విపుడింతయుఁ దెల్పెద నన్యు లెవ్వరీ
దగ్గఱ లేరుగా మనదిటంబుఁ గనుంగొన నంచు మెల్లనే
యగ్గజయాన పల్కిన మహాకటుభాషలు విన్నవించినన్. 278

క. ఆఁటదిగాదది మృగముల
వేటాడ న్వచ్చుమృత్యువే తప్పదు నో
రాట మిదియేల యిచ్చట
నేఁటి కెడయొనర్చుకొనుట నీతియె కాదో. 279

క. అని పలుక సుమతి యెంతయు
విని యకటా యువ్వకెయి వివేకవిహీనుం

దని యితని తేలుపఱిచెం
జనదు గదా పిఱికిదొరల సరసం గొలువన్. 280

క. పఱికి భయమడరుచో నది
యతిశయముగఁ జేసి మాన్యుఁడై బ్రదుకుం గు
త్సితమంత్రి యతనిఁ గైకొను
నతిదుర్మతి యైన నాథుఁ డాప్తుఁడుగాఁగన్. 281

వ. కావున నేకాచారంబగు నమాత్యపథంబునం బ్రవర్తిల్ల నాకు నకారణభయభ్రాంతుండైన యతని కనుగుణంబుగా నడుచుట కర్తవ్యంబుగాదు బహుకాలం బేతదర్థంబునఁ బోషితుండనై యుండి యివ్వైరవుఁ దెలుపకుండిన సామాన్యులలో గణ్యుండనగుదు నితండు మదీయ వచనంబులు వినియునేని మే లట్టు గాక దుర్బుద్ధియై మదీయస్థానహానిపర్యంతంబుఁ దలంచినఁ దలంపనిమ్మని నిశ్చయించి యాసృగాలంబు శార్దూలంబున కిట్లనియె. 282

తే. ఎలుఁగులకు వేరువిత్తు దుప్పులకు గండ
మేదులకు మిత్తి లేళ్లకు నెదురుచుక్క
కాసరంబుల పాలిటికంటినొప్పి
యసదు గాదుగదా భవదన్వయంబు. 283

చ. అలవి యెఱుంగ కొక్కపులి కల్గినవాఁడయి భీతిఁ జెందయ
క్కొలపగఁ దీర్పకోఁ దలఁచి కోడెవయాలివజీరుఁ డెప్పుడుఁ గ
మెలఁగెఁడు వ్యాఘ్రచర్మమనుమీనెఱడాగు ధరించికూరతా
కలన భవత్కులంబునకుఁ గల్గదు జోడు మృగాన్వయంబునన్.

క. భిన్నేతరమగు సకలస
మున్నతవిభవాభిజాత్య మున్నదె కద ని.

స్నెన్నుతతోఁ గొంచగాఁడవె
యన్నన్న నఖాగ్రనిర్జితారివి గావే. 285

తే. ఇట్టినీవాక్కుభామ యేమేమొ పలికె
ననుచు వెఱచితి ననుటెల్ల నరయ నాకు
బుద్ధి శోధింపఁగాఁ బోలుఁ బొసఁగ దొరలు
తలఁప సేవకహృదయభేదకులు గారె. 286

తే. కాక వెఱచినమాట నిక్కంబ యేని
నేఁడు నీవంక శార్దూలనికరమునకుఁ
జెల్లఁబో మాంసకబళంబు బెల్లమయ్యెఁ
బ్రాఁతపరివారముల నోట బగ్గిపడియె 287

క. మనుజాంగనయఁట తనయుల
కనవరతము పులులఁ ద్రుంతు ననెనఁట యిదియే
వినినంత శరీరముతోఁ
జనుదెంచితె యకట నీదుశౌర్యము గూలన్. 288

తే. రమ్ము నావెంటఁ గొంతదూరమువనుండి
దంటతనమున నను వెన్నునంటి చూడు
నీకుఁ గైకాన్కఁ జేసెద నేఁడు దానిఁ
దత్తనూజులకంఠరక్తంబుఁ గ్రోలు. 289

క. అన విని శార్దూలం బను
విను మిచ్చటఁ బ్రేలవచ్చు వెస దానిఁ గనుం
గొననంత మాట వెడలునె
నినుఁబోఁటికి నే నెఱుంగనే నీబలమున్. 290

క. తగిలించుకొన్న పిమ్మట
నిగిలించుట కాని కార్యమే మున్నది యా

మగువఁ జననిమ్ము పోవుద
మగునె యసాధ్యమున సాహసాదృతి సలుపన్. 291

క. చలమున నది పైఁబడినం
జులుకనివాఁడ నని యుఱుకఁ జూతువు మఱి మాం
సలదేహుఁడ ధావనచే
నలసితిఁ బరు వెత్తఁజాలనా నిటమీఁదన్. 292

క. నావుడు గోమాయు వనుఁ
నీవిటు తప్పించుకొన గణించెదు కాయం
బీవగల డాఁచికొని యా
హా విను మెన్నేండ్లు బ్రదుకుదయ్యా మృగేంద్రా. 293

క. బలవన్మృగమంత్రులయెడఁ
దలవంపుల కోర్వలేక తఱిమెద మదిలోఁ
దలఁపకు బహుభీతిని లె
మ్మలఘుపరాక్రమ మొనర్పు నందుం గీర్తుల్. 294

క. నను నమ్మవేని యిచ్చటి
వని తీఁగెలు చుట్టి పెనఁచి నాకున్నికుం
బెనవైచికొమ్ము ర మ్మిఁక
నిను జూచిన నవ్వధూటి నేలం గూలున్. 295

తే. అనుచు నక్క నిజాధీశు నతులశౌర్య
మెనయ బోధించి పెనవైచికొనుచుఁ దెచ్చెఁ
గురుబలావళిఁజేర నుత్తరుని ధైర్య
శోభితుని జేసి తెచ్చు నర్జునుఁడు వోలె. 296

క. ఈలీల వచ్చు నాశా
ర్దూలసృగాలముల భయముతోఁ గనఁ జేయం

జాలుట గలహంసప్రియ కిం
కేలాగునఁ గలుగవలయు నిందునిభాస్యా. 297

తే. అనుచుఁ జిలుక పలుక నాప్రభావతి యిట్టి
యవగడంబు మాన్ప నది యెఱుంగు
నిపుడు నీవెఱుంగు దింతియేకాని యీ
తెంపువగలు మాకుఁ దెలియ వనిన. 298

శా. కీరంబిట్లనునట్లు ఘోరతరభంగిన్ వ్యాఘ్రగోమాయువుల్
చేరన్రాఁ దిలకించి యవ్వనిత కించిద్భీతియున్లేక ధైర్యా
రూఢిన్ మృగధూర్తముంబలుకు నాహా సత్యవాక్యత్వమీ
దేఱం దబ్బఱకాఁడ వైతి గద యిం కేరీతి సైరింపుదున్.

తే. పులులరెంటిని దెత్తు నీపుత్రయుగళ
మునకు నని నమ్మిక లొసంగి పోయియిప్పు
డొక్కశార్దూలమును దెచ్చి యొప్పగించె
దొల్లఁటో కాననేఁడు నీయుసుఱుఁ గిసురు. 300

మ. అనుచుం దిగ్గునలేచుదానిఁగనియవ్యాఘ్రేంద్రమౌరౌరభ
ద్మనసేసెం గద నక్క యొక్కరణి నమ్మన్వచ్చు నంచున్భయం
బున దానిన్వెస నీడ్చికొంచుఁబఱచెన్ భూభాగ మల్లాడఁగాఁ
దనకంచుం బరువెత్తుచోఁగలవె కాంతావంచనాసంపదల్.

క. అనఁ జిలుక కాప్రభావతి
మునుపటి వగకన్న నధికముగ వెఱపించెన్
వినుమా కలహంసప్రియ యిం
తనిరూఢం బైన నేర్పు దానికి చెల్లున్. 302

వ. అని పలికి విరహిజనమథనంబున మనసిజుండు పట్టించు *ధర్మ
దారోదయంబునుంబోలి మిక్కుటంబగు కుక్కుటారవంబున
నరుణోదయం బగుట యెఱింగి యక్కురంగనయన యంతిపు
పురంబునకుం జనియెం దదనంతరంబ. 303

క. వనజరుచిఁ గొనఁగ సమయం
బను చోరుఁడు రోదసీగృహముఁ జొచ్చి భయం
బునఁ బఱవ నడఁచుదీపం
బునఁ బోల్పంబడుచుఁ బ్రొద్దు పొటుకునఁ గ్రుంకెన్. 304

చ. ప్రవిమలమౌక్తికంబుల తురాయి నిగన్నిగల న్మెఱుంగు చ
ప్పవ మనుగెంపుదండల దగద్ధగలం బయ లొందనీక నీ
లవసనపు న్ముసుంగు పొదలంగఁ బ్రభావలి వచ్చె నత్తఱిన్
గవిసెన లోపలం జకచకల్గల దర్పణలక్ష్మిఁ గేరుచున్. 305

క. వచ్చుటయు నిచ్చలంబుగ
బచ్చలపంజరము వెడలి పడఁతీ యిదె యే
నిచ్చట నున్నా నని యను
పచ్చనివిలుకాని తేజిఁ బరికించి వెసన్. 306

క. నిన్నటికథ మఱి యింకను
నున్నదియో యుండెనేని యుచితవచస్సం
పన్నతఁ దెలిపెదె గ్రక్కున
న న్నరపతిపొందు నేఁటికైన న్వలయున్. 307

క. అన శుక మిట్లను గుతుకం
బునఁ గథ కొదవ యన నెంత మాఁదేమాటల్

---

* ధర్మదారయుద్ధమనుమాన్పుటకై పట్టించుకాహళధ్వని.

వినిపొమ్ము పోయి యచ్చట
జనపతి రతిఁ జొక్కి తామసము చేయకుమీ. 308

మ. అని యాశావళిఁ జేసి యాశుకసుధాశాధీశ మీశానశీ
ర్షనదీశోభిశుశేశయాంతరరసశ్లాఘావిశేషాపనో
దనశీలాతివిశాలశీతలగుణోదారోక్తిధారానిగుం
భనగంభీరముగాఁగ నిట్లనుచుఁ దెల్పంజొచ్చె నచ్చెల్వకున్.

క. కాంతా వింటివె కద వి
భ్రాంతపుఁబులి నక్కఁగొనుచుఁ బఱచుట మును పే
యంతం గలహప్రియ త
త్కాంతారము వెడలి తల్లిదండ్రులఁ జేరెన్. 310

శా. నిర్ధాక్షిణ్యమనస్క యవ్వనిత యంటె న్వెంటనే యంచుఁ ద
చ్ఛార్దూలం బతిభీతిఁ బాఱెను లతాసంబంధ మాట న్మహో
దుర్దాంతోగ్రశిలాభిఘాతవిగళద్ఘోరాస్రధారాతిసం
మ్మర్దాఢ్యంబగు నక్కనీడ్చుకొని సంభ్రాంతాన్యజంతుత్వరన్.

క. ఈరీతిఁ బఱచి పరచిం
తారంభము మఱచి ధావనాయాసమునన్
నోరెండ నిలిచె నొక కాం
తారమునం బిఱికిగుండె తటతట నదరన్ 312

క. నిలిచి దగదీర్చుకొని హె
చ్చిలుకోపముతోడ నింత చేసిన దీనిం
దలవ్రచ్చుక మ్రింగెద నను
తలఁపున జంబుకముఁ గ్రూరతరముగఁ జూచెన్. 313

క. అప్పుడు సృగాల మద్దెసఁ
దప్పించుకొనంగ నేమి తలఁపఁగ వలయుం

జెప్పుము ప్రభావతీయన
నప్పులుఁగున కాసుధాకరానన పలికెన్. 314

తే. కాలిసంకెల లతికాని కాయబంధ
మప్పులి యటన్న నాగ్రహావ్యగ్ర మింక
జాటిపోరాదు సాంత్వనసరణిఁ గూడ
దెట్లు తప్పించుకొను నక్క యిట్టియెడను. 315

వ. కావున సృగాలంబునకు శార్దూలవదనగహ్వరంబె యవ
శ్యంబు భావ్యంబని తలంచెదఁ గాని తత్ప్రాణగోపాయ
నంబునకు నుపాయంబు దోఁపదు మదీయ శేముషీవిశేషం
బింతియ, యనంతరకథావృత్తాంతంబుఁ దెల్పు మనినఁ గీరం
బిట్లనియె. 316

క. ఇది తెలియ కున్న బుద్ధికిఁ
గొదవనుట ల్గాదు జారుఁ గూడఁగఁ జనుతో
యదకచ కిట్టి విపద్దశ
యద నెఱిఁగి యడంపవలయు ననియనుట చుమీ. 317

క. అవ్వలి కథ వినుమా యెల
జవ్వని యారీతిఁ జూచుశార్దూలపతిఁ
నివ్వెఱఁ గనుఁగొని జంబుక
మవ్వేళకు నొకనుపాయమాత్మందోఁపన్. 318

మ. పులికిం గేలుమొగిడ్చి పల్కు వినుమంభోరాశిగంభీర నా
పలుకుల్ద్రోహ మొనర్చెరా యనుచు నాపైఁ గోపమేకాని
రాఁ, గలకార్యం బెఱుఁగంగ లేవు సముదగ్రక్రోధయై
యావధూ, తిలకం బిచ్చుటి కేగుదెంచుఁ దనుజోద్రేకథు
థల్ మాన్పఁగన్. 319

క. మన మున్న చోటెఱుంగునొ
యని తలఁప న్వలవ దుపలహతి గళితాస్ర
త్తనుర క్తధారఁ త్రోవం
గనుఁగొని యదె యడవిజాడఁగాఁ బఱతెంచున్. 320

క. మున్నొనరించిన నేరం
బెన్నకు తత్ఫలముఁ గంటినేకద యిఁకమీఁఁ
దన్నీకు శుభ మొనర్చెద
నన్నరయకు మింక వంచనాపరుఁగాఁగన్. 321

క. పెనఁ ద్రెంచి యొచటికేనియుఁ
జనుమా శార్దూలహంత్రి జాడ మెయింగ్ర
క్కున వచ్చిన నినుఁ బొరిగొను
ననఘా జైవాతృకత్వ మందుము నీవున్. 322

క. అని పలికినపుడె నఖములఁ
బెన పటుకునఁ ద్రెంచివైచి బెబ్బులి పఱచెం
జనియొన్నక్కయు వేటొక
వనమునకుఁ దెలియ వింటివా తెలిగంటీ. 323

క. అనినఁ బ్రభావతి నివ్వెర
గున మ్రాన్పడి యుండి తెలిసికొని చిలుకా యీ
యనపాయోపాయస్థితి
నను నడిగిన నాకుఁ దెలియునా యింతైనన్. 324

క. అని యంతఁ దెల్లవాఱుటఁ
గని యంతగపురము సేరెఁ గాంతామణియా
దినకరబింబము గ్రుంకిన
దను కాకీరమణి యొప్పిదంబున నుండెన్. 325

క. అంతటఁ జీఁకటి గని య
క్కాంతామణినృపతిఁ జేరఁగాఁ బోవుతమిం
జెంతకుఁ జేరినఁ గనుఁగొని
కంతుని నెఱతేజి ముద్దుగాఱఁగఁ బల్కెన్. 326

తే. ఎంత వేగిర మమ్మ పూర్ణేందువదన
మాటుమడిగినఁ జనుమ యమ్మనుజవిభుని
ధామసీమకు నిపుడు సందాఁక నొక్క
యమలతరమైన కథ వినుమనుచుఁ బలికె 327

## పంద్రెండవకథ.

క. ధరపై రాజపురంబునఁ
బరఁగెడు నొకరెడ్డి గలఁడు పరిహితనామ
స్ఫురితుఁడు కృషికార్యధురం
ధరుఁ డలరఁగ వాళికావతంసుం డగుచున్. 328

క. ఆరెడ్డి కిద్దఱాండ్రు ప
యోరుహబాణుని శరంబులో యనఁగా శృం
గారిణియు సువేషయు నను
పేరుల మెలఁగుదురు సొంపు బెంపెసలారన్. 329

తే. చెలువుఁ దెప్పుడుఁ బగలెల్లఁ జేసి పనులు
కోరి మెలఁగుట రేలెల్లఁ గుంభకర్ణ
నిద్రఁ బొల్పడి రతికి సంధింపకునికి
వార లిద్దఱుఁ గడిదేఱి జారలైరి. 330

ఉ. చామని మేనులున్న నువుఁ జల్లెదు మోములలోనఁ గల్లుబల్
గోములు మానపుం బొడవులుం బిడికింట నడంగుకౌనులుం

గోమలబాహువుల్మరులుకొల్పెడుచూపులుముద్దుమాటలుం
గాముని కొక్క చేవ యొసఁగన్విహరింతురు వార లిద్దఱున్.

సీ. గొంటువూసలు రెండుగుండ్ల ముంగరలు మై
జారుచీరలు పెనసన్న గొలుసు
పెద్దమట్టెలు మట్టిపిల్లాండ్లు బొబ్బిలి
కాయ లొత్తులతోడి కడియములును
గప్పుపల్వరుస లుంగరములు తూలెడు
గొంగులు బలుచెంపకొప్పు లంచు
కమ్మగవ ల్సన్న కాటుక రేకలు
నాభినామంబులు నానుచట్లు

తే. పసుపుఁబూఁతలు గుబ్బలబాగు దెల్పు
బిగువుఱవికెలు చిగురాకుఁ బెదవులంటు
వీడియపుఁగప్పు లెప్పుడు వెలయ రతుల
కేరమాడుచుఁ గాఁపుగుబ్బెతలజోడు. 332

క. పసుల కొడ ల్వంగక కా
మిను లిద్దఱుఁ గూడి గోళ్లుమీటుచు దాదుల్
దినదినము మిసిమియిడఁగాఁ
గనుపింతురు గున్నగచ్చగాయలకరణిన్. 333

చ. దిటమున రెడ్డి పాటుపడి తెచ్చి యిడంగను గూటిప్రొద్దు సం
కటితఱి వెన్నమజ్జిగలు కంకటి పైఁ బవలింటి నిద్రలుం
చెటుకులుఁ జెల్లి రా సొగసు వెట్టుచు మన్మథకేళిమీఁద నె
క్కటివడి జారసంగమసుఖంబునకే తమకింతు రిద్దఱున్. 334

చ. పెనిమిటి చేని పాటుపడి పేర్చుక్రమంబున నింటికేగు దెం
చినతటి దాలితోఁ కపయిఁ జేర్చిన కాఁగులనీరు మజ్జనం
బున కమరించి దేవతలపుట్ట మొసంగుచు బొడ్డుగిన్నెలో
మనుతురు రాగిసంకటి తలోదరు లద్భుతభక్తిఁ జూపుచున్.

ఉ. ఒక్కతె రెడ్డిప్రక్క విన రూక్షుల వింతలఁ గౌఁగిలింతలన్
జక్కిలిగింతల న్మైఁ బూసి జంతతనంబునఁ బ్రొద్దుపుచ్చుచో
నొక్కతె జారుప్రక్క మెలుపొందిన టెక్కులఁ జూపుచొక్కుల
న్మిక్కిలి చొక్కుచు న్మదనునిం జరితార్థునిఁ జేయు రాత్రులన్.

చ చెలువుని ముందట న్నవతి చిక్కునఁ బోరు ఘటించి లేని యూ
సులు ప్రకటించి మోసమునఁ జొచ్చెద రొండొరు మీఁది
చాడి మా,టల మఱి మాటమాట జగడంబులు చూపి
యతండు పోయినం, గలకల నవ్వుకొంద్రు తమ కౌశల
మాతఁ డెఱుంగ లేమికిన్. 337

క. ఈరీతినుండి యొకనాఁ
డా రెడ్డన పనికిఁ దలుగు లమరించుటకై
నారలు గావలె నని పొరు
గూరికినై పోయి మఱ్ఱియూడలు దేరన్. 338

వ. తదనంతరంబ. 339

చ. చిటిపొటిమబ్బు లాకసపుసీమఁ గనంబడ గొప్పగొప్పలై
పటుపట మ్రోయుచు న్నలినబాంధవబింబముఁ గప్పికొంచుఁ జీఁ
కటి ఘటియించి యధ్వగనికాయము బెండగిలం దటిల్లతా
కుటిలతఁ గొంచెపాటి చినుకు ల్దొరఁగించె ధరాతలంబునన్.

క. అనవధివనధివిహారం
బున నధికవ్యథల కార్శ్యమును బొందుతటి

న్మనసిజుఁ డేయుశరంబుల
యనువున నవ్వేళఁ జినుకు లడరె న్నదులన్. 341

సీ. గొంగడిముసుఁగుతో గొల్లలు చట్రాతి
పైని బందారాకుఁ బఱచికొనఁగ
నాలమందలు మేఁత కరిగి యేతెంచి యం
భారవంబులతోడ మందగొనఁగఁ
బోదుగుదూటుల మాని యొదిఁగి క్రేపులగుంపు
జననీనికాయంబు చాఁటుఁ జేర
నొకటి నొక్కటి చూచి యుతికి మేఁకలు చెట్టు
నీడలఁ గుమిగూడి నెమరువెట్టఁ

తే. దనరు నంబుదకాండవేదండయూథ
గర్జితోర్జితభూరిభూత్కారగళిత
వమథుశీకరవారదుర్వారమగుచుఁ
జలువ తెమ్మెర లేతేర సన్న తూర. 342

తే. అప్పు డాకాఁపువలిగుబ్బలాండ్రు పథికు
లుసుఱుమనముసుసుకొన్న యమ్ముసుసులోన
రాఁడు పతి యంచు నిర్భరరతులఁ దేల
మందిరమునకుఁ దెచ్చిరి మాఱుమగల. 343

తే. తెచ్చుకొని యిచ్చలోపల హెచ్చుకోర్కు
లెన్నిగల వన్ని యునుదీఱ నెనసిచతుర
రతుల కఱవునఁ బడినట్టు లతులసౌఖ్య
వారినిధి దేలుచుండిరి వారలంత. 344

క. పరహితుఁడు మిన్నుఁగనుఁగొని
దురుసౌనికమీఁద హెసతూర ల్జిసుం

దరు లేదురెదురే చూతురు
మరుబారికిఁ జిక్కి కాన మగుడన్వలయున్. 345

క. గ్రక్కునఁ జని యక్కలితోఁ
జక్కెరవిలుకాని కేళిఁ జతురుఁడనై నేఁ
డక్కాంతలనిద్దఱ నిరు
ప్రక్కలనునిచికొని మేలువడసెద ననుచున్. 346

క. తలపైనూడలమోపుఁగ
మొలఁగత్తియు నింటిమీఁది మోహము మదిలోఁ
దలఁకొనఁ జలికిఁ జలింపక
బలుబూతమువోలి పెద్దపరువునవచ్చెన్. 347

తే. వచ్చి యాత్మీయమందిరద్వారసీమఁ
దెప్పునను మోపువైచిన చప్పుడు విని
నరకఁ డదె వచ్చెననుచు నొండొరులతోడ
గుసగుసలువోయి రాతని కూర్మిసతులు. 348

వ. ప్రభావతీ యనిర్గమనావకాశం బగునిజగృహంబునం దల్ల
డిల్లు నుపవల్లభుల నప్పల్లవాధర లెవ్వడువున వెడలింపవలయు
నిదియొఱింగిన యంగనలకుం బరపురుషసంగమంబును బతి
ప్రమోషంబును సులభంబగునని పలికినం దెలుపనేరక వెల
వెలంబాఱు నమ్ముద్దియ నెమ్మొగంబుఁ గనుంగొని యయ్యనంగ
తురంగం బవ్విధంబును నేన తెలిపెదనని యిట్లనియె. 349

సీ. ఆరీతిఁ బతివచ్చె ననివేగ శృంగారి
ణీవధూటి సువేషతో విచార
మేటికి నీవు కవాటంబుఁ దెఱచి వా
డింటికి రాకుండ నేర్పుతోడఁ

గడప కడ్డముగాఁగఁబడి సివమాడుము
కొదవకార్యము చూచికొనఁగవచ్చు
నని యుపదేశింప నది యట్లసేయ వి
భ్రాంతుఁడై నిలిచినభర్తఁ జేరి
తే. మల్లెయూడలనుండి యమ్మగువమీఁద
గాలిసోఁకెనో యనుచు శృంగారిణియన
నంతలోన సువేషదంభాతిరోష
ఘోషయై వానిపైఁ బండ్లు గొఱికికొనుచు. 350

శా. ఓరీ నాపదమైనమల్లెమదరేఖోద్వృత్తిఖండించి తీ
వేరా యిప్పుడెపోయి మ్రొక్కఁబడిగా నీయూడలా చెట్టునన్
ధీరోదారతఁగట్టిరార మదిలో దేవేరిపైఁగోర్కెనిం
డారంగల్గిన నన్నెఱుంగవె పిశాచాధీశవిఖ్యాతునిన్. 351

క. అనవిని పరహితుఁడాత్మక
వనితామణి బ్రదికియుండినం జాలు వటా
వనిరుహము కడకు నిటపో
యిన నేమగుననుచు దానికెరఁగివినీతిన్. 352

క. ఇదె మల్లెమీఁదనిడి వ
చ్చెద నూడల్నెరకేను జేసినసేఁతల్
మది నుంచకు వటభూరుహ
విదితనివేశా పిశాచ విబుధాధీశా. 353

క. అని యతఁడు మల్లెపైఁ గ్ర
క్కననిడఁ జన మారుకేళికొదవల్దీఱం
బనిచిరుకునాయకులనం
గవలిఁక నిటువంటినేర్పుగావలె నీకున్. 354

తే. అనినఁ బలుకఁజూచి యాప్రభావతిచెల్ల
నేనెఱుంగ నయ్య యిట్టినేర్పు
లిద్దఱగుట వార లింత చేసిరి గాని
యొకతె కెట్లుగూడు నో శుకేంద్ర. 355

మ. అని యక్కోమటికొమ్మ దేవనిలయప్రాంచన్మహామర్దల
ధ్వనిచే వేగుటెఱింగి యత్తఱినిశాంతంబొంది యాసంజ సం
జనితానంగశరార్తి వేఁగుచుఁ దమిస్రస్ఫూర్తిపీడించి త
జ్జనపాలాయతనంబుఁ జేరఁజనుచో శుకేశ్వరం బిట్లనున్.

## పదుమూఁడవ కథ.

ఉ. అక్క పరాకు నీకుఁ బ్రమదాప్తిఘటింపఁదలంచి పల్కెదే
నొక్కకథోత్తమంబు విను ముజ్జయినీపురి నొక్కజెట్టివాఁ
డుక్కునఁ దీరినట్లు కఠినోగ్రశరీరముతోడ మీఱునే
దిక్కునమాఱు లేక బలదేవుఁ డనం బలు పేరుదాల్చుచున్.

సీ. శీర్షవర్తులశిలాస్థిరమైన కేకినాఁ
జిన్నారిపొన్నారి సిగపొసంగఁ
దను మేరుగిరిమీఁది తరుణాతపంబునాఁ
బలుచని మట్టిదుప్పటి యొసంగఁ
గమనీయముఖచంద్రుఁ గబళించుచిల్వనా
డంబైన బవరిగడ్డము చెలంగ
బాహాభుజంగమపతినాలుక యనంగఁ
జేతసాణాకత్తి చెలువుమీఱ
తే. మ్రోల పీణయు సాధన మురువునడలు
విరుదు టుందియ వెంబడి పిల్లపెట్లు

నమర దొరకొల్వు చేసి గేహమునకేగు
మత్తరిపుశైలదంభోళి మల్లమౌళి. 358

క. ఘనశ్రీఁబొందియు నాతఁడు
దినదినమును గొంతకొంత దిరుగుచు రాఁగాఁ
దనవారు శత్రులై రట
గనుగొనఁగా వానిలక్ష్మి కడచనిపోవన్. 359

సీ. ధనవారములు చోరతతులపా లయ్యెను
సొమ్ములు కుదువను సొగిసి చనియె
గాదెలధాన్యమెల్లఁ గుత్తకై
యొనసిన గ్రామంబు లెల్లనెండె
నప్పులిచ్చినచోట నటమటించిరి డాఁచి
కొనినపత్రంబులు చినిఁగిపోయె
వాడకంబులు గొన్నవార లేగిరి తోఁట
లెల్లను బరులచేఁ గొల్లవోయెఁ

తే. గప్పడంబెల్ల గాలిచేఁ గదిలి యురియు
నింట దొర్లెడు కుండలు నినుపకట్లు
మానిముంతలునిలిచె నమ్మల్లపతికి
వార్ధికన్యాకటాక్ష మవ్వలికిఁ జనిన. 360

వ. ఇవ్విధంబున నత్యుద్రదరిద్రత్వంబు వహించియు నతండు కుటుంబభరణాదరుండై. 361

ఉ. మూసికవై చికుట్టినరుమాలును జాలనిదట్టి బట్టయు
న్నాసినరొడ్డెదుప్పటి దనర్పఁగఁ గోమటివారిఁ జేరి శం
కాసమవాప్తి నొల్లమనఁగాఁ దనుమర్దనమాచరించుచుం
గాసును గీసు దూసికొనుగాని విడం డతఁ డేమి చెప్పుదున్.

ఉ. కూలికి నూనెలంటి కలగూరలకై పొలమెల్లఁజుట్టి పా
ల్మాలక యాత్మబంధుజను లందరియం జని ప్రాఁతబట్టకై
కూళతనంబునం బ్రభులకుం దనుమర్దనమాచరించుచుం
బ్రాలుడుప్రొద్దుతోడ గృహవాటికిఁజేరు నతండు నిత్యమున్.

క. ఈరీతినుండు నాతని
గారాబుమిటారి తలిరుకైదువులదునే
దారికటారి సులక్షణ
పేరింటివధూటి లేమిఁ బిమ్మటగొనుచున్. 364

తే. కుడువఁగూడును గట్టుకోఁ గోకలేక
యితని కిల్లాలినై యుండనేల యనుచు
సొగసు గనిపింప వల్లంబుఁజూపి నిలుచు
జారులకు నయ్యెయ్యారి యాస్పదమొసంగి. 365

తే. కలిగినప్పుడెల్లఁ జెలువుని చెంగట
నడఁగిమడఁగి యుండు టరిదిగాదు
చేరి లేమి యప్పు డారీతి నుండెనా
యది పతివ్రతాజనాగ్రగణ్య. 366

క. ఈరీతి జార రతివాం
ఛాలాంఛన మొంది పింఛసమకచవికచ
ల్లోలస్వాంతతసద్గుణ
శీలుం బ్రేమఁగల మగనిఁ జేకొనకలరున్. 367

సీ. చేయప్పు లడిగితెచ్చెదనంచుఁ జనికాంచుఁ
గోడెమిండనిఁ దప్పుకోలు మ్రొక్కుఁ
జెలువులో నీళ్ళు తెచ్చెదనంచుఁ జని తెల్పు
నుపభర్తకాత్మవియోగవహ్నిఁ

చీరచాకింటఁ దెచ్చెదనంచుఁ జని చేరుఁ
దరుణపల్లవుఁ డున్న తావిచోటుఁ
జిక్కంటె యొరవు దెచ్చెదనంచుఁ జనియిచ్చుఁ
గమనాతురున కింపు కౌఁగిలింపు
తే. నిట్లు జారోపభుక్తయై యేగుదెంచి
మగఁడు వినలేమి చెంగట మందిరంబు
వెడలి తిరుగాడవలసె నిర్వ్యాటవిధిని
దూఱవలదా యటంచుఁ గన్నీరునించు. 368

చ. పురమిది చూడనింత చెడిపోయెన యోమఱియాఁడుతోడఁ
బుట్టరె నను వంటిసాధ్విని బడాపగలంగనుగొంద్రు జారులె
వ్వరుగనుఁగొన్న లేమిఁ దలవంచి రయంబున వత్తునమ్మయో
పొరుగుపొలంతియంచుఁ బువుఁబోఁడి యను న్విభుఁ డాల
కింపఁగన్. 369

క. పడియుండఁ గంటి నని యీ
యొడల న్మామేనమామ యిచ్చెనటంచున్
బడఁతి యుపనాథుఁ డొసఁగిన
తొడవులు చీరలు ముదంబుతో ధరియించున్. 370

తే. నీవు మఱియింటిలోన గుండ్రించుచున్నఁ
గడుపునిండునె దొరఁ జేరి గ్రాసమడుగు
పొమ్మనుచుఁ బల్కునాథు నప్పొలఁతి జార
కాంతుఁ బొందుటకై సందుగలుగవలసి 371

క. ఈగతి మెలంగు నంగన
లా గాబలదేవుఁ డెఱిఁగి లలనా రావే

బాగా యెఱుంగద చిన్నెలు
నీగరితతనంబుఁ గంటి నే నిన్నేళన్. 372

ఉ. ఓసి గయాళిశాన నను నుగ్రు నెఱుంగవె రోసమెత్తినం
దోసమెఱుంగ వీటఁ గలతొయ్యలులెల్లను గుంపుగూడి సం
త్రాసము చెందనీగళము రాట్నమునంబిగియించి యొంతునో
కోసుకతిందునో యనినఁ గోమలి నిశ్చలధైర్యధుర్యయై. 373

ఉ. గొంటుఁదనంబునం గులుకు గుబ్బలపయ్యెద చక్కఁజేర్చి యే
మంటివి నన్నువంటి సుగుణాకరశా చెడుబుద్ధి లెస్సగాఁ
గంటివిగాక నాదునడకల్ కలగంటివొ కల్మివోవ వె
న్వెంటనెపోవు నే మఱి వివేకము లోకములోనివారికిన్. 374

ఉ. లేవడిమీఁద బానిసలు లేనికతంబున నూరకుండినం
బోవమి నప్పుసప్పులకుఁ బోవుట వేఱుగఁ దోఁచె నేమొకో
కావలె నట్టులైన నవుఁగా దననేటికి నేఁటినుండినా
థా వెలికేగఁ బ్రాణవిభుఁ డల్గినకార్యము సేయవచ్చునే. 375

తే. ప్రతిన వలికెద నేను నీపాదమాన
యకట మోసంబు లేదు కొండంతపనికి
నైన బలిమాలి నీవు పొమ్మన్న వెడలి
పోవ నూరక యుండు మీపోరుచాలు. 376

క. అన విని ముదితల హృదయము
గని యెఱుఁగమి నలఁదు నిజముగా నెంచెం ద
ద్వనితయును మదనవేదన
దినశేషము దీర్చి యుగముఁ దీర్చినరీతిన్. 377

చ. లకుచకుచాలలామ శుభలక్షణలక్షితకౌతుకప్రదా
యకమగు జారుగోరు దరహాసము మీసము మీఁదికేలు

నా,త్మకుఁ దమినించు మ్రొక్కు వగతక్కులు చెక్కులు లేని
మోహమూ,రక కలహించి మించు పెనురాపులు చూపులు
నేచ నెమ్మదిన్. 378

ఉ. ఎప్పుడుపోదుఁ బోయిహృదయేశ్వరుమాటలువాని కెప్పుడేఁ
జెప్పుదుఁ జెప్పివాని మదిఁ జిత్రపుమోహము చేత నెప్పుడేఁ
గప్పుదుఁ గప్పి వానియెద గబ్బిచనుంగవచేత నెప్పుడేఁ
గుప్పుదుఁ గుప్పి వాని రతికోరుట యెప్పుడటంచు నెంచుచున్.

వ. ఇవ్విధంబున నూహించుచు నాచంపకగంధియు నొక్కయు
పాయంబు పెంపున. 380

ఉ. ముంగిటనిల్చి యో పొరుగుముద్దియ నాపతి నెత్తిమాసి నే
నంగడి కేగలేనిపు డహర్ముఖ మాతఁడేఁ దెచ్చి యిచ్చెదం
జెంగటిగోడఁ జేరి యొకచిట్టెఁడు నూనె యొసంగ లేవె య
భ్యంగ మొనర్తునంచడిగియా కె యొసంగఁగఁ దెచ్చి వేడుకన్.

మ. తలమాసెం గద రంగదాప్తకులయూథానాథ నాధన్యతా
కలనాధర్మము చేనసంఖ్యముగఁ బ్రేంఖద్వైభవారోగ్యముల్
గలుగం గాంతునె యంచుఁ దేనియలు చిల్కంబల్కి
యక్కల్కి వె,న్నెలలో నాయకు నుంచి నిల్చి తలయంటెం
దాళమానంబులన్. 382

తే. ఇట్లు తలయంటి యటకలి యిడి సులక్ష
ణాసరోజాక్షి యిఁకనెట్లు నాథ జలము
తెరలియున్నది దొరలింపఁ దెచ్చికొనఁగ
బాగుగా దూరి యవ్వలిబావినీళ్లు. 383

క. వీనరుగరాదు గద నీ
పైనానలు పెట్టుకొనుటఁ బడుపాటులుగా

కేనాఁటివారికైనం
గానీ గేహమున బావి గలుగ న్వలదే. 384

క. అన విని బలదేవుండో
వనితా యానలకు నేమివచ్చెంబో వే
కొనితేవే జలములు గ్ర
క్కున నీచలిచేత నిలువఁ గూడ దటన్నన్. 385

క. ఓనాథ సతులగుణముల
నేనాఁటికిఁ బురుషు లెఱుఁగ రే నెప్పటికిం
బోనేల నీకుఁ గోపము
రానేల యటంచు నదిపరాకై యున్నన్. 386

క. బలదేవుఁ డబల నాపైఁ
జలమా నానేరమెల్ల సైరించి జల
మ్ములు దెమ్ము వేగఁ బొమ్మని
పలుమఱు వేఁడుఁగొనఁ గపటభయ మెనయంగన్. 387

ఉ. మంచిది నీవు పంప ననుమాన మిదేటి కటంచుఁ బల్కి య
క్కాంచనగాత్రి రజ్జుఘటకమ్రకరాంబుజయుగ్మయై కటా
క్షాంచలచంచలాలత యొయారపుఁగొప్పు మెఱుంగునుబ్బుల
న్మించఁగ నేగె ముద్దునడ నీటునఁ గూపసమీపభూమికిన్.

మ. చని యాచేరువఁ జారుభూరుహాలతాసంతానతంతన్యమా
ననవీనాళిల సూనసౌరభనిశాంతం బైనవూఁదోఁటలోఁ
దనమేకోలున వచ్చియున్న యుపనాథప్రౌఢు నాథౌకమా
ననిరూఢద్రఢిమానురాగ మిగురొందంగూడి క్రీడింపఁగన్.

తే. అలరె వేగుఁజుక్క యది చూచి భయమందఁ
దనరెఁ బక్షిరుతము దాని వినుచు

దిగులుపడఁగఁ దూర్పు తెలతెల గావచ్చె
వారి కిట్లు తెల్లవాఱె నంత. 390

క. వినుమో ప్రభావతీ సతి
తననేరం బెట్లు తప్పదాటన్వలయుఁ
మనమున దీని కుపాయము
గననేరని నారి జార గాఁ రాదుసుమీ. 391

క. అని పలుకు చిలుకపలుకుం
గనుఁగొని వైశ్యాంగనాశిఖామణి యిచ్చో
నను నడుగు టుడుగు బెడఁగుగ
ననఘగుణా నీవె నొడువు మన్వాలికథయున్. 392

ఉ. నావిని కీర మిట్లను ఘనాఘనవేణి సనాతనప్రవీ
ణావలిఁ గేరు నీకుఁ దెలియం బడకున్నదె యైన మద్వచః
శ్రీ వెలయింపఁ గోరి తెల్పఁ జెప్పెద నప్పగిదిం బ్రభాతవే
ళావిభవంబు మీఱుడుఁ గలంగుచు జారుఁడు లేచిపోయినన్.

ఉ. అచ్చపలాక్షి యింటికిఁ గదంపఁగ నిప్పుడె బావినీటికై
వచ్చితి వచ్చి జారరతివాంఛలనుండితి నింతలోనఁ దా
నెచ్చటనుండి వచ్చె రవి యీతని కెక్కుడఁ బ్రొద్దువోదు నా
యిచ్చ గలంగ సాగెనిఁక నేమనియేను గృహంబుఁ జేరుదున్.

వ. అని వితర్కించి ధైర్యం బవలంబించి యొక్క కార్యంబుఁ
గాంచి యీయుపాయంబున కీయుపాయంబ యుచితం బని
తలంచి నిశ్చయించి కుంభంబు జలపూర్ణంబుగావించి సరజ్జు
కంబుగా దిగవిడిచి తానును మెట్లవెంబడిఁ గూపంబులోని
కిం డిగ్గి కటిదఘ్నంబు లగు జలంబులం గలపడుకు లూఁడి
ప్రభాతసమయోచితంబుగా వికసించు కమ్మని తమ్మియుం

బోలె నెమ్మొగం బెగయించి మీఁదఁ జూచుచు దృశ్యం
బగు భయపారవశ్యంబున నున్న యవసరంబున. 395

ఉ. ఒక్కకృషీవలాచలపయోధర నాయకుప్రక్క నిద్రకుం
జిక్కి విహంగమధ్వనులచే వెడమేల్కని తాఱుమాఱుగాఁ
గ్రక్కునఁ గట్టుకొన్న చిటికమ్ములచీర తగంగఁ దత్కటీ
భాక్కుచకుంభ కుంభమున బాగొనరం జనుదెంచె నూతికిన్.

తే. వచ్చి జలములు చేఁద నవ్వామనయన
యాననాబ్జంబు వాంచి నిజాధినాథు
తోడిపొలయల్కఁ దోయంబుఁ దొలఁగివచ్చు
వరుణసతివోలు నమ్మల్లతరుణిఁ గనియె. 397

క. కని మొఱవెట్టినఁ జెంగటి
జనులొక్కట మూఁగ వారి సందడిపలుకు
ల్విని యాఁడువారు సేరం
జనుదెంచెం జెట్టి దట్టిచల్లడములతోన్. 398

తే. వచ్చి నిజభార్య చేసిన వగలు గాంచి
దిగులుపడి మున్ను గా నరుదెంచి యున్న
దాని యుపభర్తతోడుగాఁ బూని వెడలఁ
దిగిచి తోడ్కొనిపోయె నమ్మగువ నతఁడు. 399

క. ఏవంవిధ చాతుర్యము
నీవెఱిఁగితివేని మేదినీవరుఁ జేరం
బోవచ్చుఁ బోయి క్రమ్మర
రావచ్చుఁ బ్రభావతీ పరాకా యనినన్. 400

క. నాకేమి తెలియు నని య
క్కాకోదరవేణి కమలగంధాంధమరు

క్ష్వాకము రాకనిశీథిని
పోకఁడ గని యంత నంతిపురమున కరిగెన్. 401

క. చని దిన మను వననిధిఁ
దినయదియై రాత్రి పేరి దీవిం గని య
వ్వనజాక్షి యూఱడిలి నృపు
నెనయం జనుదేఱఁ జిలుక యిట్లని పలికెన్. 402

శా. కాంతా సంతసమయ్యె నామది వధూకందర్పుఁడౌ నద్ధరా
కాంతుం జేరఁగ నుత్సహించియును మద్గాథాసుధాలోలుప
స్వాంతత్వంబునఁ జేరవచ్చెదు భవత్సౌలభ్యసాద్గుణ్యా మే
నెంతంచు న్గొనియాడ నేర్తు మఱి నీవే నీకు జోడిమ్మహిన్.

క. *క్రమ్మఱనొక కథఁ దెలిపెద
ధమ్మిల్లోత్ఫుల్లకుసుమధామంబులపైఁ
దుమ్మెదలు చిమ్మిరేఁగం
గొమ్మా తలయూఁచి మెచ్చికొమ్మా పిదపన్. 404

## పదునాలుగవకథ.

చ. అని తెలుపం దొడంగె వినుమంబుధి మోహపురాణివాసమై
తనరెడు కృష్ణతీరమునఁ దామ్రపురం బను కాఁపుటూరుభూ
వనరుహగంధి నెమ్మొగము వైఖరిమీఱు విశేషకాంతి వ
ర్తనముపహించి మించు విదితంబుగఁ జూపఱకింపొనర్చుచున్.

చ. కొలుచు సమగ్రభంగి నొనగూడ దివాణపువారి చేతికాఁ
కలువాలుసివోవఁగాఁ గఱవుకాల మెఱుంగక పూసపొట్టులం

* ఇది కొంతనింశలిలోఁగూడఁ గలదు.

బలికలిసీళ్లఁ జందనపుమానికెఁ గొల్చినమాళ్లు గల్గి శో
భిలుదురు రెడ్డిబిడ్డలు కుబేరుని పిల్లలనంగ నచ్చటన్. 406

*తే. అచట నొకరెడ్డి వెలయు హాలాంకుఁ డనెడి
పేరుగలవాఁడు కులములోఁ బెద్దయింటి
వాఁడు కొంక నెఱుంగనివాఁడు వాఁడు
పట్టినదియెల్ల బంగారు పనులపట్ల. 407

సీ. అచ్చమై వాకిట రచ్చఱాయి మెఱుంగు
పంచతిన్నెలు గొప్ప పారిగోడ
కంపతెట్టులును రాకట్టు ముంగిలి మల్లె
సాలెదేవరయఱచవికె యొకటి
కోళ్ల గూండ్లును గొట్టు కుఱుగాడి యేడికో
లులు కాఁడి పలుపులు గలుగు నటుక
దూడలు పెనుమూవకోడెలు కుఱుకాఁడి
గిత్త లీనినమేటిగిడ్డవొడ్డి
తే. యిఱుకుమ్రాను పెరంటిలో నెక్కుబావి
మునుఁగలును జొప్పపెనువామి జనము రుబ్బు
ఱోలు పిడకలకుచ్చెల దాలిగుంత
దనర నిరతంబు వెలయు నాతనిగృహంబు 408

తే. అతనికి సుకేశి యనియెడు నాలి వెనుక
నచ్చె గుణవతి యనఁగ నిల్లాలొకర్తు

---

*ఉ. అందునవారికెల్ల మహాలాంకుఁ డన నొక్కపెద్దరెడ్డివా
ల్వొందు సుభోగుఁడై నగరిలోకుల పన్నియగన్న యట్టివాఁ
డందునఁ బెద్దకాఁపనుచు నందఱుఁ గొల్వఁగ లెక్కలేని వె
ల్లందగుమిక్కులుం గలిగి యాతఁడు రాజిలుచుండు నప్పురిన్.

చిత్తసంభవు చేకత్తి చివురువోవఁ
జేవదొరకినమాడ్కి నచ్చెరువుగాఁగ. 409

సీ. సాక్షాత్కరించిన జలదేవత యనంగ
నీలాటిరేవున నీటుచూపు
రథముపైఁ గనుపించు రతిదేవి యన జొన్న
చేనుఁ గాచుటకు మంచియ వసించుఁ
గేళికాగళితమౌక్తికము లేరెడు వనాం
బుజపాణినా నిప్పపూవు లేఱుఁ
గాలచక్రముఁ ద్రిప్పు కమలనాభునిశక్తి
నా నూలువడుక రాట్నంబుఁ ద్రిప్పు
తే. మేఁతగొని వచ్చు తమ్మిరుమ్మాపిరంగి
దొరతురంగివిలాసంబు దొరయఁగొల్చు
గంప లింటికిఁ దెచ్చు నాకాఁపుబిగువు
టాగవగల గుబ్బలాఁడి యొక్కొక్కవేళ. 410

సీ. తిరునాళ్లకై పోయి తిరుపతిలోఁ గొన్న
నొక్కుపూసలపేరు టిక్కుసూప
జిగికుందనముఁ గూర్చి మగఁడు చేయించిన
మెఱుఁగుకమ్మలు వింతయొఱపు నెఱపఁ
దనుఁ జూడవచ్చుచోఁ దల్లి తెచ్చిన యట్టి
యల్లికనాను సోయగ మెసంగ
మొదటికోడలి దంచుఁ దుది నత్తయిచ్చిన
చుట్టుమెట్టెలజోడు సొంపునింపఁ

తే. గడియములు కెంపురవలయుంగరము వెండి
కుప్పె సౌరంబు కులుమాపుకూనలమ్మ
చీర కుడిపైఁటలోపలి సిస్తుఱవిక
యొసఁగఁ జరియించు నిట్టు లయ్యొప్పులాఁడి. 411

తే. దానివలలకుఁ జిక్కి మోదమునఁ జొక్కి
యుండెడుహాలాంకుఁ డొక్కనాఁ డుదయవేళ
మిటి యెఱుంగక తుంపురు ల్మీఁదఁబడఁగ
జొన్నకూడును మజ్జిగ జుఱ్ఱిలేచి. 412

సీ. మొలకు సగంబును దలకు సగంబుగాఁ
గట్టిన యయగారి కరలచీర
పైనల్లకమ్మల పచ్చడమ్మును దోలు
పావలు చేతిలోఁ బట్టుకఱ్ఱ
కత్తెఱగడ్డంబు కఱకు జుంజురు మీస
ములు రోమశంబైన పలకఱొమ్ము
మొలయుంగరము వ్రేల వలముగాఁ దీర్చిన
నాభినామము బీదనరము లమరు

తే. గడుసుఁబిక్కలు గలిగిన మడమలమర
వెంట నిరువంకఁ బెంపుడువేఁపు లరుగఁ
గెలనఁ దగు నెడ్లకొట్టు మీఱించికొనుచు
నింటివెలుపలి తిన్నియ కేగుదెంచె. 413

చ. దుసికిలజాఱు కోరసిగ దుప్పటినీటు లలాటిపట్టికం,బొసఁగు
విభూతిపైఁ బసుపుబొట్టును దొట్టిన కల్లు చొక్కు వె,క్కస
ముగ నెఱ్ఱవాఱిన వికారపుఁ జూపులుగాఁ గనంబడ,న్వెసఁ
జనుదెంచె శొక్కబవనీఁడు తదీయసమీపభూమికిన్. 414

తే. వచ్చి జమలిక వాయించి వరుసతోడఁ
దాతతండ్రుల చౌదరితనము లెల్ల
నెన్ని కైవార మొనరించి యింపు నెఱప
నతనిఁ గూర్చుండనిడుకొని యాదరమున. 415

మ. కలలో దేవర చెప్పె రేయి యెదుటం గన్పించి నెయ్యంబు
వా,టిల నీపాలికి దేవుఁ డింక బవనీఁదే యంచుఁ దానాఁడ
గా,వలె నేభాఁపన మొప్పలైన సరియే వారెల్ల సాత్కా
లునీ,వలె గోరించిరె నిన్నె కొల్తు ననుచు న్వర్ణించుచో
నంతటన్. 416

తే. ముదుక తలపాగయును బాహుమూలమందు
గవిలె చర్మపుటాఱులోని కత్తిగంట
మలతి నీర్కావిదోవతు లమరి గ్రామ
కరణ మేతెంచి రెడ్డిచెంగట వసించె. 417

క. ఈరీతి నెల్లవారలుఁ
క్షేర హాలాంతుండు రచ్చసేయఁ దదీయాం
భోరుహముఖి సరికాఁపుటా
యారులఁ గూడుకొని నిజగృహాంతరసీమన్. 418

తే. దివసమంత వితాపోయి నవుర రారె
గుంపునంపును లేకుండ గుండుపోగు
గాఁ బదాతింటితెరమును గాఁగ నూలు
వడకరే యంచు నొండొరు లాడికొనుచు. 419

క. వడిదారము చెవులుం ద్రొ
క్కుడుపలకయు దిండు కదురు గుంజలునుం ద్రొ

క్కుడుబొమ్మయునుం ద్రిప్పుడు
పుడకయునుంగలుగు రాట్నములు గైకొనుచున్. 420

తే. ఎడమదెస దొడ్డుగా వైచి యేకులెల్లఁ
గెలనఁ బలువగ వేఁపుడుగింజ లునిచి
చేవపీఁటలమీఁద నాసీనలైన
వారలై వావివరుసలు వదరికొనుచు. 421

సీ. గుంపునంపును లేక కొనసాగఁ బ్రోగువెం
ట మెఱుంగుఁజూపు పేరెములువారఁ
బ్రాయంపుపడుచులఁ బనిగొంటివే దూది
యనెడి పాటలఁ దేనెచినుకు లీన
నేకుతోఁ జెలఁగుకేలెత్తుచో భుజమూల
కాంతులు బయలు బంగారు సేయఁ
బుడుకఁ ద్రిప్పెడురయంబునఁ బైఁటజాఱుచో
మినుకుగుబ్బలు తళుక్కనిరహింప

తే. ముడిచికొన్నట్టి తెలిగంజి మడతచీర
లరిదితోడనిగ్గుచే పసుపంటినట్లు
పొసఁగఁ జరణాభ త్రొక్కుడుబొమ్మమీఁద
బచ్చెనఘటింప వడికి రప్పద్మముఖులు. 422

సీ. పొలిరెడ్డికి మగపోఁడిమి లేదుగా
గాది కేలాగునఁ గడుపునిక్క
వదరకే మగవారు వచ్చెద రదె చక్కఁ
జెక్కుకో పయ్యెద చెఱఁగుకొండి

రోసి లేవే మల్లి వేసాలుసేయకు
మగవార లెఱుఁగని మర్మమెద్ది
సీకేటి సిబ్బితి నెరరాగవై మించి
యడఁగఁ ద్రొక్కినదాన వత్తగారిఁ
తే. బెద్ది వినలేదె మనసుబ్బు పెరఁటిగోడ
దాఁటగా మామ గనెనఁట యేటిసుద్ది
రొసఁగి మగఁ డొల్లకున్న నదేమిసేయు
ననుచుఁ గసివోవఁ బలుమాటలాడికొనుచు. 423

తే. ఎన్నికలుపట్టి పుంజంబు లేర్పరించి
పంటకట్టలు మఱితోడుపడగ లూఁచ
కండె లొనరించి చాలించి కాఁపుటింతు
లున్నయవ్వేళ నద్భుతం బుట్టిపడఁగ. 424

సీ. నునుపుగా దువ్వి తీర్చిన కెంపుబాలేందు
పసమీఱు నొసటి కెంబసుపుబొట్టు
మెడతోలు పావాలు నిడుదగవ్వలదండ
సన్నంపుఁ జికిలిదర్శనపుఁ జేరు
నెడమచేఁ బల్లిక నిడినబండా రన్య
పాణిఁ బట్టిన నాగపడిగకోల
కటిఁ గాసెకట్టుగాఁ గట్టిన చెంగావి
నిద్దంపుగుబ్బల నీలిఱవికె
తే. పదయుగంబున గజ్జెలు బాగునెఱపఁ
బరశురామునిపైఁ బాటఁ బాడికొనుచు
సొంపుమీఱంగ నెక్కలో జోగటంచు
ముంగిటికి వచ్చి నిలిచె మాతంగి యొకతె. 425

తే. దానికై యిల్లుగల రెడ్డిసాని జోగు
పెట్టుటకుఁ బోయి పొదిగిలిపట్టి నిలిచి
గణకుఁ గని వాని ప్రాయంపు కలిమియెల్లఁ
గొల్లలాడుదునని యెంచికొనియె నంత. 426

సీ. మెలిపెట్టి చుట్టిన తెలిపరంగి ముడాసు
పైలపేటాడబ్బు పనులఁ జెలఁగు
బంగరువ్రాఁతలపట్టు హిజారు కం
బరు చీనినిమతానిపాడునొసలు
తనుకాంతి గనుపింపఁ దనరు నంగిజోడు
వలిపెంపు శాలువ వల్లెవాటు
పడుదలలోన డాబాకత్తి వదలుపా
పోసులు గోరంటఁ బొలుచు గోళ్లు
తే. నడుమసీలున్నతోలుడాల్బెడఁగుసూప
సభయముగ వెంట నరుదెంచు సభరువాఁడు
సమరు ముస్తైదు తేజితో నరుగుదెంచె
దారుణాకారుఁడైన యుద్దారుఁ డొకఁడు. 427

తే. వచ్చి యయ్యూరివెలుపలి రచ్చరావి
క్రేవదుర్వారుఁడై 'తలారికి బులావు
ధగిడికే' యనుమాటకుఁ దలఁకి రెడ్డి
తోడివారలతోఁ జేని త్రోవఁబట్టె. 428

క. అంతటఁ దదీయగేహా
భ్యంతరముం జొచ్చెఁ గరణ మతిభయమునఁ ద
త్కాంత తదాకృతి గొంతకుఁ
గొంత విలోకించి మించి గుణవతి యాత్మన్. 429

తే. కోరినప్పుడె యాతనిఁ గూర్పవచ్చె
నోహొ నాపాలి యాదేవుఁ డొకరిపాలి
బంటుగా కిట్లు తురకరూపంబు దాల్చి
యనుచుఁ దలపోసి యేకాంతమగుటఁ దెలిసి. 430

క. అభిసకక రమ్మని భయముం
దెలుపుచుఁ దద్భూమిసురుని దేవర యఱలో
పలనుంచి కమ్మలూఁగం
గులుకుచుఁ దాఁ గడపమీఁదఁ గూర్చుండె వెసన్. 431

తే. కలికిచూపుల మాటల కందువలను
జేరిక లొనర్చి మేకొనఁ జేసి వాని
నొనసి యప్పుడె దేవరయిల్లు పడుక
యిల్లు గావించె నంతఁ బూర్ణేందువదన. 432

క. అది మొదలుగ నాతనిచే
వదలక మఱి తానసంగ వాఁడనఁగా నె
మ్మది వేఱులేక తమిన
మ్మదవతి మన్మథునిలంకె మానిసి యయ్యెన్. 433

సీ. కలికిమాటలు కిలకిలనవ్వు లోరచూ
పులు మోవివిఱుపులు గులుకునడలు
బెళుకునందములు గొబ్బిళ్లపాటలు కొప్పు
సవరించు నేర్పు చేసన్నవగలు
గోటిచిమ్ములు తెచ్చికోలు నివ్వెఱలేని
వెఱపును నెచ్చెలి వెన్నుచఱపు
మోముద్రిప్పులు బొమ్మముడి బొమ్ముతాటింపు
రానిజంకెన కావరంపుఁ బొవరు

తే. మొలకసిగ్గులు వట్టి కొంకులును వలపు
చాటునిలకడ లలఁతివేసటలుఁ జూపు
గడియలో వాని దారునఁ గన్నయపుడె
కొమ్మ మారుని జంత్రంపుబొమ్మకరణి. 434

సీ. పొరుగూరి సంతకుఁ బోవువారలచేతఁ
దెప్పించుఁ బోఁకలు తెల్లనాకు
మితిలేని కూలి చాకెత కిచ్చి కైకొను
గడియకొక్కటి గాఁగ మడుపుఁజీర
లూరినంబికి మోహ మూరించి తెప్పించి
పూను మాపటివేళఁ బూవుటెత్తు
లగసాలె కేమైన నర్పించి పలుమాఱు
మెఱుఁగువెట్టించుఁ గ్రొమ్మిసిమికమ్మ
తే. లనుదినంబును దలగడు గవధరించు
నరిది గందపు నెఱపూఁత లలవరించుఁ
గమ్మసారాయికై సంచకర మొసంగు
చిత్తజాయత్తయై కాఁపుచిన్నెలాఁడి. 435

వ. ఇవ్విధంబున నున్నంత. 436

క. ఆపల్లె నుల్లసిల్లెడు
కాపులకుఁ బురోహితత్వగౌరవమునకుం
బ్రాపగుచు నొకమహీసురుఁ
డేప్రొద్దు సుశర్మ యనఁగ నింపెసలారున్. 437

ఉ. అక్కట పొట్టచించిన నొకక్షర మైనను రాదు టెక్కులుం
డక్కులు గాని యష్టనిన దష్టన నేరఁడు వేదమందు సొం

పెక్కన యన్నివిద్యల నహీనుఁడ నేనని కాపువారిచే
మ్రొక్కులు గొంచునాతఁడు సమున్నతగర్వముహాత్తివర్తిలున్.

చ. తెరువరులైనయట్టి పరదేశమహీసురు లర్థవాంఛఁ ద
త్పురమున కేగుదేర వెడదోస్యములం బచరించి వారిని
ర్భరగతినోడఁ గూయుఁ దమ బాపఁడె గెల్చెనటంచుఁ గాపుల
చ్చెరుపడ నాదు కంటికి దిసింతురె వీరని యాతఁ డుబ్బునన్.

క. జలముల మొసలియు గుహలోఁ
బులి గంధపుమ్రానిమీఁద భుజగముబలె నా
హాలిక గ్రామంబున నతఁ
డలరుం బరులెవ్వరైన నడుగిడకుండన్. 440

క. అతని కుటుంబిని పతిదే
వతయై వర్తిల్లు శీలవతి యనఁగ నరుం
ధతికిం బ్రతియై గుణసం
తతికిం గతి యగుచుఁ బురజనంబులు మెచ్చన్. 441

తే. అమ్మహీసురుఁ డొక్కనాఁ డాహాలాంకు
డెలమి వింతటి పండుగ కలిమి వెలయఁ
జేయునార్తలు వినుచుఁ దాఁ జేనికడకు
నేగు తత్తఱ మొనగూడ నిల్లువెడలి. 442

సీ. అఱుతఁ గీల్కొన్న ముత్తరములదావళి
యంసాగ్రమున గోనె యసిమిసంచి
కట్టినముతకనీర్కావిధోవతియునా
పై బిగించినయది ప్రాఁతబట్ట
తలచుట్టుకొన్న చింపులబైరవాసంబు
చెమటచేఁ గరఁగెడు నేసబొట్టు

మారేడుబుఱ్ఱలో మంత్రాక్షతంబులు
పదములవిజ్జోడు పాదరక్ష
తే. లొడిసి పంచాంగ మొకకేలఁ బొడుపువ్రేల
వెండియుంగరమును మెడవ్రేలుమురికి
జందెములు నవ్యయాచ్యుతస్మరణమాస్య
సీమఁ గనుపింపఁ బఱతెంచెఁ జేనికడకు. 443

ఉ. వచ్చినఁబెద్దరెడ్డి సుగవాసివి మేలిపుడైన నీడకుఁ
వచ్చితె యంచు బావయనువానిని ద్రస్తరలాడి బాపఁడా
యిచ్చటఁ జల్లువిత్తు ఫలియించునె వేళగుణాం బెఱింగి నా
యిచ్చకు మెచ్చుగా వదరు మిప్పుడ నన్విని యాతఁ
డుబ్బుచున్. 444

ఉ. చెప్పిన నేమిలేదుగద చింపులదోవతిఁ జూడు మేను మీ
కెప్పుడు మేలుఁగోరి మఱియొక్కలిదేవికి గ్రామగంగకుం
జప్పిడిఁ దించు మ్రొక్కుకొనుజాడ లెఱుంగవె యిట్టిపట్ల నే
చొప్పున నాశ్రితుం గరుణఁజూదరుగా కదియేల యిత్తఱిన్.

ఉ. నిన్నటిరేయి నాయెదుట నిల్చెఁజుమీ కలలోన మీకు మే
ల్పన్నెడు పేరటా ల్నిలిచి బాపఁడ రెడ్డికిఁ దెల్పరాదె న
న్నెన్నఁడు దిన్నె బెట్టి నుతియించుచుఁ గొల్వరటంచుఁ బల్కె నా,
కన్నుల నీరుదొట్టి పులకల్గనుపట్టెదుఁ జూడు మిప్పుడున్.

క. అన రెడ్డిమనసు గరఁగం
గనుఁగవ నీరొదవి జాఱఁగను బాపఁడ నే
విన లేను తాళు చెప్పకు
మని మునుపటి దానిదిన్నె లాత్మకుఁ దోఁపన్. 447

క. ఆలని యెంచక మనియెడు
కాలంబునఁ దల్లిమాట గడవక దానిం
జేలనిడి కాలరాచితి
నీలాగున వచ్చు ననుచు నెవ్వఁ డెఱుంగున్. 448

తే. అనుచు ధైర్యంబుఁ దాల్చి యాయమ్మసత్య
మప్పుడేకంటి నింకఁ దా నడిగినట్లు
తినఁబెట్టుక కొలిచెదఁగాని నేఁడు
మొదలు నామాటుగా నీవు మ్రొక్కికొనుము. 449

తే. అనియె నీరీతిఁ దానికై యవనిసురుఁడు
సివముపుట్టించి యపుడు చేఁజేతఁదీసి
కొనియెఁ బుట్టఁడు విత్తులు కొలుచు మంచి
వేళవచ్చితి ననుచు భావించుకొనుచు. 450

వ. అయ్యవసరంబున. 451

చ. తలపయిఁ బైఁటచుట్టపయిఁ దాల్చినపుట్టికలోనఁ బొల్చునం
బలిగల పంటియుంబిలుమువాయఁగ దోమిన కంచము న్సము
జ్జ్వలమగుచూపు డాలు ముఖవారిజవైరికి వెల్లపావడ
ల్బలెఁ దగ రెడ్డికోడలు విలాసముతోడుత నేగుదెంచినన్.

తే. అప్పు డవ్విప్రుఁ డలికఘర్మాంబుపటలి
జాఱి వీడెంపుచొల్లుతో సంధిసేయ
బెరుఁగు నివ్వెరతో నోరు తెఱచికొనుచుఁ
దప్ప కీక్షించె దానిసౌందర్యమహిమ. 453

తే. చూచినప్పుడె విలుపాఱవైచి సరస
తామరసభీమతరగదాదండ మెత్తి

దండహ_త్తి మనోజుండు దండవెట్టి
నమ్మహీదేవు నెమ్మది రిమ్మవొడమ. 454

ఉ. అంతట రెడ్డిపంపఁగ మృగాక్షి గృహంబున కేగ దాని యా
ద్యంతశరీరసౌష్ఠవమునందు మెలంగు మనంబులోపలం
గంతులుగోరి కోరికలు గంతులువైవఁ గృషీవలాబ్జ గే
హాంతర మొంది చెందు విరహజ్వర ముజ్జ్వలమైనఁ
గుందుచున్. 455

తే. అర్ధరాదేవుఁ డాహాలికాబ్జవదన
గన్న కన్నుల కింటిలో గరితరూప
మెట్టులుండునొ కాని సహింపఁడయ్యెఁ
దద్భవాలుకృతోపచార విధంబులెల్ల. 456

సీ. కీలుగం టిదియేల పోలఁగా నునుఁగొప్పుఁ
గీల్కొల్పు కొమ్మంచుఁ గీజుపోరుఁ
బసుపుబొ ట్టిదియేల నొసటవిభూతిరే
ఖ యమర్చికొమ్మంచుఁ గంటగించుఁ
గాసెక ట్టిదియేల కపురుగా మైజారు
చీరఁదాల్చు మటంచుఁ జిమ్మరేఁగు
లక్కాకు లివియేల చొక్కంపుటంచు క
మ్మలు ధరించు మటంచు నలుకఁ గాంచు

తే. భార్యతో నాయమయు వెఱ్ఱిపట్టె నేమొ
యనుచు నాలాగె కావింప నతఁడు హాలిక
లికుచకుచవేష మేకాని యకట దాని
యొరపు లేదని యాత్మలోఁ బరితపించు. 457

తే. గేస్తురా లొక్కపరి రతికేళిమీఁద
మనసుపాటినఁ గంకటి మైలచీరఁ
బఱచి విడె మొల్లరే యంచుఁ బలుకరింపఁ
గుక్కకూఁతుర వలదంచు వెక్కిరించు. 458

సీ. ఒడిలోనఁ బంచాంగ ముంచుకొన్నది గాన
కెటుపోయె ననుచు నూరెల్ల వెదకుఁ
బనిలేనిపని వీథిఁ జనుచుఁ గ్రమ్మరు నాత్మ
గృహమంచు నొంచి యిల్లిల్లుఁ దూఱు
నపుడు భుక్తి యొనర్చి యవునపే సంకటి
తింటినా యని యింటి తెఱవ నడుగుఁ
గురుచదోవతి గట్టికొని యెవ్వరో యిట్లు
గట్టిపోయి రటంచుఁ గలవరించు
తే. గడియలోఁ దెల్లవాఱె భాస్కరుఁడు గ్రుంకె
డాగు లేలంచు సందెపై సందెవార్చుఁ
గంతుమాయల నుమ్మెత్త కాయదిన్న
పోలుపు సారెకుఁ దెల్పు నప్పుడమివేల్పు. 459

వ. ఇవ్విధంబునం బునఃపునః ప్రవర్ధమానమన్మథోన్మాదుండై యమ్మే దినీదేవుం డొక్కనాఁ డపరాహ్ణంబున సంధ్యావందనార్థంబు తటాకలితవిటపిచ్ఛటాకం బగుతటాకంబున కరిగి తదీయ తోయజామోద మేదురమధువ్రతవ్రాతతీవ్రారవంబులం బొలుచుచున్న సమయంబున. 460

క. మేలిక డానిస డాకల
పోలికగల యిరుగుపొరుగు పొలఁతులతో నా

పాలికబాలిక శశిరే
ఖాలిక యచ్చటికి నీటికై యరుదెంచెన్. 461

క. వచ్చిన మేనికిఁ బ్రాణము
వచ్చిన యట్లైన మెచ్చి వసుధావిబుధుం
డచ్చపలాక్షీమణికిఁ
ముచ్చటతోఁ జేతులెత్తి మ్రొక్కినయంతన్. 462

తే. అయ్యవారెవ్వరికి మ్రొక్కె నంచుఁబలుక
నెవ్వతెకు నేలమ్రొక్కునో యెమ్మెలాఁడి
నమ్మియే దేవరకు మ్రొక్కినాఁడో యనుచు
నవ్వు చేడెలఁ గూడియన్నాతి చనియె. 463

క. వాలాయము దినదినమును
బాలామణి వచ్చుననుచుఁ బాఱుఁడు ప్రాతః
కాలమునఁ దత్తటాకము
కూలంబున ముక్కుపట్టుకొని కూర్చుండున్. 464

తే. ఉండి నీటికివచ్చున య్యువిదఁ జూచి
సన్నఁగా మ్రొక్కు మ్రొక్కఁ దజ్జలజనయన
తనకుమ్రొక్కుటఁ దానాత్మఁ దలఁచితలఁచి
యేటి యాలోచనయటంచు నింటికరుగు. 465

క. అంతట విను మొకనాఁ డ
క్కాంతామణి యతని మనసుఁగనవలె ననుచుం
జింతించి జోడుప్రాయపు
టింతుల నెడఁబాసి నీటి కేతెంచుటయున్. 466

తే. అతఁడు గనుఁగొని యిదిసమయంబటంచు
మఱియుమఱియును మ్రొక్కె నమ్మందగమన

కడవయటడించి తెలిసెదఁగాక యనుచుఁ
కొంతకేతెర నాతఁడు చేర నరిగి. 467

క. ఆశీర్వాదము మేరుధ
రాశాసిభవత్కుచద్వయంబునకు సుధా
పేశలహాసాననరా
కాశశికి నీకు మేలుగావలె నబలా. 468

క. ఇన్నిదినంబులు సనియె
న్నన్నన నీవెన్నఁడైన మము నమ్మినవాఁ
డున్నాఁడీ బాఁపండని
వెన్నెలచూపులను జూడవే కద నన్నున్. 469

చ. అనవిని నవ్వి యవ్వికసితాంబుజలోచన పైఁటకొంగుకే
లునను లివెట్టుచుం దళుకుతళ్కునఁ జూపులఁజూచి రెడ్డిసీ
ఘనతరయుతింగి తానడవఁగా నదిగాదని యేనుజేయఁగ
ల్గినపని యేమియున్నదవులే దయఁబల్కితివేమొ యీఁగతిన్.

క. అదియుండనిమ్ము నేనడి
గెద నొక్కటి నీవు దినముఁగేలెత్తి ముదం
బొదవఁగ మ్రొక్కుఘటింతువు
గద యదియెవ్వరికిఁ దెలుపఁగావలె ననినన్. 471

తే. ఆతఁడిట్లను నోజనజాస్య నీకుఁ
గాక యింకెవ్వరికి మ్రొక్కఁగాఁగదంగు
సతులధర్మపవిత్రంబులైన నాక
రంబులనుమాట లిఁక నేల త్రవ్వవలయు. 472

క. అతిథినయివచ్చినాఁడ
ప్రతిభిక్షయొసంగి నన్ను రక్షింపఁగదే
సతిసీపితృదేవతలకు
గతిగల్గెడుననిన హాలికకామిని కలఁకన్. 473

తే. అమ్మ నేఁకెల్ల బాఁపనయ్యామతేమి
రజ్జులాడెదు మంచిగురస్తువగుదు
చేరిమాటాడినపుడె నాసిగ్గుపోయె
నోరయంటివి లెస్సబాగాయెఁ గాదు. 474

తే. ఓడ కిటువలె నీవింతవాఁడ వేని
మించి తగినట్టి బుద్ధిచెప్పించవచ్చు
గ్రామమునకెల్ల మాలిమికాఁడ వగుట
బ్రతికిపోతివి పోర బాఁపనగరాస. 475

క. అనుమాటలు చెవినిడకా
యన యిట్లనిపలుకుఁ దన్మృగాక్షీ మణితోఁ
జనుమనుచుఁ ద్రోయవిస్తరి
చినిగెడునన్నట్లు వలపుచెడ్డదిసుమ్మీ. 476

సీ. పట్టెవర్ధనము నీపాదాబ్జములు సోఁక
మ్రొక్కినఁగాదషే ముద్దుగుమ్మ
జందెముల్ని గుబ్బచన్నులంటఁగఁ గౌఁగి
లించినఁగాదషే మించుఁబోఁడి
వేల్మి వేల్చినచేత వెసనీకువక్కాకు
లిచ్చినఁగాదషే యిందువదన
వేదముల్గదుఁ జదివిననోట నీమోవి
యానినఁగాదషే యబ్జనయన

తే. యింతకంటెను నన్ను నీవేమిసేయు
దనుచు నొండాడవేని ప్రియంబుఁగంటి
నీవు తెచ్చినకడవలో నీళ్లు దెచ్చు
ధారవోసెద నావిప్రధర్మ మెల్ల. 477

క. వేదము చదివినఫలము
న్వాదించినఫలము సంధ్యవార్చినఫలముం
బైదలి నీకునొసంగెదఁ
గాదనినం బ్రహ్మహత్యకట్టెదుసుమ్మీ. 478

తే. అని యతఁడువల్కు నచట నేకాంతమగుట
మరుఁడు ప్రక్కలుపొడిచి సమ్మతముఁ జెందు
మనుచు నిర్బంధమొనరింప నతనికనియెఁ
గలికి నాలుగుదిక్కులుఁ గలయఁజూచి. 479

క. నసగొట్టు బాఁపనయ్యా
పిసవెట్టికిఁ దగులువడి తపింపఁగ నేలా
బసవెద్దు గదలకుండెడు
వసతికి రమ్మచటికేను వచ్చెదఁబొమ్మీ. 480

తే. అనిన సంభ్రమమంది యయ్యవనిసురుఁడు
శీఘ్రమేవత్వదీయేష్టసిద్ధిరస్తు
స్వస్తిరస్తు తథాస్తు తథాస్తు హాలిక
వనజగంధి యటంచు దీవనలొసంగి. 481

సీ. వలుదలై మెఱయు పార్వణపుముద్దలవంటి
వలిగుబ్బలెన్నఁడు ప్రచ్చికొందు
బంచపల్లవముల మించినపెదవి యేఁ
కలిదీరనెన్నఁడు గఱచికొందుఁ

గానలుగల్గినదర్భకోటనేలిన కురు
 ల్లట్టిగా నెన్నఁడు పట్టుకొందుఁ
బంచామృతముఁ గ్రిందుపఱచు వాక్సుధచవు
 లనివంద నెన్నఁడు ద్రావికొందు
తే. ననుచుఁ [illegible]చు నవ్వుచు నాడికొనుచు
పారె గేరుచుఁ జూచినవారు వీని
పుట్టు కిష్కింధలోను గాఁబోలుననఁగ
నాసుకర్త్రియు నాత్మగేహమున కరిగె. 482

తే. ఇవ్విధంబునఁ దనయింటికేగి బాలిక
కాంత రమ్మనె బసవెద్దు గదలకుండు
చోటికక్కట యదియెట్టుచోటు తెలియ
నడుగలేనైతినని ఖిన్నుఁడై కృశింప. 483

ఉ. శీలవతీశిరోమణి విచిత్రతరంబగు భర్తహార్ద మ
వ్వేళనుదోఁచు తద్వ్యథయు వేమఱుగన్గొని చేరి దీనతా
శ్రీలలితంబుగా నతఁడు చెప్పిన నించుక చింతసేసి వా
చాలసమానమాధురి విశాలము గాంచి రహించ నిట్లనెన్.

క. బసవెద్దుగదలకుండెడు
వసతియు నన్నదిది యన్న వనజారికళా
లసమానమాళికోవెల
మసలక యటు పొందు నేఁటి మాపటి కనినన్. 485

క. పరమామోదత నెంతటి
వెరవరి విది తెలిసినపుడె విద్యాంసునికూఁ
తురవగు దని యతఁడా సుం
దరి వడ్డింపంగ భోజనముదీర్చి వెసన్. 486

సీ. సోలనీటను నీడఁ జూచుచుఁ బట్టివ
ర్ధనము నిండఁగ నఱుతలను మెత్తి
యుడుసులోఁబడు వరాహముచంద మొదవంగఁ
దగ వేపచెక్కఁగందంబలంది
నరసినసిగలోన నంబి వాఁడిచ్చిన
గన్నేరుపూవులు కొన్ని తుఱిమి
తడియాఱె యాఱకుండెడు ప్రాఁతదోవతి
బట్ట వేమఱుఁ బింజవెట్టి కట్టి
తే. కూర్మిసతి పెట్టెలో దాఁచికొన్న నల్ల
గరలపండుగుచీరఁ బైఁ గప్పుకొనుచు
నతనుఁ డెపకొల్ప దేవాలయంబుఁ జేరి
ప్రొద్దుగ్రుంకకమున్నె సొంపులు జనింప. 487

క. ఈదారిఁ జేరి యేచెలి
రాదాయె నిదేమి యనుచు బ్రాహ్మణుఁడు బహి
ర్వేదికి వచ్చుచుఁ గోవెల
లోఁ దూఱుచునుండె నంతలోనఁ దలారుల్. 488

తే. అతని తహతహా గనుఁగొని యార యీతఁ
దేవభూమణి రాకకో యిచట నున్న
వాఁడు మంచిది యదియును వచ్చినపుడె
పట్టుద మటంచుఁ బొంచిరో పద్మనయన. 489

ఉ. హాలికబాలికామణియు నంత నిజాంగముమీఁదనున్న ని
ద్రాళుమనోధినాథుని కరమ్ముల మెల్లనె డించి సాహస
శ్రీలసమానయై వెడలి శీఘ్రగతిం జనుదెంచి చొచ్చె దే
వాలయము న్మనోరథపరాయణుఁడైన సుశర్మ మెచ్చఁగన్.

క. గురికాఁడు రాక మన మీ
తరుణీభూసురులఁ బట్టఁదగ దని చుట్టుం
బురిగొనుచుండిరి యాతల
వరు లంతట నదియు నతనివాంఛలు దీర్చెన్. 491

క. ఆలోన యామికావళి
యాలోచన యొఱిఁగి మగని హాలికాళికచం
జాలిబడకుండఁ గావఁగ
శీలవతీకాంత కొంత చింత యొనర్చెన్. 492

క అని మఱియు నా ప్రభావతిఁ
గనుఁగొని యచ్చిలుక పలికెఁ గలికీ యిఁక న
వ్వనితామణి వారలనే
యనువునఁ గావవలెఁ దెలియ నడిగెదఁ జెపుమా. 493

క. అని యడిగినకథ కద్భుత
మున మునుఁగుటఁ బలుక లేని ముద్దియ మొగముం
గనుఁగొని యదియుం దెలిపెద
వినుమనియెం జిలుక యమృతవిధమధురోక్తిన్. 494

తే. అట్లు తలపోసి యొకయుపాయంబుఁ గాంచి
బల్లెమునఁ బెద్దజోతి యేర్పఱుచుకొనుచు
నిల్లు వెలువడి దేవతాగృహము చేరఁ
దెరువమై వచ్చె శీలవతీలతాంగి. 495

క. ఆనాతిఁ జూచి తలవరు
లేనెలఁతయొ గండదీప మెత్తఁగ వచ్చెం
బోనిమ్మని కనుఁగొన స
మ్మానిని గుడిసొచ్చి కనియె మగనిన్మగువన్ 496

క. కని వచ్చితి వెఱవకుఁ డని
తనచేలము దాని కిచ్చి దానిపటంబుం
దనకటి ధరియించి రయం
బునఁ బల్లెర మీవుగొంచుఁ బొమ్మని పనిచెన్. 497

క. *పనిచిన మెచ్చుచు హాలికాం
గన యీశ్వరుమ్రొక్కు చెల్లెఁగద యింక మము
న్మనపటివలె మనుపుము దయ
నని చని పతిప్రక్క ముగ్ధయై పవళించెన్. 498

ఉ. అంతఁ దలారు లాత్మవిభుఁ డచ్చటికిం జనుదేర జారవృ
త్తాంతము దెల్పఁ బట్టుఁడని యాతఁడసం గుడిసొచ్చి దివ్వటీ
ల్పెంతకుఁ దెచ్చి చూచి యిది శీలవతీసతి యాతఁ డెంచఁ ద
త్కాంతుఁ డటంచు సిగ్గువడి తప్పెఁ బ్రయోజన మంచుఁ
బోయినన్. 499

తే. రమణుఁ దోడ్కొని తనమందిరమునకరిగె
శీలవతియంచు వచియించు చిలుకఁ జూచి
యాప్రభావతి యప్పుడే యదిగోఁ దెల్ల
వాఱెనని యేగెనంత నగారమునకు 500

క. చని నాఁటిరేయి నరపతి
నెనయం దద్దేహసీమకేగెడుదానిం
గనుఁగొని యొకకథ వినుమని
యనియెం గీరంబు పలుకు లమృతము దొలఁకన్. 501

*క. అప్పుడా శీలవతి కేల నొప్పారఁ బ్రెఁ, మెలమి తానందుఁగొని తాఁ పుటింటి శివుని
మ్రొక్కుచెల్లించువిధమున ముద్దునడల, గుడివెడలి చేర నిల్లులుఁ గుబ్బలాఁడి.

## —— పదునైదవ కథ. ——

క. *కుముదబిలం బనునొక పుర
మమరు సురవ్యజనితధ్వజానీకమద
భ్రమద ప్రమద ప్రమదా
సుమదామకటాక్షజనితసూనశరంబై. 502

---

*క. జగతిఁ బొగడొందు విద్యా
నగరంబునఁ బరమధూర్తనాయకులగు దుర్
జగడును రిద్దఱుభూసురు
లగణితులై విందుఁడనఁగ ననువిందుఁడనన్.

సీ. తల్లిబిడ్డలు నన్నదమ్ములనైన నాఱునిపోవఁగల్పించి రట్టుసేయ
యామికావళికన్నుఁబ్రామి యంతఃపురాంగణములైనను జొచ్చికన్నపెట్టఁ
బతిభక్తిసతి నరుంధతివంటివాల్గంటినైన బెల్లించి వెల్లాలిసేయఁ
దప్పక శకునియంతటివానినైన జూదంబునగెల్చి పందెంబుగొనఁగఁ
తే. జీరకును గొల్లెకును లంజవారితల్లి
ఖూఁటకొప్పించి తియ్యనిమాటలాడి
రాయి గరగించుచును నప్పురమున వార
లొకనికొక్కఁడు మెచ్చకయుందు రెపుడు.

సీ. జగదసాలలఁగోడిపదవులఁ బట్టచెండాటల నిష్కారణాగ్యనింద
మదిభోగములఁ జేరి మగడాలిచక్కటికథల దుర్వ్యవహారకర్మకలన
దీవుల నీరాటరేవుల రచ్చల మాటలజనవశ్యమంత్రశక్తి
బొమ్మలాటలవట్టిఁ బూటకంబుల వంతుపాటిల కొక్కపకతనశక్తి
తే. పగటినిద్రల వెలయాండ్రఁ బట్టుకనులఁ జాడికూఁతల పరిహాసనరణినదశ
శేనిదుడుకుల బెట్టుటఁబూనికొనుచుఁ బ్రొద్దుపోనిత్తు రెపుడును భూమిసురులు.

తే. అందుఁ దనరారు వీరాఖ్యుఁడైన యొక్క-
రాఁతు వానికి దోసిటిప్రాలముద్దు
గుమ్మ మదవతి యన నొక్కకొమ్మఁ గలదు
కమ్మపూవుల రెమ్మ బంగారుబొమ్మ. 503

క. ఆలలన నాయకుని యుప
లాలనమునఁ దనివి లేక లలితాకారా

---

తే. వారలంతట నలరించి వరదరాజు, గరుడసేవ నిరీక్షింప నరిగి పోవు
వరుస వెంబడి జని యన్యభామినీవి,లోకనాపేక్ష సొమ్మదిలోన వెచ్చ.

సీ. వృద్ధవేశ్యతనూజవిటుఁడిట్టుమాటల
వెలపువ్వుఁబోండ్ల నవ్వించుకొనుచు
నత్తకోడండ్ర కాట్లాటమాటలఁ
గులస్త్రీలసిబ్బితిచూపి చెప్పికొనుచు
మగనితో నిల్లాలు ప్రతిరాత్రి యాడుమా
టలఁ గులాంగన గుట్టు కలఁచికొనుచుఁ
గొట్టకే గొణిగెడు గుండనిమాటల
కొమిర దానిసిగుంపుఁ గూర్చుకొనుచుఁ

తే. కోడెకాండ్రల్లఁ గూడిరాఁ గొంతతడవు
కథలు మఱికొంతతడవు శృంగారవతుల
చిత్తము తెలియంగు సేర్పులఁ జెప్పికొనుచు
నరుగుచోఁ ద్రోవఁగదిసి రయ్యావనిసురులు.

తే. వరుసడిగ్గినచోఁ దమువంతువగల
తానవడి చూచు కొమిరయిల్లాండ్రచెంత
నగుచు నక్షేలవేల్పు లన్నంబు వార్చి
కొండ్రువారలు వండియూరలిడఁగ. (పాఠాం

వాలములగు జారుల కను
కూలముగా మెలఁగుచుండుఁ గోర్కులుదీరన్. 504

సీ. అత్తగారికిని దీర్ఘాయువిచ్చినయట్టి
బ్రహ్మదేవునిమీఁదఁ బండ్లుకొఱుకు
భర్తకుఁ బోరుగూరుపయనంబుఁ జెప్పని
ధరణీధవునిమీఁదఁ దప్పులెంచుఁ
జంద్రసూర్యులప్రకాశము మాయఁ జేయని
కటికిచీఁకటిమీఁదఁ మెటికవిఱుచు
బసులగోడలునాన్పి వసుధపైఁగూల్పని
ముసురువానలమీఁదఁ గసరుఁజూపు
తే. వదినెలకు రేలు మఱి పారవశ్యగరిమ
నెనయఁజేయని నిద్ర నేమేమొ దూఱుఁ
దవులుకోర్కులచే వెలిచవుల కరుగ
సందుగానక కుందు నయ్యిందువదన. 505

చ. కడకుఁ దొలంగినం గెలనఁగాఁపుగనుండెడు చేడెతోడ నీ
వెడపక వింతవానిరతికేగతి నేగుదువమ్మచెల్ల యె [మె
క్కుడుభయమయ్యెడుం దలఁచికొన్న నెయంచని యిట్టిసౌఖ్య
క్కడఁగలదంచు విస్తరముగా నదిచెప్పినఁ గోరుజారులన్.

చ జననము నందినం బురుషజన్మము కావలెఁ గాక యాఁడుదై
నను గుడిముద్రవై చికొనినం దగులేక కులాంగనాస్థితిం
దనరినఁ గామరూపమయిన న్వలదాయని చింతసేయు న
వ్వనరుహపత్రనేత్రతలవ్రాఁతకుఁ దప్పులుగల్లనేర్చునే. 507

క. పెనిమిటియు నత్తవదినెలు
కనుఁగలిగి మెలంగ వెడలఁగా నెడలేమిం

దినదినముఁ దత్తలోదరి
మనమున నే యిట్టి నేలమూలెఱుఁగ ద్రవ్వన్. 508

చ. వరునింగన్ను మొఱంగి యిల్వెడలి పోవం బోయి జారోప
భో,గరతింజొక్కఁగఁ జొక్కుచోఁ దలవరుల్గద్దించినం డాఁ
గ డాఁ,గి రయోదారత నిల్లుసేరి సతిభంగింగుట్టుతో బంధు
మో,హారముం జెందఁగ నవ్వధూమణి యుపాయం బెంచు
నెల్లప్పుడున్. 509

మ. ఇది జారుం డిలుసేరఁగాఁ దగినతా విచ్చోటఁ దత్సంగమా
భ్యుదయార్థం బిది యింటివారెఱిఁగినం బొమ్మంచు వాని
న్రయం, బొదవం బంపఁగవచ్చు త్రోవయని తానూహించు
గేహంబున, న్మదవత్యంబుజలోచనామణి మదోన్మాదం బుదా
రంబుగన్.

క. ఈరీతినుండి యయ్యం
భోరుహముఖి మగఁడు మోసపోవనికతనన్
జారరతిశోకమహోపా
యారంభముఁ బూని దీనయైవదిపోలెన్. 511

క. ఒకనాఁటిరాత్రి నిజనా
యకుతో గురుభూమిఁ దగుమనంబ జనానం
దక యిటువలె నున్నదియో
యకటా మాయన్న ధవళుఁ డరుదేఁడేమో. 512

తే. తొమ్మిది పదేండ్లు గావచ్చెఁ దోఁడుఁ జూచి
గురుతుసైతంబు మఱచితిఁ గోరి యటకు
మీరు నన్నంపఁగాఁబోరు వారు నిటకు
రారుగా చూచుటెట్లు వారలను నేను. 513

క. అని పలుక న్వారుఁ దూరా
ర్చినమాటలు వారితెన్నెఁజేరిన పథికుం
డనుపమధూర్తుం డొక్కఁడు
విని చూతము గాక దీనివిధ మని యంతన్. 514

తే. వేగ మఱునాఁడె యంగటివీథి కేగి
పచ్చడము చీరయును బండ్లుఁ బసుపుఁగొనుచు
వచ్చి వారింటి కేగి బావా యటంచు
వీరునకు మ్రొక్కి యతని నివ్వెరగుఁ గాంచి. 515

క. తివిరి జనానందక గా
రవమున నీయనుజుఁ జూచి రారా పోరా
ధవళాయన వచ్చితి నన
నవహితుఁడై వీరుఁ డద్భుతానందమునన్. 516

క. ధవళుఁడ వీవేనా యని
కవుగిటఁ గదియించి నెనరుగలబంధుఁడవౌ
దువు నేఁటికైన వచ్చితి
వవసర మిపుడైనఁ గలిగెనా యని పలుకన్. 517

తే. వారిమాటలు విని మదవతి మదీయ
వచన మేజాణయో విని వచ్చి యిట్లు
సందుకొన్నాఁడు కార్యంబు చక్కనయ్యెఁ
గాంతు యొనఁగూర్ప ధవళుఁడే కలఁడటంచు. 518

తే. వచ్చి కల్పితసంభ్రమావార్య యగుచు
మ్రొక్క దీవించునాతనిమోముఁ జూచి
యన్న యాశీర్వదించినయంతఫలము
నీవు వచ్చినకతమున నేఁడు గలిగె. 519

సీ. మనయమ్మ కడుసుఖమ్మున నున్నదే యయ్యె
పెద్దవాఁ డయ్యెఁగా పేర్మి నతనిఁ
బోషింతురే మీరు పొర చూపు లేక నా
యరిది చెల్లెలి వచ్చి యత్తవారు
తోడ్కొని పోయిరే దూరంబుగాన యే
వార్తయు వినము మూవదినె వేక
టని వింటి నే బిడ్డఁ గనియెను మగవానిఁ
గనియెనో యది మేలుగాక యాఁడు
తే. దాన నైన పుట్టి మిముఁ జూడఁ గానకిట్టు
లేను బడుపాటు చాలదా యెన్నఁడైనఁ
దలఁతురా నన్ను మీరు డెందంబునందు
నేల తలఁతురు మఱచిపోయితిరి నన్ను. 520

చ. చెలియలి పెండ్లి చేసితిరి చిల్లరపబ్బము లెన్నియైన శో
భిలె నను నెన్నఁ డైనఁ బిలిపించితిరే పిలిపింపకున్న నే
మల రెడుకూర్మి నాఁడుఁబడు చూసపడుం గద యంచుఁ
బచ్చపోఁగులు గలచీర యంప నోనఁగూడకపోయెనె
యేమి చెప్పుదున్. 521

తే. ఇపుడు మీపుణ్యమున నాకు నేమి కొదవ
యుండె నేను ధరింపఁగా నొకరి కీయఁ
గలదు లే యందులకు నంట గాదు మీద
యాలిదాక్షిణ్య మిటునంటి దంటి నింతె. 522

క. అనవలసి యంటి నిన్నుం
గనుఁగొనుటే చాలు బడలికలు కనుపించెం

జను దెమ్ము కంచ మిడినది
యనుచుం గను గీటి పిలువ నాతఁడు మదిలోన్. 523

తే. కల్లవగజూదకత్తెలఁ గంటిఁగాని
యింతమాయల జగజంత నెందుఁగాన
నెల్లు నమ్మెడి దౌర యీయింట దీని
కడమనడతలు తెలుతముగాక యనుచు. 524

క. చని యది వడ్డింపఁగ భో
జనకృత్యముఁ దీర్చి యంతఁ జలజాప్తుఁడు గ్రుం
కిన దానికన్ను సన్నం
గని కూటములో వసించెఁ గంకటిమీఁదన్. 525

చ. మదవతి యంత నాత్మవిభు మన్మథకేళిని దేల్చి కూటి చో,
క్కొదవఁగ నిద్రఁజెందు పతి నొయ్యన నారసి లేచి చెంబు
తో,నుదకముఁ గొంచు ధూర్తమణి యుండెడిచోటికి నేగి
మాయపు, న్నిదురవహించి యున్న యతనిం గరసంజ్ఞల
లేపి యి ట్లనున్. 526

క. ఏమోయి నిన్న నడిచిన
నామాటలు పొంచి విని ఘనంబై తగుమ
త్ప్రేమ యొనఁగూర్పవచ్చిన
సామివి గద నిన్ను మెచ్చఁ జనదే నాకున్. 527

ఆ. అందగాఁడ వగుదు వప్పుడె కంటి నీ
దారి మగఁడు నిద్రఁ దేలె నన్ను
వెదకు నటకుమున్ను వేగఁ బోవలయు నీ
జోలి యేల ప్రక్కఁ జోటొసంగు. 528

చ. అన! విని వాఁడువల్కు భవదద్భుతచాతురిలో శతాంశమై
నను గలదా మదీయనిపుణత్వము నేర్పరులందు నిన్ను నె
న్నినఁ దగు మున్ను నాగుఱుతు నీవు నెఱుఁగవు నిన్ను నే
నెఱుం,గనేరద యిట్టిచో నిజముగా నిలనాడితి గాన
మానసీ. 529

క. అది యెంతయైన నున్నదె
కద యీయద్భుతము జోక గలుగుట మే లా
ముదిత కొఱగానివా వి
ట్లాదవినచో మదనకేళి కొడఁబడఁ దగునే. 530

క. అన విని యది యి ట్లను నా
మనముఁ గనన్వలసి పలుకుమాటలు చాలు
న్నన యిద్దఱి ఘనసాహస
మునకు న్ఫల మతనుకేళి మోదము గాదే. 531

క. చక్కనివనితాపురుషుల
కెక్కడివావులు మనోజుఁ డెక్కడనున్నాఁ
డక్కడఁ దగవులు నడచునె
మొక్కలితన మేల మేలములు వల దింకన్. 532

క. అని పలుక మఱియు నాతఁడు
మనసీయక యున్నఁ జూచి మంచిది పతిచే
నినుఁ దునిమించెద ననుఁ గనుఁ
గొనరా యని బోఁటి పోటుకూఁతలు వెట్టెన్. 533

క. గడగడ వడంకి యతఁ డో
పడఁతీ నీవానతిచ్చుపనిఁ జేసెద నా

కడ నెగ్గఁ దలఁపవ ద్దని
యొడఁబడిన న్మంచి దని సముత్సాహమున్. 534

క. మది నాతని రక్షింపఁగ
నది యెంచెఁ బ్రభావతీ మహామతి వాదే
కద యెట్లు కావవలెఁ బది
పదిగ విచారించి తెలియఁ బల్కు మ టన్నన్. 535

క. కోమటిమిటారి చిలుకా
నామతివిస్తార మేమనన్వచ్చు వచ
శ్శ్రీమెఱయ నీవె తెల్పుము
నా మంచి దటంచుఁ గీరనాథుం డనియెన్. 536

వ. ఇవ్విధంబున నమ్మదవతీవరారోహ యుపాయపరాయణురాలై యుండె నంతకమున్న కర్ణనిర్భేదనం బగుతదాక్రోశంబు నిద్రాభంగంబుఁ గావించుటయు నవ్వీరుం డదరిపడి లేచి కృపాణపాణియు వికటీకృతభ్రుకుటినిటలుండును నగుచు వచ్చునంతకమున్న యయ్యింతి సమంతికప్రవర్తియగు నాధూర్తుని సవికారంబుగాఁ బడియుండు మని బోధించి యగాధవ్యథాబాధితయుం బోలె నిజనాథుని కెదురుగాఁ బఱతెంచి సాక్రందనంబుగా ని ట్లనిరెు. 537

క. పని గల్గి నీరపాత్రము
గొని ముంగిటి కేగుదెంచి కోయనుమాంత
ల్వని చేరిన వికృతాకృతిఁ
గని యున్నాఁ డన్న యేమి కతమో యెఱుఁగన్. 538

క. ఇన్నాళ్లు రానివాఁడే
యెన్నిక లోనఁగూర్ప నిచటి కేతెంచెనో మా

యన్నను గనుఁగొన రావే
నిన్నని వచ్చుట నుపేక్ష నించుట తగునే. 539

క. అన విని వదరకువే యా
తని కేమియు లే దటంచు దాని పిలుందం
జని వీరుఁ డతని యాకృతిఁ
గని త్రోవం గాలి సోఁకె గావలె ననుచున్. 540

తే. వెన్ను చఱచి ధవళ వెఱవకు రా యంచుఁ
బలుక నంత నతఁడు తెలివి నొంది
వారిఁ జూచి లేచి మీ రేల వచ్చితి
రేమి యెఱుఁగనైతి నింతతడవు. 541

చ. అనవుఁడు నవ్వి వీరుఁడు నిజాంబుజలోచనఁ జేరఁబిల్చి మం
తనమున నీతఁ డొంటికి మనంబున భీతి వహించె నేమొ నీ
వినుఁ డుదయించుదాఁక వసియింపు సహాయముగాఁగ
నంచుఁ బో, యిన నగి ధూర్తుతోడ రమియించె వధూ
మణి యాప దీఱఁగన్. 542

క. అంతటఁ దెలతెలవాఱెం
గాం తాయని పలుక వైశ్యకామిని యిచట
న్వింత గదె తెల్లవాఱె శ
కుంతల యని యంటిపురము గుట్టునఁ జేరెన్. 543

తే. చేరి రేయి మహీకాంతు చెంత కరుగు
దానితోఁ బూని తోయజోద్యన్మరంద
ధార లూరఁగఁ గీర మోతరుణి యొక్క
కథ విను మటంచు వెస నరికట్టి పలికె 544

## పదాఅవకథ.

క. ఏలానగరంబున గో
పాలుం డొకఁ డమరు విష్ణుభక్తుఁడు ధర్మా
లోలమనస్కుఁడు తంత్రీ
పాలుం డనువాఁడు నిఖిలబంధుప్రియుఁడై. 545

సీ. పులుల వాకట్టుమందులు పాముబదనిక
లొప్పదుగు చేపుఁడుమంత్రములను గోదె
దామెనపగ్గము ల్తలత్రాళ్లు నురిత్రాళ్లు
చిక్కంబులును జల్దిచిక్కములును
మాఱుమానిసిఁగన్న దూఱువేపులజోళ్లు
కొలికి చెప్పులు జమ్ముకూడ లలఁతి
పిల్లగ్రోవులు నెక్కువెట్టినవిండ్లు కం
బళ్లు దుప్పట్లును వల్లెత్రాళ్లు
తే. మొదలుగాఁగల పరికరంబులఁ గొఱంత
లేక భూమీరుహచ్ఛాయలే గృహాళి
గాఁగ వాఁడాలమందలఁ గాచుబాలి
నడవిమానిసి యై తిరుగాఁడు నెపుడు. 546

చ. పిదికిన యాలపాల్వెదురుబియ్యము కావడికుండ నించి య
య్యదుచటికిం బ్రియంబుగఁ దదాహృతవహ్నిసమిత్ప్రరంపరా
భ్యుదయము నొందఁజేసి పయిపొంగలి వెట్టి భుజించువాఁ
డిం, పొదవఁగఁ దేకుటాకుల వనోర్విని మందలఁ గాచువేళ
లన్. 547

సీ. మేరలెంచక సూరివారిండ్లకేగి పా
ల్పెరుఁగు వెన్నలు మ్రుచ్చిలించె ననుచు
నీరాడుతఱి నాఁడువారుకట్టినపాఁత
లెత్తుకపోయి చెట్టెక్కె ననుచుఁ
బ్రతుకుభాగ్యము క్రిందఁబడఁగ బాఁపన యిండ్ల
కరిగి యాఁకటికిఁ గూడడిగె ననుచుఁ
గడపటఁ జొట్టాల గరితలపైఁటలోఁ
జెయివేసి యేమేమొ చేసె ననుచు
తే. వ్రాసికొన్నారు బాపనబైసిగాండ్రు
కొలముస్వామి విచారించుకొక యిట్లు
చేయునే యంచుఁ బెద్దలచేత వినెదు
కృష్ణకథలందు నిటువంటి వెల్ల వినఁడు. 548

సీ. తులసిపూసలు బోడితలయు నడ్డాదిడ్డి
పట్టెనామములు సంభ్రమమునొప్పఁ
బరువులెత్తిన యెద్దుపై నొంటి తముకురా
వములును వేణునాదములు పొసఁగ
రచియించు తప్తముద్రలును బైఁపైఁబల్కు
గోవిందలును హాస్యమావహింప
నలిరసంబులఁబుట్టి యుహనతులైన వా
రలకొసంగెడు దీవనలు సెలంగఁ
తే. గొలమువా రెంచఁగల గొల్లకొడుకుఁ గనఁగ
బంటులునువోలెఁ జుట్టము ల్వెంటనంటఁ
గోరి మ్రొక్కులు చెల్లించుకొనుచుఁ గాఁగ
నాలఁ దేకోటఁ దిరుపతి కరిగివచ్చు 549

క. వానికి మనోహార యనం
గా నొక యంగన యొసంగుఁ గంతునితేజీ
కూనయన వానిగేదగి
జీనిజముదాలి యనఁగ నేమ మెసంగన్. 550

క. శోభితముఖదారితశశి
వైభవ యాలోకన గురుప్రవర్ధితమదన
ప్రాభవ యొవ్వారితరమ
య్యాభీరగభీరనాభి నభినుతిసేయన్. 551

చ. చనుగవయొప్పు నెన్నడుము సన్నదనంబు మెఱుంగులీనుమో
మునఁగలలేట నెన్నడలముద్దును మాటలనేర్పు కోపుచూ
పునఁగల యందముం బిఱుదుపొంకముఁ గల్గినదానిఁ జూడగో
బ్బునఁ బదివేలమన్మథులు పుట్టుదు రప్పురిఁ బల్లవాత్మలన్.

శా. మైనిగ్గు ల్తెరయొత్తగా నమృతకుంభంబంది యేతెంచు మా
యానారాయణిలీలఁ దక్రఘుట దీవ్యన్మస్తయై చూపుల
జ్ఞానమ్రత్వముఁ జెందఁ జల్లఁగొనరో చల్లంచు నేతెంచుచోఁ
దానింజూచిన కంతుఁడైన రతిమీఁదం దప్పు గల్పింపఁడే.

క. ఆలీలావతి తంత్రీ
పాలుఁడు దినదినము మందపాలై తిరుగన్
జాలివడి మనసుఁ బట్టం
జాలక పరపురుషభోగసంగతిఁ గోరెన్. 554

సీ. అరిది సిబ్బెపుగుబ్బ లన్యుచేతికి నిచ్చి
నప్పుడే చనదె శుద్ధాన్వయంబు
పవడంపుఁజిగిమోవి పరుపంటిమొన కిచ్చి
నప్పుడే చనదె గుణార్ణవంబు

మితిలేని మెఱుఁగుమే నితరుకౌఁగిటి కిచ్చి
నప్పుడే చనదె మహాభిమాన
మతనిఁ గన్గొఱఁగి యీగతి జారుఁబొందిన
సుద్దెఱింగిన రాజు బుద్ధిచెప్పు
తే. నింత యేమిటి కాజారుఁ డేలుకొంత
తెప్పలుగొన నమ్మరాదంచుఁ దెలిసికొనరె
యకట తిమిరంపునిండు ప్రాయంబు కతన
నెఱుఁగ రింతియొకాక రాకేందుముఖులు. 555

ఉ. అమ్మహిళాలలామ వినుమాగతి జారులఁ గోరి కానికా
ర్యమ్మగునైన మాకొలము రాధకు వచ్చినదూఱు నాకు రా
నిమ్మని నిశ్చయించి యెదురింటి గుణార్ణవనామధేయునిం
గ్రమ్మినబాళినంటి యెలప్రాయము చూఱలొసంగె వానికిన్.
సీ. ఒకతెల్వి వాడము నయ్యొఱపులాఁడికిఁ గమ్మ
తమ్మియందము గ్రమ్ము నెమ్మొగమున
నొకనవ్వు వాడము నయ్యురగవేణికి మిన్న
గన్న కెంపులవన్నె చిన్నిమోవి
నొకతళ్కు వాడము నయ్యువిదమిన్నకు మంచి
యంచగుంపులసంచు మించునడల
నొకనీటు వాడము నయ్యురునితంబకు మేటి
రంగుబంగరపుబెడంగు మేన
తే. నత్తయానతి మజ్జిగలమ్మువేళ
దానిదారున నీక్షించె నేని యింక
జాలిమాటలు తలమీఁది చల్లకడవ
పడుటసైతము నెఱుఁగ దప్పుడఁతి యపుడు. 557

సీ. *ఆగుణార్ణవునియిల్లాలికి మెలుమెచ్చు
కూర్మితో వండినకూరవెట్టుఁ
గమ్మనేతులు చల్లకడవలోపల డాఁచి
కొనిపోయి పురయామికుల కొసంగు
నేరంబులో మెడు నియతికానికి గట్టి
మీఁగడ కానుకగాఁగ నిచ్చు
నాజ్ఞవెట్టఁగఁ గర్తలై న[illegible]ధులకు నె
య్యంబున నకుగని యప్పులిచ్చు
తే. దనవిధంబంత మెల్ల నేతప్పదార్చు
వలసి యాలిలమెలఁగు నవ్వనజగంధి
జారవిద్యల కొడిగట్టు సతుల కింత
యొచ్చరిక యుండవలయుఁ బూర్ణేందువదన. 558

క. వినుము ప్రభావతి నేమ
న్ననఁదెలిపెదఁ జూపి మోపి యనుటయుఁ గాదా
యని తలఁపకు మిఁక నీకై
నను హెచ్చరి కింతలేక నడుపం దగునే. 559

తే. తగనవధరింపు మవలికథావిశేష
మమ్మనోహర యిట్లు గుణార్ణవునకు
మేలువడియున్న నొక్కనాఁ డేలినాతఁ
డనుప నాతఁడు పొరుగూరికరుగుటయును. 560

క. అఘోషాంగన మదన
వ్యాఘోషం బితరవరసమాక్రమనిష్ఠా

---

*ఇంటవండినకూరలిడి పొరుగును కూర్మిచెలువునితోడ మచ్చికలు సేయు.

ద్రాఘిష్ఠంబై మించె ని
దాఘసమవియోగవహ్ని తనమది ముంచన్. 561

సీ. అదలించి పిదుకని యావులుండఁగ వేగ
దోహనధేనువుదూడవిడుచు
ఖానలోపలఁ బచ్చిపాలుండ మించిచే
మిరియిడ్డ పాల్పొయిమీఁదఁబెట్టుఁ
జేరి పక్వంబైన పెరుఁగుండఁ గవ్వంబు
పులిచల్లలోనుంచి చిలుకఁబోవు
వెసలలో మూనాళ్ల వెన్నలుండఁగ నాఁడు
కాఁచి డించిననెయ్యి కరఁగఁబెట్టు
తే. దివమునను సంజకడయంచు దివ్వెలెత్తు
దద్దరిలినట్లు నడురేయి ప్రొద్దుపొడిచె
ననెడుమతిఁ బాచిపనులు చేయంగఁబూను
వలపువెట్టికిఁ జిక్కి యవ్వనజగంధి. 562

క. ఈరీతినుండ మచ్చిక
దేరన్వలసినవియెల్లఁ దెప్పించుటకై
వారసతు ల్ప్రాజ్ఞగులతోఁ
బోరామియొనర్పఁ బసులపొంగలి వచ్చెన్. 563

సీ. ఇంక నాల్గావంబు లిడనై తిఁగా యంచుఁ
గుమ్మరి నెమ్మదిఁ గుందికొనఁగఁ
గుడుమురూకలకెల్లఁ గొననై తిఁగాయంచు
జేరి తేరని యారివేర మొంద
గొాటియమందల నించుకొననై తిఁగాయంచు
గొల్లవాఁడూరకే క్రుళ్లికొనఁగఁ

బెనుపసుపే విత్తు కొనసై తిగాయించుఁ
గాఁపు నిద్దుర లేక కళవళింప

తే. మొనసి వెలచూపిచూపకమును పె వారి
సరకు లమ్ముడువోయె నేఁజాతివారి
కేని ఖాటింపవలసి పేరెక్కినట్టి
యాదినంబున నంబురుహాయతాక్షి. 564

తే. అపుడు పొంగటికై న బియ్యంబుఁ దెమ్ము
శీఘ్రముననంచు నొకరూక చేతికిచ్చి
యత్త పొమ్మన నమ్మనోహరతరాంగి
సాంద్రమైనట్టి చెంగటి సంతకరిగె. 565

క. తండులములు గొని పుట్టిక
నిండం బెట్టుకొని రాఁడె నేఁ డైనను జా
రుం డని మదిఁ దలఁచుచు న
ఖ్మిండం డేతేఱఁ దత్సమీపహిత మొదవన్. 566

క. కనుచూపు మేర దానిం
గనుఁగొని యమ్మగువ యగునొ కాదో యనుచుం
జను దెంచి గుణార్ణవుఁ దే
గినకార్యము చక్కనగుటఁ గెరలిన తమితోన్. 567

క. అంత మనోహరుఁ గనుఁగొని
సంతసమున మనసు నిలుపఁ జాలక యపుడే
కంతురణకేళికై యుప
కాంతునితో నచట వల్లికాగృహసీమన్. 568

తే. చేరి పుట్టిక వెలుపలి చెట్టునీడ
డించి పొదలోని కరిగి యమ్మించుఁబోఁడి

జారుతోఁ గూడి తమ్మినేజావజీరు
దురమునను దన్మయావస్థతో రమించె. 569

చ. అదిగని యొక్కధూర్తవరుఁ డబ్బెర పొంగటి కంచు నెమ్మ
దిం, బెదరక మెల్లనే యరిగి బియ్యముఁ గైకొని యొంచరా
నిన్నెర్పొఁదవఁగ గంపలోన సికతోత్కరము న్వెస నించి
పోయిన, న్మదవతి జారుఁ బొందెడు సుమాళమె కాని
యొఱుంగ దేమియున్. 570

తే. అంతఁ బొదరిల్లు వెడలి గుణార్ణవునకుఁ
బురముఁ జేరంగఁ బెఱత్రోవఁబోవఁజెప్పు
సందడిని గంపయెత్తి మస్తంబు మీఁదఁ
దాల్చి కొనివచ్చె నది యాత్మధామమునకు. 571

ఉ. వచ్చిన నత్తగారు తలవాకిటికిం బఱతెంచి యింతసే
పెచ్చట నేమి యంచని శిరోగ్రమునం దగుగంప డించి నే
మెచ్చితిఁ గోడలా యసుక మేదినిఁ బుట్టదటంచు నెంచియో
తెచ్చితివంచు నాగ్రహవతి న్నిమకె న్వలెత్రాఁడుమ్ముంగిటన్.

క. ఆయెడ నాగోపాంగన
యేయనువున బొంకవలయు నెఱిఁగింపఁగదే
కాయద్యుతినిర్జితశశిం
పా యన నచ్చిలుకతోఁ బ్రభావతి యనియెన్. 573

క. చిలుకా యీచిక్కులు సం
ధిలుగాథలు నాకుఁ గాని నేర్చితివో కా
వలసి తలంపునఁ దలఁచితో
తెలియదు గద యవలికథయుఁ దెల్పుము వేగన్. 574

వ. అనిన విని యాభామాలలామంబునకుఁ గిరసార్వభౌముం
డి ట్లనియె. 575

క. ఆదారి న త్త కినిసెనొ
లేదో యాలోన నుమ్మలించుచు నేనిం
కేదియుఁ జెప్పిన నిక్కము
గాదే కద యనుచు గోపకామిని యేడ్చెన్. 576

క. ఆమాటలు విని య త్త ద
యా మేదురహృదయయై ప్రియంబున నడుగం
గోమలి యి ట్లను గోకిల
కోమలకాకలిని గేలిగొనియెడి పగిదిన్. 577

తే. ఓపలేనన్న వినక కెం పొదవు చూడ్కి
నంపఁగా నేను మీకు మాటాడ వెఱచి
సంతకేగితిఁ గద యందు సరఁగఁ జెఱఁగు
ముడి విడువ రూక వెస జాఱి పడియెనమ్మ. 578

క. వెదకితి నచ్చోఁ గానక
కద యంతటఁ బ్రొద్దువోవఁగా భయమున నె
మ్మది నింటికిఁ జని తూర్పె
త్తెద నని యచ్చోటి యిసుము దెచ్చితి గంపన్. 579

చ. వెలుపల వడ్డి కిచ్చినను వీసము వచ్చును నట్టు లాయెనో
బలబలవేగ వచ్చు నలబాపని కిచ్చినయట్టు లాయెనో
యలయక నాల్గుచట్ల పెరుఁ గమ్మినఁ జేతికి రానిరూక నా
వలె నలసంతలోనఁ బడవైచినవారలఁ గాన నెచ్చటన్. 580

క. అని పల్కి నత్తకనికర
మున రావే యెంత లేదు పోయిన యపుడే
మనసొమ్ముగాదు వగవకు
మని యూరార్పంగ నది గృహంబున కరిగెన్. 581

క. ఇట్టివగఁ గనినఁ జనుమా
గట్టిగ నని చిలుక పలుకఁగాఁ దమితోడన్
నిట్టూర్పు నిగుడఁ గోమటి
పట్టపుదేవేరి కేళిభవనం బెనసెన్. 582

క. ఆపగలు గడవఁ బడుటయు
భూపతిభవనంబుఁ జేరఁబోయెడుతఱి నా
కోపనఁ గనుఁగొని సుమన
శ్చాపుని యెకిరింత సంతసం బుప్పొంగన్. 583

శా. శోగ్రగ్రావభిదాదికీర్తితగుణవ్యూఢోహ గాఢత్రిశే
త్రగ్రావోద్ధరణోగ్రబాహుబలగర్వగ్రంథిలంకాధినా
థగ్రీవగ్రసనోజ్జ్వలాద్భుతభుగస్త్రస్తోమ వాతూలభు
గ్భుగ్రాజత్పటుశౌర్యవైభవ హృతాంభోధిప్రభుప్రాభవా.

క. భోద్రేక బ్రధ్నవచః
కద్రూభవభూరిభావుకప్రాభవ దై
త్యాద్రివరధ్వంస సద
యుద్ర కృపావీక్ష భానుకులహార్యక్షా! 585

హంసయానవృత్తఖడ్గబంధము —

దారితారిభూరిధైర్యధామధామభూరుహా
భారతీశవంద్యశౌరి భావ్యుదబ్జలోచనా

నారదస్తుతప్రభావ నవ్యమేఘసన్నిభా
భారతీశశాంకకీర్తిభా సుసూరిరంజనా ! 586

గద్య. ఇది శ్రీమత్కాదిరీనృసింహాకరుణాకటాక్షవీక్షణసమాగత కవితాధార పాలవేకరికులకలశాంభోనిధిసుధాకర తాడిగోళ్లకరియమాణిక్యనృపవార్యక్షపౌత్ర పవిత్రచరిత్ర కదురధరామండలాఖండల పుత్రవిద్వత్కవిరక్షణానుసంధాయక కదిరీపతినాయక ప్రణీతంబైన శుకసప్తతియను మహాప్రబంధంబునందు ద్వితీయాశ్వాసము.

శ్రీరస్తు.

# శుకసప్తతి

## తృతీయాశ్వాసము.

శ్రీజానకీమయూరీ
రాజన్మేఘాయితాంగ! రతిరాజశత
భ్రాజితసౌందర్యసుధా
రాజతగిరికీర్తిసాంద్ర రామనరేంద్రా! 1

తే. అవధరింపుము సకలరాజాధిరాజ
నతపదాంభోజుఁ డగుధర్మనందనునకు
సరసలౌకికవైదికాచారవిహిత
హితకథారమ్యుఁ డగుధౌమ్యుఁ డిట్టు లనియె. 2

తే. అటులు నిజగృహమున కేగి యబ్జవదన
పగలు గడవంగఁబడుటయుఁ బార్థివేంద్రు
కేళిగృహమున కరుగునవ్వేళఁ గాంచి
మరునియొకిరింత సంతోషభరిత యగుచు. 3

క. శుకకథ వినియెదె మఱి పొం
దికతో వటు నిల్పి తర్జనీనాసాయో
గకరణధురీణ మిది యని
యకలంకసుధావిధోక్తు లలరం బలికెన్. 4

క. ధర శాలివాహనుం డను
వరనాయకమౌళి పెనుప నలువై విభవా
కరము ప్రతిష్ఠానం బను
పుర మలరు న్వేల్పుతేనిప్రోలుం బోలన్. 5

క. అప్పురిఁ గుబేరకలిమికిఁ
దప్పులు ఘటియించు సోమదత్తుం డనుపే
రొప్పు నొకవైశ్యుఁ డలరుఁ గ
కుప్పటలిని గీర్తివల్లికోటులు ప్రాఁకన్. 6

సీ. నవరత్నములు సువర్ణమును వెండియును లో
హాంతరములు పటలాంశుకములు
గోవజవ్వాది కుంకుమపూవు పచ్చక
ప్పురముఁ బన్నీరుచెంబులుఁ బటీర
తరుఖండపటలి యందలపుఁ గొమ్ములు జల్లి
సవరము ల్పాదరసంబు జాజి
యింగువ లేలాలవంగము లోదపోఁ
కలును గోరోచనగంధకములు
తే. కొచ్చికుక్కలు మానిసికోఁతులరిది
పంచెవన్నెలచిలుకలు బహువిధముల
పారువాతిన్నె లిఁకమీఁద బలుక నేల
పొదలు వానింటఁ బులిజున్ను మొదలుగాఁగ. 7

క. ఈళియుఁ ముత్తెంగియు బం
గాళము పైగోవ మొదలుగాఁ బోదలెడుద్వీ
పాళిఁగలసరకు లాతని
కొలున దిగు మాటనిజముగలవాఁ డగుటన్. 8

శా. ఏయూరం దనయాపణంబు మఱియుంకేళిరి పేరైన నా
త్మాయత్తం బగువిత్త మేయడవియందైన న్నిజద్రవ్య మీ
చాయన్సంపద వృద్ధిఁబొంద ధనదస్పర్ధాళుఁడై నిల్పెఁబో[నన్.
యాయూరవ్యుఁడు గోట్లకుంబడగ లెన్నైనం బ్రమోదంబు

చ. వలసిన బేరము ల్దెలియవచ్చినవారలు వాదుగల్గువా
రలు తెగగుత్తగొల్లలును రత్నపరీక్షలవారు కార్యము
ల్గలిగిన యింగిలీషులముఖాములు చెంగట నుల్లసిల్లఁగాఁ
గొలువొసఁగు న్మహీశుగతిఁ గోమటి యాత్మగృహాంగణం
బునన్. 10

క. ఆతఁడు ధూర్తచకోర
ఖ్యాతంబగు నొక్కచిలుక నతులితగమనా
యాతేరితవిజ్ఞాన స
మాతులశేముషిఁ గృపాళుఁడై పోషించున్. 11

తే. అప్పురంబునఁ గామసేనాభిధాన
యైన వెలచాన మీఱు జయైకతాన
మీనకేతననలినప్రసూనశరస
మానతానూనవీక్షావితాన యొకతె. 12

ఉ. కారుమెఱుంగురాచిలుక కస్తురిపీణె పదాఱువన్నె బం
గారము నచ్చుకుప్పె తొలిగంబుర వెన్నెలలోని తేట సిం
గారపుదీవి లేనగవుగల్గిన చక్కెరకీలుబొమ్మ యొ
య్యారపుజీవగఱ్ఱ యన నచ్చెలి మెచ్చులు గాంచె నెంచఁగన్.

సీ. ప్రత్యక్షబాహాటపాంచాలనటనలు
గనుపట్టఁగాఁ బుస్తకములు చదువుఁ

గనుఁగొన్న రూపముచ్చున నొత్తినట్టులఁ
దళుకొత్త భావచిత్రములు వ్రాయు
నట్టువకాని యందముగాక వింతగాఁ
గోపులు గల్పించుకొనుచు నాడుఁ
జేరి తంబుర మీటి సారసుధాసూక్తిఁ
దేటలూరఁగ వింతపాటఁ బాడు
తే. జాతివార్తలు దొలఁక రసంబు గులుకఁ
గవిత రచియించుఁ గల్పించి కతలు నుడువు
మనసు గరఁగంగఁ దీయనిమాటలాడుఁ
జిలుకరౌతుకటారి యవ్వేలమిటారి. 14

సీ. పలుకుముద్దులకుఁ గోవెలజియ్యగాండ్రెల్లఁ
గుంటెనకాండ్ర వెన్వెంటఁబడఁగఁ
జనుజక్కవలు గన్న సన్న్యాసులైనను
దలవరివారితోఁ జెలిమిసేయఁ
దళుకుఁజూపులకు విద్వాంసులైనను నిజ
రామలతోడ రారాపొనర్పఁ
బొలుపున కాచార్యపురుషులైనను దమ
వేషభాషలమీఁద వెగటు పడఁగఁ
తే. దెఱపిగని చూచినట్టి పతివ్రతలును
నిజకులాచారవృత్తిపై నెటికె విఱువ
వింత యొయ్యారమెసఁగఁ గోవెలకుఁ బోయి
మరలి యింటికి వచ్చు నమ్మచ్చెకంటి. 15

చ. తొలఁకెడుతత్తఱంబువగతోఁ దొడనిగ్గు హిజారుమీఁద మే:
ట్రిలువడినొంటికట్టున ఘటించినచీరసగంబు మూఁపుపై

నలవడబోటి దట్టి మొదలైనవి తేఁ దిరుమంజనంపు వే
ళలు దఱితప్పెనంచు నవలా భయమందుచు నిల్లువెల్వడన్.

క. కోడుమెత్తుగోళను గుడికి
నడుచు న్వొలపడుచు నాభినామమునుం గ్రొ
మ్ముడిసొరు న్మడిచారు
న్వడిజాఱుంబైఁట వింతవగఁ గనుపింపన్. 17

సీ. తానున్న కేళికంతటికి గణాచారి
పెక్కుసుద్దులు ప్రోయు పెద్దబేరి
పేరుకోఁదగినట్టి యూరలేని యుటంకు
పరులబుద్ధులకుఁ జొప్పడనిమంకు
కల్లలు పచరించి గద్దించుటాటోటు
పూనియొక్కరి కీయలేని జూటు
కలహంబె కూడుగా మెలఁగెడుగయ్యాళి
నిష్ఠురత్వము సూపు నెఱకరాళి
తే. ఘెరజపుగట్టిజంత పాదూరిసంత
చలము సాధించు దిట్ట రోసాలపుట్ట
లోకములకెల్ల సూచి యల్లుంద్ర బూచి
యొంచఁగల యుచ్చమల్లి యయ్యింతితల్లి. 18

తే. దాని నుతియింపఁ దరమౌనె తాటకావ
ధూటితల్లియొ పూతనతోడఁబుట్టొ
శూర్పనఖమేనగోడలొ చూడ లంకి
ణీతనూజయొ యనఁగ వన్నియకు నెక్కె. 19

సీ. ఇరుగింటిదయ్యంబు పొరుగింటికినిగూబ
ఎదురింటివారల కెదురుచుక్క
వాడకుఁబగ యూరివారలతలనొప్పి
పెంపుడుకూఁతుండ్ర పెద్దపిడుగు
పరదేశులకుఁ బులి బాఁపలగాలంబు
యాచకకోటుల కాసవిఱుపు
దాసర్లమిత్తి సన్న్యాసులతెరబొమ్మ
జోగిజంగాలకు సొంటికొమ్ము
తే. పాఠకులకొట్టు నట్టువపాలియదురుఁ
గ్రోవి భరతంపుటయగారి గుండెదివులు
బట్టువాకట్టు బవనీలపాముకూన
యనఁగ విఖ్యాతిఁ గాంచు నాయాఁడుఁగూచి. 20

సీ. గూనివీఁ పనరాదు కోలమూతినిజాఁచుఁ
గొడిపెమో మనరాదు గొడఁగసాగు
బాకిమో మనరాదు పగసాటి బెదరించు
నొంటిపల్లనరాదు కంటగించు
నరవెండ్రు కనరాదు నాఁడెల్ల జగడించు
వాటుగా లనరాదు చేటుఁదెచ్చుఁ
జెవు దనఁగారాదు చేట యెత్తుకవచ్చు
గ్రుడ్డికన్ననరాదు గొట్టుసేయు
తే. వెట్టి యనరాదు పైఁబడి వెక్కిరించు
గామి దనరాదు మొగమున గంటువెట్టు
పెంకి యనరాదు వట్టిగుంపెనలుసేయు
ముద్ది యనరాదు గ్రుద్దు నయ్యొద్దు మొద్దు. 21

క. గడెతడవు వేసటలచే
సుడివడ కటు తనదు ప్రాంతసుద్దులు విన్నా
వడినిచ్చు నొక్కపుచ్చిన
యడగొంటుం బడుక క్రిందియాకులు రెండున్. 22

సీ. రమనేలినట్టి గురస్తునందు రదేమొ
నేలమిన్నులు గొల్వ నేర్చుటరుదె
మేనకాంగననంటుకాని మెత్తు రదేమొ
సృష్టికిఁ బ్రతిసృష్టి సేయుటరుదె
కడవఁబుట్టినవానిఁ గడునుతింతు రదేమొ
పాథోధిపుక్కిటఁబట్టుటరుదె
లంకఁగాల్చినవాని బింక మెంతురదేమొ
హెచ్చుమందులకొండఁ దెచ్చుటరుదె
తే. యనుచు మదితప్పితప్పి నీళ్లానిపూని
తొడిముదునల్లఁ జెక్కందగ్రఁగూడఁ బెట్టి
పట్టి తలనొవ్వ రవ్వగాఁ బవలు రేలు
వట్టిపగ్గెలు ప్రేలు నవ్వారజరఠ. 23

క. అది నెమ్మదివదలని చల
మొదవఁగఁ దనసుతకుఁ బైఁడి యొకనిద్దురకుం
పదివేలమాడ లీయక
కదియఁగ నీదెట్టి విటశిఖామణినైనన్. 24

క. ఆ కామసేననవబి
బ్బోకము గనుఁగొనుట మదనభూతావేశ
వ్యాకులితమానసాంబుజుఁ
డై కుందుచు సోమదత్తుఁ డతివిరహమునన్. 25

క. అక్కలికి కొనఁగవలసిన
రొక్కము పురహరుఁడు దానరూపము రతిగాఁ
జక్కెరవిలుతుఁడు వెఱపు
న్మొక్కలితన మెపుడుఁ దన్ను ముంపఁగ నుండెన్. 26

ఉ. అంతటనొక్కనాఁ డతఁడొయ్యారముమీఱఁగఁ గామసేనసే
కాంతమునందుఁ జేరి మనసారఁగఁ బుక్కిటివీఁడె మిచ్చి గి
ల్గింత లెసంగు కౌఁగిటి బిగింపుల నింపులనింపు పారువా
వింతరొదల్మొదంబునొదవించునటుల్కలఁగాంచి వేడుకన్.27

చ తనచెలికానితోఁ బసిఁడిదార్చక యేనల కామసేనతో
నెనసితి నిన్న నంచు వచియించిన నాతఁడు దానియింటికిఁ
జని మది నిల్పఁజాలక ప్రసంగవశంబున సోమదత్తుఁ డా
డినవచనంబు లెల్లఁ బ్రకటించినచో వెలముద్ది యుగ్రయై.

క. ఏ నెఱుఁగకుండ నాసుత
తో నెనయుట యెట్టు లిట్టిదుడుకులు గలవే
కానీ రొక్కం బీయక
పోనో చూచెదము తనప్రభుత్వం బనుచున్. 29

సీ. శ్లేష్మంబు కుత్తుకఁ జిట్టుబుట్టున కట్టు
కట్టును దగ్గు లగ్గలముఁగాఁగఁ
జన్నులు తలఁగడ సంచులవలె వెల్లి
పయ్యెద మీఁద జంపాల లూఁగ
చీదనరాలతోఁ జెరుఁగువాఁగడుపులో
బల్ల నల్లడలందుఁ దుల్లిపడఁగ

బుగ్గలాహిరియూటఁ బొడము వాసనతోడి
కంకినోటను జొంగ యంకురింపఁ

తే. దిరుకొళెములోనఁబడిన క్రోఁతియునుబోలె
వడఁకుకొంచును నెదుట నెవ్వారిఁ గన్న
గ్రుడ్లు మిడికించుచును గుడ్లగూబ రీతి
వేగఁ దనయిల్లు వెడలె నావృద్ధవేశ్య. 30

తే. అంతలోననె శాలివాహను దివాణ
మునకు నేగుటకై బంధుజనులు గొలువ
వచ్చునలసోమదత్తు నవ్వారవనిత
జనని వీక్షించి సందడి జడియ కరిగి. 31

తే. వెఱ్ఱి నీ రానుకతమున వెడలునట్టి
చొక్కుబోఁదట్టి యొకకన్ను వెక్కఁబెట్టి
దడిగఱువఁబోవు వేసిచందమునఁ బట్టి
పరుసమెచ్చఁగ నూరుజప్రముఖుఁ బలికె. 32

శా. అయ్యా యల్లుఁడ యెంతపెద్దఱికమయ్యా నిల్చిమాటాడనీ
వియ్యంబాలని సెట్టివా నెనరులే దీపట్ల నిక్కైన నీ, వియ్యా
లందఱి కేదిదిక్కు మఱి నీ వెన్వెంటనేవచ్చు మా, యయ్యా
ల్చెప్పరె నీకు మాకుఁ దగవీయాందాయమే కంటివో. 33

క. నలుగురిలో ని ట్లాపని
పలుకఁగఁ దగదైన వెఱ్ఱిపట్టినకతనం
దెలిపెద నీకే రోసము
గలిగిన బ్రతికితిమి మంచికార్యం బిదియున్. 34

క. ఇయ్యెడఁ గలిగిన రోవెల
యియ్యక నాకెఱుక లేక యిటు నే నింటం
దయ్యమువలె నుండఁగ మా
తొయ్యలితో నెట్లు కూడితో నే నెఱుఁగన్. 35

క. పైఁడేమి బ్రాఁతి యిదిగో
కేఁ డిచ్చెదు ముచ్చు వగల నెలఁత రమింపం
బోఁడిమి చెడదే మఱి బురి
కాఁడవుఁ దగ కొదవలే జగంబు లెఱుంగున్. 36

తే. నిన్న నే నన్ను మొఱఁగి నాచిన్నదాని
నక్కటా యోడరేవున నమ్మికొందు
వేమిటికొ జాఱవిడిచితి వింతెకాని
యంత దబ్బఱకాఁడ వీవాదొ కావో. 37

తే. మంచిమణులకు వెలఁ బొసఁగించువేళ
హెచ్చు వెలలకు సొమ్ముచేయించు చోట
నగరి జాలెలు నీయింట నిగిడియున్న
వింత మాకేల మారొక్క మిచ్చిపొమ్ము. 38

క. అన సోమదత్తుఁ డద్భుత
మున నచ్చట నిల్చి వెఱ్ఱిముద్దియ కలలో
నెనసితి నీదు తనూభవ
ననుపమరతి నింతెకాని యన్యమెఱుంగన్. 39

తే. అనిన నమ్ముద్దిమంచి దట్లైన నేమి
నాతనూభవవలన ననంగసౌఖ్య
మబ్బెఁగద నీకు నిదియు లేదన్న నందు
వర్థ మిప్పించి యవ్వాల నడుగువెట్టు. 40

క. అని రట్టుసేయ నచ్చటి
జనములు సొమ్మీయకునికి చనదని వగ దెం
చినదాని దోడుకొనిపో
యె నతం డింటికిని రొక్క మిచ్చెద నంచున్. 41

క. చని ధూర్తచకోరమునకుఁ
దనవృత్తాంతంబుఁ దెలుపఁ దత్కీరము న
వ్వి నిజంబుగఁ గెలిపించెద
నిను వెఱవకు మనియె వైశ్యనీరజగంధీ. 42

క. ఆవైశ్యునిఁ దత్కీరం
బేవిధి గెలిపింప వలయు నెఱిఁగింపఁగదే
నీవే జాణ వటన్నన్
భావించుచుఁ జిలుకతోఁ బ్రభావతి పలికెన్. 43

క. ఏలాగున గెలిపించెనొ
శాలిమెయిం బ్రహ్మాలోకపర్యంతము నే
నాలోచన యొనరించితిఁ
జాలదు నాహృదయ మిది నిజంబుగఁ దెలియన్. 44

వ. అనిన విని యవ్విహంగమపుంగవం బనంతరకథావిధానం
బిట్లని తెలుపం దొడంగె నవ్విధంబున నాధూర్తచకోరంబు
దత్తప్రతిజ్ఞం బైనవిత్తంబు సోమదత్తుని చేత మూటగట్టించి
దానికిం గట్టెదుర నొక్కనిలువుటద్దంబుఁ బెట్టించి పెద్ద
లతో నవ్వేలముద్దిం బిలిపించి దర్పణప్రతిబింబితార్థంబుఁ
గైకొనుమని పలికిన నచ్చటివారును స్వప్నదృష్టంబునకు
నిదియు సమానంబని నిర్ణయింప నప్పణ్యావృద్ధయు నగణ్యా

లజ్జానమ్రవదనయై సదనంబునకుం జనియెనని పల్కునవసరం
బునం బ్రభాతం బగుటయు. 45

క. అంతిపురంబున కరిగి ది
నాంతమున న్నృపతిఁ జేరి నరిగెడుతమితోఁ
కెంతకు వచ్చినకోమటి
యింతింగని చిలుకరాయఁ డిట్లని పలికెన్. 46

క. రమణీ యాధూర్తచకో
రముకథ యిఁకఁ గొంత కలదు రాజవియోగ
భ్రమమడఁచి తెచ్చికొన్నె
య్యముతోడుతనైన వినుమటంచుం బలికెన్. 47

క. ఆగతి నింటికిఁ జనియా
బోగము ముసలాపె యాత్మపుత్రికతోనా
జాగెల్ల దెలిపి పరిభవ
యోగంబున మదికి ఖేద మొదవఁగ నంతన్. 48

సీ. పుట్టలమ్మ యటన్నఁబో యెంతలేదను
సందివీరుల టన్న జాముగొబుగు
నెక్కలమ్మ యటన్న నొక్కటికొదవను
బోతురాజులటన్న బూతు నుడువు
ధర్మరాజు లటన్న దబ్బఱలే లిట్టుఁ
గంబమయ్య యటన్నఁ గ్రాసి యుమియు
గ్రామగంగ యటన్నఁ గాదామరో యను
దేవాదులన్న గద్దించి చూచు

తే. నిన్ని దేవళ్లఁ గొలిచి నేనేమిగంటి
పోయి పచ్చని పులుగాసిపులుఁగు చేత

మోసపోయితి ననికుందు మొనయుఖేద
మారట మొనర్ప విసివి యయ్యారిబసివి. 49

సీ. నట్టింట దేవళ్లు పెట్టెఁ బెట్టినతిన్నెఁ
గొట్టించి వెసఁ బందిగూడు చేసె
మెడనున్న పాదాలు విడిచి యొవ్వరిఁగన్న
మొరుగుతలారికి మురువు చేసె
ఖానలో దాఁచిన పట్టుపుట్టము చించి
పొదుగుడు కోళ్లకుఁ బొత్తిచేసె
దేవాదుల కడెంబు దిగిచి కమ్మతగాని
పట్టికానికి మొలకట్టుచేసెఁ

తే. గాటితేనికి మీఁదుగాఁ గట్టి యున్న
గట్టివరహాని వరహానిగాఁగఁ జూడఁ
గాడఁబోఁగూడ కొక్కమాటాడకుండ
గుండనికి రంగుబంగారు గోరుసేసె. 50

తే. అంతఁ దత్పుత్రి కీరమా యింతచేసె
దాని నంజుడు తినకున్న నేను పాని
కూఁతురనె యంచుఁ దల్లిని గుస్తరించి
మఱియు నవ్వార్త యూరెల్ల మఱవనిచ్చి. 51

క. వలసిన సతికే చిన్నెలు
గలవో యచ్చిన్నెలెల్లఁ గనుపించుచు న
వ్వెలవెలఁది సోమదత్తుని
వలకు న్లోఁపఱచి మేలువానిం జేసెన్. 52

తే. చేసి యొకనాఁడు మాయింటి చిలుక కతలు
చెప్పునందురు నామాట చిన్నఁబుచ్చ

కిపుడె తెప్పించరా దాని యెడను గలుగు
పొలుపు గనుఁగొని మరల నంపుదము గాని. 53

చ. అనవిని సోమదత్తుఁడు నిజాప్తులఁ బంచిన వారు దెచ్చినం
గనుఁగొని కామసేనయు వికాసపు మాటలుగా వచించి యిం
దును సరిలేక మించు నలధూర్త చకోరశుకాగ్రగణ్యముం
దనగృహసీమ మంచుకొని దబ్బఱ నెయ్యము నిబ్బరంబుగన్.

తే. కొన్ని దినములు చన రోషకుటిలహృదయ
వనజయై దీని మాంసంబు వండుమనుచుఁ
జిలుక నెవ్వరుఁ గనకుండఁ జేతికొసఁగ
బోనకత్తియ వెస పాకభూమి కరిగె. 55

మ. అపుడాధూర్తచకోరకీరవర మయ్యాపన్నహాంభోధి యే
నిపుణత్వంబున నీదఁగావలయు నీనేర్పెల్ల శోభిల్లఁగాఁ
జెపుమా చూతమటంచుఁ బల్కి తెలియం జింతింపఁగా నవ్వి
వైశ్యపయోజాస్యకుఁ జిల్క తక్కిన కథాంశం బిట్లు
తెల్పెం దగన్. 56

క. ఆరీతిఁ బాకగేహముఁ
జేరిన యావంటలక్క చిలుకం దఱుగం
గోరి పచనక్రియాచిం
తారతితో నీలకత్తి నలుగడ నెమకన్. 57

ఉ. అత్తఱిఁ దాని జూచి శుక మంగన యెంతటిపుణ్యమూర్తివో
బత్తిజనింప నాదుచెఱఁ బాపెదఁ గావున నిన్నువంటి య
త్యుత్తమకేను నేర్పెదు ప్రయోజన మున్నదె యైన నామనం
బుత్తలమందె నీకిటులయో జరయింతటి పాటొనర్చెనే. 58

క. ఏను త్రికాలం బెఱుఁగుదు
మానిని పదినాళ్లలో సముచితరేఖా
నూనవయి నిండు జవ్వన
మానంగా నీకు హేతు వున్నది సుమ్మీ. 59

వ. ఇంత యెఱింగిన నీ కీయపాయంబుఁ దప్పించుకొనరాదే యని యంటివేని యలంఘనీయంబగు విధివిధానం బిట్టి దని నిశ్చయించి యున్నదాన నది యట్లుండె నవయౌవనాపాదకంబగు నొక్కమంత్రంబు నా కభ్యాసం బైయుండు; నది నాతోడనె పోయెడుం గదా యను విచారంబు తీరకునికి నీకు నుపదేశించెద దానివలన నీకుఁ బ్రాయంబు వోదముట కడుగనేల నీవిచ్చినవారికిం గలదు కాలయాపనంబు సేయక యిచ్చోట గోమయంబున నలికి ముగ్గువెట్టు మనుటయు నావృద్ధ సంభ్రమాశ్చర్యానురుద్ధయై యచ్చిలుక తేని నచ్చట నునిచి తదుక్త ప్రయోజనంబులకుం బోయిన. 60

క. ఆధూర్త చకోరము గరు
దాదృక్పటపటనినాద మడరం బరదు
స్సాధంబై వరమానా
బాధత్వర మెఱయఁగా నభంబున కెగిరెన్. 61

తే. ఎగిరి చెంగట నీశానగృహములోనఁ
గూళ్లు పెట్టిన చిలుకలఁ గూడుకొనియె
దానిఁ గానక భయమంది బోనకత్తె
కార్కవాకవపాకపాకం బొనర్చె. 62

క. ఆకామసేన మదిఁ జిం
తాకలుషత మాని సోమదత్తునితో నే

లేకున్న తఱి బిడాలం
బాకీరముఁ బట్టి చంపె ననుచుం బొంకెన్. 63

క. అటుకనుక నేర్పుగలిగినఁ
గుటిలాలక నేఁడు నీవు కోరినపనికే
గుట తగు లేకుండినచో
నిటనుండియు మరలు మని శుకేంద్రుఁడు పలికెన్. 64

తే. అంతలోనన యరుణోదయంబు మించ
నా ప్రభావతి యంతఃపురాంతరమున
కరిగి యానాఁటి రేయి భూవరునిఁ జేర
నేగుచోఁ జిల్క యక్కల్కి కిట్టు లనియె. 65

తే. అతివ ధూర్తచకోరశుకావతంస
మంత చేసినఁ గామసేనాంబుజాత
గంధిఁ జెఱతు నటంచుఁ గంకణము గట్టి
నెట్లు చెఱపంగవలయు నీవెఱుఁగఁ జెప్పుమ 66

క. అని పలికి తెలియ నేరని
వనితామణిఁ జూచి కీరవల్లభుఁ డది దా
వినిపింపఁ దొడఁగె ననితర
జనితర సంస్తవ్యవచన సంభావ్యముగన్. 67

క. అరీతిఁ దలఁచి ధూర్త చ
కోరము తత్క్రియకు వేళఁ గోరుచు నుండఁగ
మారునిచెలిఁ జెనకెడు నొ
య్యారముగల కామసేన యంతటిభక్తిన్. 68

క. ఒకనాఁడు కోవెలకు నే
గి కపర్దికి మ్రొక్క గర్భగృహమునఁ దన్మా

త్రికి వెనుక డాగికొని యా
శుక మిట్లని పలికెఁ దద్వచోగతిగాఁగన్. 69

ఉ. మెచ్చితి నీదు భక్తికి సమిద్ధవిశుద్ధకళాభివృద్ధికిన్
దచ్చనగాదు నాపలుకు దప్పదు చొప్పడుఁ గాయసిద్ధి యే
నిచ్చెద నీవుఁ దల్లియు మఱెవ్వరితో నెఱిఁగింపఁ బోక యా
వచ్చుసరోజశాత్రవుని వారమునాఁ డిటు రందు వేడుకన్. 70

క. తొలునాఁడు బోదలై ని
శ్చలభక్తిం జోగులకును జంగాలకు మీ
యిలు చూఱవిడిచి యిటురా
వలయున్ వైష్ణవుల కొసఁగవల దేమైనన్. 71

క. వారు శివద్రోహులు గద
యీరసమున శైవమతము హెచ్చఁగ రా దం
చేరీతినైనఁ జెఱతురు
నారీమణి వారిమాట నమ్మకు మింకన్. 72

క. అని పల్క నాల్గుదిక్కులు
గనుఁగొని శంకరునిమాటగా నమ్మి కృపా
వననిధి హర త్రిభువనపా
వన ధీరస్వాంత యనుచు వర్ణించి వెసన్. 73

క. గుడివెడలి వైష్ణవులు గను
పడకుండఁగఁ జెలుల నరిగ పట్టుమటంచుం
బడఁతి తన యింటికడకున్
వడిఁ జని నిజజననిఁ బిలిచి నగుమొగ మలరన్. 74

క. హరుఁ డానతిచ్చినాఁ డె
వ్వరితోఁ జెప్పకుము సోమవారమునాఁ డి

ర్వరకు నెలప్రాయ మిచ్చుం
జరయు స్మృతిలేదు సంతసం బయ్యెఁగదా. 75

చ. అన విని వృద్ధవైశ్య పులకాన్వితయై నవయౌవనంబు నే
నెనసితి నేని యాపదుకటిల్లు మదీయము నీవు వేఱె యిం
టను బవళింపుమన్న జగడాలకు రాకుమె యూర నీవు నే
నునుగడియింపఁ జొచ్చినఁ దనూభవ గోడలు పైఁడిసేయమే.

సీ. ఇప్పుడే తెచ్చి నీ కిచ్చెదఁగాని యీ
తళుకుఁగమ్మలు నేనె తాల్చికొందు
నృపులచేఁ దెచ్చి నీకిచ్చెదఁగాని నీ
పెద్దముక్కఱ నేనె పెట్టికొందు
నృపునిచేఁ దెచ్చి నీకిచ్చెదఁగాని నీ
బొగడలజోడు నేఁ బూన్చికొందు
నెట్లైనఁ దెచ్చి నీకిచ్చెదఁగాని నీ
మట్టెలు నేఁగాళ్లఁ బెట్టికొందు

తే. నార నీవు గడించిన వనుచు నాకొ
సంగకుండిన మఱి నేను సంతరించు
సొమ్ము మీఁదట నీకీయఁ జూడు నాప్ర
తాప మని పల్కె యుత్సాహచాపలమున. 77

సీ. కుఱుచ నెరు ల్దువ్వికొని కొప్పు సవరించుఁ
బరువెత్తి కాటుక బరిణవెదకు
సొంపుతో నద్దంబుఁ జూచి పండ్లిగిలించుఁ
బడఁబోవుచును ముద్దునడలు నడచు
గోరంబుగా సారె గుంటకన్నులు ద్రిప్పుఁ
జూపఱ నగు నోరచూపుఁ జూచు

గరిడి కేఁగదనంచుఁ గాసె దాల్పఁగఁ బోవు
బాకినో రెగనెత్తి పాటపాడు
తే. నింటి కెవ్వారు వచ్చిన నెనయఁ దనకు
నదిగొఁ బైఁడీయ వచ్చి రటంచు లేని
బింక మెక్కించుకొని సారె బిగియునపుడె
ప్రాయ మేతెంచె నంచు నప్పణ్యావృద్ధ. 78
తే. ఇప్పు డెట్లున్న దాన మీ రేలచెప్ప
రార లెస్సాయె నని యొద్దివారిఁ దిట్టు
గుంపుగొని చూచువారలఁ గొట్టఁబూను
వెరఁగుపడి యింటిబిడ్డల వెక్కిరించు. 79
వ. ఇవ్విధంబున బహుప్రకారదుర్వికారంబులు మీఱఁగుమా
రిం జేరి. 80
క. ఏమో తెలుపఁగ వచ్చితి
భామా యీలోన మఱపుపాటిల్లెఁ గదే
యేమీ మఱవక తనకు
న్నేమంబును బ్రాయమిచ్చు శివుఁ డుండంగన్. 81
క. గడువీలో మన మేగతి
నడువన్వలె నేమి చెప్పినాఁడు శివుఁడు నీ
వడిగితివా లేదా తెలియం
బడుచువుగద నీకుఁ దెలియఁబడ దింతైనన్. 82
తే. పడుచవే గాకయుండినఁ బ్రాయ మిపుడె
యిమ్మనఁగరాదె సోమవార మ్మటంచు
గడు వాకటియేల యింతలోఁ గాలమేమొ
దేశమేమొ కదా యంచుఁ దెలియునటవె. 83

క. అనిన విని కామసేనా
వనజానన విన్నయట్టి వచనములెల్లన్
వినిపించిన నేమేమీ
యని యమ్ముదిజంత చింత యాకులపఱుపన్. 84

క. బ్రదుకెల్లఁ జక్కనగునని
మదినమ్మితిఁ గూఁతురా ప్రమాదము రాదే
తుది నిల్లు చూఱవిడిచిన
నిదియేమో మీఁదికార్య మెవ్వఁ డెఱుఁగున్. 85

తే. ఆశపడి బోదనైన నేనగుదుఁగాని
యింటిసొమ్మొక్క కాసైన నీయ నొకని
కొల్లనే జవ్వనంబు మొట్టో యిదెట్లు
తగదు నీమాట నే వినుదానఁ గాను. 86

క. అనఁ గామసేన యంతటి
పని రారాదమ్మ కుముదబాంధవధరుఁ డా
డినమాటకుఁ దప్పటవే
యని సమ్మతిపఱిచి నిర్భరాహ్లాదమునన్. 87

క. త్యాగధ్వజ మెత్తించి స
మాగతయాచకుల కీశ్వరార్పణ మనుచున్
భోగము చెలి ధనమెల్లం
బ్రోగులుగా నొసఁగె సకలము న్వినుతింపన్. 88

సీ. పట్టెనామంబుఁ గీడ్పఱిచి నూతనవిభూ
తిని త్రిపుండ్రంబులు దీర్పవచ్చు
ద్వయము పోఁబెట్టి శైవపురాణపద్యపా
ఠకల వేమాఱుఁ బఠింపవచ్చు

వనమాలికలు పాఱవైచి రుద్రాక్షపూ
సలపేరు లఱుత నెక్కొలుపవచ్చు
విష్ణుసంకీర్తన విడిచి శంకర హర
శబ్దము లుచ్చరించంగవచ్చుఁ
తే. గాని భుజములు కాయలు గాచి యున్న
తప్తముద్రలు మఱుపెట్టఁదరమె యనుచు
వైష్ణవు లభావవైరాగ్యవైభవంబుఁ
బొంద నది శైవుల కొసంగె భూరిధనము. 89

వ. ఇవ్విధంబుగా నిజాంశుకావశిష్టంబుగా గృహప్రముఖంబు లగుధనంబులు సకలభూషణంబులును ద్యాగంబుగావించి యమ్మించుఁబోఁడి జననీయుతంబుగాఁ బ్రతీక్షించుచు నయ్యం దువాసరంబు ప్రసన్నం బగుటయు. 90

చ. తిరుపతికొప్పు లందముగఁ దీర్చినబూడిదబొట్లు మంచి వే
ర్పఱిచిన మించునట్టి రుదురక్కలపేరులుఁ గావికోకలుఁ
హరశివశబ్దము ల్దగ మృగాంకకళాధరుగేహసీమకే
గిరి గుడిమేళము ల్వొదలఁ గిన్నరకంఠియుఁ దానితల్లియున్.

క. చని భావజారి సేవిం
చి నిజంబగుభక్తి నొంది చెంత వసింపం
గనుఁగొన వచ్చిరి బహుయో
జనదూరమునందుఁ గల్గు జనసంఘంబుల్. 92

తే. ఇవ్విధంబున భూజనులెల్లఁ జూడఁ
బ్రొద్దుకైవ్రాలుదాఁక నప్పొలఁతు లుండి
యేమొ సర్వేశ్వరుం డిట్లు తామసించె
ననుచుఁ జింతించుచున్న యయ్యవసరమున. 93

తే. గోపురములమీఁద ధూర్తచకోరకీర
మెక్కి ప్రజలార మీకేల తిక్కపట్టె
వీరిబగిసికి మఱి గారవించి హరుఁడు
కాయసిద్ధి యొసంగునే కల్ల గాక. 94

క. అని వారు తన్నుఁ దునుమం
బనుచుటయును వారికొంప చెఱచుటకై దే
వుని వెనుకనుండి తా నా
డినమాటకు వార లచ్చటికి వచ్చుటయున్. 95

క వినిపించిన నింతేనా
యని యందఱు నవ్వ లజ్జ నానతముఖులై
చని రవ్వేశ్యలు తచ్ఛుక
మునకుం గలనేర్పు నీకుఁ బొసఁగ న్వలయున్. 96

క. అనినఁ బ్రభావతి మది మిం
చిన వెఱఁగున నిన్నువంటి చిలుకలనేర్పు
ల్గననగునె యనుచు వేగుట
గనుఁగొని వెసఁ జనియెఁ గేళికాగృహమునకున్. 97

క. ఆనాఁటిరేయి బాలి
న్మానాయకమాళిఁ జేరఁబోయెదుతఱిన
మ్మానాయకాతిఁ జూచిప్ర
సూనాంబకతురగ మతులసూక్తిస్ఫురణన్. 98

క. వేసారక మద్వచనసు
ధాసారము మెచ్చనీకె తగుఁగావున నీ
వీసారి యొక్కకథ విను
మాసారిజయస్తనద్వయా యని పలికెన్. 99

## పదునెనిమిదవకథ.

క. కల దభ్రంకషకేతన
చలదభ్రం బైన నైమిశం బనుపుర ము
జ్జ్వలవిభ్రమపరిపూరిత
కలశుభ్రకరాననానికాయం బగుచున్. 100

క. రజకుఁ డొకఁ డప్పురంబునఁ
బ్రజ మెచ్చఁ దనర్చు వీరబంధుం డనఁగా
నిజవంశోచితధర్మ
ధ్వజమై తగుపాటి వైభవం బలరంగన్. 101

మ. బహిరభ్యంచితరాసభోత్కరముఖోద్ఘోరావఝాత్కారుత్కారం
బహరీశోదయకాలధౌతవసనాయాతాచ్యుతాళీర్వచో
బహుళం బాయతకుంభకంబు గిరికాబాధార్థమార్గాలమై
గృహ మొప్పు న్రజకాగ్రగణ్యునకు దూరీభూతదారిద్ర్యమై.

ఉ. వేళమె కోడికూఁత యగువేళలఁ జల్ది భుజించి బండ్లు గం
గాళము కూడునీరుచవుకారముఁదే విడియంపుఁ జొక్కుతో
మైలల మోపు వీఁపున నమర్చిన రేవుగుఱ్ఱాని నెక్కి వ
య్యాళిగఁ బోవు వాఁడు విమలాపతటాకసమీపభూమికిన్.

క. ఆవీరబంధువునకు
న్బావజభుజవిజయసాధనం బగునిల్లా
లై వెలయు నొక్కకోమలి
లావణ్యవరేణ్య యై కళావతి యనఁగన్. 104

చ. మినమిన లీను మేను నెఱమించుల కొం చెపుటంచుఁగమ్ములుం
గొనఁబగుముద్దుపోముసముకొన్న మెఱుంగులకల్లదండయుం
గనుఁగవఁ గల్గు తేఁటి రొయిడికంబును సందికడెంబు మించ న
వ్వనిత యువాంతరంగమృగవాగురరై మెలఁగుం గృహంబు
వన్. 105

తే ఆకళావతి నిజనాయకాల్పరతుల
నీగి మారవికారంబు హృదయ మన్య
పురుషసంభోగవాంఛతోఁ బొందుఁజేయఁ
దద్వశంవదరై నితాంతంబు మెలఁగు. 106

క. వెలవెట్టి వేఱకై కొన
పలదే కద యింటఁ బౌరవనితలచీర
ల్గలుగఁగ నందులలోపల
వలసిన యటువంటి వింతవన్నెలు చూపున్. 107

మ. పటసమ్మార్జనగీతరాసభచయప్రస్థానశబ్దంబులో
కృట నోర న్వొడలం బరున్న సతిసింగారంబు వీక్షించి నీ
విటు నిద్రింపు మటంచు లేచి చన నయ్యాజ్ఞాక్షి యవ్వేళనూ
రట చేయు న్మదనాస్త్రకోటులకు జారక్రీడలం బ్రోడరై. 108

చ. తన సరిచాకెత ల్తనకు దాపుగ వారలకెల్లఁ దాను గుం
టెనలు వహించుకొంచు నెఱటెక్కులు నిండు విడెంపు
చొక్కులు, మ్మనసుఁ గరంచు నేర్పువగమాటలు నేరని
తప్పుపాటలుం, గనఁబడ నవ్వధూటి పతికన్నులు మూసి
చరించు నిచ్చలున్. 109

క. సొగసుఁ గని దాని పెనిమిటి
మగటిమి రొయిఁగియును మాటిమాటికి వకటా

సిగపోయినఁ బోనిమ్మని
తగులుదు రుపనాథులాసుధాకరవదనన్. 110

సీ. మిహిరావలోకన మేటికి వీక్షణా
యాసదుర్గమదోష మడఁపకున్న
మృత్తికాస్నాన మేమిటికిఁ దదీయదే
హస్పృష్టికలుషాల నడఁపకున్నఁ
బమిపంచగవ్య మేపనికిఁ దదీయాధ
రాస్వాదనైర్మల్య మడఁపకున్న
వేలిమి యది యేల వింతఁగా దీనితో
భోగించు పాపంబు పోకయున్నఁ

తే. జటులగాయత్రి యేల తత్సంగమాది
నాంతదుష్కృతదోషంబు నడఁపకున్న
నిన్నియును నేటికని రజకేందువదన
వేదవిప్రులు తలఁతురు విదితముగను. 111

క. ఈరీతి మెలఁగుదాని యి
యాకముఁ గనియొక్కశూద్రుఁ డధ్యగుఁడు మహో
దారుఁడు చారణుఁ డనియెడు
పేరునఁ దగువాఁడు మదనభీతాత్మకుఁ డై. 112

క. చోరుని బుద్ధిది యైన
న్నారం బింటికడఁ దెలియఁ జని చూచెదఁగా
కీరమణి దారి యని యా
చారణుఁ డరిగెం దదీయసదనంబునకున్. 113

మ. చని కాంచెం గుసుమాక్షతంబు సదనాంచత్పానపాత్రంబు
ఖ్యాతివిలాసన్నసమున్నతాసనతదాసీనైకవృద్ధాక ము

థ్రినరాష్ట్రోదకరాతిసౌరభము మధ్యేకుండవిన్యస్తమ
గ్రనిచోదత్పరిమాణభాజనము నా కాదంబరీకుంభమున్.

వ. కనుఁగొని నితాంతోదకంబురు నిస్తుములంబు నగుట శాక్తే
యమతంబువారును బెద్దలమటుఁగున మెలంగు కురంగ
నయన లరుగుదేఱఁ దగిన మదిరామందిరం బని డెందం
బునం దలంచి నిజమనోవంచనాచుంచుచంచలలోచనాగ
మనంబుఁ గోరుచు నతఁడందుఁ బ్రచ్ఛన్నవేషంబున నుండె.

క. సివసత్తులును దలారులు
బవనీలు న్మాఱియు నాటపాటలవారుం
జవులు నుతించుచు మదిరా
సవముం గొని యొక్కఁ డొకఁడె జరగినపిదపన్. 116

సీ. ఇంటివా రెవ్వరో యొందు గాన మటంచు
నదిగొ కూర్చున్నదాయమ్మ యనుచు
నమ్మిక తాను గానక వచ్చితి నటంచు
నిది యెవ్వరుండెడి యిల్లటంచు
నంగడి కరుగుచో నరుదెంచితి నటంచు
వచ్చి జామయ్యెఁ బోవలయునంచు
నరిది బిడ్డలకు మందడుగవచ్చితి నంచు
నే నందులకు వచ్చినా నటంచుఁ

తే. జేరి రవ్వోళఁ దమముని చెఱఁగులందుఁ
గాసు దుడ్డును బంగారుపూస వెండి
తునక మొదలింటి చిఱువాఁడు గొనినదెల్లఁ
గొనుచు మగనాండ్రు తమకెల్ల గుట్టు మెఱయ. 117

తే. అట్టు లరుదెంచి తక్కువ యనుటగాని
దోసమాడుదురా యని యాసవంబు
మంచి దని యల్లవృద్ధ వర్ణించి లేఖ
లొసఁగి క్రోలిరి మైరేయ మోపినట్లు. 118

చ. కనుఁగవదోరగల్లుల వికారపుఁ జూపుల కోపు లానుతో
డనె దళమెక్కు నాలుక తడంబడుమాటల పచ్చితేఱ మో
మునఁ బనిలేనినవ్వుల సముజ్జ్వలచంద్రిక లామతింప న
వ్వానరుహాలోచన ల్పివము వచ్చినయందముఁ జూపి
రందఱున్. 119

తే. ఒకతె వృద్ధకు మధుమూల్య మొసఁగు టరయ
లేక కొమ్మని మఱియొక్కరూక యొసఁగె
నొకతె క్రోలియు మైరేయ మొల్ల లెక్క
మరల నిమ్మని దాని వేమరునుగనలె.

సీ. కసినికోఁతలు గోసి గారింతు రని బూతు
తెలియఁగా వదినెలఁ దిట్టువారుఁ
బురిఁ ఖాసి వేలు కాఁపురము సేయుద మన్న
వినఁ డని పతి దూఱి వనరువారుఁ
గడుపార మగనికే గంజిపోయ దటంచు
నత్త దుర్గుణ మెంచి యలరువారుఁ
దా నెవ్వతెయొ నన్నుఁ దఱిమి యీడ్వ నటంచుఁ
దోడికోడలిఁ జెడనాడువారుఁ
తే. గేరి యొకకొంద ఱాత్మల మీఱినట్టి
మాట లెల్లను మధుమదోన్మాదగరిమ

నలుక మెఱయంగ లక్ష్యసంప్రాప్తవీక్ష
ణాబ్జముల హాసవిన్యాస మమర మఱియు. 121

సీ. మగని నిద్దురపుచ్చి మఱివచ్చెద విచార
మడఁచి యింటికి నేగు మనియె నొకతె
నినుజూడఁగా నిఁకే నిలువలే నొకసారి
యటుచేరి నిల్వరా యనియె నొకతె
యమ్మ నేఁజెల్ల నయ్యాట మెందాఁక నే
నరిగెద విడువరా యనియె నొకతె
బలిమాలి నేనె పైఁబడు టింతియే కాని
యాలిపై దయచూడవనియె నొకతె

తే. యత్తవాకట్టుమంత్రంబు లడిగె నొకతె
విభుని జోకొట్టుమందులు వేఁడె నొకతె
మధువుచొక్కునఁ దేలి యామగువలందు
జారసాన్నిధ్య మపుడు సాక్షాత్కరింప. 122

క. ఈలాగున నాలాగున
లీలాలోలలగు నచటి లేమలతోఁ ద
త్కేళిం దగిలిన రజక వి
శాలేక్షణ వగలు గాంచి చారణుఁ డాత్మన్. 123

క. ఇది దాట్లమారి యగునని
పదపడి మఱునాఁడె యింటిపాటున మేకో
లొదవింపఁ దాపి యింటం
దుదగానని ప్రేమ దానితో రమియించెన్. 124

క. వింత లగు లాలనమ్ముల
సంతస మెసఁగించి మించు చారణరజనీ

కాంతునిసన్నిధి నపుడ
కాంతామణి మనసు చంద్రకాంతం బరుఱ్యెన్. 125

తే. అంత నయ్యింతి తప్పక యతనిఁ జూచి
యెంతనెఱజాణయో కాన నిట్టివాని
వీనిఁ బోసియరా దని మేనుమేను
నెనయఁ గూర్చుండి వానితో నిట్టు లనియె. 126

క. మగవాని నమ్మవచ్చునె
యగపడి తనకార్య మైనయందాఁక విరా
లిగదింతు రంత నెక్కడి
జగజోలి యటంచు నెరసి చనఁ జూతురుగా. 127

క. ఆఁటది వలచుట యరుదే
నాఁట న్మఱి వలచెనేని నాథుని బెనుపో
రాట మొనర్చినఁ గోసిన
గాటం బగుఁగాని యెడయఁగా లేదు చుమీ. 128

ఉ. అంత యెఱుంగనేర్చిన విటాగ్రణివౌ దటుగాకయున్న నా
యంతటిదానిఁబూని వెలయాలివలెం బతిమాలఁ జేయదే
యింతటిలోనె మీపురికి నేగక యిచ్చటఁ గొన్నినాళ్లు నా
చెంతనెయుండి నీవలపు చెల్లుఁబడిం గడతేర్పరా యిఁకన్.

క. మెచ్చుమునకు లేకుండిన
నిచ్చెద దిన మొక్కమాడ యిచ్చటి మఱినా
ముచ్చటలీ వీడేర్చినఁ
దచ్చనగా దేలమూలధనముం గరమున్. 130

తే. అనుచు మేకోలుగావించి యపుడెపోయి
తనగృహంబున గూటిలోఁ దలుపుమూలఁ

బిడతలో నాయకుఁడు దాఁచిపెట్టినట్టి
మాడ లర్పించి వానితోఁ గూడి మెలఁగె. 131

క. ఆవీరబంధుఁ డంతట
భూవరు వెనువెంట దండు పోవుటయు నిజే
చ్ఛావిధిఁ జారణుఁ గూడి క
ళావతి బహుభోగలీలలం దేలంగన్. 132

క. త్రోవనిటు వచ్చి వచ్చియు
నీవెలఁది స్త్రతులయందు నెనసినవాఁడం
బోవలయు నూరి కనుచుఁ గ
ళావతితోఁ జారణుం డలంఘ్యప్రేమన్. 133

తే. వచ్చి బహుకాల మయ్యె మావారిఁ జూడ
నూరు సేరంగవలయు నీయొద్దవాసి
పోవఁ గాళ్లాడ వికఁ నేమి బుద్ధి యాన
తీయవే యన్న బెగడి యయ్యిందువదన. 134

క. ఏమంటి వూరి కేగెద
వా మంచిది పోక నిలువవచ్చునె పొమ్మా
నామాటకు నే ననఁ గా
దీమిక్కిలిమాట లేల తెలిపెద వదియున్. 135

క. కాక నాయిూఁది తమి నీకుఁ గలిగెనేని
నీదువెంటనె పెట్టుకపోదు గరిత
నాత్మఁ గొంకుదువేని నీవరుగు మూరు
నెనసి నీవు సుఖంబుండు మింతెచాలు. 136

చ. అనుడు నతండు మోదమున కాదెద వింతియకాక నీవెవ
చ్చినఁ గనుసన్న నీపలుకుసేయుచునుండు జనంబు మెచ్చఁగా

నిను నతిచేత నుంచుకొని నేఁ బడిమార్గమునఁ గొన్నతొత్తు మ
ద్వనిత కలంచెనేని పెదవాదన పైవన యింత యేటికిన్.

తే. అనిన నంగీకరించి యయ్యంబుజాక్షి
యపుడె పైనంబు సంజోక లమరఁ జేసి
చారణుని వెంట నింటి విచార ముడిగి
చనియెఁ దొలికోడికూఁత ప్రొద్దునను లేచి. 138

వ. ఇవ్విధంబున నవ్వధూమణి యుపనాథాదీనరయి యరుగునెడఁ
దృతీయదిన ప్రయాణంబున. 139

సీ. పరికరోత్తరయుక్తపాథేయమును సజం
బీరమై యొకనాఁటి బియ్యమున్న
యసిమిలోఁ జలువ మాయక యుండ మడఁతవె
ట్టిన చల్లడము దుప్పటీరుమాలు
నారపుగాఁ బొలుపొందు నురగవల్లి దళంబు
పూగపూరితమైన పొరలతిత్తి
వ్రేలఁ బ్రతిఘనార్ద్రీకృతశంఖచూ
ర్ణంబైన లోహకరండకంబుఁ

తే. గాళ్ల బిడివాళ్లు నికటమార్గప్రపాన్న
రసనము స్వేదజనితమా రాగ మమర
నృపతిచే నంపకము గాంచి యిల్లుసేర
వచ్చె నాదారిఁ దన్మనోవల్లభుండు. 140

క. అపు డారజకాంగన యే
నెపమున బొంకంగవలయు నీయదిలోన
న్నృప మగని చూచి తెలియఁగ
జెప్పకతా తూచెదము నీదు శేముషిబలమున్. 141

క. అనినఁ బ్రభావతి శుకపతిఁ
గనుఁగొని యపు డెట్లు బొంకఁగావలె నంచు
న్ననునడిగితి విం తేకద
వినిపింపుము తెలియ నట్టివిధమని పలికెన్. 142

క. ఈకథ తెలియ నెఱుంగుదు
నాకొక పెద్దతిక యిచ్చినం గాదనరా
దేకద యైనను వినుమని
యాకీరం బనియె ననియతాదరగరిమన్. 143

శా. ఆరీతిం బతి చేరవచ్చుటయు నయ్యబ్జాక్షి వీక్షించి చిం
తారూఢం బగుభీతి దోఁచి దృఢధైర్యస్థైర్య యై వానికిఁ
న్నోరాడింప నశక్య మాకరణిఁ గందోయిం జలం బుబ్బిము
న్నీరై పాఱఁగ నేడ్చెఁ గమ్రకలకంఠీనాదభేదంబుగన్. 144

తే. ఏడ్వ నింతటి యపకార్య మేమి యనుచు
దిగులుపడి నిల్చుమగని నెమ్మొగముఁ జూచి
తెస్సవచ్చితి నినుఁబాయలేను వేగ
వచ్చెద నటంచుఁ బల్కెనవాఁడవయ్య. 145

క. మఱచితివె సుమ్ము శీఘ్రము
కఱతెంచెద ననుట యడుగువాసినచోన
క్కఱవాయ ననుట నిజమని
యెఱుఁగరుగా పతులనమ్మ నిందునిభాస్యల్. 146

చ. పతిపరభూమి కేగిన నపారమనోవ్యథఁ గుందిధైర్యవి
చ్యుతి దివసంబు లెన్నుకొనుచు న్నతులుందు కెఱుంగలేఁదె
కా, యతఁ డొకవన్నెలాఁడి మొగమంటి కనుంగొనుచు

న్వీరాళిచే, సతమని నమ్మియుండు కిది సాజమెకా మగవారి
కారయన్. 147

తే. మన్న పురుషుని చెడనాడు మగువ మీఁదఁ
బోయి పులుగానిపురువయి పుట్టుననుచు
బాఁపనమ్మలు చెప్పినపాట మేలె
యనుచు నేనుందు నిను దూఱుకొనఁగ వెఱచి. 148

తే. ఇవ్విధంబున నుండి యింకేమియందుఁ
గానికలఁ గంటి యటుమున్నుఁ గన్న యపుడె
యుగము గ్రుంగినయట్లైన నొల్లఁబోయి
నిలువఁగూడకయెన్నియెన్నికలొ పొడమె. 149

ఉ. ఆయన యొంటిగాఁడు వెలయాండ్రతగు ల్గలవాఁడు వాఁడి
మిం, బోయినచోట మాట పొఱపొచ్చెము సైఁపని రోస
గాఁడు గా, యీ యెడ నేమిపుట్టునొ సహింపఁగరాదు
విచార మంచు నా,థా యిఁక నేమి యేనగరి యైనను
బోయెదనంచుఁ గ్రక్కునన్. 150

శా. చూపట్టంగలదాన నొంటిమెయి నిచ్చోఁ బోవరాదంచు
నే, నీపుణ్యాత్మునితో డమర్చుకొని యిట్లేతేరఁగాఁ ద్రోవనే
నాపాలం గలదేవుఁ డీకరణిఁ జెంత న్నిల్పెఁగా నిన్నుఁ బే
ర్చే పెక్కేండ్లు సుఖమ్మున న్మనుము నాచిత్తంబురంజిల్లఁగన్.

తే. ప్రాణనాయక మదిదోషఁ బాపమునకు
మగడ వింటియు కాక నామదికిఁజూడఁ
దంద్రివైనను నీవీవ తమ్ముఁడయిన
నింక నెమ్మఁటికిని నిన్ను నెదయవెఱతు. 152

మ. అను నిల్లాలిని గౌఁగిటం బొదివి నెయ్యం బార నూరార్చి
య,వ్వనితం దోడ్కొని వచ్చి యందఱి నెగు ల్వారించి
తంచుం బ్రియం, బున నాచారణు వీడుకొల్పి తనగేముం
జేర నాతఁడు కా,మినియుం దానును నిట్టినేర్పువలెఁ
జొప్పా నీకుఁ గోకస్తనీ. 153

తే. అనుచుఁ గీరంబు వల్కె వైశ్యాంబుజాత
గంధి నివ్వెఱపడి యదిగాక జంత
యని ప్రమోదించి యరుణోదయంబుఁ గాంచి
యరిగె శశికాంత బద్ధశుద్ధాంతమునకు. 154

క. ఆమాపు వలపుత్రోపున
ధామాపుష్పాస్త్ర భూమిపతిఁ జేరుటకా
రామ యరుదేర శుకము సు
ధామయమధురోక్తి నద్భుతంబుగఁ బలికెన్. 155

పంచదశోత్తరశతతమ కథ

క. కనకాంబర కనకాంబరి
యనఁగా నొకపురము గలదు హర్మ్యాగ్రవినూ
తనహరిమణిఘృణితిమిరో
జ్జనితరహఃకేళిసౌధజాలం బగుచున్. 156

తే. ఆపురం బేలు నీలవాహనుఁ డనంగ
రిపుతమోహేళి యగు నొక్కనృపతిమౌళి
యతని చెంగట ధీరుఁ డనంగ బిరుదు
నిండు మాష్టీఁడు నెగడు మన్నీలు వొగడ. 157

సీ. తలపాగపౌరమీఁద జెలఁగెడునాయుధా
ర్పనసల్పినట్టి దాసనపుఁబూవు
నడుమచే గొలుసును దొడపుఁగత్తియుఁ బూల
బిరుదొందు కుడికేలఁ బెద్దకత్తి
దట్టితోఁజెక్కు నిద్దావంకి కుసుమ పూ
వన్నియ దుప్పటివల్లెవాటు
భుజములు విరులచేఁ బూజించు బోడిక
ల్లురువైన ముందరి బిరుదుడవిణ
తే. దండహాంవీరతలగుండు గండ యనుచు
బద్యము పఠించు జీతంబు బంట్లుఁ జూడ
మూఁగికొను పౌరజనులగుంపులుఁ జెలంగ
నతఁడు దొరకొల్వు చేసి గేహమున కరుగు. 158

క. ఇల్లిల నడచు నాతని
యిల్లాలు దనర్చు నొకతె హేమాంగి యన
న్వల్లభుని కన్న దీనికిఁ
జిల్లరవిద్యలకు బిరుదు చెల్లు ననంగన్. 159

తే. పరభయంకరబిరుద విస్ఫురితుఁడైన
కాంతు నయ్యిందుముఖి తన కాలిక్రింది
కసవుగా నెంచు వెడమాయగప్పి జార
ధవులమాటలు వడఁకి యాదలధరించు. 160

చ. పతి యతిశౌర్య మొంచి యుపభర్తరతాప్తికిఁ జేరకున్న న
చ్చ్యుతమగు ధైర్య మిచ్చుచు నహో మగవాఁడ వటంచు
నెట్లు ఫుట్టితి వీక నేమి తద్భుజపటిష్ఠతలోన లోటార మింతె
నీ,వతనికిఁ గొంక నేలని భయస్థితిమాంచి రమించుఁ దద్రతిన్.

క. ధవునకు నుపభర్తకు భాం
ధవము ఘటియించు జారుదండనె యాత్మీ
యవివేకవర్తనంబులు
చెవికింపులు గాఁగ మగనిచేఁ బొగడించున్. 162

తే. ఇవ్విధంబునఁ దనపోక లెఱుఁగనీక
మగనిబోకొట్టి నెరివచ్చి సొగసుకెట్టి
వాడలోఁ గూడు జారులవల్లెత్రాఁడు
చెలువున మెలంగు నక్కొమ్మ సొలపుగ్రమ్మ. 163

క. అంతటఁ బెఱరాణువ హాను
మంతుం దనుపేరఁ బరఁగు మాస్టిని మదా
క్రాంతుని గెలిచెద నని నిజ
కాంతుఁడు చనఁ దోడుసు మాలెఁగద యిపుడనుచున్. 164

తే. అలరి హేమాంగి పతివచ్చునంతలోన
వలచి వలపింపనేర్చు జవ్వనపు వన్నె
కానితోఁ గూడి కడలేనికాంక్షదీర్చి
కొనియెద నటంచు మదినెంచుకొనుచునుండ 165

ఉ. ఆపురి నొక్కజెట్టి గలఁ డన్యవధూమధురాధరామృతే
చ్ఛాపరతంత్రుఁ డొక్కదివసంబున వీథిఁ జరించువేళ వాఁ
డాపువుఁబోఁడిఁ జూచి విరహాతురుఁడై తన సర్వశక్తు లుం
జూపియు దానిగర్వఁపునుచుక్కలు గాంచిరిరంసమించఁగన్.

తే. అర్కవాసరమందు నయ్యంబుజాక్షి
నడచులతికె వామపదముంచు పుడమిమీఁది

యినుము గైకొని తనయింటికేఁగి ప్రొద్దు
గ్రుంకునందాఁక వేగి నెక్కొన్న బాళి. 167

క. తనపడుకటిల్లు గోమయ
మున నించుక యలికి మీఁద మునుదాఁ గొని తె
చ్చినయినుము నించి పయిన
వ్వనితామణి రూప మొనర వ్రాసినవాఁడై. 168

తే. చుట్టు యంత్రంబు లిఖయించి శుద్ధహృదయ
పద్ముఁడు దిగంబరుండు దిగ్బంధనిపుణుఁ
డగుచు నర్చించి ధూపదీపాదు లొసఁగి
కోడి బలియిచ్చి కూర్చుండి గురుని దలఁచి. 169

క. మన మేకాగ్రముగా మో
హనమంత్ర జపం బొనర్చి యర్ఘ్యము లొసఁగన్
గనఁబడియె నప్పుడే మో
హినినవ్యప్రథమరస విజృంభణవృత్తిన్. 170

చ. కనఁబడి కొప్పుపీడ వలిగబ్బిచనుంగవ పైఁట జాఱ బూ
సిననెఱతావి గందవొడి చిందఁగ నందెలు మ్రోయ దీర్ఘలో
చనరుచితోడ వీరమణి జగ్గన వేఁడుచు ముద్దువెట్టుకోఁ
జనుటయు నిర్వికారమతిఁ జాగిలిమ్రొక్కి యతండు నిల్చినన్.

క. మెచ్చితి నీకోరిన సతిఁ
దెచ్చెదఁ దంత్రంబు కడమ దీర్చుము వెస నీ
విచ్చట నని మోహిని చన
హెచ్చిన మోహమున మల్లుఁ డింపుజనింపన్. 172

క. మకరాంక పంకజాతాం
బక యని యంత్రంబుఁ దుడిచి భక్తి మెయిం ద

త్పికతోత్కారంబు నవఘుట
శకలంబున నునిచి లేచు సమయము నందున్. 173

మ. ఎనసెం దాప మిదేమొ యంచుఁ బొగులన్ హేమాంగిపై
నంత మోహిని యావేళ మొనర్చి తెచ్చి నిలుపన్ హే
రాళ మహాబాలి నవ్వనితం జూచి యతండు తద్రతిసని
ర్వాచ్యైక సౌఖ్యంబుఁ జెం, దిన యాపిమ్మట నమ్మిటారి మది
నెంతే తెల్విసంధిల్లఁగన్. 174

ఉ. ఎన్నఁడు వీని పొందెఱుఁగ నేగతి వచ్చితి వచ్చుమాత్రమా
క్రొన్ననవింటివాని యొలగోలు దురం బొనరించి డస్సిన
ట్లున్నది మేనిదేమిగతమో యెటులైన నిఁకేమి వీనిఁబైఁ
కొన్న మనంబుఁ ద్రిప్ప నొనఁగూడునె యున్నది చాలు
నిత్తఱిన్. 175

క. తను ముంచినది సముద్రం
బన వినమే రూపవంతుఁ డైనం గాకుం
డిన నామదిగరఁచెన్నె
ర్చిన యప్పుడె యితఁడు నాకుఁ జిత్తజుఁ డరయన్. 176

తే. అని ప్రమోదించి తనహృదయంబుఁ దెలిపి
వాని డెందంబు దెలిసి యవ్వనితతలఁపు
లేమి సేకుఱుటకు బాసలిచ్చి వాని
మొగము వీక్షించి పలుకు నమ్ముద్దుగుమ్మ. 177

క. ఇచ్చటికే రారా దీ
వచ్చుటి కెపుడైనఁగాని యరుదెంచెదు లే
వచ్చునపవాద యంతటఁ
బొచ్చెము లేవట్టి మోహమున కెడఁగలుగున్. 178

తే. కాన సిగనొక్క చిఱుగంటఁ గట్టికొన్న
వాఁడ వగుచును వాఁకిట వచ్చి నిలిచి
గంట మోరయింపు విని యేను గడియవచ్చి
తలుపుఁ దెఱచెద నిమ్మాటఁ దప్పవలదు. 179

చ. అని సమయం బొనర్చి వికచాంబుజలోచన యింటికేఁగ నా
యన దినముం దదీయ వచనాదృతి నాగలిఁ జేరి తద్రతిం
దనరుచునుండు నంతనొకనాఁ డినబింబము పశ్చిమాంబుధిన్
మునిఁగినఁ జీఁకటుల్ నిజసముద్ధతిఁ జూపెడువేళ వేడుకన్.

క. ఆ హేమాంగి నిజాలయ
దేహళి నిలుచున్నచో నతిక్షుద్బాధా
మోహితుఁ డొక తెఱువరి దృఢ
బాహుం డనువాఁడు భుక్తిపరతంత్రుం డై. 181

తే. మాడ యిచ్చెద నన్నచోఁ గూడు వెట్ట
రింత పచనస్థలంబైన నీయ రిట్టి
మాలకొంపకు వచ్చితి మాఱులేక
గంజివోయుదురే యిందుఁ గలుగువారు. 182

క. ఇలు నెత్తిఁగట్టుకొని పోఁ
గలుగుదురే దివికిఁ దాము గడపటఁ బొరుగూ
రులవెంటఁ జనరె యపుడీ
యలమట వాటిల్లదే దయాస్థితివలదే. 183

క. మగవారు కఠినహృదయులు
మగువలు నాఁకొన్న వారి మాటలకు మనం
బు గరంగు నిందు రిచ్చటి
జగజంతలు మగలకన్నఁ జట్రాళ్లు సుమా 184

తే. మంచి దధికారి నగుచు నమ్మనుజవిభుని
గొలిచియైనను గొంపలు గూల్పకున్న
సద్ద సేయుదు రే యంచుఁ జనెడువానిఁ
గాంచి హేమాంగి ప్రొద్దుపోకలకుఁ బిలిచి. 185

క. ఏమోయి యేల దూతెద
వీమాడ్కిం బురమువారి నెల్లను నీ పే
రే మెచ్చుట నుండుదు వీ
గ్రామంబున కరుగు దేఁటఁ గారణ మేమో 186

వ. అన నప్పలుకులకుఁ జంద్రికాసక్త చకోరకంబునుంబోలెఁ దిరిగి తత్సమీపంబున కరిగి యోపుణ్యాత్మురాల నీవైన నాదరించి మంచిమాటాడితివి గదా యిదియె నాకుం బరమ లాభంబు మధురాపురంబు నాకాణయాచికాఁపురంబు తామరతంపర మదీయగృహంబు శ్రీధాన్యకటకంబు మదన్వయంబున కాకరంబు కంబుధరపాదాంబురుహంబు వేదల తాలవాలంబు నగు శేషశైలంబున కరిగి క్రమ్మఱి వచ్చువాఁడఁ బ్రొద్దుగాని ప్రొద్దున నీయూరిం జేరి నెప్పెలుంగ మిం జేసి యన్నవిక్రయపరాయణాయతనంబులుం గానక యాఁకటఁ గటకటంబడి గ్రాసంబు వేఁడినఁ జెడుపురువునుం బోలె విదలించువార లేగాని యాయాసం బెఱింగి రమ్మను వారు లేరు మాడలుండినంత గూడు గాదుగదా వలసిన పదార్థంబుఁ దెచ్చియిచ్చెదఁ బాకం బొనర్చి పెట్టిన నీకుల కోట్లకుఁ బుణ్యంబయ్యెడు నని నుడివి యెడనెడ నప్పదంతి యల్పస్వరంబున నిజనేయః ప్రమాణాదు లడుగుట వలనను మందమందంబుగా భాషించుమనుటవలనను గొంతకొంత

సందియంబు వొడమిన నడంచికొని తదాసీతుండై గృహం
బుఁ బ్రవేశించి దీపప్రభాధగద్ధగాయమానం బగు తదీయ
శరీరంబును ననన్యసంచారంబునుం గని దానియందు నిజ
భార్యానిర్విశేషంబు దోఁపఁ జూచుచున్న నక్కురంగనయన
డెందంబు గరంగిన దాని తెఱంగున మిడిసిపడు కోడె
కేడిసల పసం గులుకు బెళుకు చూపులు కొన్ని వానినెమ్మే
నం గ్రుమ్మరించి కల్పితక్రీడాభరంబు లీడుజోడాడ నతని
కిట్లనియె. 187

తే. ఏమి యమరింతు వన్ని నాయింట నిండి
యున్న విప్పుడ యమరింతు నోపననక
వండి పెట్టెదఁ బొమ్మన్న వాఁడు వట్టి
వేడుక జనింపఁగాఁ బణ్యవీథి కరిగి. 188

ఉ. కూరలు సన్నబియ్యమును గ్రుడ్డులకోళ్లను జింతపండు సం
భారము లుప్పు నెయ్యొలుపుఁబప్పు మొదల్గొని తెచ్చి యన్ని
యు, న్వేఱుగ నింటిలో నులుపనించినకైవడి నుంచె లేఁతన
వ్వారఁగ నవ్వధూమణి రయంబునఁ బాక మొనర్చి యంత
టన్. 189

క. మామా యిన్నియుఁ దెచ్చితి
తేమానమిదేల వేగుదీపమువలదా
యాముదము దెమ్ము పొమ్మన
నామందవిచారుఁ దప్పు డంగడి కరిగెన్. 190

తే. అరుగ హేమాంగి యిది వీని కారగింపు
సేయఁగా నేమిగలదు మాశెట్టి కిడుట

కార్యమని యెంచి బోనంపుఁ గడవనించి
యంతలోవచ్చు దృఢబాహువంచెంత కరిగి. 191

మ. అకటా యీయెడ నీకువండియిడఁ బుణ్యస్త్రీలు లేరైరె యే
టికి నాయింటికిఁ దెచ్చితన్న యుఁ జెనంటిం దోషి నేనంచు నిం
చుక శంకింపక హస్తము ల్విసికికొంచుం గించిదానమ్రమ
స్తకయై నిస్తులకైతవంబు పచరింప న్వాఁడు నిర్విణ్ణుఁడై.

క. ఇదియేమి బెడదవచ్చెనొ
గద యని పలుమాఱు వేఁడఁగాఁ గొదుకుచు న
మ్మదవతి యే నేమని చె
ప్పుదు నింతకుమున్ను పొరుగుపొలఁతుక నాతోన్. 193

క. తనమగనికిఁ దనకును నడ
చిన జగడముఁ జెప్పఁగా విచిత్రంబని యే
వినుచుంటి నంత వేఁపులు
తినిరొ న్నీమాఱు వండి దించినదెల్లన్. 194

తే. అనుడు నాతండు తత్సంగమాసఁ జేసి
యెంతలే దింతెకద దీనికేల వగవ
నని యవాగుజలంబుల నధికజాత
రాగ్ని వారించి తరల కట్టాడుటయును. 195

చ. కనుఁగొని వీఁడునిల్చె నిదిగాదని యెంచి యసహ్యరోషక
ల్పన మొనరించి యవ్వికచపంకజలోచన పొంత యుందు ర
మ్మనుటయు నిల్లుసేకొనెద వద్దిర మత్పతి వచ్చువేళ నీ
కినుకలు సాగవిచ్చట జగేయన నాతఁడు భీతచిత్తుఁడై. 196

తే. లెప్ప లెఱువాటుగొట్టితి లెమ్మటంచు
గ్రుడ్లుకొలఁదిగఁ గన్నీరుఁ గ్రుక్కికొనుచుఁ

దగినమాటకు నోరేది దానియిల్లు
వెడలె రఘురాముతమ్ముని బిలిచికొనుచు. 197

వ. అట్లు వెడలి యతండు. 198

సీ. కంబళాక్రాంతితక్షోభాగసవిధంబు
జేరువారలతోడఁ బోరువారు
నిజదేహబహువర్ణనీయవిచిత్రము
ల్చెవులొగ్గువారితోఁ జెప్పువారు
నాగామిదివసగమ్యాపురాధ్వపరిమాణ
మదనెఱింగినవారినడుగువారు
క్షీరవిక్రయపరాభీరనారీకోటి
తోడ నవ్వులబేర మాడువారు
తే. నగ్గిగొనితెచ్చి రథ్యాతృణాళివైచి
శీమలిమిరోద్ధతికిఁ బ్రతీక్షించువారు
నైన నానావనీసమాయాతపథికు
లమర గనుపట్టు రచ్చకొట్టమునకరిగె. 199

తే. ఏగి తత్తత్పథికుల నదెవ్వ రనుచుఁ
దెలిసికొన నేనయా పరదేశి ననుచు
నచట శయనించి తనమోస మాత్మనెంచి
యుసురుసు రటంచుఁ బొరలాడుచుండె నంత 200

తే. తత్సమీపంబునను ఘోరదారుయంత్ర
సక్తపదుఁ డొక్కఁ డారసి జార యొన్ని
కాఁపురంబులు గూల్చితో కద యటంచుఁ
బలుక నావంటివాఁ డిందుఁ గలిగె ననుచు. 201

ఉ. ఆదృఢబాహుఁ డొయ్యనఁ దదగ్రగతుండయి పిన్నవాఁడ నీ
కీదెస యేల వచ్చెఁ బురి నెవ్వరివాఁడవు తెల్పుమంచు న
త్యాదృతి పీడెమిచ్చిన నతం డిదె చెంగటిశూద్రవీథిలో
నైదువయింట యొక్క కులటాంగనయున్నది పాపమూర్తియై

తే. దానితో నొక్క జగజెట్టి తగిలియుండు
వాని కుడిగంపువాఁడనై యేను గొలిచి
యుండు నది సైఁపలేక నేఁడొక్కరుచ్చుఁ
దనము నామీఁద మోపినంతనె తలార్లు. 203

క. వినవచ్చి దొంగగా యని
యొనరఁగ నిట బొందకొయ్య నుంచిరి కన్నే
గినవెనుకఁ దెలిసికొని య
చ్చని నను బొమ్మందు రింతె యది యట్లుండెన్. 204

తే. అయ్య మీరెవ్వరననాతఁ డాత్మవృత్త
మంతయును దెల్పఁ జేఁజేత నప్పళించి
నవ్వి యాపిల్లబంటు నానలినవదన
సుమ్ము నన్నింత చేసె నసూయచేత. 205

క. నీవేల తగిలితయ్యో
బావా యిఁక నేమి యొకయుపాయము వినుమా
నీవాంఛదీరు భోజన
మావనరుహగంధి రతియు నబ్బెడు నీకున్. 206

చ. ఇది సిగవంటఁ గట్టుకొని యేగి తదీయగృహంబు మ్రోల నీ
వెదభయ మింతలేక మొరయింపుము జెట్టియు నిట్లుసేయఁగఁ
బ్ద, త్పదలియొనర్చు విచ్చకముఁ జూడు మటం చొక గంట

యిచ్చినం, బొదలి తదుత్తరీతి నటపోయి వెసఁ దృఢ
భావుఁ డయ్యెడన్. 207

తే. గంటమొరయింప నవ్వాలుగంటి తలుపు
తెఱచి తోకొనిపోయి మందిరములోన
నునిచి నీకడఁగోరి నేఁడొక్కపథికు
మన్నిగొంటి నటంచుఁ బ్రేమంబు నిగుడ. 208

క. అనఁటాకున నన్నము శా
కనికాయం బునుపఁ బాపి కట్టడికానా
యనుచు భుజియించి దీపం
బునుపమిఁ దన తెఱఁగు తెలియకుండఁగ నంతన్. 209

క. రమణీయశయ్యపైఁ ద
త్కమలేక్షణఁ గూడి మదనకదనక్రీడా
త్యమితానందముఁ జెందెం
దమిదీఱఁగ బఁటువానిధర్మం బనుచున్. 210

ఉ. అంతట మల్లవర్యుఁడు లతాంతకృపాణనితాంతమర్దిత
స్వాంతతవచ్చి నిల్చి తలవాకిట ఘుంటిక మ్రోయఁజేయ న
య్యింతి యిదేమొ యంచు నొకయించుక చింతవహించి త
ద్వ్యథం, బంతయుఁ గాంచి నిన్నెఱుఁగనా యనుచుం దృఢ
భావుతో ననున్. 211

తే. మంచి దెవ్వనిచేతనో మర్మ మెఱిఁగి
వచ్చి తందులకేమి నీవాంఛ దీఱ
పెట్టి యరుదెంచె వానికోకొట్టి నిన్ను
బనుతు నందాక నట్టుకపై వసించు. 212

క. కదలకు మచ్చుట పాము
న్నది యందు రటంచు వాని నట్లుంచి రయం
బొదవ న్వాకిలి దెఱచిన
మదియలరం జెట్టి కేళిమందిర మెనసెన్. 213

తే. అంతలో నేమిచెప్పుదు నట్టియవుడె
వచ్చె హనుమంతగర్వదుర్వారశౌర్యుఁ
డైన రణధీరుఁ డేతెంచి యధికహర్ష
మెనయ వాకిలి దెఱవ నవ్వనితఁ బిలువ. 214

క. గుండె పటుక్కున వచ్చె వి
భుండిఁక నెట్లనుచు మల్లపుంగవుఁ బధికుం
డుండెడునట్టుకపై వాఁ
డొండొరులం గానకుండ నునిచి వినీతిన్. 215

తే. గడియ సడలించి కన్నీటఁ గాళ్లుకడిగి
కొమ్మ కౌఁగిటఁ గదియించి కుస్తరించి
పడుకయింటికి నరిగి దీపంబుఁ బెట్టు
మని నిజోదంత మాద్యంతమును వచించి. 216

చ. తనభుజశక్తి మెచ్చి సముదారత నచ్చటి భూమిభర్త యి
చ్చినధన మెల్లఁ జూపి యిది చేరుటఁ జూడఁగ దీనివంకఁ జూ
మ్మని వివరించి దెల్పుటకు నయ్యెఱదుస్సి కృపాణిఁ గేలఁగై
కొని ఝళిపించినం గడు దిగుల్పడి యాతనిదిక్కుఁ జూచుచున్.

క. అట్టుకపైఁ దగు తేఱువరి
కెట్టియుఁ దముఁ జూచె నేమొ చేతం గరవా
ల్పట్టినని తలఁచి తత్తఱ
ముట్టిపడం డిగ్గనుతికి యురువడిఁ బఱవన్ 218

తే. అపుడు సందియమంది రోషార్తుఁడైన
పురుషుతో నది యేలీలఁ బొంకవలయుఁ
బలుకుమనినఁ బ్రభావతీపంకజాక్షి
కేటపడ నీవ యిదియును దెలుపుమనిన. 219

తే. చిలుక యిట్లను నప్పుడ చ్చెలువ మోస
కారిపెనిమిటి యోవన్నెకారిమగఁడ
యేల చూపితివిప్పుడ యీధనంబు
ధనపిశాచంబులివి యథార్థమ్ము సుమ్ము. 220

క. ధనముపిశాచులు ఘంటా
ధ్వనితోఁ గాచుకొనియుండు ధనమన వినమే
కనుఁగొంటిమి గద గంటలు
చనునే బలివెట్ట కర్థచయ మిలుచేర్పన్. 221

తే. ఇంకనైనను బలిదెచ్చి యీయకున్నఁ
బోసఁగదని పల్క నతఁడు కాఁబోలుననుచుఁ
గాళ్లు నొప్పియుఁ జూడక కాఁపుటింటఁ
గోడిఁ గొనితెచ్చి బలిపెట్టి కోర్కెఁ జెందె. 222

చ. అని తెలుపం బ్రభావతి యయారె కథాస్థితియంచు మెచ్చి య
య్యనుఁడు సురేంద్రదిక్కుధర మెక్కుటఁ గేలినిశాంతసీమకుం
జని తమినాఁటిరేయి నృపచంద్రుని జేరఁగఁగోరి యేగుదెం
చినఁ గని దానితోఁ బలుకుఁ జిల్కమరందరసంబు చిల్కఁగన్.

వ. ప్రభావతీనిజవదనవక్తవ్యవార్తావిశేషంబు పరులచేతం బలి
కించి తనయందు నీషద్దోషంబు లేకుండం జేసిన బాలసరస్వతీ
నామధేయ యగునమాత్యనందనకుం గలయనివాక్యప్రభా
వంబు నీకుం గలిగినంగాని యొప్పని యిప్పనికిం బోవుట

ముప్పుఁగదా యనిన నప్పడంతి తప్పక కనుంగొన నప్పుత
త్రిగోత్రారి యిట్లని చెప్పందొడంగె. 224

## —— ఇరువదియవకథ. ——

ఉ. ఉజ్జయినీపురంబు మెఱయు న్మణిహర్మ్యశిఖావిహారిరో
చిజ్జనమొక్కచో జలము చేఁదికొనం దలవాంచఁ దన్ముఖో
ద్యజ్జలజాభియాతికి భయంపడి దేవనదీరథాంగముల్
పజ్జ ముడుంగఁ బాఱుఁ బృథుపద్మకుడుంగములం దడంగఁగన్.

ఉ. ఆపురమేలు పూర్ణకరుణాభరణుం డగువిక్రమార్కుఁడు
ద్దీపితమంత్రశక్తి గడిదేఱిన భట్టి యుపాయ మాత్మ బా
హాపరిపాలితం బటు సమగ్రశుభప్రతిపాదిగా బుధ
స్థాపక దానలక్ష్మి యను దాది యశోరుచికన్యఁ బ్రోవఁగన్.

ఉ. ఆతని కొక్కమంత్రి గలఁ డద్భుతశీలుఁడు పుష్పహాసవి
ఖ్యాతుఁ డతండు నవ్విన లతాంతపువాన యెసంగు నిస్తులా
స్తోతకరాద్భుతక్రియలు చూచినయప్పుడు మానసైకశో
కాతిశయంబు బల్మినిద దాస్యము హాస్యముగాన దెన్నఁడున్.

తే. అంత నొకనాఁడు విక్రమార్కావనీంద్రుఁ
డంతిపురమునఁ గదళిక యనెడు పేరఁ
దనరు మోహపురాణియుఁ దానుఁగూడి
పొత్తుల భుజింపఁగా నొక్కబోనకత్తె. 228

తే. ఒఱపుదనరారఁ జేఁపలయూర్పుఁ గూర
యిడినఁ గదళిక చే యెగనెత్తి యాస్య
మవలగాఁ ద్రిప్పి యిదియేమి యోరగింప
వనెడు పతిఁజూచి రానిజం కెనలు నిగుడ. 229

ఉ. ఎన్నఁడు నిన్నఁగాని పరు నెన్నఁడుఁ గన్గొన గండు మీలని
ళ్లన్నిక లేక యంటి భుజియింపఁగవచ్చెఁ బతివ్రతాత్వసం
పన్నిధినైన నాకనుచుఁ బల్కిన పళ్లెరమందు ద్రుళ్లియ
క్కన్నులకల్కి మాటకుఁ బకాపక నవ్వె విపక్వమీనముల్.

క. నవ్వినఁ గనుఁగొని పొదివిన
నివ్వెర చేతులను వార్చి నృపవరుఁ డంతః
నివ్వటిలు సందియంబున
జవ్వాడుమనంబుతో హజారముఁ జేరెన్. 231

తే. చేరి మంత్రులరావించి చిన్నఁబోవు
మొగముతోడుత నద్భుతంబును వచింప
నేల నవ్వెనో యుడికినమీలు తెల్పుఁ
డనుచు గద్దించి యడుగ నయ్యలఘుమతులు. 232

క. ఇదియేమొ యిపుడు తెలియదు
గద తగ వివరించి చూడఁగాఁ దోఁచినచోఁ
బదపడి చనుదెంచియు విని
పెదమన వారలకు నృపతి సెలవిచ్చుటయున్. 233

క. పనిచినఁ జనువారలలో
ఘనబుద్ధి యనంగఁ బేరుగలమంత్రి గృహం
బున కరిగి హాస్యహేతువుఁ
గననేరక వగలఁబొగులగా నట్టియెడన్. 234

క. బాలసరస్వతి యతిమతి
శాలినియగు మంత్రితనయ చనుదెంచి యిదే
మాలోచన యని యడిగి త
దాలాపము లెల్ల విని మహాద్భుతమతియై. 235

వ. తన్మత్స్యహాసంబునకుం బూర్వంబునం బ్రవర్తిలిన కదళికా విక్రమార్కుల వాక్యంబు లామ్రేడితంబుగా విని యంజన ముఖంబున నిక్షేపంబునుంబోలె మనీషాబలంబునం దత్కారణం బెఱింగి యయ్యాయాయాశ్చర్యంబు వధూశాంబరీ విడంబనంబునం బొడమినయది పాముకాడ పామునకుంగాని పరులకుం దెలియఁబడని తెఱంగున నంగనలకుంగాని యిత్తెఱంగుఁ గనుంగొన మీకుఁ గొలఁదిగా దీగుట్టు బట్టబయలు గావించినం బాపంబు ప్రాపించుఁ గావున విజనాంతరంబున నుపాయంబున భూనాయకునకేఁ దెలిపెద నని యజ్జనకుని వెంట వసనాచ్ఛాదితాందోళికారోహణంబునం దెరమఱుంగునం గూర్చుండి యక్కురంగనయన యనుప్రసంగంబు దిగిచి రాజపుంగవుతో నిట్లనియె. 236

తే. విక్రమార్కేంద్ర సర్వజ్ఞ చక్రవర్తి
వయ్యు నీకార్యమన్యుల నడుగఁదగునె
యడిగితేని నిజోదంత మవల నొడివి
యడలు పద్మినిఁ బోల్పఁ బట్టగుదువీవు. 237

వ. అనుచుం బల్కెఁ దదనంతరంబు ప్రభావతీరమణీమణి యరుణోదయంబుఁ గాంచి కేళీనిశాంతంబున కరిగి యానాఁటి రేయి భూనాయకు పొందుడెందంబునం దలంచి యానందంబునఁ గందర్పశాంబరీమత్త వేదండంబు చందంబున మందమందగమనంబునం జను దేర మన్మథతురంగంబు గనుంగొని యంతరంగం బుప్పొంగ నయ్యంగనామణి కిట్లను నట్లా బాలసరస్వతియు నావైసారిణహాస్యంబు నాకారరేఖా పరాభూత కుసుమశరాసనుం డగు నారాజన్యమూర్ధన్యుతో

నుపమానంబుగా యవనికాభ్యంతరంబున నుండి చెప్పం
దొడంగె నీవు నాకథ వినుము మఱి పోదువుగాక యని
యప్పతంగపుంగవం బిట్లని చెప్పందొడంగె. 238

## ఉపకథ.

క. ఆకథ యేలాగనినఁ బ
రాకు విశాలం బనాపురం బొకటి తగుం
గాకోదరయువసౌధా
నీకాయతకమలఖేయనిరుపమ మగుచున్. 239

క. అందొకశూద్రుఁడు సుమతి య
నం దగుఁ బద్మిని యనం దనర్చిన పరిపూ
ర్ణేందువదన యిల్లాలుగఁ
బెందెవులుం బోని లేమి పెటపెటఁ బేల్పన్. 240

సీ. చేయప్పు లనుచు నిచ్చినవారు కటువుగా
నడుగ నుంకించి నోరాడ కరుగ
నెవరైనజుట్టాలమనుచు వచ్చినవారు
బడలిక చేతఁ జెప్పకయె చనఁగ
నాయవారంబున కనుచుఁ జేరినవారు
పరిహాసింపక మున్నె తిరిగిపోవ
నొక్కలె భోగంచు నేతెంచువారు మా
టాడి చూడక వేగ మరలికేగ
తే. శిశువులెల్లను గలవారి చిన్నవాండ్రు
తినెడి చిఱుతిండి గని యది తెమ్మటంచు
గీజుపోరుట కెనఁ బెల్లగిల్లఁ బొగిలి
పొలఁతి యూరార్ప నతఁడు కాఁపురము సేయు. 241

తే. కొఱుకునకు లేక మూషికకోటి చేర
కునికి మార్జాలజాల మాతనినికాయ
సీమవీక్షింపఁగా మరుభూమి యయ్యె
నార దారిద్ర్యమహిమ యేమనఁగవచ్చు. 242

క. ఈజాడ లేమిచేఁ గడుఁ
దేజము చెడి వంటచెఱకుఁ దెచ్చుచుఁ బరనా
రీజనుల కమ్మి యాతఁడు
గాజు గడపినట్లు దినము గడపుచు నుండెన్. 243

వ. ఇట్లుండి యతం డొక్కనాఁడు. 244

చ. వలనగు పుట్టగోచి బిగువాళ్లను సుంకపుకాసులు న్విభా
సిలు కరసానగొడ్డలియుఁ జిక్కమున న్సొరకాయబుఱ్ఱలోఁ
జలిదియు నుంచి బంధుజనసంతతిదర్శనభీతి లోఁగుచుం
గెళవులఁ జూచికొంచు నరిగె న్గహనంబునకై రయంబునన్.

మ. అపుడొక్కించుక మబ్బుగానఁబడి యింతై యంతయై మించివి
ష్ణుపదంబంతయు నాక్రమించి జనసందోహాతిగాంధత్వకృ
చ్ఛపలంబై కడుగర్జితప్రబలమై సంజాతఝంఝామరు
ద్విపులంబై యొకవానవట్టె వసుధావిఖ్యాతపంకంబుగన్.

తే. అప్పు డాశూద్రుఁ డిదె వర్ష మరుగుదెంచె
నింక నెట్లని భీతితో నేగి యొక్క
దారుకల్పితహేరంబధామసీమఁ
గాంచి యందుండె బ్రతికితిగా యటంచు. 247

క. దళమయ్యె వర్షమంబుధిఁ
దలక్రిందుగఁ బట్టినట్లు ధారాశ్రేణి

ఝళఝళలు న్మెఱపుల బ
ల్ధళధళలున్ స్తనితఘెళఘెళ ల్వెలసిల్లన్. 248

సీ. పటుపుటాంతరప్రాపితముఖపాళి
శాఖాగ్రవసదండజవ్రజంబు
బర్హివిభ్రమజాతభయపూర్ణబిలముఖో
ద్గమనాసమర్థాహిసముదయంబుఁ
గేదారకృతతటాకోదారప్రతిరతా
బ్జాలోల సంచరద్ధలికనికర
మర్థముహూర్త సాప్యాయితసికతావ
శిష్టాంబురాశి యాశీచయంబు
తే. గిరిదరీసుప్తగర్జితోత్కరవహాత్ప్ర
బుద్ధసంక్రుద్ధశార్దూలభూరినఖళి
ఖోరునిహాతసమీపగండోపలంబు
వర్ణన మొనర్పఁదగియె నవ్వర్ష మపుడు. 249

ఉ. అంతట నాత్మలో సుమతి యంబుజబాంధవుఁడ స్తమింపఁగా
నంతలు నింతలుం గల మదాత్మజు లాఁకట నేమియైరొ మ
త్కాంత విభుండు తెచ్చుఁ గద గ్రాసమటంచుఁ దలంచు
చుండఁగా, వంత యొనర్చెఁ జల్లనగు వానలు నెండలు
ఆత్త యిత్తటిన్. 250

క. దినదినము ననక యేవన
మున కేగక యున్న నింటఁ బ్రాయి రాఁజదుగా
పెనువాన యింతట న్వెలి
సిన నేగతిఁ బోదు అత్తచేతులతోడన్. 251

క. నేఁటి కొకపూఁట కేనియుఁ
గూటికి లేకున్న జేపు గొడ్డలియు_త్తం
బాటిల్లదు బలిమి నిరా
ఘాటత్వర నడవి కరుగఁగాఁ దరమగునే. 252

క. అని తలఁచి నాల్గుదిక్కులు
గనుఁగొని సముదారదారుకల్పితగణనా
ఘునిఁ జూచి దొరకెఁ గదరా
యనుచు న్వెసఁ జేరి యాతఁ డతికుతుకమునన్. 253

తే. చేరి యాచేవద్రూనిపిల్లారి నఱకి
చెక్క లొనరించి యంగడిఁ జేర్చి యమ్మి
యింటి కేగుట కార్య మింకేటిదేవుఁ
డేను గూటికి వగవఁగా నేమి కలదు. 254

తే. ఊరివారెల్ల నేఁటేఁట నొప్పగింపఁ
గడుపు విరియంగఁ దిని పండ్లు గుడుములెల్ల
వారికొంపలలోఁ దప్పిదారి యున్న
వెల్ల దినుమని తనతేజి కిచ్చు సెలవు. 255

క. కావున మఱి వీఁ డెక్కడి
దేవుండో కా దేవుఁడైన దృఢతరకరుణా
శ్రీవెలయ సిరు లొసంగఁడె
యీవేళం దనకటంచుఁ గృతనిశ్చయుఁడై. 256

తే. పొదవుగా నె_త్తి గొడ్డలి పూనిపట్టి
నఱకఁబోయిన నవ్విఘ్ననాయకుండు
నిలునిలువు మింత యేటికి నేఁటినుండి
దినము నూతేసి మాడలు దెచ్చియిత్తు 257

వ. అని పలికి యాశ్చర్యమగ్నుం డగు నతని చేతికి నిజమాయా
ప్రభావసంపన్నం బగు మూడలముడుపు తుండాగ్రంబున
నొసంగి ప్రతిదినంబు నంబురుహబంధుబింబోదయంబున నరు
గుదె మ్మెవ్వరితో సేవియు నివ్విధంబునుం జెప్పిన నీకు
నాకుం బనిలే దని యనుచున్నంతలో నొట్టుపెట్టినగతి
వాన దొట్టున వెలిసిన నదియును లంబోదరమహోదరంబుగా
నెంచి యింటికిం జని తనవాలుగంటికిం ధనం బొసంగిన నొ
య్యన వలయు వస్తువు లస్తోకంబుగాఁ దెచ్చికొని కృతకృత్య
యయ్యె నది మొదలుగా నతండునుం బూర్వోక్తసువర్ణప్ర
దాయకుం డగువినాయకువలనం దినదినప్రవర్ధమానమహా
వైభవుండై యుండె నంత. 258

క. పొరుగింటి యువతి మందో
దరి యనునది పద్మినీసుధాకరవదనా
గురువిభవముఁ జూచి నిరం
తరతాప మసూయకతనఁ దను నలయింపన్. 259

మ. ఒకనాఁ డాయమ యింటి కేగి కపటోద్యోగంబున న్లేని మ
చ్చికతో ముచ్చటలాడి నీకు సరి యేసీమంతిను ల్లేరు సు
ష్మికసౌఖ్యంబులు గావు లేమిపడుచో నీకైవడి న్వైభవా
ధికవై యుండెదు వేళ నేకగుణసందీప్తస్థితిం గాంచుటన్.

క. ఒకమాటఁ దెలిసికొన వేఁ
డుకయై యుండు మఱి యెన్నఁడు న్నీ రాఁగా
దక యుండు కనులబడినీ
వకుటిలహృదయాబ్జ వగుట నడిగెదఁ జెపుమా 261

క. ఏనెఱఁగిన బ్రతుకే గద
యీనడువడి యెట్లు కలిగె నింతటిలోఁ గాం
తానిక్షేపముఁ గంటివో
పోనీ యొక్కిన గూఢముగ వర్ధిలుమా. 262

చ. అనవిని పద్మినీసతి ముఖాబ్జమునం జిఱునవ్వుదోఁప నా
కును మది సందియంబె యొసఁగుం ధనమేగతిఁ జేరునంచునే
వినినది లేదు మద్విభునివేఁడెదఁ దెల్పెడివారెవారు చె
ప్పిన నదియెల్ల నీకు వినిపించెద నీయెడ దాఁచనేర్తునే. 263

తే. అనిన మందోదరీమందయాన పల్కు
లెన్ని నేర్చితి వమ్మ నీవెఱుఁగకుండ
నడచుకొన్నాఁడె నీమనోనాథుఁ డకట
యిదియె నిజమైన నీమను వేటిమనువు. 264

మ. అకటా నీవిటు చేటుపాటులకు లోనై యున్న యిల్లాల విం
తెకదా పుట్టినయిల్లుఁ జేర్చు వగలేదే సొమ్ము నీతోడఁ దె
ల్పక నెవ్వారికిఁ దెల్పు నాస్త మది దాఁపం బల్కఁగాఁ బోలునే
లిక యెన్నేనియు నేల చాలు పలుకు ల్విన్నంతనే తోఁచెడిన్.

క. నామగనివంటివాఁ డీ
భూమిని లేఁడమ్మ యేనె పోరాడుదు గా
కేమాట యైన నాతో
దామును వే తెలుపు నవ్విధం బట్లుండెన్. 266

తే. ఇది యెఱుంగక యున్న నాకేమి కొదవ
నీకుఁ దెలియక యుండుట నీతిగాదు
చేరి వరువేఁడు మిమ్మాటఁ జెప్పకున్నఁ
జత్తు సరిపోదు నను ము నిస్సంశయముగ. 267

మ. అని మందోదరి యింటికేగుటయు నయ్యబ్జాక్షి యారేయిఁ
జల్లని పూఁబాన్పున వీడె మిచ్చి పతి కుల్లాసంబుఁ గల్పించి
యాయనతో మిమ్మిఁక నమ్మరాదు గద నాథా యీసిరు ల్గల్లు
టె,ల్లను నాకు న్వివరింపరైతిరని లీలాకోపముం జూపినన్.

క. సుమతి రతికేళి మీఁదం
దమకము గలవాఁడు గాన దాని నసంబం
ధమహానునయోక్తుల వ
శమునం గదియించి కూర్మి గడలుకొనంగన్. 269

క. ఇది తెలిపిన నపుడే సం
పద వోవుంగాన నెఱుకపఱపక యుంటిం
గొదవా యిది నావలనన్
ముదితా మది తాపమేల మోవియ్యఁగదే. 270

తే. అని యతఁడు వెండియును వేఁడ నవ్వధూటి
యింతలోఁబోవుసంపద యున్నినాళ్లు
నిలుచు నౌలెండ నాతోడఁ దెలుపఁదగదె
చాలు విడుమంచుఁ దరితీపు చలము నెఱప. 271

క. ఆసుమతి యపుడు కుసుమశ
రాసోన్మాదమున నాగణాధిపుకరుణా
శ్రీసముపలబ్ధిఁ గంటిమ
హాసంపద లంచుఁ దెలిపె నాద్యంతంబున్. 272

క. అంతట నది యప్పుడె చని
మంతనమున గోడఁ జేరి మందోదరితో
నంతయును దెలిపి క్రమ్మఱ
కాంతునికడనుండె గుట్టు గలయది వోలెన్. 273

శా. ఆమందోదరి చిట్టిబు స్సను చసూయాక్రాంతయై పోయి యే
మేమో వేఁడెదు బిడ్డలం గదిసి యే నింకెచ్చటం దెత్తు న
య్యా మీతండ్రి గడింపలేదు గద వెయ్యార్లైన్నఁడుం
జాలు మీ, మోము ల్ద్రిందుగాక యిం కనుచు వీఁపు ల్చిట్లి
పోఁ గొట్టుచున్. 274

తే. చట్టితోఁ జట్టి పగులంగఁ గొట్టి తనదు
పదరులకు నింటి బలుకుక్క లదరి కూయ
నదరు భయమున గుక్కుమిక్కనక వెనుక
వెనుక కొదిగెడు తనప్రాణవిభునిఁ జేరి. 275

క. మగవాఁడ ననుచు నున్నా
వగునగునే కడుపుగట్టి యప్పులు మిగులన్
దెగిచి యిటు వండిపెట్టినఁ
బొగులవు కుంభంబుమీఁది పొట్టేలుక్రియన్. 276

క. కిగ్గాడికాండ్రె యెపుడుం
దగ్గని సంపదలఁ బొదలఁ దామది యకటా
బగ్గున మండెడు నీకును
సిగ్గించుక లేదు డొక్కచేనెఁడు గాదే. 277

క. పొరిగింటి పద్మినీసతి
గిరుకుచు మట్టియలు గిలుకు గిలుకని నడువన్
మెరమెరలు పుట్టవే కాఁ
పురమేటికి మగఁడు పొట్టపోయక యున్నన్. 278

క. అని కాంతిదెచ్చుకొని ప
ద్మిని చెప్పిన మాటలెల్లఁ దెలిపిన నతఁడే

నును జని పిల్లారిని నఱ
కిన నతఁడే యిచ్చు సిరులు గెలిచితి ననుచున్. 279

తే. అంత నేగిన గణనాయకాలయమున
కరిగె నాతండు సుమతియు నపుడె చనియె
వారి నిద్దఱఁ జూచి యవ్వారణాస్యుఁ
డధికకోపానుతాప దురాపుఁ డగుచు. 280

తే. ఒరుల కేటికిఁ దెలిపితి వోరి యనుచు
సుమతిఁ గొట్టించెఁ బ్రమథయూథములచేత
నేర నీవేలవచ్చితి వోరి యనుచు
నట్లు సేయించె నాఁడేగినట్టివాని. 281

తే. ఆసుమతి యట్లు నొగిలి గేహంబుఁ జేరి
యంతయును దెల్పఁ బద్మిని యదరు వగలఁ
దూలి మందోదరీకాంత తోడ నేల
దెలిపితి నటంచు మిగులఁ జింతిలఁ దొడంగె. 282

ఉ. కావున విక్రమార్కు వెనుకన్మదిలో నిటువంటి కార్య మే
లా వినిపింపు మంటి నని లాఘవవృత్తిక లోనుగాక నీ
వే విశదంబుగా నరయు మీ దినమెల్లను దోఁపకున్న నే
నీవిధమంచు తేపు వచియించెద నేఁడటు పోయివచ్చెదన్.

క. అని బాలసరస్వతి య
జ్జనపతికిని దెలిపె నని రసస్థితి మిగుల
న్వనిత కలశుకము దెలుపం
దినకరుఁ డుదయాద్రికరుగుదేఁ దఱి యయ్యెన్. 284

క. అంతఁ బ్రభావతి కేళిని
శాంతమునకు నేగి నాఁటి సంధ్యావేళ

గంతునిభుఁ డైన ధరణీ
కాంతునికడ కరుగుచో శుకం బి ట్లనియెన్. 285

తే. అమ్మ యమ్మంత్రిసుత ప్రభావమ్ము వినుము
విక్రమార్కవసుంధరావిభుఁ డొకింత
తెలిసికొనలేక మఱునాఁడు పిలువఁబనుప
జనియె నమ్మీననయన యాస్థానమునకు. 286

వ. చని యవనీకాంతసమాసీన యగుటయు నమ్మానవేశ్వరుం డితరప్రసంగంబున కవకాశం బొసంగక యంబుచరహాసంబునకు గారణంబుఁ దెలుపుమనిన నచ్చెలువ కలకలనవ్వి పరుల నడుగందగని కార్యం బడిగెద విట్లయిన ననాచరణీయం బగుప్రయోజనం బొనర్చి యాపిమ్మట వనటకుం బాలైన పాలికయను బాలికతోడి పోలికగలవాఁడ వగుదువది యెట్లనిన నవధానంబుతో వినుమని యిట్లనియె. 287

## రెండవయుపకథ

క. ధరపై రత్నావళి యను
పుర మొక్కటి కలదు గగనపూరితమణిగో
పురమై పరమైశ్వర్యా
కరమై సరమైకలసదగారోత్కరమై. 288

క. ఆవీట రత్నవిదుఁ డనఁ
గా వైశ్యాగ్రణి యొకండు కలఁ డాతనికిన్
దేవేరి యొకతె మన్మథ
దైవతమై పాలికాభిదాన తనర్చున్. 289

క. ఆపాలిక శశిరేఖా
రూపాలిక జారజనశిరోమణి సురత
వ్యాపారమునం దన్న
వ్యాపారప్రేమఁ జెందు టరయుట కతనన్. 290

సీ. *ఓవరిపైన నీ కునికిఁ గావించిరే
బజగాడి యని దూఱు బావగారు
పొరిగింటిగోడచొప్పున గట్టివైచిరే
యపుడె నిన్ను నిదూఱు నత్తగారు
వాకటిచెంతఁ గావలియుంచిరే నిన్ను
గామిడి యని దూఱు మామగారు
పెరటిలోపలఁ బాతిపెట్టిరేమే నిన్ను
వగలాఁడి యని దూఱు వదినెగారు
తే. తోడికోడలు పగచాటి పీడనాఁడు
నాగడమొనర్తు రెపుడు వియ్యములవారు
నేరముల నెంచఁ దొడఁగు బానిసెలగుంపు
పతి పృథక్తల్పశయనుఁడై భయముఁ జూపు. 291

క. ఈరీతి నింటివారలు
కాఱియ యొనరించు కతనఁ గార్కొని యుండన్
నీరజలోచన నెమ్మది
జారజనాయోగవాయుసఖు కున్నఖరైు. 292

తే. అంత నయ్యింతి యూరుదూరైనదాన
నైతి నేకద తగువాని హత్తుకొన్న

* “శయనపై నిన్నుఁటు కాఁపురముంచిరే” అని పాఠాంతరము.

నింతకన్నను నన్ను వీరేమి సేయ
నేర్తురని నెమ్మనంబున నిశ్చయించి. 293

తే. తనకు ననుకూలయగు నొక్కదాసి తోడ
మాలిమి యొనర్చుకొని యుంచి మంచివెట్టి
దానితో నొక్కనాఁడు మంతనమునందు
నింటివారలకసినికో లెల్ల నుడివి. 294

చ. పరపురుషాభిలాష మదిఁ బాటిలు టంతయుఁ దెల్పి తత్పురీ
పరిసరభూమినున్నచలిపందిరి నొక్కనిఁదెచ్చి కూర్చినం, గరి
వరగామినీ సురతకాలమునందు నినుందలంతు దు,ష్కర
మని చూడ కింతయుపకార మొనర్పుమటంచు మ్రొక్కినన్.

తే. అది దిగుల్పడి నీవెట్టు లరుగుదెంతు
వెన్నికొ నటుమీఁద నీకేమికాక
ముక్కఱయుఁ గమ్మలును దాల్చి మరియు నన్నుఁ
జూడఁజాలక యిమ్మాట లాడె దేమొ. 296

క. అని వీడనాడ దాని
న్మనమున జడుపుడుపు లేటమాటలచే న
వ్వనిత పోసఁగించి పనుపం
జని క్రమ్మరవచ్చి యది నిశాముఖవేళన్. 297

తే. అమ్మ నీమాట మీఱరా దనుచు నదిగొ
నిలిపివచ్చితి నొక నిండు నీటుకానిఁ
బురబహిర్నిర్జనప్రపాభూమి నచటి
కెట్లు పోయెదు పొమ్మని యేగుటయును. 298

తే. అందఱును నిద్రవోయెడు నంతతడవుఁ
జింతచేసియు సంకేతసీమఁ జేర

వెరవు గానక పాలిశాతరళనయన
యాత్మలోనన యొకయుపాయంబు నెంచి. 299

క. ఇది సేయరా దటంచు
న్మది నెఱిఁగియుఁ దహతహా రమాతనయు వశం
వదయగుటం బానుపు డిగి
పదయుగళము సద్దడంచి భయవిరహిత యై. 300

తే. చని యధిశ్రయణిని వహ్ని సంగ్రహించి
యింటి నడికొప్పు తగిలించి యెఱుఁగనట్లు
ముంగిటికిఁబోయి రోదగాఁగ మొఱలువెట్ట
నదరిపడి లేచి గృహదాహ మనుచు బెదరి. 301

వ. శిశురక్షణంబునకుం బశురజ్జుమోక్షణంబునకుం గృహోపకరణసంగ్రహంబునకుం దస్కరనిగ్రహంబునకుం బాల్పడి గురుజనంబు లేమఱిన సందడిం బడి యప్పడంతి బుడిబుడి నడలతో నగరరక్షకాధిక్షేపదక్షంబగు సాహసంబు సహాయంబుగా సమయస్థలసరణిం గైకొని చన నంతఁ బావకుండునుం బవమానప్రవర్ధమానుండై నిలయాధార వేణువిదళజనితచిటచిటధ్వానంబు లాపోశనమంత్రోచ్చారణంబుగాఁ దైలఘృతాదికంబు లెడనెడం బానీయంబులుగా నయ్యాగారం బాహారంబుగాఁ గొనియుం దనివిసనక పూర్వకృతఖాండవదాహం బుదాహరించు తెఱంగున బ్రతివిశాఖాతిప్రతాపంబుఁ జూపుటవలన ధనంజయాభిధానంబునుం బుష్కరోజ్జృంభణవిధానంబు వలనం బృహద్భానునామంబును గృతార్థత్వంబుగా విహరింపఁ దొడంగె నంతకమున్న పౌరజనకోలాహలంబులతో జంటయై మింటికెగయు

నెఱమంటలం గనుంగొని దూతికావచనంబునం బాసీయశా
లాగతుండైన జారుండును నిజమందిరావనపరుండై క్రమ్మ
ఱియె నంత. 302

ఉ. పాలికనిర్జనాదిభయభావము దూరముచేసి వాసియా
బాలి జనింప నేగి చలిపందిటి ముందట నన్యభీతిచే
నాలుగుదిక్కు లారసి ఘనంబగుచీఁకటి కందరంబునుం
బోలు తదంతరాళతలము న్వడిఁ జేరి మహారిరంసనై. 303

క. అచ్చట జారుని గానక
యచ్చెలి యుచ్చలితమానసాంభోరుహయై
ఱిచ్చవడి తెచ్చుకోలగు
హెచ్చరిక న్మఱియు వాని నెల్లెడ నెమకన్. 304

తే. వెదకి కానక వాఁడు నాహృదయ మెఱుఁగ
వేఁడి దాఁగెనో యని బహిర్వేదిఁ జూచి
యెచట లేఁడెందొ యరిగినాఁ డేమొ యనుచు
నరిగి పందిటిలో నెల్ల నరసి పొగిలి. 305

శా. ఏరా మారునిబారికారియనున న్నిల్లేతురా తాళఁగాఁ
లేరా నేరము లేఱె దూఱక దయాలీలం గటాక్షింపరా
మేరా గారవ మారఁగా రతిసముత్కర్షంబు లేకుండుటల్
రారా కూరిమిమీఱఁ జేరి కయికోరా జారవీరాగ్రణీ. 306

తే. ఇప్పు డాయిందువచ్చు టిదేమి యనుచుఁ
గోపమున దాఁగితేమొ మద్గురుజనంబు
కనుమొఱంగుట కొకనేర్పుఁ గాంచఁగోరి
యుంటి నేరంబు సైరించు టుచిత మిపుడు. 307

క. అని బతిమాలియు జారుం
గనుఁగొనఁగా లేక దూతికం దిట్టుచు న
వ్వనిత నిరాశం బగునె
మ్మనము రతికిఁ దఱుమఁగా నమందవ్యథరై. 308

చ. వెలువడి చక్కఁజూడ కవివేకముగాంచితి నేమొ యంచుఁబం
దిలికయిపోయి యందరసి నిక్కముగా నతఁ డిందువచ్చుటే
కలుగ దటంచు నిర్ణయముగాఁ దలపోయుచు నింక నేఁటితోఁ
బొలిసితి జారవాంఛ ననిపోయె నిజాలయసీమ డాయఁగన్.

క. చని యగ్నిభయముఁ జెందిన
తనవారిం గదిసి బహువిధంబులఁ దాను
న్వనరుచు నుండెను వింటివె
జనవర యేతత్కథాప్రపంచం బెల్లన్. 310

తే. అవ్వధూమణి యిది యాకార్యం బటంచు
యెంచ కిల్లగ్నికై యప్పగించి జారుఁ
గలయకదలినయ ట్లగుఁ దెలిసిచూడ
నడుగరానిది నీవున న్నడుగుటెల్ల. 311

తే. కాన నేఁడెల్లఁ దెలియఁగాఁ గానకున్న
నెల్లి తెలిపెద నీకిది యెల్ల ననుచు
నరిగె బాలసరస్వతి యనుచుఁ జిలుక
వలుక నంతటిలోనఁ బ్రభాతమైన

తే. ఆప్రభావతి యంతగపురాంతరమున
కరిగి యారేయి మేదినీవరునిఁ జేరఁ
బోవుచోఁ గీర మనియె నంభోజవదన
వినుము బాలసరస్వతీవిమలమహిమ. 313

క. అంత మఱునాఁడు ధరణీ
కాంతుఁడు పిలిపింప నజ్జగన్మోహిని య
త్యంతవిభాసితమణిఖచి
తాంతరపల్యంకికాసమారోహణ యై. 314

సీ. నేల జీరక యుండఁ గేలఁ గుచ్చెలఁ బూను
కొని యూడిగపుఁజెలు ల్గునిసి నడువ
మడిమెత్తు పరువుతో మంత్రాక్షతము లీయఁ
బాల్పడి భూసురభామ లెదుర
నొక్కకే లొఱగు పైనుంచి యేకాంతంబు
దెలుపుచుఁ గూర్మి నెచ్చెలులు సనఁగ
నెదురుగాఁ బఱతెంచి నృపమౌళి సమయంబు
హెగ్గడికత్తియ లెచ్చరింప
తే. కోరి పురివారిజాక్షులు గుంపుగూడి
యమ్మ యిదిగాక యైశ్వర్య మౌర యనుచుఁ
బలుకఁ గోయిలపరిభాష లలతి నగవు
మీఱ నన్నారి యరిగె హజారమునకు. 315

క. అరిగినవప్రతిసీరాం
తరమునఁ గూర్చుండి యద్భుతముగాఁ బాథ
శ్చరహాస మనిప్రసంగాం
కురమెత్తిన విక్రమార్కకువలయపతితోన్. 316

తే. అవ్వరారోహ పలుకు నన్నడుగ వలవ
దన్న నడిగెద విట్లని యధిప మున్ను
పలుకవల దన్నఁ బలికి యాపైవిచార
మందు నలదండశూక మట్లగుదు వీవు. 317

వ. తత్పురావృత్తాంతం బవధానాయత్తంబగు చిత్తంబుతో నవధరింపుము. 318

## — మూఁడవ యుపకథ —

సీ. సహ్యాశైలానీత జపతపస్సంజాత
యఖిలజగత్పూత యైనమాత
జడధినాయకు నేలుబడి గన్న యిల్లాలు
నిఖిలపుణ్యపుంజాలు నిలుచుప్రోలు
అభ్రఘట్టనఖేలనాభీలకల్లోల
యఘుతూలికాజాల మడఁచుకీల
ఫణిలోకవిజ్ఞానపాటవాంతర్భిన్న
వినుతసస్యవితానమునకు వాన
తే. యధిపతి సమాగమార్థప్రయాణసమయ
సముచితాంబుజనాళభక్షణవిలోల
ఘనగరుద్ధ్వానపటపటాత్కారచారు
భూరిసితపక్షఖేరి కావేరి వెలయు. 319

సీ. జలమానవులు చిమ్ము జముదాళి చాలునా
మిసిమివాలుగ మీలు మిట్టిపడఁగ
వరుణుండు వైచు మవ్వపు బిల్లగోలనాఁ
దరగతూరుపు గట్టుదాఁక నిగుడ
వళులపరంగుల హారిగోలుగుంపునా
వనజంబులలఁతిగాడ్పునఁ జలింప
సలిలాబ్జపాణి యచ్చపు మేలుముసుఁగునా
ఫేనపంక్తులుదరినాని యొసఁగ

తే. వలరు మాత్రమనీషాసమాగతేందు
శేలిదృఢబింబపాళికాకృతికదంబ
ఖేలనాలోలమదమిళచ్ఛోళబాలి
కాముఖస్తోమ యయ్యాపగాలలామ. 320

ఉ. ఇవ్వలి రేవులం దుమికి యీఁది తటాలున నీటివాలుగా
నవ్వలిగట్టుఁ జేరు ద్రవిడాంగన లంబురుహోత్పలంబులన్
దవ్వుగఁ ద్రోచు జాడతగుఁ దన్నది జందెపువాటు గాఁగనై
మవ్వపు నీలపు న్సరు లమర్చిన టెక్కున నక్కడక్కడన్.

క. అసమలసమానబిసరుహ
విసరలసద్ధూళి కలితవిభ్రమదావ
ర్తసముదయం బానదిలోఁ
బొసఁగుం జలనరుల గొడుగుబొమ్మరములనన్. 322

వ. వెండియు నఖండతరతీరాగ్రహారయాయజూక నిరంతర ప్రతిష్ఠిత సవనపవనసఖ ధూమస్తోమంబు లంబుధిభ్రమావలమాన జలపానవిలోలవలాహకంబులయందంబుఁ బొందుపఱుప, నిరుపమానతపస్స్థైర్యస్థాపిత కాశాతిప్రకాశకుసుమంబులు పుణ్యనదీశ్రేష్ఠతా ప్రతిపాద బిరుద చామరంబుల సింగారంబులం బొంగింప సముత్తుంగ చటచ్ఛటారావగౌరవాతిభీత నిజవధూజనసమాశ్వాసవచనముఖరపథికతరుణీనికరంబు లుల్లసితవల్లభచర్యాస కాశాత్మ చర్యాత్మదృతద్వీపకలాపంబుల విధంబునం జెలంగ నభంగ బాహాప్లవనపరాయణజనోత్తమాంగ వలయితధవళవసనంబులు విహారసమాయాతస్రోతవ్యాళ కంచుక సమంచితకుండలీకృత భోగంబుల పోయగంబునం గనుపట్ట నీరుగట్టున నెట్టుకొను తియ్య

మామిడిచెట్టులం దొరంగు ఫలరసంబునం బదనైన కావు
నం బొదలి పాలు పచేలిమభిదేలిమేక్షురసంబునకుఁ దోడు
చూపు వేరుపనసపంటిరసంబుల కాలువలకు వింతలు గల్పించు
నానాప్రసూనరసంబుల నిర్ఝరంబు లుభయపార్శ్వంబులం
బొలుచు నితరనదీకదంబంబుల చక్కఁదనంబు నెక్కొలుప
నిక్కువం బిక్కటిల్లు తమ నిబ్బరపు గుబ్బలకు సురాలింపఁ
బూనుకరణిం దాల్పు కనకకుంభంబులతో రంభాస్తంభంబు
లనడుమ వెడలి పోఁకమ్రాఁకుల నొరసికొని యాకుఁదోఁట
లకుం గేడించి లికుచవనాంతరంబు ముందఱం గనం జెలువు
మీఱ సప్తసముద్రంబు లేకీభవించిన తెఱంగున నంబు
తత్త్వంబు సాక్షాత్కరించినవిధంబునఁ బ్రవాహావిజృంభ
ణంబు చూచుచుండ నొక్కనాఁడు. 323

తే. మణిధరనామకుఁ డగు నొక
ఫణివరుఁ డవగడము కతనఁ బడి యన్నదిలోఁ
గణనాతీతభయంబునఁ
దృణముం బలె ఝరము వెంటఁ దేలుచువచ్చెన్. 324

తే. వచ్చు నతనిఁ జూచి వఱద వెంబడినట్లు
భీతి నరుగు నొక్క భేకవిభుఁడు
కాష్ఠబుద్ధిమణివి కాసితతత్ఫణా
గ్రంబు నెక్కి బ్రదుకఁ గంటి ననుచు. 325

క. ఘనతరతరంగఘట్టన
జనితవ్యథనిజఫణాగ్రసక్తుం డగునా
తని నెఱుఁగఁ డురగవరుఁడుం
జనియుం దరిఁ జేర లేక ఝురవేగమునన్. 326

క. చను వేళఁ దద్విధంబుం
గనుఁగొని తత్తిరశాఖఁ గాలూఁదిన ఖం
జనవరుఁ డొకఁ డిది యారా
యని నవ్వుచు మఱియు నమ్మహోహికి ననియెన్. 327

తే. అకట ఫణిరాజ నీకు నాహారమైన
కప్ప తలమీఁద నుండుట గానవేమొ
తెలియ కేమయ్యె దరిఁజేర నలఁతదీఱి
దీని గబళింతునని యుంటివేని వినుము. 328

క. ఇది మంచిబుద్ధి యింకం
బదటముచే నించుకేని భాషింపకు ప
ల్కెడ వేని నోరు నిలువక
వదరిన భూసురుని పగిది వగతువు సుమ్మా. 329

క. అనుచుఁ బాలసరస్వతి
జనవరఖంజనము నపుడు సర్పముతోడన్
వినిపించిన యాకథ నే
వినిపించెద నేఁటిప్రొద్దు వేగం జనియెన్. 330

తే. కాన నేఁడెల్ల మదిలోనఁ గార్యసరణిఁ
జూచి యూహించి తలపోసి చూచికొనుఁడు
రెల్లి తెలియంగ లేకున్న నేనె వచ్చి
తెలిపెద నటంచుఁ బలికి యక్కలికి యపుడు. 331

క. జననాథుఁ డంప నేగను
దనయింటి కటంచుఁ బలికి తద్దయుఁ బ్రేమం

బునఁ బల్కె వైశ్యభామిని
విని వేగుట గాంచి మదనవేదనమతితోన్. 332

తే. అంతిపురమునకేగి యయ్యబ్జనయన
నాఁటిరాతిరి భూనాథు నరయఁ దలఁచి
దూతికాయుక్త యగుచు నేతెంచినట్టి
సెట్టిసానిఁ గనుంగొని చిలుక వలికె. 333

తే. సకలశుభమస్తుతే వైశ్యసారసాక్షి
యక్కడికి దెల్పి నిల్పితినమ్మ కథయు
మదిఁ దలఁపువచ్చె నటుల నమ్మంత్రితనయ
వేగమఱునాఁడె భూమీశు వెఱ్ఱిబుద్ధి
మాన్ప మదిలోఁ దలంచి సంభ్రమముతోడ. 334

వ. నవరత్నఖచితచతురంతయానాధిరూఢయై యవ్వారాలోహ
హాజారంబుఁ జేరం జని యవనికాభ్యంతరంబునఁ గూర్చుండి
మీనవాసకారణాధీనాజ్ఞానపరుండై యున్నయన్నరేంద్ర
చంద్రుం గని దత్కథాప్రసంగంబు వినుమని యిట్లను నట్లు
మహాప్రవాహముఖంబునం బడి తెప్పిరిల శక్తి చాలక
మందూకధృతమస్తకంబై పోవు నమ్మహాభుజంగంబుతో
నాఖంజనం బిట్లనియె. 335

క. ఆకథ వినుమని తద్గా
థాకథనకుతూహలంబు దఱుమఁగ వెంటన్
నాకపథంబునఁ బోవుచు
నాకుండలివిభునితోడ నతఁ డిట్లనియెన్. 336

## ఉపకథలో నుపకథ.

సీ. తామ్రపర్ణీతీరధరణిపై నొకయగ్ర
హారంబు కోశాంబి యనఁగఁ బరఁగు
నచ్చోట విష్ణుశర్మాఖ్యుఁడం డై యొక్క
భూసురుం డలరు సద్భూతచరిత్రుఁ
డాతండు సుకుమారి యనుభార్యతోఁ గూడి
యఖిలసౌఖ్యంబుల ననుభవించు
నంతట నయ్యింతి యాత్మజాతులఁ గాంచి
కడియంపుఁజే మీఁదుగాఁగ దివము
తే. సేరుటయు వార్ధకమ్మున ఘోరతరవి
చారగరిమను నతఁ డర్థసంగ్రహమున
కిచ్చగింపని యాతనివృత్తి మెచ్చెఁగి
తల్లియు సహోదరీజను లెల్లఁ గదిసి. 337

తే. భార్య యుండిన వనమైనఁ బట్టనంబు
పత్ని లేకున్న గృహమైన బహుళగహన
మగుచుఁ గాన్పించు నరులకు నంతయేల
నాలు లేకున్న విధినైన నధముఁ డండ్రు. 338

క. యాగముల నయోగ్యుండగు
భోగములకు బాహ్యుఁడౌ సుపుత్రోదయలీ
లాగణ్యులైనభార్యా
యోగము లేకుంట నరుల కుచితమె చెపుమా. 339

ఆ. ఎంత దుఃఖమైన నింటికి వచ్చి యి
ల్లాలిమొగముఁ జూచినపుడె తలఁగు

నిది యెఱింగి కాదె ఋషులు వసిష్ఠాదు
లును సభార్యు లగుచు వినుతిఁ గనిరి. 340

క. ఒడలంటఁ గాళ్లుపిసుకం
గడివెఁడు వేన్నీళ్ల నీయఁ గంచము వెట్టన్
బడక యమర్పఁగఁ జేతికి
విడెమీయఁగ భార్య కాక వేఱొక తగునే. 341

తే. తిథులయందైన మఱి యపత్నీకుఁ డనుచు
బ్రాహ్మణార్థంబుఁ జెప్ప రేపాటివారు
నొకతె రూపసిగాకున్న నోసియన్న
నోయనెడు మాత్రమునకైన నుండవలయు. 342

క. కావునఁ బునర్వివాహము
గావలయు నటంచుఁ దెలుపఁగా నాతఁడు మే
ధావిని యను భూసురసుతఁ
బావనతరవంశజాతఁ బరిణయమయ్యెన్. 343

క. ఇలునించికొనుట మొదలుగఁ
జలమున మో డొడ్డి మిగులఁ జండించుచుఁ ద
త్కులకంఠి గురుజనంబుల
కులధర్మం బెంచ కేలుకొంచుం దిరుగున్. 344

సీ. తండులమాషముద్గముల గాదెల నించి
మీఁద బిళ్ల లమర్చి మెత్తు వెట్టుఁ
బక్వశాకం బెల్లఁ బలికంచముననుంచి
యొడికంబుగాఁ బట్టి యార్చి వైచు
నాజ్యతైలఘటంబు లన్నియు వాసెన
గట్టి యందనిచోట నుట్టి నుంచు

దధిపయోముఖరసద్రవ్యంబు లెల్ల దొం
తులఁ సందు మూలమూలల నడంచుచుఁ
తే. చిక్కఁజిలువాన మొకయింటఁ జేర్చి తలుపు
చిలుకు ముద్రించి బిగముచేయిరొండెఁ
జెక్కఁగొనుఁ గ్రొత్తవలపునఁ జిమ్మిరేఁగి
వల్లభుం డెల్లయెడఁ దన్ను జెల్లవిడువ. 345
తే. ఇంట నెవ్వారయిన భిక్షమిడిన ముష్టి
వెట్టినఁ గరాళితేజి యొప్పిదము దోఁప
నెగిరిపడి యిందులకు మీర లెవ్వరనుచుఁ
బెద్దపులిఁ బోలె రొప్పు నాబిసరుహాక్షి. 346
క. నాయిల్లిది నాకాఁపుర
మీయెడ నాసొమ్ము దినుట కెవ్వరు మీరో
రాయుంచు నత్తవదినెల
వాదోడక కసరుఁ బోరు వారలతోడన్. 347
తే. ఇవ్విధంబున మెలఁగు నయ్యింతి యొంటి
తిండికతమున నినుమడి కండపట్టి
నీరుపోసిన మేనితో నిలుపరాని
మనసుచే జారభోగ మేమఱక తిరిగె. 348
సీ. కలికిమాటలు కిలకిల నవ్వు లొరచూ
పులు మోవివిఱుపులుఁ గులుకు నడలుఁ
బైఁటజార్పులును సోబానపాటలు కొప్పు
సవరించు నీటు చేసన్న వగలు
గోటిచిమ్ములు తెచ్చికోలు నెవ్వగ లేని
వెఱపులు నెచ్చెలి వెన్ను చఱపు

మోముద్రిప్పులు బొమముడి యొమ్ముతాటింపు
రాని జంకెన కావరంపుఁబోగరు
తే. మొలకసిగ్గులు వట్టికొంకులును దలుపు
చాటునిలుకడ లలితివేసటలు చూపు
గడియలో వింతవగకానిఁ గాంచెనేని
కొమ్మ మారుని జంత్రంపుబొమ్మకరణి. 349
తే. ఇవ్విధంబునఁ జలిదీఱి యింటిపనులు
నూఱునటు వెట్టి వల్లభునోరుఁగొట్టి
యొల్లసొమ్ములు జారుల కెదురు వెట్ట
సాగె నిచ్ఛావిహారనిశ్చలత మీఱ. 350
సీ. పొంకంబుగా నూనె పంకించి సవరంబు
కుప్పె గన్పడఁ గొప్ప కొప్పువెట్టు
నీటికాఁగులలోన నీడ చూచి రువార
మిట్టొర యనఁ జాదుబొట్టమర్చుఁ
జనుదోయి జిగిమించుకొనఁగఁ బూసినమాడ్కి
రహిమించు గుత్తంపుఱవికఁ దొడుగు
సురటి విచ్చినరీతిఁ దొరయు కుచ్చెల నేల
జీరాడఁగాఁ జల్వచీరఁగట్టు
తే. జాఱు పైఁట చెఱఁగు బంగారు పూల
గాజులబెడంగు జారశృంగారములకుఁ
జొక్కుచూపు మెఱుంగు తళుక్కు మనఁగ
వీథి నేవేళ మెలఁగు నవ్విప్రవనిత. 351
క. అంతట మగనికి నన్నం
బింతయుడక వండినట్టి దెల్లను జారో

ప్రాంతములఁ జేర్చ నాతఁ డ
నంతవ్యథఁ గూటిబీదరై నెవ్వగలన్. 352

క. నీనడకలు గంటి గదే
కానీవే నగరఁ జెప్పి కారించెద ని
న్నే నంచుఁ గుంటిసుంకరి
పూనిక బెదరించుఁ బోలఁతి బోమముడి వెట్టన్. 353

తే. అంత నయ్యింతి యొక్కింత యలికియాడి
ప్రేగులోపలితీఁట నీబీదముసలి
కన్ను లుండంగఁగద నన్ను గదుమసాగె
ననుచు జింతించి యొకయుపాయంబుఁ గాంచి. 354

తే. గ్రామదేవతయగు నమ్మగారి గుడికి
దినదినంబును జని మహాదేవి మగని
గ్రుడ్డిగావింపు మేఁటేఁటఁ గోడిబలియుఁ
బొంగలి ఘటింతు నని మ్రొక్కి పోవు మగిడి. 355

ఉ. అంతట విష్ణుశర్మ జఠరానలతాపము పర్వ నెంతయుం
జింతవహించి యించుకయు శిథిలయౌవర్ప నదతుఁ డౌట నీ
యింతి నిజేచ్ఛమై మెలఁగనిమ్మిఁక నన్నముఁ బెట్టనేని నా
కంతియె చాలు దీనికి నుపాయముఁ జూచెదనంచు
నెంచుచున్. 356

తే. ఊరివెలుపలఁ దగు నమ్మవారిగుడికి
దినదినము భార్య చనియెడుతెఱఁగుఁ దెలిసి
యచటి కొకనాఁడు మున్నుగా నరిగి శక్తి
వెనుకఁ గూర్చుండు నంత నవ్వనిత వచ్చి. 357

క. అమ్మా ప్రతిదినమును నే
నిమ్మాడ్కి న్వేఁడుకొనఁగ నెన్నటికిఁక నీ
వమ్మగని గ్రుడ్డి చేసెదు
నమ్మిన నాకోర్కి నీకొనర్చుట గాదే. 358

క. అని మ్రొక్కిన నప్పలుకు
ల్విని ధరణీదేవుఁ డెలుఁగు వేఱొకభంగిం
దనరఁగ నద్దేవత ప
ల్కినగతి నిట్లనియె నుమ్మలిక మెల్లఁజనన్. 359

క. నీమగని నంధుఁ జేసెద
నామాట ల్వినుము మఱందు నలుగుడుఁబదరా
దోమగువ యతని కన్నము
ప్రేమంబునఁ గంచ మరసి పెట్టుము దినమున్. 360

మ. అన మేధావిని శాంకరీవచనమే యంచు న్వితర్కించి యం
త నిశాంతంబున కేగి వల్లభునకు న్వడ్డింప నన్నంబు శా
కనికాయంబును సంఘటించిన నిజాగారంబుఁ జేరంగ వ
చ్చినవాఁడై యతఁ డూరకుండక మదశ్రీ నిట్లను
న్భార్యతోన్. 361

క. తరుణీ యేమో తెలియదు
తెరగట్టినయట్టు లున్నదే కన్నులకుం
దెరువడుగుచు వచ్చితి మం
దిరమున కిఁక నేమి యనుచుఁ దెలుపుదు నీకున్. 362

క. ఇన్నాళ్లకరణి నేరము
లెన్నక నీయిచ్చఁ దిరుగు మిదియు మొదలుగా

నన్నము వస్త్రం బిడుచున్
నన్నుం బోషించు మింక నలినదళాక్షీ. 363

వ. అనునప్పలుకుల కప్పడఁతి యతనిం దప్పక కనుంగొని యతండు నిజాగమనసమయమున నింటిలోన లేఁడనియు నింతలోన నిప్పాపి కంథత్వంబు ప్రాప్తించెనే యనియును మదీయభ్రమావిభ్రమం బింతియె కాక లోకంబులో నుపలంబులు పలుకంజాలునే యనియును జల్పపరాయణుండై యితం డద్దేవిమఱుఁగున గూర్చుండి పలికెం గావలయు నని సిద్ధాంతీకరించి వంచనాపరుం డగునితనిం బోషించిన మంచిదాన నగుదునే యని యెంచి కావించినసమంచితాన్నశాకానీకంబులు జారలోకంబున కర్పించిన నవ్విష్ణుశర్మయు నెత్తెఱుంగక నిత్తెఱంగున మాటలాడి నోటికూటికిఁ జేటు దెచ్చుకొంటిఁగదా యని డెందంబునం గుంది వినిందితరసనుండై కృశించెం గావున మౌనంబున నుండుమని ఖంజరీటంబు తెల్పిన సానుభవంబున మేను మఱచి యయ్యురగవరుం డేతత్కథావిశేషం బింతయొప్పునే యని యుచ్చైస్స్వనంబునం బలికిన నులికిపడి యవ్వలికిం జనిన మండూకమండలేశ్వరుం గనుంగొని యిప్పాట నోటికడి పోఁగొట్టుకొంటివే యని ఖంజరీటం బరిగెఁ గావున. 364

ఆ. పరుల నడుగరాని పరమరహస్యంబు
లడుగఁ దగునె విక్రమార్కభూప
నీవె తెలిసికొనుము నేఁడెల్ల లేకున్న
చేపు తెలియ జెప్పఁజేంతు నీకు. 365

తే. అని యమాత్యతనూజ యయ్యధిపుచేత
నంపకము గాంచి యింటికి నరిగె ననుచుఁ
జిలుక వచియింప నంతలో జలజబంధుఁ
డుదయగిరిసౌధవీథిపైఁ బొదలుటయును. 366

చ. కనుఁగొని యా ప్రభావతి జగజ్జనరంజనరాజభాషణం
బెనయక చిల్కపల్కులకు నేమఱియుక్తహృదయంబటంచు
మోహనగృహసీమఁ జేరి మఱి యంబుజము ల్మకులించు
వేళఁ బూనినపని కేగుచోఁ గలువ నేజపురాయని తేజి
యింపునన్. 367

తే. కప్పురపుబొట్టు చెమటచేఁ గరఁగి జాఱెఁ
జక్క దిద్దుము పూర్ణిమాచంద్రవదన
యింతలో నొక్కకథ వినిపింతు ననుచుఁ
బలుకఁదొడఁగెను బులకండ మొలుకుచుండ. 368

క. మఱునాఁడు విక్రమార్కుం
డరసియుఁ దెలిసికొనలేక యమ్మంత్రిసుతం
బరిచారకయువతి పరం
పరచేఁ బిలిపించికొని సమాదరణమునన్. 369

తే. తెరమఱుంగున నిలుప నత్తెఱవ పరుల
నడుగఁగూడని యిక్కార్య మడిగినపుడె
ప్రబలతరమైన జాతిస్వరంబుఁ జూపి
యదలు తురగంబుతోడ జోడగుదు వీవు. 370

## అయిదవ యుపకథ.

ఉ. ఆకథఁ జిత్తగింపుము ధరాధిప సాధుపనం బనంగ వ
స్తోకతరప్రసిద్ధిఁ బొలుచుం బుర మొక్కటి యందు మందరా

ఖ్యాకలితుండు శూద్రుఁడునయాన్వితుఁడై తగునాతఁ డిందిరా
లోకన మేమిలేమి నతిలోకదరిద్రతఁ జెంది కుందుచున్. 371

సీ. కొలుచువారల నోరుగొట్టి లెక్కలువ్రాసి
హరువుమీఱఁగ మణియములు చేసి
బ్రమసి యాసాసలరసవాదము లొనర్చి
ప్రకటించి రాజపట్టికలు దీర్చి
ప్రతివాసరంబు తీర్పడఁగఁ జేరువగట్టి
వాటంబుగాఁ దెరువాటు గొట్టి
వేళ్లమందు లమర్చి విషవైద్యతవహించి
తఱుఁగుబేరముల నెంతయును మించి

తే. మ్రుచ్చువగయును గని చూచి మూటమోసి
సుంకరులతోడ నొనఁగూడి జూదమాడి
యిట్లు వర్తించియును నాతఁ డేమి యందు
గళవళముఁ జెందెఁ గూడుఁ గోకయును లేక. 372

తే. అంత నమ్మందఋం దమందార్తి నుదర
పోషణంబునకై యూరిపొంత దోస
తోఁటఁ గావించెఁ గావడిపాటుపడుచు
నదియు నధ్వన్యదృక్పరం బై తనర్చె. 373

ఉ. అంతట నొక్కనక్కవొర యంబుజబాంధవుఁ డస్తపర్వతో
పాంతముఁ జేరుదాఁక బొరియం జతరానలకీల నెంతయుం
జింతిలుచుండి రేలు తన జీతపుబంటులు దాను భీతిరో
క్కింతయులేకయే మెసవి యేగుఁ దదీయఫలంబు లన్నియున్.

తే. ఆస్పృగాలాగ్రణికి ఘుటకాక్య వెలయు
నాలఁ డీరీతిఁ గర్కరికాతిపఙ్క్వ

ఫలపరంపరనుదరసంభరణావృత్తి
నడుపుచుండఁగ మందరుం డలుకవాఁడమి. 375

ఉ. అక్కట దోసతోఁట యిదిర్గొనఁ దదీయ ఫలంబులమ్మి యీ
డొక్కను సాకఁగోరితిఁ గడు న్నడురేలునవచ్చి యెవ్వరో
మక్కువ లేకనాకడుపుమంటయుఁబుచ్చికొనంగఁబూని యీ
చక్కెరవంటి పండ్లు తినసాగి రటంచుఁ గృశించు నెంతయున్.

చ. ఒకమృగధూర్త రాజవరుఁ డుజ్జ్వలనీతివిదుండు ధీరనా
మకుఁ డతిదూరఘోరవనమధ్య విహారుఁడు విద్విషద్విదా
రకుఁ డొకనాఁడు వేడుక సరాళముగా ఛటకోటితోడ నో
డక యరుదెంచె నచ్చటి కటత్తటిదీక్షణవీక్షితాస్యుఁడై. 377

తే. వచ్చి బడలిక దీర్చు దుర్వారకర్క
రీఫలామోద ధౌరంధరీవరిష్ఠ
పవనములచేత నాహారభాగ్య మిచట
నబ్బు నని యెంచి కెలని బిట్టడవి విడిసె. 378

క. తనమంత్రివరులతో మం
తనమున నీదోసతోఁట తనరెడుచోటఁ
మనజాతివార లుండరె
యని యాలోచన మొనర్చు నాసమయమునన్. 379

మ. ఘుటకుండంతట వేగువారు నుడువంగా ధీరుఁ డారీతి వ
చ్చుట లెల్లన్వినిమంత్రులంబిలిచియిచ్చోఁ బోయిఘంధించియు
త్కటమదైన్యభవమెల్లఁ జూపుటనువో కాదోవిచారింపుఁడే
మిటికన్నన్మన కొక్కవేళకగు తన్మిత్రత్వమంచెన్నదన్. 380

చ. అది యటులుండె నంతటిమహామహుఁ డిచ్చటి కేగుదెంచివం
దుదిమొద లేనెఱింగియునెదుర్కొని పూజయొనర్పకున్కి యొ

ప్పుడు మనము ట్లొనర్చినను బ్రాభవహానియు గౌరవంబు
నొం,పుదనర మున్ను మ్రొక్కఁగద మ్రొక్కుఁగొనన్వలయుం
జగంబునన్. 381

క. అనిన విని సచివులందఱు
ననఘా మఱి యాతఁ డింత యధికుండైనం
గొనివచ్చి పూజలిచ్చిన
మనకుం దప్పేమి యది సమంచిత మనినన్. 382

తే. బుద్ధిసారాఖ్యసచివుఁడు పూని పలుకు
దొరను మంత్రులఁ జూచి సంతోషమయ్యె
మొదల నెందైనఁ జన నాకు ముదలయిచ్చి
ధీరజంబుకవరుని సంధింపఁజనుఁడు. 383

వ. అనినం దదీయసంధానసముత్సాహభంగకారణం బగు నతని
ప్రతికారవచనంబులకుఁ జిడిముడిపడి యితండేమియెఱుంగు
విచ్చేయుం డనుచు సంధానపరకృత్యులైన యమాత్యులం
గూర్చుండ నియమించి యామృగధూర్తచక్రవర్తి యిట్ల
నియె. 384

క. ఒకనికిఁ దెలియు న్వేఱొక
నికిఁ దెలియక యుండుఁ గార్యనిర్ణయ మితఁడే
టికి వద్దుగాళ్లు వైచెనొ
యకటా యది యెల్లఁ దెలియ నడుగన్వలయున్. 335

క. అని బుద్ధిసారు నెమ్మొగ
మునఁ జూపులు నిలుపఁ గేలు మొగిచి యతం డో
యనఘాత్మ వీరికన్నం
ఘనుఁడంగా నైన నొక్కకార్యము వినుమా. 386

చ. మును వినియుందు ధీరుని సమున్నతగర్వవిహారుఁ డంచునా
తని మదికి న్నవద్భులవితానము చీమలచాలుఁ బోలె నై
కనఁబడు నీవు పల్కు నుడికారపుమాటల కెల్ల నాతఁడా[న్.
దును విరసంపుఁ బల్కులు గడు న్మతిమోసము వచ్చు నత్తఱిన్

క. మోసము వచ్చుట యరుదే
యీసునఁ దద్గర్వభాష లిచటి సృగాలా
గ్రేసరులు నైతురే విను
మాసమయము సుమ్ము దొరల కవగడ మరయన్. 388

ఆ. అతఁడు గర్వయుక్తుఁ డౌటయుఁ గాకున్న
నొకనిదర్శనము మహోగ్ర శౌర్య
ప్రభుగుణంబు విడిచి పరభూమి కింత దూ
రంబు వచ్చునే సరాళి మనుచు. 389

క. కావున గర్వాతురుఁడై
కావలెఁ గాదేని యిచటి కర్కరికాళిం
దావిని తదాళి వచ్చెం
గావలె నెట్టైన మనకుఁ గావలెఁ జుమ్మీ. 390

మ. మనకీకర్కరికాఫలాళిగద సామ్రాజ్యంబు గల్పింపఁ జా
లినయాహారము దానికై యితఁడు దోర్లీలాసముల్లాసతం
జను దేర న్మనమేగి విందులగతి న్సంధించు నీకార్య మి
ప్పుడి నాకు న్సరిపోదు మీకు రుచియింపం బోలు నిప్పట్టునన్.

వ. ఆకార్య మాత్సర్యకృతానురాగు లగు నీనియోగుల మాట
లకుం గోపాటోపంబు నామదిం బాటిల్లదు దుష్టనిరసన
శుభానయనిష్ఠాగరిష్ఠులు కాక కాలోచితప్రభంజన మాత్ర
కృత్యులగువార లమాత్యులే యది యట్లుండె వరునిం గని

తోడితెచ్చితేనియుం దదీయక్రమాపకోదారం బగు నాహారం బిడవలయుం గదా యాకర్కరీవానంబు కొంచెంబగుటం బరాక్రమంబుఁ జూపకుండునే యంటివేని దానికిం బ్రతికార్యం బీయుపాయంబునఁ బన్నివచ్చెద నని కర్ణోపాంతంబునం గొన్నిమాటలు నొడివి నిజాధినాథు దెస దరహాసం బగు నంగీకారంబుఁ గైకొని బుద్ధిసారుండు తదాస్థానంబు వెలువడి. 392

క. తటచలితచలదళచ్యుత
తోటతోటరవశాలిఫలమిథోరణకేళీ
పటుతరజలచరనికరో
త్కటమై తనరారు చెఱువుకాలువఁ జేరెన్. 393

తే. చేరి పనివూని యిటకు వచ్చితి మదుక్తి
కొదవపడకుండ నెట్లొనఁగూడు నొకొ్క
కార్యమని నాల్గుదిక్కులు గనుచునుండ
దైవవశమున నత్యద్భుతంబుగాఁగ. 394

సీ. క్రవ్యాగతోగ్రకాకవిధూతమక్షికా
పుంజమై తగు వెన్నుపుంటితోడ
బాలకక్రీడావిపాటితరోమజా
లంబైనయట్టి వాలంబు తోడ
నగ్రిమపాదబంధాలిక్రృథాసముం
దనములౌ వెడవెడ దాట్లతోడఁ
గఠిననిజస్వామికరకాష్ఠనిపాతజా
తంబునై తొరఁగు రక్తంబుతోడఁ

తే. గర్ణకంఠోదరాధారకంబు లగుచు
నమరు ముయ్యార్రు పిడుఁదుతండములతోడ
నచ్చటికి వచ్చె నొకయశ్వ మల్పహేష
జాతి దెల్పంగ జలపాన సంభ్రమమున. 395

ఉ. వచ్చి జలంబు గ్రోల నిలువంబడఁ గన్గొని బుద్ధిసారుఁ డు
ద్యచ్చతురత్వ మొప్ప వినయంబునఁ జేరి నమస్కరించి యే
నిచ్చట నిన్నుఁ జూచి చనియెం బహుకాలము నేఁడు గంటినా
ముచ్చట లెల్లఁ దీఱ మన మున్నటి నెయ్యము లెంచుకొందువే.

చ. అది యటు లుండె నీతను వసంతబలాఢ్యము బక్కచిక్కియు
న్నది యిది మాఱురూపువడి యద్దిర యిద్దురవస్థ యేక్రియం
గదిసెనొ నన్నువంటి చెలికాఁ డొకఁ డుండఁగ నిమ్మనో
వ్యథా, భ్యుదయము వొందనేటికి నయో నను వింతఁగఁ
జూడఁ బాడియే. 397

క. అనిన విని యత్తురంగం
బనఘా నిను మఱవనే ర్తునా బహుకాలం
బునకైన బుద్ధిసారుం
డనుసుకృతివి గావె నెయ్య మలఁతియె మనకున్. 398

క. మామా యల్లుఁడ వని మన
మామాడ్కిం వావి యొకటి యమరించి నయ
శ్రీమించఁ బ్రవర్తిల్లుట
యేమైన న్మఱచువాఁడనే గుణహారా. 399

చ. ప్రకటవిషాదవేదనపరస్పరవృత్తి నినుం గనంగఁ దా
పకవిహితప్రవృత్తికి నవక్షత యొంచక పల్కరించి నీ

వకుటిలవృత్తివైతి వినయాభరణా మదిఁగోరియుండు మా
మకహృదయవ్యథాకథ సమస్తము నీకెఱిఁగింప నెప్పుడున్.

ఉ. ఈపురి నొక్కరెడ్డి వెలయిచ్చి ననుం గొనితెచ్చి పోషణ
శ్రీపరివర్ధమానునిఁగఁ జేయుట నీవు నెఱుంగుదే కదా
యాపయి నాతఁ డొక్కరుఁడ రైన నను న్వెలకిచ్చె నన్యవి
త్తాపహృతిప్రణీతమతిహారికి వేఱొక జేరివానికిన్. 401

క. అతఁ డింక నేమి సెప్పుదు
సతతము నూరూరిసంతసంతల కత్యు
ద్ధతిఁ జెఱకలెత్తి తఱుము
న్మతివిరయం డింతయైన మత్తనుబాధన్. 402

తే. పెఱికయేచాలు నానడ్డి విఱుఁగఁజేయ
దానిపైఁ దాను నెక్కు నింతయును గాక
యకట వయ్యాళిగాఁగఁ బొమ్మనుచుఁ గొట్టు
నతనిచేతులలోఁ జెంగలమ్మ గొట్ట. 403

మ. పొరుగూళ్ళం దిరునాళ్లసాగిస భరంపున్మానిసి న్మోయని
ష్ఠురవృత్తిన్ననుఁజూపి సుంకము లటంచుం గూలియించు
న్వారా, లురయం బారఁగ మోచి నన్నుఁదఱుము న్లోభా
క్తిమైఁ దా నిరాదరుఁడై మేఁపఁడు కాళ్ళగట్టి విడుచుం
దత్తత్ప్రదేశంబులన్. 404

తే. గొఱపమా లేదు నీరార్పు గొడవ యొఱుఁగ
గడ్డి వేయఁడు కవణంబు గానివావి
జంబుకాధీశ చూడు మీచాయ నేను
గుజ్జమై పుట్టి యీగోడు గుడువవలసె. 405

క. త్రిమ్మరి కూపటికై తన
యిమ్మున కేతేర దుక్కి యెనుపోతులు రెం
డిమ్ములఁ గొమ్ములఁ జిమ్ముం
గ్రమ్మిన నిర్దయతఁ బసులగాడింగట్టన్. 406

ఉ. అక్కటినాత్మకుండు కసవారసి తెమ్మని కూఁతుచేతికిం
జెక్కుడుఁబాఱ యీయ వడి నెట్టది వెల్వడి చేనిమంచెపై
నెక్కినజారుఁగూడి రమియించి దినాంతమునందు వచ్చి బ
ల్త్రొక్కులు నా మొగంబున విదుర్చును గొన్నితృణాగ్ర
ఖండముల్. 407

క తొంటిజని వానియు ప్పటు
తింటిఁ జుమా యింతపాటుఁ దెచ్చుకొనుటకై
కంటికిఁ గూరుకురా దాఁ
కంటికిఁ దుదిలేదు చిక్కకయె యెట్లుందున్. 408

క. ఇటువలె నున్నది నాకథ
ఘటకస్పృగాలేంద్రుఁ గొలిచికద యుండుదు వ
ప్పటుమతికి సేమమే యి
చ్చటికేటికి వచ్చి తనిన జంబుక మనియెన్. 409

తే. అకట నీయట్టి సుగుణరత్నాకరునకు
నిట్టిదురవస్థ వచ్చెనే యింకమీఁద
నంతయును జక్కనయ్యెడు నస్మదాగ
ఘనము వినిపింతు వినుమాసమానమాన. 410

క. ఘటకున కహిభయ మొదవె
న్నటుగతి నీకుఁగల పక్షపాత మతనిపై
నటియింపఁజేసి మెలఁగుము
దిట మలరం దార్ఢ్యనామధేయుఁడ వగుటన్. 411

వ. అని ధీరాగమనంబు సవిస్తరంబుగాఁ దెలిపి వెండియు. 412

తే. నీవు మాకెల్ల దొరవొలె నేఁడు మొదలు
కొన్ని నాళ్లందు భవదీయఘోరమూర్తిఁ
గాంచి ధీరుం డపూర్వమృగం బటంచుఁ
దలఁగు నది మాకు శుభము గంధర్వరాజ. 413

క. ఈరేయి దోసపం డ్ల
వ్వారిగఁ దిను మర్కుఁ డపరవసుధాధరముం
జేరినపిమ్మట నిలుమీ
చేరువ నే నపుడు వచ్చి చేర్చెదఁ దోఁటన్. 414

క. అనిపల్కి బుద్ధిసారుఁడు
చని యంతయుఁ దెలిపె ఘటకజంబుకకులనా
థున కంతటఁ జారులు దె
ల్పిన నది విని ధీరుఁడొక్క లేనగవలరన్. 415

క. తనమంత్రి సుముఖనామకుఁ
గనుఁగొనుటయు నతఁడు లేచి కార్యముమీఁద
న్ననుఁ జిత్తగింపు మనుచుం
జనిరయుం దత్తురగమున్న చక్కటి కెలమిన్. 416

చ. చని కరము ల్మొగిడ్చి బుధసన్నుత జంబుకజాలివాఁడ న
త్యనఘుఁడ నే నతీతము ననాగతము న్మఱివర్తమానముం
గని వివరింతు నిప్పు డొక కాఱియచే వెతఁ జెందినాఁడ వి
ద్ధినమున నీకుఁ గల్గువడ దేఱఁగ గర్కరికాఫలావళుల్. 417

చ. ఇది నిజమైన తేపు వచియించెదఁ దక్కిన కార్యమంతయుం
దుదినొక విన్నపంబు దయతో విను మూఁకటఁ గుందినాఁడ
నేఁ, దదనున దోసపండ్లు తినునత్తఱి నన్నొకసారి పిల్వ

నే, తెదరని ప్రీతి నివ్వెఱఁగుచెంగట నివ్వలఁ బొంచి యుండెదన్. 418

*క. అనిపూన్చి ధీరుతో న
త్యనుపమగతి సుముఖనాముఁ డవగడమగున
ట్లొనరించి వేగవచ్చితి
నని తెలిపె ప్రవియుఁ బశ్చిమాంబుధిఁ గ్రుంకెన్. 419

వ. అంత. 420

మ. రవిరాక న్మదిఁగోరు పద్మినులు చక్రస్త్రీలు మోము ల్మడుం
ప వియోగవ్యథఁ గుందఁ బొల్పడియెమామాడ్కి న్మముం
గోరుకై,రవణీలోకము చెంగలించె నని చంద్రప్రేమ మస్మ
ద్విలోకవిస్పష్టం బనిజారలాడ నడరెం గాఢాంధకారచ్ఛ
టల్. 421

శా. ఆవేళ న్నిజకామినీకరగృహీతాభీలదండావనీ
జావాలీకృతబాహుమూలుఁడుమహీయగకంబళాచ్ఛాదితుం
డావిర్భూతకఠోరఘోషుఁ డయి యాత్మాకల్పితోర్వారువ
న్యావీరుజ్జనితోత్ఫలావనపరుం డమ్మందరుం డుండఁగాన్.

చ. ఘటకుఁడు పంపఁగా నరిగి కంపవెలుంగు తలంగఁద్రోచి యు
ద్భటగతి బుద్ధిసారుఁ డటు తారునఁ గర్కరికాఫలాళిఁ జా

---

*తే. అనిన విస్మయమంది యయ్యశ్వరత్న
మెంత కార్యంబుగాఁజెప్పె నిదఁ దటంచు
గొంచి యాహారవేళఁ దలంచువాఁడ
నమదు నమ్మిక లిచ్చిన సాహసంబు.

క. చని సుముఖుం దధిపతితో, ననమా యాయశ్వమునకు నవగడమగున
ట్లొనరించి వేగవచ్చితి, నని తెలిపె ప్రవియుఁ గ్రుంకె నాభమయమునన్.

ఫుటయుఁ దురంగము న్వైసవెఁబోలతిక త్తైగిపోవఁ బత్త్రముల్
త్రుటితములై పడం బృథులతుండముభూస్థలిసోఁకునట్లుగన్.

తే. అంత సుముఖుని దలఁచి యయ్యశ్వరత్న
మలఘుహేషారవంబునఁ బిలుచుటయును
నిదియె పండ్లెల్ల దినిపోయె నేమొ యనుచు
మందరుఁడు కోలచేఁ బరిమార్చెదాని. 424

క. ఇటువలె నొగిలి తురంగం
బటునిటు వడి పాతిపోయి యస్మద్వనియే
మిటికిం జూపితకట యని
చటులవ్యథఁ గుందె మహీభుజా వింటికదా. 425

క. కావున నేఁడెల్లను నీ
భావంబున నరయు మెఱుకపడ కుండినచోఁ
నీవిధ మని జలచరవా
ఒసావిర్భూతికిని హేతు వమరవచింతున్. 426

తే. అని నియోగితనూజ యయ్యధిపుఁ దనుప
నిలయమున కేగె నని చిల్కపలుకఁ గమ్మ
తమ్మినెత్తావి తెమ్మెర ల్గ్రమ్ముటయును
నలప్రభావతి కేళీగృహంబుఁ జేరు. 427

ఉ. అంతఁ గ్రమక్రమంబున నహస్కరబింబము పూర్వశైలసౌ
ధాంతహిరణ్యకుంభము విహాయసమండలనామఖేటకా
భ్యంతరధాతురాగ మపరాద్రివిమానవితానితాలిదు
ర్గాంతవిభావిభావ్యముకురంబును నై జలరాశిఁ గ్రుంకినన్.

సీ. అద్దంబులోఁ దోఁచు నల్లరేఖయనంగ
మోముపైఁ దెలినాభినామ మమరఁ

దలిరాకుపై మొగ్గు నలరుమొగ్గ యనంగ
మోవిపై ముక్కుటెము త్తె మమర
వలమురిపై నంటు జలధిసంక మనంగ
గళముపైఁ గస్తురి కప్పు మెఱయఁ
గాలాహిపై మించు కంచుకంబో యనంగ
జడమీఁద ముడి పూవుసరము లొరయ
తే. లలనుదోహదధూమము ల్గప్పుకరణి
నంగయష్టిక నీలసంవ్యాన మెసఁగఁ
గదలి యేతెంచె రాజసంగమసుఖైక
పరతఁ జెంది ప్రభావతీపద్మగంధి. 429
చ. వచ్చినఁ జూచి కీర మనివారితచాతురిమీఱ నారి నీ
యిచ్చ గణాధినాథు గణియింపు తదాదృతి లేకయున్న నీ
వచ్చటి కేగుకార్యము రయంబునఁ గూడదు చిత్తగింపుమా
తచ్చరితం బటంచు నుచితంబుగ నెచ్చెలి నిల్పి యిట్లనున్.
తే. అంత మఱునాఁడు విక్రమార్కావనీశు
డలయమాత్యతనూజాతఁ బిలువఁ బనిచి
చనవరులు చెంతఁ గొలువ నాస్థానసీమఁ
జేరి సింగఁపుగద్దె నాసీనుఁ డగుచు. 431
తే. తెరమఱుంగునఁ గూర్చుండి తేనెవాన
ప్రబలఁ గథఁ జెప్ప నేర్చిన బాఁపనమ్మ
యిప్పుడైనను దెల్పుమా యేలనవ్వఁ
ఖర్వమీనము లనుఁడు నప్పడఁతి పలికె. 432
క. అడుగం గూడని కార్యం
బడిగెద వట్లని మును గళాస్యునితో వా

దుడుగక యొనర్చి పిమ్మట
యడలిన వటమునకు నుద్ది యగుదువు సుమ్మా. 433

## ఆఱవ యుపకథ.

చ. అది యెటులంటివేని వినుమావారిశావారినుండిపన్నగాం
గదుని నివాసమై యలరు కాశికిఁ బోయెడుత్రోవ నీడపు
ట్టదు గద నాఁగమించినయెడన్నొకచో నొకలేఁతమఱ్ఱి య
భ్యుదయము నొందసాగెఁ దఱినొందినవానల చేతనంతటన్.

తే. అధ్వగులు కోడిగములకై యాకులెల్లఁ
ద్రెంచి శాఖావితానము ల్ద్రుంచివైవ
మోడువడియుండె నది నిల్వనీడపట్టు
గొమ్మయును లేమి తనయందుఁ గుదురుకొనఁగ. 435

తే. అంత నొకశైవుఁ డాత్రోవ నరుగువాఁడు
కెలని కొలనున నాహ్నికక్రియలు దీర్చి
చెంతఁబడియున్న ఱాయి యాచెట్టుమొదటఁ
జేర్చి విఘ్నేశుఁ డనుచుఁ బూజించి చనిన. 436

క. అది మొదలుగఁ దెరువరులిం
పుదలిర్పఁగఁ దెచ్చితెచ్చి పుడిసెఁడు నీళ్లుం
బదియైదు గఱికె పోచలు
గదియించి చనంగ నచట గణపతి నిలిచెన్. 437

సీ. పాల్పొంగి వఱదలై పాఱఁ జెంగటి యూళ్ల
కాఁపుగుబ్బెతలు పొంగళ్లువెట్ట
నీళ్లువెల్లువగట్ట నికటాగ్రహారధ
రాసురు ల్నారికేళములు గొట్ట

యుండిగల్గినండఁ బోన్నూళ్ల కేగెడు తేరు
లకలంకభక్తిఁ గానుకలు వైవఁ
గుప్పగాఁ దెరువాట్లు గొట్టెడు పెనుదొంగ
బంటు లాదాయంబు పంచి యొసఁగ
తే. నీడపందిరి చెంత గన్నేరుతోఁట
నమ్మి పూజించుఁ గ్రొత్తశాఖాచినంబి
పొంతనిన్పిన దారువిభూతిపాత్ర
మమరఁ గనుపట్టె నచట విఘ్నాధినేత. 438

సీ. తను దలంచినవేళ ధరణీధరకుమారి
పాలిండ్ల బోరునఁ బాలు గురియఁ
బొడఁగనవచ్చు వేల్పులతేని కరిఁ జూచి
దాక్షాయణీభర్త తన్నుఁ దలఁప
మనసునిల్వమి నెమ్మి మాఁపుపై వయ్యాళి
మన్నీఁడు తనుఁజూచి మరలిపోవ
మముఁ బిల్వఁ బంపుకొమ్మా యని ప్రమథసం
ఘమ్ములు తన పేరఁ గమ్మలనుప
తే. నతుల కైలాసలీలాగృహాంతరాళ
కేళికాపాళికలును గపోల మరిచ
కాయమానమహాచ్ఛాయజాయమాన
మేదురామోదుఁ డయ్యె లంబోదరుండు. 439

క. ఆతనికి వెఱచి పథిక
వ్రాతము తనుఁ జెనకకునికి వటభూరుహ ము
ఖ్యాతతశాఖాగ్ర వస
ద్యోతటినీహంసికాసముత్కర మయ్యెన్. 440

వ. ఆసమయంబున. 441

సీ. పాటలావనిజాతపటలదోహదము కా
సారార్థజలకుంభజన్మమూర్తి
సహకారశుకభారసాధారకరణి వ
న్యానంగశూలిఫాలాక్షవీక్ష
శాల్మలీఫలదండసంఘట్టనంబు ద
క్షిణమరున్మదహస్తిసింహరుతము
పథికప్రపాంగణప్రాపణాంకణము మ
రీచికానిమ్నగాస్వఘుటపటిమ
తే. మహితశైత్యవధూస్తనమార్గదర్శి
చటులజంఝూలవాత్యాళిజననవేళ
తాలవృంతాదిమూల్యప్రదాయకంబు
దనరు సంతప్తజనము నిదాఘదినము. 442

మ. తురగాస్యోత్థ్రిమకృద్ధవోద్గతమహాధూమాంబువాహాంబు
వే, చరమాశాగతమైన గాలి కెదురై సారోజ్జ్వలస్యందనం
బు రహిం గ్రాలఁ గుమారు గాలిపటముం బోలెండివిన్మెల్లనే
తిరుగంగానిటులయ్యె నాఁగదినము ల్దీర్ఘంబులయ్యెంగడున్.

చ. పడమటిగాలి వెట్ట నొకపారియుఁ గ్రోలమి నీరసంబులై
జడిసిన చిల్వగుంపు నొకపారియు మ్రింగమి సొమ్మసిల్లి మ్రా
న్పడినగుఱ్ఱాని నొల్లని ధణాయునికిం దనవాహనంబులం
బడిబడియంపెనోయమరభర్తయనందగెదావధూమముల్

మ. జలజాప్తోగ్రమయూఖపుంజెకుముకి న్సప్తాశ్వకాంతోపల
మ్ములనోఁకించి తదుద్గతాగ్నిలవముం బోధించి వాత్యాననా

నిలవేగంబునఁ గాలుకొల్పి పతగానీకంబు పాకంబుగా
నలరించె న్నమయాఖ్యపాచకుఁడు భూతావాహరసంప్రాప్తికిన్.
మ. జలమింక న్నయనంబు లాతపభయశ్రాంతంబులై మధ్యసం
ధ్యలనుం దోఁచని యంబుకేళికయి ప్రాతర్వాసరాపోదయం
బులఁ గాన్పించె ననంగఁ దీరనగరాంభోజాతనీరాకరం
బులు నీరార్చుటకైన బల్చెలమల న్పొల్పొందె నవ్వేసవిన్.
తే. దారుణారుణకిరణసంతాపదిశల
ననుభవింపఁగఁ జాలక యంబుదములు
మెఱుపు లుఱుములు దొరఁగి భూమిపనికాయ్య
దేశముల నిల్చె ధూమంపుఁదిత్తు లగుచు. 447
క. ఆవేసవి నిష్కాసితుఁ
డై వసుధాదేవుఁ డొకఁడు డాత్మపురీయా
త్రావేశితకుతుకంబున
నావట మున్నట్టితోవ నరుదెంచె వెసన్. 448
సీ. గమనవేగంబునఁ గావిడి వెదురు వె
క్కసపు మ్రోఁతలఁ గిఱ్ఱుకఱ్ఱు మనఁగ
సగళకరోటిపై బిగియఁ జుట్టిన పటాం
చల మింత గాలిచే సంచలింప
సరకులుంచిన మాత్రసంచిలో నంటగ
ట్టిన యట్టి నేతిలడ్డిగ దనర్పఁ
గొనలెత్తి కదియఁజెక్కిన కావిధోవతి
పైఁ గట్టుకొన్న కంబళి యొసంగ
తే. నాతపగ్లానిచే నీద లరయఁ జాఁతి
గాఢవీతు నిరాశచే గ్రమ్ముటింగ

వచ్చివచ్చి యతండు దుర్వారపుణ్యా
వత్కృతప్రపమైన యవ్వాటముఁ జేరె. 449

వ. చేరి తద్విశాలపానీయశాలాంతరంబునం బరికీర్ణశీరతాశీతలం
బగుభూతలంబున విశ్వనాథేతివచనముఖరుం డగుచువిపక్షం
డించినవిధంబునం గంబడి పఱచి సుఖాసీనుండై యచ్చోంగటం
గూడిన యధ్వనీనులవలన యాచితోపలబ్ధం బగుతాంబూ
లంబునం బరితుష్టుండై యందు నందంబగు పందిటం దోర
ణంబుగా హత్తించిన పసుపుటాకులగుత్తుల కత్తమిల్లు నెత్తా
వుల మొత్తంబులు తాలవృంతంబులై దిశాభిత్తికల నొత్తు
కొనుటకుం బ్రమోదాయత్తచిత్తుం డగుచు దట్టంబుగా
నుట్టులం బెట్టినసారంబు లగుఘృతక్షీరపూరంబుల నుగ్గులిడి
యగ్గలపునిగ్గులు గలపాలబుగ్గలుముద్దాడి నిద్దంబులై వ్రేలు
వైణవడోలికల బాలకుల నునిచి జోలలువాడుచునిజమంది
రాంగణంబునం బోలె మెలంగు పథికాంగనలఁ గనుంగొని
యాశ్చర్యధుర్యుండగుచుఁ జెంగటంజెలంగు నికుంజపుంజం
బులం బరిచారికలు సూపాన్నశాకంబులు పాకంబులుసేయు
నంతకు నిద్రాముద్రితులై సమయంబగుటయుఁ గెలంకునం
బోకంబగు కొలంకున నకలంకంబు లగు జలంబులం దోఁగి
సుస్నాతులై వచ్చి యచ్చటి కాయమానంబుల నాలంబమా
నంబు లగు గోపీచందనశ్వేతమృత్తికాదులు మతానుసా
రంబుగాఁ దాల్చి చను నధ్వన్యమాన్యుల నాహారంబులడుగు
తెరువరుల దీనాలాపంబులకు దుర్వారనిర్వేదంబు నొందుచు
నపారపిపాసాయాసులై చేరి తదీయాధికారి దత్తామలక
పూర్వకంబుగా శీతలోష్ణోదకంబుల యథాభిలాషంబుగఁ

గాని ప్రసంగవశజనితంబు లగు రాజకార్యంబులం బఱాపర
పక్షంబులు వహించి పౌరాదుగ్రామీణుల నిరర్థ ప్రయా
సంబునకుం దరహాసంబు సేయుచు దధిత క్రవిక్రయంబులు
పదేశమాత్రంబులుగా జారాన్వేషణంబులు ప్రధాన
కార్యంబులుగా సమీపజనపదంబులనుండి వచ్చియున్న
యాభీరభీరువులపరిభాషలభావం బెఱింగియంతరంగంబులం
గరంగి మార్గశ్రమంబును దినావసానప్రాప్తల దూరంబు
లును విచారింపక తదానీతులై సంకేతలతాగృహంబుల
కరుగుకుమారపాంథుల వయోమదాంధత్వంబుఁ దిలకించి
యించువిలుకాని యకాలశౌర్య నిర్వహణంబునకు మెచ్చుచు
నత్తైర్థికుండు పూర్వరాత్రంబునఁ బ్రయోజనవశంబున
జాగరూకుండై యుండుటం జేసి శయనించి నిద్రాముద్రిత
నేత్రుండై యుండునంత. 450

తే. తత్ప్రవాసాంతరజనుల సంతాపదశల
పాలుపఱుపని తనప్రతాపంబు రోసి
కొంచెపడిచెనొ రవినాఁగఁ గోష్ణమయ్యె
నతులయామశయానాంతరాతపములు. 451

తే. అప్పుడచ్చటఁ గూడిన యధ్వగాళి
చనియె నిర్దిష్టనగరవిశ్రాంతినొంద
ప్రొద్దుగ్రుంకినఁ బిల్లారిపూజ సేయు
బ్రాహ్మణుండును కెంగటిపల్లె కరిగె. 452

ఉ. అంతట మేలుకాంచి వసుధామరవర్యుఁ డనార్యనిర్గత
ధ్వాంతము నధ్వనీనరహితత్వముఁ జూచి దిగుల్గనింప లో
నెంతయుఁ జింతనొంది తెరు వెక్కడనో కనఁగూడ దీడనే

కాంతముగాఁగ నిల్వఁగ భయంబగుచున్న దటంచు
ఖిన్నుఁ డై. 453

క. అంత విచారించియు ఘన
సంతమసముకతన వెడలి చనరామి నతం
డంతిక తటాకమున సా
యంతనవిధిఁ దీర్చివచ్చి యతిభయ మెనయన్. 454

శా. గంగే ఢుంఢి గణేశ భైరవ మహాగౌరీపతే పాహియం
చుం గాశీపురి వేల్పులందలఁచి కొంచుం బవ్వళించెం దటో
త్తుంగాత్యాతతశాఖ క్రిందఁ దనకుం దోడేమియు న్లేమి
న్నానంగాఁ ఘోరభయంబు చీమచిటుకన్నం గావడిం
జూచుచున్. 455

తే. ఇట్లు శయనించి నిద్దుర రమునయకునికి
నమ్మహీజమ్ముఁ జూచి వృక్షాగ్రగణ్య
యలఁగయావటమైన నీయంతగలదె
నిన్ను మావంటివారు వర్ణింపఁగలరె. 456

తే. సద్విజాశ్రయములు భవచ్ఛాఖలెల్ల
నిబిడవర్ణాత్మకంబులు నీదుజడలు
హరిగతిప్రతిపాదినీయక్రమరయ
నీమహాగమ విఖ్యాతి నెఱయ మెఱసె 457

క. నీనీడఁ జేరుకతన న
హీనతరఖ్యాతిఁ జెంది యీసుమపూజల్
బోనములు నడపఁగా నీ
యేనుఁగు మొగమయ్య వెలసె నిచ్చట ననినన్. 458

చ. అలరె మహీరుహాగ్రణి నిజాగ్రపత్త్రిభయంకరంబుగాఁ
గలకలనవ్వి యోబుధశిఖామణి నీఫణితంబు విన్నవే
చెలఁగితి నీదునీడ వెలసెం గణనాయకుఁ డన్నమాటకుం
భళిభళి నిశ్చితార్థమతిభంగికి మెచ్చుమి దోషమొందదే. 459

క. అనుమాటకు శైలసుతా
తనయుఁడు కోపించి మంచి తగవా నేనిం
దునికి న్నీవిటు ప్రబలితి
నిను జేరుట వెలసినాఁడనే మహీరుహమా. 460

క. మునుపున్నయునికిఁ దలఁపక
ననుఁజేరుటకతన వెలసినాఁ డీగణరా
జని పలుక న్నోరెటులా
డెను సిగ్గు జనింపదేమొ డెందములోనన్. 461

తే. అనిన జలపాదిరియై పాదపాగ్రగణ్యుఁ
డిట్లనియెఁ దైర్థికుండౌర యిట్టివేళ
వీరికలహంబుకతమున వెఱపులేక
యుండఁగల్గెఁగదా యని యూకొనంగ. 462

మ. జలరాశిం బవళించు శౌరి నుదరాంచల్లోకచాతుర్దశీ
కలితున్మున్నకయుండఁ బత్త్రమున విఖ్యాతంబుగాఁ దాల్చి
మ్రాఁకులలో నగ్రగణేయతం దనరు నాకు న్నీవు ప్రాపన్న
సిగ్గులచే టెంత యెఱుంగ కాడితివి నీకుం బ్రాపునై
యుండఁగన్. 463

క. నాపీడ నిలుచుపథికులు
కానుకగాఁ గొన్ని యొసఁగ గాదే మఱిసీ

కినడవడి గలిగెన్మదిఁ
గావున మత్కృతమహోపకారము సుమతీ. 464

మ. అని లంబోదరుతో వటం బతికుతర్కాలంబమై యున్నచో
నినబింబంబుదయంబుఁ గాంచుతఱి నాపృథ్వీసుపర్వార్యుఁడా
త్మనగర్యాదరధుర్యుఁడై యరిగె నంతం దద్రుమాశ్రయగ
ర్వనిరాసంబున కంబికాసుతుఁడు దుర్వారప్రభావమ్మునన్.

మ. హితపూజాపరుఁడైన భూసురునితో నే నిచ్చట న్నిల్వ నేఁ
డతిసమ్మోదముతో స్థలాంతరసపర్యాలోలతం బోయెదఁ
మఱిఁజింతింపకు మంచుఁ బల్కి తలఁగెం బానీయశాలం
బడెం, బ్రతివేళాగతపాంథవేధ వటముం బ్రాగ్రూపమొందె
న్వెసన్. 466

క. ఆవెనుక నేలతోడరితి
దేవునితో ననుచు వటమతివ్యథఁజెందెఁ
భూవల్లభ వింటివికద
యావగ యగుదీవు నన్ను నడిగితివేనిన్. 467

క. అటు గనుక నీవె తెలియుము
పటుగతి నేఁడెల్లఁ గానఁబడకుండిన ని
చ్చటి కెల్లివచ్చి తెలిపెద
ఘటియింపు మనుజ్ఞ మన్నికాయంబునకున్. 468

తే. అని ప్రధానతనూజ గేహమున కరిగె
ననుచుఁ గీరంబువల్క సుధాంశుకాంత
నికరములనీరు జాఱఁ నిలువఁజూచి
యాప్రభావతి క్రీడాగృహంబుఁ జేరె. 469

క. క్రమమున భాస్కరుఁ డంతటఁ
గమలాసీనుఁడయి కమలకరుఁడై కమలా
రమణీయుఁ డగుచుఁ గ్రుంకినఁ
భ్రమదాంబుధి దేలి యాప్రభావతి బాలిన్. 470

తే. రాజవిరహాప్రభావతిరస్కృతంబు
కృతసఖప్రార్థనాశతాంగీకృతంబు
నైనభూషణచయము నేమైనదనినఁ
జేరఁ జనుదేరఁజూచి యక్కీరవరుఁడు. 471

తే. అమ్మ నినుఁ జూచినపుడెల్ల నయ్యమాత్య
తనయ తలఁపునఁ బాతెఁడు దానినైపు
ణీవిశేషంబు వినుమంచు నిలువఁబట్టి
గట్టిచలముట్టిపడ సెట్టిపట్టి కనియె. 472

క. తనుమదిఁగనఁ జాలక య
త్యనుపమ మగుచింత విక్రమార్కుఁడు పిలువం
బనిచిన యమ్మఱునాఁడుం
జనియె న్ఘనబుద్ధితనయ సవినయగరిమన్. 473

వ. అని యథాపూర్వంబుగా నాసీనయై మీనవాసకారణాక్షా
నాధీనుండైన యమ్మానవాధీశ్వరుఁ గుఱించి యాస్థానంబునం
గలజనంబులు నిజమధురవచనసుధాసారంబునకుఁ గర్ణాంజలి
పుటంబు లొగ్గ నక్కంజనయన యిట్లనియె. 474

తే. ఘనులు దెలియంగరాని యీపరమగోప్య
మైనకార్యంబు నీవు నన్నడిగితేని
స్వపతి జారుల కెడసినచపల యనెడి
కాంతతో జంట యగుదు వాగాథ వినుము. 475

## ఏడవ యుపకథ.

క. సౌరాష్ట్ర భూమిలోఁ గుణ
గౌరవుఁ డనునృపతి యేలఁగాఁ దగు విభవా
ధారంబను పురిఁ గథకా
ఖ్యారాముం డొక్కభూసురాగ్రణి వెలయున్. 476

సీ. అలికి ముగ్గులు వెట్టినట్టి తిన్నెలు కంచు
బోరుతల్పులు పాలువోసి చాల
యార్చువచ్చు ననంగ నొనరు చావడి తాళు
వారంబు చిన్నిగవాక్షు లమరు
వంట కొట్టము చిలువాన మించిన మిద్దె
పట్టెమంచముతోడి పడుక యిట్లు
పడసాలముంగిలి పందిరి పసిగాడి
కాయధాన్యములున్న కణజములును
తే. పెరటిలో నారికేళ జంబీరముఖ్య
నిఖలఫలవృక్షములు మంచినీళ్లబావి
నమర నయ్యింట నిత్యకల్యాణములును
బచ్చతోరణములు మించఁ బరఁగు నతఁడు. 477

తే. అతనిప్రియపుత్రి యగుచపలాఖ్య యొకతె
పేర్మిఁబోషింప నానాఁటఁ బెండ్లి కెదిగె
మరుఁడు మఱచినసాము వేమఱును జేయఁ
దలఁచి పాదనగరడిలోఁ దట్టెఁ గట్టె. 478

క. అంతట నక్కన్నియ నొక
యంతర్వాణికి నొసంగి యక్కథకుఁడు గే

హాంతమున నిలిపికొని యు
న్నంతట మోదము జనింప నాదంపతులున్. 479

క. ఆరీతినుండు నంతట
నారమణీమణికి యౌవనాగమ మొదవం
గూరిచిరి వరునితో ముద
మూరఁగఁ దలిదండ్రు లొక మహూర్తమునందున్. 480

క. ఆరేయి చపలమగనిం
జేరుటయే కాని యేమిచెప్పుదు లోకా
చార మెఱుంగని యాతని
గారా మొక్కింత యైనఁ గానక చనియెన్. 481

క. దినదినము నిట్టులూరక
చనిచని యామీఁద సిగ్గు చాలించి ముదం
బెనయం బైకొని చూచియుఁ
గనదయ్యె న్వాని సురతకాంతాగుణమున్. 482

సీ. తలుపుచెంగటఁ గొంత నిలిచి యాకర్షణ
శ్రీ లేమిఁ దనుదాన చేర నరిగి
క్రముకఖండము లీయఁగాఁబోయి సంగ్రహా
సక్తి లేమిని శయ్యమీఁద నునిచి
కదిసి పాదము లొత్తఁగాఁ బూని యంగీకృ
తిస్ఫూర్తిఁ గనమి భీతిల్లి లేచి
ప్రేమగన్పడఁ బల్కరించి ప్రత్యుత్తర
స్థితిగానఁబడకున్న విన్నఁబోయి
తే. శాస్త్ర పాఠక్రమానంతజాడ్యుఁడైన
ధవుని గని యుస్సురంచును దలుపుమూసి

గుబ్బకవమీఁది పయ్యెదకొంగు పఱచి
నేలఁ బవళించు ముగువ కన్నీరు దొరఁగ. 483

సీ. కవగూడి యొడఁబాయఁగా లేని మిథునంబు
కాంతుఁ వీక్షించి యేకారఁదొడఁగు
నన్యోన్యమైత్రి సయ్యాటలాడెడు వధూ
వరులవేడుకకు భావమున నుడుకు
భాగ్యంబుగల సతీపతుల నిర్భయరహః
క్రీడలకెల్ల గ్రుక్కిళ్లు మ్రింగు
మదనకేళీపరిమ్లానాంగులగు దంప
తుల యందమునకుఁ గొందలముఁ జెందు
తే. నుర్వి నిర్వక్ర తరుణవయోమదాంధ
గంధసింధురగమన లఖండసౌఖ్య
మెంత గల్గియు సంభోగహీన మైన
నెట్లు భరియింపఁగలరు మహిన్మహీంద్ర. 484
క. పగలెల్ల నింటిపనులకు
వగపడ నొకరీతి మఱచియైనను సుందరి
ముగువ నిశాముఖ మైనం
దిగులుపడు న్నగనివగ గణించుచు మదిలోన్. 485
సీ. పట్టికాఁపుర మింత రట్టాయెఁగా యంచుఁ
దల్లి పెల్లగువంతఁ దల్లడిల్లు
జాయాబహుళక్షతజామాతృజాడ్యుఁడై
తండ్రి యుండంద ఱందమునఁ గుందుఁ
గ్రోధమొందిననైనఁ గొడుకు దుర్గుణ మెంచి
యత్తమామొత్తు మాటాడ వెఱచుఁ

దాఁజెప్పు చదువు లింతకుఁ దెచ్చెఁగా యంచు
మామ యే మన లేక మోము వాంచు
తే. మర్మ మెఱుఁగని వార లిమ్మగువ కేమి
యొచ్చమున్నదొకో మగఁ డొల్లఁ డనుచు
నాడుకొనఁ జొత్తు రక్కటా యాఁడుఁబుట్టు
పుట్టరాదుసుమా లోకమున నరేంద్ర. 486
తే. ఇట్లు వర్తింప నొక్కనాఁ డిరులుగవియు
వేళఁ గార్యాంతరావేశ వెంటఁబడఁగ
నింటివారికిఁ జెప్పక నేగెఁ జపల
మగఁడు పొరుగూరికై బుద్ధిమంతుఁ డగుట. 487
క. ఆరేయి వానిచెలికాఁ
డారాధ్యుఁ డనంగఁ బరఁగు నాతండు తదా
గారమునఁ బడుక యింట ను
దారతదాగమనకాంక్షుఁడై పవళించెన్. 488
తే. అంతఁ జపలావధూటి నేఁడైన మంచి
బుద్ధిపుట్టదె మగని కాపూర్ణదైవ
కరుణ నని కేళిగేహంబు గదిసి యచట
వాని నిజనాథుఁ డని మదిలోన నెంచి. 489
శా. చేరంగాఁ జని యక్కటా యధిప మీచిత్తంబు రాకున్న నీ
వీరీతిం బదసేవ సేయు మని మీరే నన్ను శిక్షించి యే
నేరం బైన సహింప భాగ్యము గదా నిష్కారణం బిట్లు నా
పేరన్న న్మదిఁ గంటగించెదరు పెంపే మీకు నన్నేఁచుటల్.
క. అని దైన్యముతోఁ బలికిన
విని యాతఁడు మదనవిశిఖవివశుం డగుచున్

మునుదాని తెఱఁ గెఱుంగుట
నెనసినతమి సురతకేళి నింపుఘటింపన్. 491

క. ఆవెనుక మగఁడు గాఁడని
భావంబునఁ దెలిసి సిగ్గువడి యంతటిలో
దైవాధీనం బిది యని
భావించుచుఁ జపల మృదులభాషల ననియెన్. 492

తే. ఇంత మోసంబుఁ జేసి నాయిూలువెల్ల
నపహరించితి విఁక నేమి యైనకార్య
మయ్యె నేకద యీరీతి ననుదినంబు
నన్ను మన్నింపకున్నఁ బ్రాణములు విడుతు. 493

క. అని పలికె నదియు మొదలుగ
వెనుదీయక యజ్జయైన వేళల నెల్లం
జనుదెంచు వానిరతి న
వ్వనితామణి తనివిలేక వర్తిలఁ దొడఁగెన్. 494

సీ. భర్తకుఁ బ్రాతరౌపాసనాగ్ని యొసంగి
దుడుకుఁగా ముంగిటఁ దొంగి చూచు
నాయకునకు మజ్జనజలంబు ఘటియించి
తాపియింటికి నేగి తడవుచూచు
ధవుని చెంగట నిష్టదైవపూజ కమర్చి
తలవాఁకిటికిఁ బోయి నిలిచిచూచుఁ
బతికంచమున శాకవితతులు వడ్డించి
నిలువఁగూడక గోడ నెక్కిచూచు

తే. నెంతజాలిరో తాక యయ్యిందుముఖకిఁ
గూర్మినారాధ్యురాకలు గోరు టాకట

కాని ప్రాణేశు పరిచర్య కానివావి
యయ్యో నేమందునయ్య యయ్యతనుమహిమ. 495

సీ. తీవితో నేటినీటికిఁ బోవుచో వెంట
వెంటవచ్చితిఁజుమా విద్రుమోష్ఠి
పొరుగింటి చెలిఁ గూడి సరసము ల్పలుకుచోఁ
జెంత నిల్చితిఁజుమా దంతిగమన
ముంగిట జననితో ముచ్చటలాడంగ
నిక్కచూచితిఁజుమా టక్కులాఁడి
పడుకటింటికిఁ జెలు ల్ప్రార్థించి యనుపుచోఁ
దలుపుమీటితిఁజుమా తతనితంబ

తే. యనుచు నారాధ్యుఁ డొంటిపాలైన వేళ
నవ్వధూమణితోడ మోహంబుఁ దెలుప
నప్పుడంతియు నవి నీవు చెప్ప నేల
వినర నాకన్ను లెందున్న వనుచుఁ బలుకు. 496

క. ఈరీతి నుండు నంతట
వారల యందములు సవసవలుగా విని య
య్యూ రెల్ల గుజగుజలఁబో
జారునితోఁ జపల తెలుపుఁ జాంచల్యముగాన్. 497

క. వచ్చెఁగద బెడఁదె మన కిఁక
నిచ్చట నడయాడఁ గూడ దెటకేనియు నే
వచ్చెద రమ్మటు లైన
న్విచ్చలవిడి నడువవచ్చు వెఱవకు మదిలోన్. 498

తే. అనిన భయమంది యాతఁ డోయబల యింత
సాహసక్రియ చేయంగఁ జనునె మనకు

ననుచు వారింప విన కది యతనిఁ గూడి
యరిగెఁ దెగియించి నిర్భరసురతవాంఛ. 499

శా. ఆరీతిం బహుదేశము ల్గడచిపో నారాధ్యుఁ డాత్మాంగనం
గారాము ల్గలపోసి యొక్కయెడ నిక్కల్టైనచో దారా
నారత్నోజ్జ్వల భూషలూడ్చికొని యానందంబు తోడం
బురిం, జేరెం దచ్చపలాక్షియు న్వగవఁజూచ్చెం గార్య
మిట్లౌటకున్. 500

తే. వింటివా విక్రమార్క యవ్వేలఁది సేయఁ
దగనికార్యం బొనర్చి దుర్దశఁ గృశించె
గాన నన్యుల నడుగఁగా రానిమీాన
వాసహేతువు మఱినీవె యరసికొనుము. 501

చ. తెలియఁగ జాలకున్న వచియించెద తేపని యింటికేగె వ
చ్చెలువ యటంచుఁ దేనియలు చిల్కఁగఁ జిల్క వచింప
నంతలో, బలబల వేగవచ్చినఁ బ్రభావతి కేళిగృహంబుఁ
జేరి చం,చలమతి నాఁటిరేయి నృపచంద్రుని పొందికఁ
గోరి చేరినన్. 502

తే చిలుక వీక్షించి కలదు విచిత్రగాథ
యది యగాధసరోజరాగాధరోష్ఠి
యనుచు వచియింపఁ దొడఁగె భావ్యార్థమాన
మాధురీమాధురీణత సాధురీతి. 503

తే. చేరి యొన్నికథలు చెప్పినఁ గనలేక
విక్రమార్కధరణివిభుఁడు పిలువఁ
బనుపనేగి మంత్రితనుజాత తత్సఖా
ప్రాంగణమునఁ దొరకుటుంగుఁ జెంది. 504

తే. తనదు కథలకుఁ దరళికాతరళనయన
యాదిగాఁగల్గు నంతగపురాబ్జముఖులు
పుష్పహాసప్రముఖ మంత్రిపుంగవులును
వచ్చి యుండుటఁ దెలిసి యవ్వామనయన. 505

మ. సభవారెల్లను సద్దమాని వినుఁడీ సర్వంసహామండల
ప్రభుతోఁ దెల్పెద విక్రమార్కనృపచంద్రాపావధానంబు
గా, శుభదం బీకథఁ జిత్తగింపవలె నంచుం దెల్పఁ జొచ్చె
న్సర, క్షభకేళీవనికామరందరసవాచాప్రచురీచాతురిన్.

## ఎనిమిదవ యుపకథ.

క. గంధవతీ నామకము వ
సుంధర నొకపురము కరము శోభిలు భాస్వ
త్సైంధవచయాతిపత్రిత
బంధురమణిసౌధకేతుపటపటలంబై. 507

క. ఆనగరరత్న మేలు
న్మానధనుం డనఁగఁ బరఁగు మానవపతిత
త్సూనుం డభిమానధనా
ఖ్యానవనీయుండు వెలయు నధికప్రజ్ఞన్. 508

తే. అతఁడు జనకుని వెనుకఁ బట్టాభిషేక
మవధరించి నిజామాత్యులాప్తకోటి
యనుదినంబును విన్నవించిన వివాహ
మొల్ల నని నిష్పృహుండయి యుండె నంత. 509

క. చనవరు లందఱు నొకనాఁ
డనఘా కల్యాణ మొల్ల నను కారణమే

మని యడిగిన వారలచేసఁ
గనుఁగొని యభిమానధనుఁ డకల్మషఫణితిన్. 510

క. ఇట్టిది యడుగనె తగదీ
పట్టున మీ కెఱుక లేక పలుమాఱు మొఱల్
వెట్టెదరుగానఁ దెలిపెద
గట్టిగఁ గామినుల నమ్మఁగా రాదు మదిన్. 511

క. పురుషజనవంచనార్థము
సరసిజసంభవుఁడు తనదుసామర్థ్యముచే
నిరుపమముగ నిర్మించెను
దరుణుల మాయోపజీవితాచణగతులన్. 512

తే. జవ్వనము రాకమును పె విశ్వప్రపంచ
మంతయును వార్ధకమొనర్చి యడఁచికొందు
రేమి యెఱుఁగని కరణి నహీనబాల్య
చేష్టఁ బ్రకటింతు రవనిరాజీవముఖులు. 513

సీ. చిన్నారిచన్నుల కన్న మున్నుగఁ దోఁచు
లోకప్రమోహనాలోలచింత
కలికి చూపులవాఁడికన్న మున్నుగ మించు
గురుజనోజ్జ్వలతృణీకరణపటిమ
కటితటీచక్రంబు కన్న మున్నుగఁ దీఱు
ననృతవాక్యస్థాపనాత్మ శక్తి
చెన్నారు మైమిన్న కన్న మున్నుగఁ బొల్చు
జనవిస్మయప్రదసాహసంబు
తే. గాఢచాతుర్యధుర్యత కన్న మున్న
పొడముఁ గంభీరజారసంభోగవాంఛ

కమలముఖులకు యౌవనాగమము కన్న
మున్న గాఁగల్గు పాపసమూహమెల్ల. 514

క. ఒక్కలు గలవాఁడైనం
జక్కనివాఁడైన రతులఁ జతురుం డైనం
దక్కరు మగనికి నిక్కం
బక్కట జారునికిఁ దక్కినటువలె యువతుల్. 515

క. మగువలు గరగరనై తగు
మగవానిం జూచి వీఁడు మగఁడైనఁ గదా
తెగుదుఃఖం బనుకొంచుం
దిగఁగాఱుదు రెపుడు నెమ్మది న్వగమిగులన్. 516

సీ. గజకర్ణముల కింత గల్గినఁ గల్గనీ
కలికినెమ్మదికి నిల్కడలు లేవు
కమలచూపున కింత గల్గినఁ గల్గనీ
కాంతనెమ్మదికి నిల్కడలు లేవు
చలదళంబులకింత గలిగినఁ గల్గనీ
లలననెమ్మదికి నిల్కడలు లేవు
కారుమించున కింతగల్గినఁ గల్గనీ
పడఁతినెమ్మదికి నిల్కడలు లేవు
తే. జలదముల కింతగలిగినఁ గలుగనిమ్ము
కమలనేత్రలమదికి నిల్కడలు లేవు
కావున వధూటికల యిచ్చకంబు లెల్ల
విశ్వసించిన మగవాఁడు వెఱ్ఱివాఁడు. 517

క. బిసరుహనయనలు మాయా
ప్రసరల్ మఱి వారిపొందు గారాదె కదా

యసమానమనీషాఢ్యులు
వసియింతురె యాఁడుప్రతిమ వ్రాసినయింటన్. 518

క. కావున వివాహావిచ్యుతి
గావించితి ననుచుఁ బలుకఁగా వారలయో
దేవా సర్వజ్ఞుఁడ విటు
లీవాక్యము లాడవచ్చునే యిట్లేకన్. 519

తే. ఎంచిచూచిన నూటవెయ్యింట నొకతె
గాక సతులెల్ల జారసంగమసుఖైక
పరతఁ జెందిన వాన లేకరణిఁ గురియుఁ
బంట లేచందమునఁ బండుఁ బార్థివేంద్ర. 520

క. ఇలువరుసయు మానుషమును
గలరాజుల యిండ్లఁ గన్నెకలు పుట్టునెడం
దెలిసిన వరించి మఱి వా
రలనగరికిఁ దెచ్చి పెనుపరాదా చాలన్. 521

వ. అని నిర్బంధించిననయ్యభిమానధనుం డియ్యకొని సమన్వయ మాన్యు లగు రాజన్యుల కన్యాజనంబులం బ్రతీక్షించుచుం బుట్టినయప్పుడ సూతికాగృహంబులు సొచ్చి బాలికాచతుష్ట యంబుం బరిగ్రహించి నిజగేహంబునకుం దెచ్చి వియచ్చర పథావరోధిసాలనికరం బగునంతగపురంబున వేఱువేఱ గృహంబుల నునిచి క్రమక్రమంబున మదనసేనయు మంజు వాణియు మణిమంజరియు మకరందయు ననునామంబు లిడి పోషింప నొక్కదాదిం గట్టడ సేసి కొండొకకాలంబునకు జవ్వనంబు నివ్వటిల్లిన నవ్వేలందులకు వరుసక్రమంబున

ననుదినంబునుం గామోపభోగంబులం బ్రమోదం బావహి-
లంజేయుచు నప్రమత్తుం డై యుండె నంత. 522

క. ఆకామిను లధిపతిరతి
నేకట దీఱమి మనోభవేషువితానం
బేకత నొందఁగఁ బరసుర
తాకాంక్షాయత్త చిత్తలై నెవ్వగలన్. 523

సీ. మగవారిఁ జేయక మము నాఁడువారిఁగా
నీరీతిఁ బుట్టింప నేల యనుచుఁ
బుట్టించెఁబో సాధుపురుషుతోడుతఁ గూర్ప
కీక్రూరుతోఁగూర్ప నేల యనుచుఁ
గూర్చెఁ బో పరిపాటి కొంపలోఁ గూల్పక
నీదుర్గమునఁ ద్రోయ నేల యనుచుఁ
ద్రోచెఁ బో దయఁజూచి ఖేచరత్వ మొసంగ
కీమానుషం బీయ నేల యనుచు

తే. వారు రేలుఁ బవళ్లు దుర్వారఘోర
కోపమునఁ బల్కెడు దురాపశాపములఁ బ
యోరుహాసనుఁ డేమిగాకునికి పలుకు
టువిదతాటంకకరణముహూర్తమహిమ. 524

తే. వార లీరీతి నుండ దుర్వారచోర
గతులఁ బ్రతిగన్నవాఁ డొక్కకన్నగాఁడు
కార్యసాధకుఁ డనుపేరు గలుగువాఁడు
వాఁడు తత్పురికాళికా వసతిఁ జేరి. 525

క. ఈరాజు నగరికలిమి కు
బేరునిబొక్కసముకన్న పెట్టినధన మ

వ్వారిగఁ దొరకు న్మద్గృహ
దారిద్ర్యం బపుడుగాని తలఁగ దటంచున్. 526

క. రేలెవ్వరు గనకుండఁగఁ
గాలీదేవిం బెకల్చి కడనుంచి తదా
భీలస్థానము మొదలుగఁ
దాలిమితో నేల మాలెఁ ద్రవ్వఁగఁదొడఁగెన్. 527

క. పగలెల్లఁ గాలిక న్నై
చ్చుగ బిలముఖమున నమర్చుచు న్వాఁడో కనా
లుగుదినములలో నరపతి
నగరంటఁగఁ ద్రవ్వెఁ దెగువ నాటుకొనంగన్. 528

తే. ఇదియె ధనమున్న గృహమని యెంచి యచట
నిర్గమద్వార మెడలించి నెమ్మివెడలి
దైవవశమున మదనసేనావధూటి
పడుకయిల్లాట నిలిచి విభ్రాంతుఁ డగుచు. 529

ఉ. పానుపుమీఁదఁ గెందలిరుబాకువజీరుని బాహువైభవ
శ్రీనిధి యైన యమ్మదనసేనఁ గనుంగొని పొంగి నాకుఁ జే
కానుకచేసె నీనృపతికామిని నాదగుభాగ్య మెంత సొ
మ్మైన నదేల దీని బిగువాఁరెదు కౌఁగిటఁ జేరఁగల్గినన్. 530

చ. అని తలపోయ వాని పొలు పద్దిరపాటునఁ జూచి విస్మయం
బనుపమలీల దొట్టిన భయంబును జిల్లరసేయ వాని నె
ల్లనుగడఁద్రోచియీపురుషలాభము దైవముగూర్చెనంచుమిం
చినతమి యాన నమ్మదనసేన మనోభవదూయమానయై. 531

ఉ. గ్రక్కునఁ గౌఁగిలించి తలకస్వల దెవ్వఁడవైన నేమి నా
చిక్కని గబ్బిగుబ్బలకుఁ జిక్కితి వెక్కడఁబోవవచ్చు నా

యక్కఱ దీర్పవచ్చిన లతాంతకృపాణివి నీవె నీకు నే
డక్కఱి కంచుఁ బ్రేమునిగుడం బువుపాన్పునఁ జేర్చియచ్చటన్.

క. అనిరోధచుంబితాధర
మనివార్యోపర్యధఃక్రియానిష్కరణం
బనితరపూర్ణానందం
బనఁదగు రతి సవ్యధూటి యతనిం గలసెన్. 533

తే. కలసి యిట్టు లలభ్యయోగంబు దొరకె
ననుచు వెఱగంది యిటకెట్టు లరుగుదెంచి
తెవ్వఁడవు నీవు నీకుఁ బేరేమి యనుచు
నడిగి యంతయుఁ దెలిసి నెయ్యమున మఱియు. 534

క. తనురాజు చెట్టఁబట్టిన
యనువుం జిరకాలకాంతితాన్యజనాలిం
గనతయును దెలిపి యది నేఁ
డోనఁగూడె న్నిన్ను వంటి యొఱపఱి కతనన్. 535

తే. రాజకులవర్యుఁ డాత్మభార్యాచతుష్క
నిలయముల వర్స వెంబడి నిద్రసలుపు
నాతఁ డిటు రానిదినములయందు వచ్చి
యిచట సంభోగ మొసఁగి నన్నేలుకొనుము. 536

మ. అని ప్రార్థించినఁ గార్యసాధకుఁ డమందానందముం జెంది చం
దనగంధీ యనుబంధి నైతిఁగద నీతారుణ్యవిస్ఫూర్తి కై
వ నగమ్యం బిది యిందు రావెఱతు నుండన్వచ్చుఁ గాలీనికే
తనసీమం దినమీావు మత్కృత బిలద్వారంబున న్వచ్చినన్.

చ. అన విని పొంగి యామృదుల తాంగితరంగితసంభ్రమార్తి వా
యన వెనువెంటఁ దత్కృతబిలాధ్వగతిజ్ఞ ఘనసాధ్వసప్రదం

బనఁజను కాళికాగృహగుహాంతరభాగముఁ జేరి చీఁకటుల్
పెనఁగొనఁ దూర్పుమూల రతిలీలలఁ జారుని గూడి వేడుకన్.

క. బిలమార్గంబునఁ గ్రమ్మఱ
నిలయము సేరంగఁ జని ఘనీకృతమోహా
కుల మొంరు లెఱుఁగనికైవడి
నలచోరుని విడక యాలతాంగి మెలంగెన్. 539

క. అని యా బాలసరస్వతి
జనపతికిం దెలిపె నని రసస్థితి మిగులం
గనఁబడఁ గీరము నొడువఁగ
దినకరునిరథంబు తూర్పుదిక్తటి దోఁచెన్. 540

క. అంతఁ బ్రభావతి తనయ
భ్యంతరమందిరముఁ జెంది యా రేయి ధరా
కాంతుని జేరుట కాత్మో
పాంతమునం గులుకఁ జిలుక యల్లనఁబలుకున్. 541

క. వినవమ్మ విక్రమార్కుం
డనుపమవిస్మయముఁ జెంది యవ్వలికథ యే
యనువున నడచెనో చెపుమా
యన సుచిపునితనయ సవినయంబుగఁ బలికెన్. 542

తే. మహిప యంతట నయ్యభిమానధనుని
రెండవసువాణి మరునితూరిమి పటాణి
మంజువాణి మనోవ్యథ మగకటువునఁ
బడినగతినుండఁ దత్పురప్రాంతసీమ. 543

తే. వటిదరి నొక్కసన్న్యాసి యింపునింపు
మతముగావించుకొని శాస్త్రమంత్రతంత్ర

వేదవేదాంతవిద్యావిశిష్టవేత్తృగరిమ
నితనికైన లేదనఁగ వార్త కెక్కి వెలయు. 544

తే. త్రిషవణస్నానములు నిష్టదేవపూజ
గ్రంథపారాయణముఁ బరబ్రహ్మచింత
భైక్షభుక్తిహారీతకీభక్షణంబు
నజినశయనంబుఁ గల్గి యయ్యతి వొసంగు. 545

క. ఆసమయంబున భృగుఁడను
భూసురుఁ డొకఁ డొక్కకార్యమునకై తమితో
నాసన్న్యాసికి నంతే
వాసిత్వము మెఱయఁగా ధ్రువంబున మెలఁగున్. 546

సీ. ముదముతో యతికన్న మున్న మేల్కని గోమ
యంబున మఠ మెల్ల నలికివైచుఁ
దపసి యేటికిఁ బోవుతఱి నంటి వెంటనె
నడచు నాతనికమండలువుఁ దాల్చి
సన్న్యాసి దేవపూజకుఁ బూనుచో నుప
కరణము ల్గొలిచి శీఘ్రమున నొసఁగు
సంయమీశ్వరుఁడు భిక్షకుఁ బోవునెడ గోచి
యును నార్ద్రపటఖండ మొనరఁదాల్చుఁ

తే. వారికాంక్షకి నజినంబుఁ బఱచి రాత్రి
పరమశుద్ధాంతరంగుఁడై పదము లొత్తు
నెలమి యహ్మానికలలోనఁ బిలిచె నేని
స్వామి పనియేమి యనుచు హస్తములు మొగుచు. 547

క. ఈరీతి నుండ నాతని
మేరకు నొకనాఁడు మిగుల మెచ్చి యతీంద్రుం

డోరి యలరితి నిచ్చెద
గారవమున నడుగు మేమి కావలె ననినన్. 548

తే. అతఁడు ప్రణమిల్లి పల్కు సంయమివరేణ్య
విన్నప మొనర్ప వెఱతు నావెఱ్ఱితనము
ముద్దుగాఁ జూచు కరుణాసముద్రమూర్తి
వగుటఁ దెల్పెద నాకోర్కి యాదరింపు. 549

ఉ. మూపారుగింటిశూద్రుని కుమారిక పిన్నటనాఁటనుండియు
న్నాపయిఁ బ్రేమఁగన్నది యనంతర మొక్కఁడు పెండ్లియాడి
వాఁ,డీపురిలోన నిల్వోడలనీక పరుం డటు సేరకుండ సం
జ్ఞాపరుఁ డౌచు దాని ననిశంబును నేలెఁడు సంయమీశ్వరా.

సీ. ఉదుటుతో నారాక కెదురుచూచుచు ముద్దు
గాఱఁగా నది నిల్చుకడపఁ జూచి
ననుఁజూడఁ గోరి క్రొన్ననతీవనడియాడు
విధమున నది కుల్కువీథిఁ జూచి
నీటికై వచ్చుట నెపముగ నాతోడఁ
బలుకుచు నది చెందు బావిఁ జూచి
తమవారి మొఱఁగి తత్తరముహత్తగవచ్చి
యది నన్నుఁగలయు పూఁదోఁటఁ జూచి

తే. యేను భరియింపలేక మీకృప సమాశ్ర
యించి యున్నాఁడ నన్ను నీ దేర్పవయ్య
యార్తరక్షణ మఖిలపుణ్యముగదయ్య
కూర్మి నెటులైన నను దానిఁ గూర్పవయ్య. 551

తే. అనినఁ జిఱునవ్వునవ్వి యయ్యతికులేంద్రుఁ
డౌర మన్మథు నిజమాయకడ్డ మెవ్వ

రంబుజాసనముఖులలో ననుచు నతని
జేరువకుఁ బిల్చి యొకవేరు చేతి కిచ్చి. 552

క. ఇది త్రొక్కినఁ జనవచ్చు
న్నదిఁ దలచినచోటి కభ్రమార్గంబున న
మ్మదవతిఁ గలసెదు పోపొ
మ్మెద సందియ మెడలి రాత్రి కేగు మటన్నన్. 553

మ. భృగుఁ డారేయిఁ దదౌషధాప్తిమహితాంఘ్రిద్వంద్వుఁడై
పోయి యభ్రగతిం దద్గృహాసీమ డిగ్గి మరుశాఖాశాఖఁ బోలు
నాశాలతో, నగజేయాదృతిఁ గూడి క్రమ్మఱె యతం డాకై
వడిస్త్రీలత, న్మృగనేత్రామణి పొందుఁ బాయక యతిప్రీతాంత
రంగంబునన్. 554

క. ఆమ్మాలికపై దానివి
ధ మ్మది వ్రాసినపసిండి దగడుపొదివి ప్రా
ణమ్ము వలె దాఁచికొని మఱి
యొమ్మెయిఁ గర్జములదాని నేమఱకుండెన్. 555

క. అంత నొకనాఁ డతండు పు
రాంతిక న్నదిఁ జేర నరిగి యమ్మాలికఁ ద
త్ప్రాంతమున నుంచి దైవా
త్క్రాంతమతిం డిగ్గి యుదలు కడిగికొనంగన్. 556

తే. రాజశుద్ధాంతపుషితమరాళ మొకటి
యరుణపద్మదళభ్రాంతి నచటనున్న
మాలిక గ్రహించి యవరోధమునకుఁ జనియె
భృగుఁడు తదభావమునకు నెవ్వగలఁ బొగిలె. 557

ఉ. అంతట నమ్మరాళిము విహారమహారతి మంజువాణిగే
హాంతరసీమవైచినఁ దదౌషధముం గొని యవ్వధూటి వి
భ్రాంతతఁ జెంది దానిపయి బంగరుతేకువ వ్రాసియున్న య
త్యంతపరిస్ఫుటాక్షరచయంబుఁ బఠించి ప్రమోదమగ్నయై.

క. ఇది త్రొక్కినఁ జనవచ్చు
న్నదిఁ దలఁచినచోటి కభ్రమార్గంబున నం
చొదవిన యాలిపియున్నది
గద దేవునికరుణ మెచ్చఁగావలె ననుచున్. 559

వ. తలంచి బహుకాలాభిలాషితం బగు పరపురుషసంగమం
బనుభూతంబైన భంగింబొంగి మనోరథపరంపరాక్రమిత
దినావసానయై నిశాసమయంబున రాజకుంజరుండు మణిమం
జరీమందిరగతుం డగుట యెఱింగి యక్కురంగనయన తన
ముంగిట నిల్చి పదాంగుష్ఠంబులన నయ్యౌషధమూలం బవ
లంబించి కాళికాగృహంబున కరుగవలయునని తలంచి
నిరాధారంబగు గగనాంగణంబున కెగిరి దైవవశంబునం
గాలీనికేతనద్వారంబున మొగులుతగులు దిగనాడి యరుగు
దెంచిన మెఱుంగుతెఱంగున వ్రాలి కేళికాగతుల మెలంగు
నవసరంబున. 560

క. పరనగరరాజసుతుఁ డొ
క్కరుఁ డప్పురమునకు నాత్మకార్యంబునకై
యరుదెంచి యునికి నిజ
కామరసేక్షణఁ దలఁచి యతఁడు మన్మథవశుఁడై. 561

తే. నిదురగానక యొకచోట నిలువలేక
వీథిఁ గ్రుమ్మరుచుండి యవ్వేళనటకు

వచ్చి మరులచ్చివంటి యమ్మచ్చెకంటి
మెచ్చి మరులెచ్చి యంటిన మెలఁతతోడ. 562

తే. పలుకరించి తదాకారభాషణాది
కముల శుద్ధాంతకామినిఁగాఁగఁ దెలిసి
యలికి తలఁకిననాతని తలఁపెరింగి
యానృపాంగన వేగ డాయంగనరిగి. 563

ఉ. ప్రేమగనంబడం బలుకరించినవాఁడవు పోదువా యయో
నామగవాఁడ లెస్స నిను నమ్మితి రమ్మని పిల్చి కాళికా
ధామమునం బ్రతీచికడఁ దాను నతండుఁ బ్రసూనబాణసం
గ్రామవినోదకేళి సరిగాఁగఁ బెనంగి యనంతరంబునన్. 564

తే. తనచరిత్రంబు నుడివి యాతనివిధంబుఁ
దెలిసి యిఁకమీఁద రాత్రులు దినదినంబు
నిచ్చటికి రమ్ము తఱియైన నేను వత్తు
ననుచు వాడఁబాటు చేసి యవ్వనిత సనియె. 565

క. చని నాఁడు మొదలుగాఁ బ
ర్వినతమితో నజ్జయైన వేళల నృపనం
దనుపొందునడుపుచుండెన్
ఘనతరమునిద త్తమూలికామహిమమునన్. 566

చ. అని సచివేంద్రనందన ధరాధిపుతో వినిపించెనంచుఁ జెం
దిన నెఱనేర్పుతోఁజిలుక తెల్పఁ బ్రభాతముగాఁ బ్రభావతీ
వనరుహగంధి యంతట నివాసముఁ జేరి దినావసానసం
జనితకుతూహలాక్షి నృపచంద్రునిదూతిక వెంటవచ్చినన్.

క. శుకమిట్లను వినవమ్మా
సకియా యలవిక్రమార్క జనవరుఁడు దద

గ్రకథావిధ మడుగన్నం
త్రికుమారి మనంబు గొలుపఁ దెలుపం దొడఁగెన్. 568

తే. దేవ యభిమానధనుని తృతీయభార్య
యైనమణిమంజరీహంసయాన తనదు
ప్రాయ మెల్లను గోర్కులపాలు చేసి
యుపపతిక్రీడ కేకారు చున్నయంత. 569

క ధరపై నిగమావతియను
పురమునఁ గ్రూరుఁడను నామమున నొకశూద్రుం
డరివరనికరభయంకర
కరకరవాలాంకుఁడై జగన్నుతిఁ గాంచున్. 570

క. ఆతనికిఁ జపల యనఁగాఁ
గాతరమృగనయన యొకతె గల దది మదిలో
నీతిగణింపక జార
వ్రాతములకు హృదయ మిచ్చి వర్తిల్లుటయున్. 571

తే. ఆతఁ డది యెఱింగి కామినీహత్య కలికి
యాలిఁ దోడ్కొని పరభూమి కరుగు బుద్ధి
గంధవతి చెంతకరుదేరఁ గలిపయప్ర
యాణముల నంత నచ్చపలాబ్జనయన. 572

ఉ. వీఁడిఁక నెన్ని దేశముల వెంబడిఁ ద్రిప్పునొ యేమి చేయును
న్నాఁడొకొ కాదటంచు జతనంబునఁ గన్ను మొఱంగిపోయిన
న్వాఁడిమి వెంటనే వెదకవచ్చుఁగదా యెటులైన నీతనిం
బోఁడిమి మాన్పికాని మఱిపోదఁగదంచు విచారఖిన్నయై.

క. పెదవులు తడుపుచుఁ బదములు
గుదిగొనఁగా నొక్కచోటఁ గూర్చుండి యయో
హృదయేశ యిచటి కిద్చెదొ
కద నాకుం దప్పి వశముగా దని పలుకన్. 574

తే. అతఁడు చోరభయంబున నవ్వధూటి
మేనిసొమ్ములు తనయొడిలోన డాఁచి
నీరపాత్రంబుఁ గైకొని నెమకఁ జనియె
హ్రదనదీకూపముఖ్యంబు లంతలోన. 575

మ. ఒకశూద్రుం డభిరామనాముఁ డొక యుద్యోగంబు పై
వచ్చి య, మ్ముకురాస్యం గని యొంటినున్న దిది యేమో
యంచు మాటాడనిం,చుకశంకించినఁ జేరఁబిల్చి తన యస్తోక
వ్యథం దెల్పి య,వ్వికచాంభోరుహగంధి వాని మది
యువ్విళ్లూరఁగాఁ జేయుచున్. 576

తే. నీకు నామీఁదఁ గోర్కి జన్మించెనేని
కాఁపురమునకు నుండెదఁ గాని యిటకు
వచ్చు జలములు గొనుచు నావరుఁడు వాని
మొఱఁగిపోయిన వెదకుచు నరుగుదెంచు. 577

తే. కూలికీలారికం బందుఁ గొంటువానిఁ
జెనకి నిర్జించిపోవ నీచేతఁగూడ
దట్లు గావున నిట్లు సేయంగవలయు
నని యుపాయంబుఁ జెప్పిన యంతలోన. 578

ఉ. క్రూరుఁడు నీళ్లుఁ గొంచు నటకుం జనుదెంచినఁ దత్ప్రఫుల్లసీ
రేరుహనేత్ర దప్పి యొకరీతి నడంచిన యట్లు చేసి యా
యూరికిఁ బోయి నేఁడిచట నుండుదమా యని మువ్వురు

న్త్రయో, దారతనేగి గంధవతిఁ దద్దయు మెచ్చుచు
వచ్చుచు న్నెడన్. 579

క. ఆరమణియు నభిరాముఁడు
క్రూరుని నిరువంకఁ బెట్టుకొని యయ్యో యీ
యూరికి దొర లేఁడా యీ
చోరుని దండింప ననుచు స్రుక్కక కూయన్. 580

క. ఆమాటవిని తలారుల
దేమని గద్దింప నామృగేక్షణ రొదగా
నామగఁ డితఁడని యయ్యభి
రాముని వెసఁజూపి నిబ్బరంబునఁ బలికెన్. 581

తే. ఆలుమగఁడును నియ్యూరి యఱుత నిలిచి
చలిది భుజియింప నాసొమ్ము సంగ్రహించె
గొట్టుసేయక వీనిఁ జూపట్టుకొనుచు
నిచ్చటికిఁ దెచ్చితిమి పట్టుఁ డిప్పు డితని. 582

వ. అనిన విని యన్నగరరక్షకు లాక్షేపపూర్వకంబుగా నతనిం
బట్టుకొని బాధించి శోధించి యొడిలోని యాభరణములం
గనుంగొని దొంగయగు నని నిశ్చయించి యభిమానధనున
కెఱింగించి మూఁడుత్తరువులు గైకొని నిజకామినీకుమాన
సంజనిత విస్మయాదృతప్రత్యుత్తరుం డగు నతని వధియించి
యమ్మండనంబు లిచ్చినం జపలాభిరాములుసంపూర్ణకాములై
యథేచ్ఛ నరిగి రాక్రూరుండును నన్యాయహతుం డయ్యెం
గావునం బిశాచంబై యాచారవంతులం గని తలంగం
బాఱుచు మాంత్రికులం గని గడగడ వడంకుచు నాయుధ
హస్తులం జూచి యేచినభయంబునుం బొందుచు భైర

వాఞ్ఛావశుండై యాహారంబుఁ గొనంగానక వెలచినవారి వెంటంబడి తదీయజనప్రకల్పిత రాత్రి కాననంబుల నుద్దండ తరజఠరానలంబున శృంగాటకంబులఁ గాఁపుగరిత లగ్న లంబుగా భగ్నునం దరికొన బలియర్పించు పొంగళ్లవలనం గొంతకొంత సంతసించుచు నిదుమలకుం గడగానక యప్పట్ట నంబున నెట్టుకొని యున్నవాఁ డగుటం జేసి యతం డొక్కనాఁడు. 583

క. నరపతికిం గానుకగా
విరిపొట్లము గొనుచు నొకఁడు వీథింజనుచో
గురుతర మగు సురుచిరత
త్పరిమళముల వెంటనఁటి పాయక చనియెన్. 584

ఉ. భూపతి యంత నవ్విరులపొట్లముఁ గైకొని కొల్వుదీఱి క్రీ
డాపరమైన చాలి నిగుడ న్వెస నంతిపురంబుఁ జేరి కో
మ్మా పువుఁబోణి యంచు మణిమంజరి కిచ్చి తదీయ మన్మథో
ద్దీపితకేళిఁ దేలి పొదలెంచు రవిం గని లేచిపోయినన్. 585

క. ఆకమలనయన పరసుర
కాకాంక్షల్ నిగుడ నెవ్వఁడైనను మగవాఁ
డీకడకు వచ్చి కోరిక
నాకొనగూర్చునని నెమ్మనంబునఁ దలఁచెన్. 586

క. క్రూరుం డప్పుడు తనయా
కారముతో నిలిచి యళికుగాంచినదానిం
జేరంగ నరిగి వెలవకు
మో రమణి వినుము మన్మథామోదంతంబున్. 587

చ. అని నిజభార్య చేసిన యపాయమునం దనకట్లు సంభవిం
చిన యశరీరితాస్థితులు చెప్పి యిఁకం జఠరానలంబుచే
తను నెరియం దొడంగె వనితా యిపుడన్నము పెట్టితేని నీ
పనిచిన పంపుఁ జేసెద శుభంబగు నీకని మ్రొక్కి వేఁడినన్.

క. అమ్మగువ చపలుఁ గూరిచి
యమ్మా భువినాఁటదాన వైనన్నీ చే
యమ్మహితసాహసము నా
కిమ్మా నాకోర్కు లెల్ల నీడేఱుటకున్. 589

క. అని మెచ్చి క్రూరునిం గనుఁ
గొని వాహనమగుచునన్నుఁ గొని చనఁగలవా
మనమునఁ దలఁచినచోటికి
దినదినము న్నీకు మంచితిండి ఘటింతున్. 590

తే. అనిన నినుమోచికొనుట భాగ్యంబుగాదె
బ్రతికితినటంచు వాఁడొడఁబడినఁ జూచి
యబల బోనంబు వానికాహారమిచ్చి
తోయజానన యద్దమరేయి వేళ. 591

క. పతి మకరందాగృహాసం
గతిఁ గాంచుట దెలిసి గగనగమనక్రూరో
ద్ధతవాహనయై విజన
క్షితి దలఁచుటఁ జనియె శాలిగేహము చేరన్. 592

క. చని వాహనంబు డిగి య
వ్వనితామణి పథికుఁడైన వైశ్యుని నొకనిం
గని తనవర్తన మంతయు
వినిపించి తదీయకథలు విని మోదమునన్. 593

తే. అతఁడు దానును గాలిగేహంబులోన
దక్షిణపుమూల రతికేళిఁ దనివినొంది
యనుదినము నాతఁ డటువచ్చునట్లు చేసి
పోయి యాలీలమెలఁగె నప్పొలఁతి మఱియు. 594

మ. అని రాజన్యున కయ్యమాత్యసుత నిత్యప్రౌఢవాగ్రూఢిఁ దె
ల్పినటంచుం శుకరాజుపల్కు నెడ నాళీకాప్తభానుప్రభల్
దనర నైశ్యవధూటియంతరనిశాంతంబొందియారాత్రియ
మ్మనుజేంద్రాత్మజుపొందుఁ జెందఁజను ప్రేమస్ఫూర్తిఁ గలన్నిల్చినన్.

క. కని చిలుక నేఁట మాత్రమె
విను మమ్మంత్రిసుత భూమివిభుతో మును జె
ప్పినకథ తేపటికిఁ గథల్
వినిపించిన నరఁటిపండ్ల వేయుము చెలియా. 596

వ. అనినవ్వించియాజవ్వనితో నవ్విహంగమపుంగవం బిట్లనియె.

క. అంతనలవిక్రమార్కుఁ డ
నంతరకథ యడుగ మంత్రినందన నవవా
సంతసమయప్రమోదా
క్రాంతవికస్వరపికస్వరంబునఁ బలికెన్. 598

తే. మానవాధీశ యయ్యభిమానధనుని
నాలుగవ కొమ్మ కమ్మకుందనపుబొమ్మ
రైన మకరంద యిచ్ఛావిహారమంద
సందు గానక మందచంచలతఁ జెంది. 599

సీ. నిలనీని వంట వార్పుల నత్తమామల
పోరును లేని కాఁపురముగలిగె

నెచటనుండిన నింట నేమనువారు లే
కింపుసొంపుఘటిల్లు నిల్లుగలిగె
రేలువగల్పట్టి పాలార్పణోక వేళ
తగ వెంచి చనుదెంచు మగఁడు గలిగె
వలసినయట్టు లవ్వారిగా సారక
స్తూరికాముఖ్యవస్తువులు గలిగె
తే. నెన్ని గలిగిన నేమి నాయిచ్ఛలోని
యాస గడ లేఁ జారవిహారసుఖము
సంభవించ దటంచుఁ గాంతావిశేష
పరవశస్వాంత యగుచుఁ దాపంబుఁ జెంద. 600
మ. ఒకనాఁ డాత్మనిశాంతసౌధలసమానోద్యానవీథీసము
త్సుకయైపోయి తదంతరంబున మణిస్తోమాలిధామాభిరం
జకమై యుప్పరమంటు చప్పరమున న్స్వర్ణడోలావిలో
లకుఁడై నిల్చిన యొక్కసిద్ధుఁగని చాలన్విస్మయంబందుచున్.
క. జారవిహారంబునకే
కారెడు నాకోర్కెఁదీర్పఁగా వచ్చిన య
మ్మారుఁడె యితఁడని యచ్చెలి
చేరం జని చూపువలపుచేఁతలఁ దెలుపన్. 602
క. నిలిచిన నతఁడాసతికిం
గలకోర్కె యెఱింగి మమ్ముఁ గామింపకుమీ
యిలచూడఁగవచ్చిన సి
ద్ధుల మతనునితూపు మనసుఁ దూఱదు మాకున్. 603
ఉ. ఇందుమనోహరంబయిన యివ్వనవాటిక చూచినప్పుడే
డెందము మమ్మునిల్ప నిట డిగ్గితి మిప్పుడ పోవలెం జిదా

నందవిభూతిగల్గ లలనాజనసంగమసౌఖ్యమేల ర
మ్మిందునిభాస్య నీమది యభీష్టము నెకుఱునట్లు చేసెదన్. 604

క. అని చేరఁబిలిచి కర్ణం
బున నొకమంత్రంబు నుడివి పూఁబోఁడి మనం
బున నిది జపింపు మింక గ
గనగమనము గల్గు నీదుకాంక్షలు తీరున్. 605

చ. అని కరుణించి సిద్ధుఁడు వియత్పథకాంక్షితుఁడైన మెచ్చి య
వ్వనిత విభాకరుం డపరవార్ధిఁ బడ న్మణిమంజరీగృహం
బునకు నిజేశ్వరుండరుగుపూఁటయటంచునునిశ్చయించి య
మ్మనువు జపించి విష్ణుపదమార్గమునం జనియె న్నయంబునన్.

క. చని తత్కాళీగేహం
బున నొక మగనాలికూటమునకై కనుగూ
ర్కనియొక్క జారుతో నిం
పునఁ బొదలుచు నుత్తరంపుమూల రమించెన్. 607

తే. అనుదినము వేళయైనప్పు డవ్వధూటి
యటకుఁ దావచ్చునట్లుగా నతఁడువచ్చు
నట్లుగాఁజేసి యట్టుల నతనిపొందు
విడువఁజాలక మెలఁగెఁ బూవిలుతునాజ్ఞ. 608

చ. మనుజకులేంద్ర యంతనభిమానధనుండొకనాఁటిరేయిఁగాం
చనరుచివారము ల్గలహజారమునం గొలువున్కిఁజేసి య
వ్వనితలు నల్వురు న్మనువు వచ్చుక్రమంబున వచ్చి కాళికా
ఘనగృహసీమఁజేరి రతిఁ గాంచుచునుండిరి నాల్గుమూలలన్.

క. అంతట నభిమానధనుం
డాంతరమునఁ గాళికాపదాంబుజసేవా

నంతరతి వాదమ నుడిగపు
టింతులతోఁ గొలువు దీరి యేతెంచుటయున్. 610

క. వచ్చిన దివ్వటివెలుఁగున
నచ్చెలువలు నాథుఁజూచి రాతఁడుఁ గనియిం
దచ్చపలాక్షులఁ గనుఁగొని
యిచ్చమహాశ్చర్యసమభివృతముగ నిలువన్. 611

క. తరుణులు నలువురు నపుడాం
డొరులచరిత్రంబు లెఱిఁగి యొదవినభయము
న్నిరసించి యొక యుపాయము
దొరకొన విభుఁజేరి ధైర్యధుర్యాత్మకలై. 612

వ. కట్టెదుట నిలువంబడి కాళికాపదాంబుజంబులు భజియింప నింపునం జనుదెంచిన యక్షకమలాక్షుల మిన్నలువురము మదీయనాయకులు నేముఁను ననుదినంబు నిశాసమయంబున నిచ్చటికి వచ్చి పోవుదుము. మాకు నతీతానాగత వర్త మానంబులు తెలియుట కడుగం బనిలే దింత యేల నీయంతరంగంబున భవదీయభార్యాసౌందర్యవిశేషభాష ణాదులు మాయందుఁ దోఁచుటం జేసి సందియంబు కంద లించినది కావున నింతయుం దెలుపవలసె నచ్చెలువలు మాయంశంబున జనియించినవారలు కావున మాపోలికలు వారికిం గలిగియుండు నయ్యండజయానలకు శుభంబుఁ గోరికదా యేతన్మహాకాంకరీపదపంకజారాధనకు ననురా త్రంబు నరుగుదెంతు మిందు రమ్మని యిందుధరసుందరీ సమీపంబునకు దోడ్కొనిపోయి నిర్మాల్యప్రసాదంబుగా విభూతియొసంగినీయంగనలసద్ధర్మంబుగా నేలిమామనంబులు

చల్లఁజేయుమని యనిపిన సజ్జననాథుండును నేమియుం బలుక
వెఱచి యూరక వెడలె నప్పుడు. 613

క. అచ్చపలాక్షు లతిత్వర
వచ్చి నివాసముల నిలువ వసుధేశ్వరుఁడుం
ఱిచ్చపడుమనముతో వెస
నచ్చటికి న్వచ్చి వారినందఱఁ జూచెన్. 614

తే. చూచి మనమున మిక్కిలి చోద్యమంది
వార లొనరించునతులోపచారసరణిఁ
దేలి తజ్జాలసంసక్తిఁ దెలియలేక
యధికతరమైన ప్రేమతో నాదరించె. 615

ఉ. మానవనాథ యిట్టియభిమానధనుం డెఱుఁగంగఁజాలెనే
యానలినాయతాక్షులదురాచరణం బదియట్టులే సుమీ
యేనరుఁడైన నిట్టి వెతలించుక యైన నెఱుంగఁ డింతటం
మానసవీథిఁ జూచుకొనుమా యిఁకఁ దెల్పఁగ నేర
మేమియున్. 616

తే. అనుచు బాలసరస్వతీవనిత విక్ర
మార్కుతోఁ దెల్పెననుచు శుకాగ్రగణ్యుఁ
డలప్రభావతి కెఱిఁగించునంతలో శ
కుంతములు మేఁతలకుఁ దమగూళ్ళు వెడలె. 617

తే. అంతటఁ బ్రభావతీకమలాయతాక్షి
యాత్మకేళీగృహంబున కరిగి నాఁటి
రేయి నృపుపొందుఁ గోరి చేరిన మనోజు
ఱేఁడి యిట్లను దియ్యనితేనెలొలుక. 618

క. కోటికథ చిత్రతర మో
బోటీ వినవమ్మ మంత్రిపుంగవసుత య
ప్పాటిం దెలిపిననాదౌర
నాటినచింతాభరంబున న్మన మగలన్. 619

తే. కొంతతడవుండి యందు నొక్కింతయేని
దెలియనే యెక్కడిపరాకు పలుకుమనుచుఁ
గదలికాకాంతపైఁజేతి కమ్మవిరుల
చెండువైచినఁ దత్సతీసరసిజాక్షి. 620

తే. సొమ్మసిలినట్లు వ్రాలినఁ జూచి విక్ర
మార్కభూపాలవరుఁడు హాహానినాదుఁ
డగుచు విలపింపఁ జని వయస్యాజనంబు
శీతలక్రియ లొనరింప సేదఁదేఱె. 621

చ అదిగనిపుష్పహాసుఁ డహహా యనినవ్వఁ బ్రసూనవర్షమ
భ్యుదయము గాఁగ నంతట విభుండు కనుంగొని తీవ్రకో
పుఁడై, యదయుఁడ వింతెకాక యొకయప్పుడు నవ్వని
వాఁడ విప్పుడీ, మదవతి పుష్పపాతమున మ్రాన్పడిన న్వడి
నవ్వ నేటికిన్. 622

చ. అనవిని యయ్యమాత్యుఁడు ధరాధిప మున్నొకయద్భు
తంబు నేఁ, గనుఁగొనఁగంటిఁగాన బహుకాలము తద్వ్యథఁ
గుంది యున్కినే, పనులకు నవ్వకుండితి సభాస్థలి నేఁడొక
యద్భుతంబుఁ జూ,చినకతనన్మనంబు వికసించిన నవ్వితిఁ
జిత్తగింపుమా. 623

తే. అధిప యీయమ్మవారు మర్యాదపోవ
విడిచి నగరెట్లు వెడలెనో వెడలివచ్చి

తేరుక్రిందటిమరుగుజ్జుఁ జేరి వానిఁ
గలసి యేతెంచు నిది మీకుఁ గానఁబడదు. 624

ఉ. దేవరకొల్వుదీరిన మదీయగృహంబున కేగువాఁడనై
యేవెసఁ బోవుచోఁ గురిసె వృద్ధవరాహకఠోరఘుర్ఘురా
రావమహాశనిధ్వని పరంపరతో నొకవాన మున్న రే
యావిలమానసాంబుజుఁడనై యొకమండపసీమఁ జేరితిన్.

తే. అచ్చటికి వచ్చె నిమ్మందయాన వచ్చి
తేరుక్రింది ప్రతీక్షణాధీనుఁ డైన
గుజ్జుఁ జేరిన వాఁ డతిక్రుద్ధుఁ డగుచు
నింతతడ వేల రావైతివే యటంచు. 626

తే. గుండియలు గుల్లఁ దన్నిన గుక్కుమిక్కు
రనక యాతని కినుక చల్లాఱనిచ్చి
విక్రమార్కుండు నిద్రగావించుదనుక
వెడలి రా రాదటంచును వేఁడుకొనియె. 627

తే. అతని పదఘాతముల కోర్చినట్టి దాని
కివ్విరులబంతి వ్రేటున కింతమూర్ఛ
వచ్చెనే యంచు నవ్వితి వసుమతీశ
చనవరియటంచు నాతప్పు సైఁపవలయు. 628

క. అన విక్రమార్కభూపతి
విని వెఱఁగున ముక్కుమీఁద వ్రేలిడి చింతన్
మునుఁగుచు బాలసరస్వతిఁ
గని తెలిసె స్మితహాసకారణ మాలే. 629

తే. కాకయుండినఁ దైలపక్వంబులైన
మత్స్యములు నవ్వునే యంచు మందబుద్ధి

నక్కటా కానవైతి నీహృదంతరాఁడి
వగలు నమ్మితిఁ గద పతివ్రత యటంచు. 630

క. అని మఱియుఁ బదియుఁ బదియును
గనుఁగొని కదళికకు నాజ్ఞఁ గల్పించె న్శా
స్త్రనిరూపితపద్ధతి న
జ్జననాథుఁడు వింటివా నిశాకరవదనా. 631

క. అని చిలుక పలుకఁ బూర్వా
వనిధరశృంగాగ్రమున దివాకరుఁ డెసఁగం
గనుఁగొని ప్రభావతీసతి
చని గృహముననుండి తన్నిశాముఖవేళన్. 632

క. పుడమిదొరఁ జేరు వేడుక
పొడమఁగఁ జనుదెంచి కీరపుంగవుతో నీ
కడుపెల్లఁ గథలు గద ని
న్నడుగం బనియేమి పోదునా యని పలుకన్. 633

తే. పోయిరమ్మిందువదన యపూర్వమగుచు
నలరు నొకకథ విను విక్రమార్కనృపతి
యవ్విధంబున నిజసతి కాజ్ఞ వెట్టి
పుష్పహాసుని జూచి యింపులు జనింప. 634

శా. ఈయాశ్చర్యము కంటిమేకద పురాదృష్టాద్భుతం బేమి యా
యాయాఖ్యానముఁ దెల్పుమన్న నతఁడుద్యత్ప్రీమతో నిట్లను
న్, సాయంకాలనటన్మహానటజటాఝాటాటవీదోధునీ
స్ఫాయద్భంగఘుమంఘుమోపమితవాచాచాతురీధుర్యుఁడై

శా. వస్త్వద్రిప్రతిమానధైర్య విబుధధ్వంసిప్రభూద్భూతభీ
నిస్వస్థక్షితిభృద్విరోధిమునిదిక్ఛక్రాబ్జజస్తైణభృ

ద్వాప్యాదిత్యముఖార్తబర్హిచయదీవ్యద్వారివాహోదయా
భాస్వద్వంశపయోధిశుభ్రకర శుంభత్కుంభకర్ణాంతకా. 636

క. ఖరకరకులశరనిధిశశ
ధర ఖరసురవిమతశమన ధనదసఖధను
ర్హరణభయదభుజ భవహర
సురవరమునినికరభజిత శుభకరశరణా. 637

స్రగ్విణి.—
మానితాజ్ఞేక్షణా మానిసంరక్షణా
భానుసూనుప్రియంభావుకప్రాభవా
దానసంతుష్టగోత్రాసుధాంధస్స్తుతా
జానకీస్వచ్ఛభూసారసేందిందిరా. 638

గద్యము. ఇది శ్రీమత్తాదిరీనృసింహకరుణాకటాక్షవీక్షణ సమాగత కవితాధార పాలవేకరికుల కలశాంభోనిధి సుధాకర తాడిగోళ్ళకరియమాణిక్యనృపహార్యక్షపౌత్ర పవిత్రచరిత్ర కదురధరామండలాఖండలపుత్ర విద్వత్కవిరక్షణానుసంధాయక కదిరీపతినాయకప్రణీతంబైన శుకసప్తతి యను మహాప్రబంధంబునందుఁ దృతీయాశ్వాసము.

శ్రీ ర స్తు.

# శుకసప్తతి

## చతుర్థాశ్వాసము.

క. ... ... ... ... 1

తే. అవధరింపుము సకలరాజాధిరాజ
నతపదాంభోజుఁ డగు ధర్మనందనునకు
సరసవైదికలౌకికాచారవిహిత
హితకథారమ్యుఁ డగు ధౌమ్యుఁ డిట్టులనియె. 2

తే అవధరింపుము విక్రమార్కావనీంద్ర!
చిన్న నాఁడేను మున్ను కాశీపురస్థ
లావలోకనకాంక్షచే నరిగి యరిగి
జంబుకేశ్వర మనుపట్టనంబుఁ జేరి 3

### తొమ్మిదవ యుపకథ.

తే. కంటి పాంథజనాహ్వానకారిమృదుల
వాతపోతచలత్పటకేతనాంక
మై మదీయశ్రమచ్ఛిదాహారి యగుచు
నలరు నొకవంటకూలి యొయ్యారియిల్లు. 4

సీ. వాళిపుట్టించె సద్యఃకల్పితానల్ప
రసపూర్ణగాథాదురంతపటిమ
ర క్తి గల్పించె ధారాళవాచాసుధా
మాధురీధుర్య సంగీతరీతిఁ
దెలియఁజేసె ననేకదేశసభాంతరా
రాళికాంతరనికరప్రపంచ
మస్ఫురం బొసఁగె శబ్దార్థవైచిత్రిని
బంధనోజ్జ్వలగద్యపద్యసమితిఁ
తే. దద్గ్రహాలకన్న కల్పితతారకాయ
మానసోమసమానీతు లైనపథిక
కథికగాయకచారుసత్కవులయుదర
పూర్వగంతరసల్లాపములు నరేంద్ర. 5

చ. చిటిలినవాభినామ మొకచేఁ దెలనాకులు చాయతోడి
పుక్కిటివిడెముం బెడంగుగ బిగించినపైఁటచెఱంగులోనఁ బి
క్కటిలు కుచంబులుం బసిఁడికమ్మతళుక్కను చెక్కుదోయి
చొక్కటముగ ముద్దుగుల్కుక్షిర్నోకకల్కి వెసం జనుదెంచి
యచ్చటన్. 6

సీ. మఱివండిపెట్టుకొమ్మలు లేరె మావెంటఁ
బడుదు రటంచును బాయఁబలికి
పోవఁజూచినఁ దిట్టిపోదు రిదేల వా
దాడఁజాల మటంచు నాసగొలిపి
యటువంటివారమా యాఁకలిదీర్పు మి
క్కిలిపుణ్యమన్న నంగీకరించి

కమ్మలు గదలఁ గన్బొమ్మలు నిక్కఁడ
నారజమ్మునఁ గూలి చేరమాడి
తే. వచ్చు తెరువరులందఱు వంటపనికి
నన్ను మెత్తురటంచు నందములు సూపి
బాళిపుట్టించు దాని కప్పథికులెల్ల
నోడఁబడి కెమ్మోదనే మిన్ను లోఁగి రపుడు. 7

తే. వారితో నేను భుజియించి వనజబంధుఁ
డ స్తగిరిఁ జేరుతఱియైన నప్పుడు నదికిఁ
బోవువారలఁ జూచి నేఁ బోకనిలిచి
సందెవార్చితి జలము లాసతి యొసంగ. 8

క. ఆసమయంబునఁ జీఁకటి
మాసినతనముదుకచీరమైకలనిగ్గు
లాాసులకుఁ బెనఁగఁగా నొక
దాసి యరుగుదెంచి యొకసుధాకరముఖతోన్. 9

క. ఏమో గుసగుసలాడిన
నామగువ మతేమిసేతు ననువగుమగవాఁ
డీమాటకు నోడఁబడఁ డ
కామినియొడ మాట నిల్పఁగా లేనైతిన్. 10

క. అనుమాటలు సవసవగా
విని నేనేమో ప్రమోషవిధమని చేరం
జని యది యేమని యడుగం
గనుఁగొని యమ్మగువ ముఖవికాస మెసంగన్. 11

తే. హత్తుకోవచ్చు నీవంటియందగాని
కున్న దొకచోట నొకమంచి యొయ్యపులాఁడి

దాని, కిలికించితంబునఁ దవిలినట్టి
వాఁడు దేవేంద్రునకుఁ జీటిప్రాయఁగలఁడు. 12

మ. అను నమ్మాటలతోడ నే రతిపతిజ్యావల్లి కాటంకృతుల్
విని తా మంచిది పోదునా యనుచు నన్వీక్షించి యయ్యంబు
జా, నన సేబాసు బలార జాణవవు దన్నా యింత తెంపాం
దకుం, డినవాఁ డేమగవాఁడు నీతపము పండె న్నిండె
సౌఖ్యస్థితుల్. 13

తే. పట్టనని యోగి యాగుణభద్రుఁ డనెడు
భూసురుం డొక్కఁ డయ్యూర వాసిగనియు
వానిబంటున కున్న యైశ్వర్యగరిమఁ
బడసినఁ గుబేరుఁడైనను బ్రదికిపోవు. 14

మ. అలరుందూపులమన్నె వాని మగవాఁ డన్పించుఁ దత్కాంత
య, య్యలివేణీమణి జారసంగమసుఖైకాకాంక్షచే దీనిని
చ్చలు నాయింటికిఁ బంపు నొక్కనిమహాచాతుర్యధైర్యాప్తి
మె, చ్చులొసంగం దగువానిఁగాఁ బనుపుమంచుం దైన్య
పూర్వంబుగన్. 15

క. ఏనును మాలిమిగల మగ
వానికి నిది యెఱుకసేయ వడవడ వడఁకుం
గాని చన వెఱచుఁ వాఁడ
మ్మానినితోఁ బ్రొద్దు కొంచెమా యొనఁగూడున్. 16

తే. అట్టిచో నెట్లు పోవుదు నంటివేని
దద్గృహము చెంత నొక వటతరువు గలదు
దానిపై నెక్కి చీఁకటిగాన నిపుడె
యూడవెంటనె దిగు యొనఁగూడుపనులు. 17

తే. కాంతిమతి దాని పేరు తత్కాంతుఁ డధిపు
దనుపఁగా దూరభూమికి నరిగినాఁడు
నడచి యిచ్చటి కతఁడు రాఁ డడవుపట్టు
వేగఁ జను మిందులకుఁ గాను వెఱవవలదు. 18

క. అని నన్నుఁ బలికి దానిం
గనుఁగొని యమ్మగువ కింత కార్యంబో జ
వ్వని వే తెల్పుము పొమ్మని
యనుపఁగ నది వెడలి చనియె నంతట నేనున్. 19

మ. తరలంబైన మనోంబుజంబు ఘనసంత్రాసంబుతోఁ బోరి శం
బరవిధ్వంసి మహాప్రతాపము జయింపం గాంతిమత్యాల
యాంతరముం జేరఁగ నిశ్చయింప వట ముద్యత్త్రపాధిమ
ల్మీఱనెక్కి రహిన్నాఖలవెంటనే యరిగి తద్గేహాంబునం
డిగ్గితిన్. 20

ఉ. అంతకుమున్నె యచ్చటి కొయారముమీఱఁగ వచ్చియున్న
త, త్కాంతిమతీవధూటి ననుఁ గన్గొని మోమరవాంచి
నిల్చినం, జెంతకుఁ జేరి దాసి యిది సిగ్గుపడ న్సమయంబుచే
గృహా,భ్యంతరసీమఁ జేర్పుద మటంచు ననుం గొనిపోయి
రిద్దఱున్. 21

చ. బటువులు తాపితాపఱుపు పట్టుతలాడముమీఁదఁ జల్వదు
ప్పటిపయిఁ జప్పరంపుజిగి బంగరువ్రాఁతకురాళముం గురం
గటఁ బడిగంబుఁ గంచుదివగంబము గల్గినపట్టెమంచము
త్కటరుచినింప మించు రతిధామముఁ జేరితి నిర్భయంబునన్.

తే. అంతట భుజించి నను వినయంబుదోఁప
మంచమున నున్చి యక్కాంతిమతిని జూచి

యొనరఁ గదవమ్మ నీమనోభీష్ట మితని
యలరుఁ బ్రాయంబు కొల్లాడు మనుచుఁ బలికె. 23

శా. నన్నీక్షించి సమస్త దేశతరుణీనానారహఃక్రీడలం
గన్నానందపుఁజాణ విక్కలికి బొంకన్లేదు సుమ్మా మెయిం
జిన్నెల్నించకుమా బయల్పడిన నాచేఁ గాదు సుమ్మా ప్రజం
గన్నుల్మూయఁగ నీకుఁ దెల్పవలెనా కార్యంబు కర్తవ్యమున్.

క. అని తలుపుమూసికొంచుం
జనియుం దద్దాసి గడియ చక్కఁగఁ బొంకిం
చి నెలంత యంత తల్పం
బున కొయ్యనవచ్చె నగవు మొగమునఁ దోఁపన్. 25

తే. ప్రథమసంగమకేళి యప్పటికి నంత
ముగ్ధ యనుపించి పిదప నమ్మోహనాంగి
జాలివారాంబుజేక్షణల్ సైఁత మింత
నేర రనిపించెఁ గలయిక యారజముల. 26

మ. సభలోన న్వివరింపరాదె గద తచ్చాతుర్య మెంతంచు నే
నభివర్ణించెద నంశుమత్కరదురాపాంతఃపురావాస యా
యిభయానామణి యెందు నేర్చినది హాయీకౌశలం బంచు నే
సభయాశ్చర్యతఁ జెందితిన్మహిమ నాసాతర్జనీయోగమున్.

ఉ. ఎంతకు నేర రంత తెగియించినవా రది యున్నదే కదా
యంతట తెల్లవాఱిన లతాంగి ననుం బడుకింటి మిద్దెపై
దంతపు మేలుమంచము సుధాకరకాంతగృహాంతరంబులో
నెంతయుఁ జింత లేక వసియింపఁగఁ జేసెను సాహసంబునన్.

తే. రాత్రులెల్లను గేళ్యాగారమున నుంచుఁ
బగలు మేల్మచ్చుపై నుంచుఁ బ్రతిదినంబు
వేర్మి రెట్టింప షడ్రసోపేతములుగఁ
బ్రొద్దుప్రొద్దునఁ భోజనస్ఫురణ లొసఁగు. 29

తే. దానినడకల వగలెన్నియైనఁ గలవు
చెప్పఁ జిత్రంబు లటమీఁదఁ జిత్తగింపు
మంత నయ్యింతి గర్భచిహ్నములు దాల్చె
వేడుకలు ద్రోచి నామది వెఱపువొడమ. 30

తే. అంత నొకనాఁటి రేయి యేకాంతసదన
సీమ నన్నుంచికొని మున్ను చేర్చియున్న
గంటమాకులుఁ గొని దివ్వెగంబ మింత
యొనయఁగూర్చుండి యాపూర్ణిమేందువదన. 31

సీ. శ్రీమన్మహాగుణస్థిరగుణభద్రపా
దములకు దేవరదాసియైన
కాంతిమతీదేవి ఘనభక్తినతులు గా
వించి చేయంగల విన్నపములు
మిమ్ము నాపాలిస్వామినిఁగాఁ దలంపుదు
మీమహిమంబులు మీకె తెలియుఁ
గలలోన మీరు సాక్షాత్కరించుటఁ జేసి
గర్భంబు నిలిచె నిక్కంబుగాఁగ

తే. నింటివారెల్ల నామీఁదఁ గంటగించు
టెపుడు నెఱుఁగుదు రేకద యింకమీఁద
నేమి కల్పింపఁజూతురో యెఱుఁగరాదు
కరుణ నిల్పుమటంచొక కమ్మ వ్రాసి. 32

క. తనదాసిఁ బనుప నదియుం
ఘనజవమున నేగి చేరి కమ్మరియొసంగం
గనుఁగొని గుణభద్రుఁడు చది
వినవాఁడై విస్మయం బవేలముగాఁగన్. 33

క. చింతాక్రాంతుండై యిసు
మంతయు మాటాడకున్న నాతనికుపిత
స్వాంతత్వ మెఱిఁగి దాసి య
నంతత్వర మరలివచ్చి యంతయుఁ దెలిపెన్. 34

సీ. ఆఁడుదిక్కైనచో నడుగఁ గులస్థాన
పౌరుషములతోడఁ బ్రబలువాఁడఁ
గొడుకైనఁ గలదులే గుణభద్రునకు మున్ను
మున్నుగానె పితృఋణమోచనంబు
జతగూడ మనపురోహితుని రప్పింపరే
పాటించి లగ్న మేర్పఱచుఁగాని
బొడ్డుగోయరె యేమి పురుటింటిలోఁజొచ్చి
మనపతివ్రత బిడ్డఁ గనియెనిప్పు
తే. డనుచుఁ గేరడముల నింటి యమ్మలక్క
లాడికొనఁ జేటికానీత యైనవస్తు
కోటిచే నింత యేమియుఁ గొదవలేక
కాంతిమతి యంత మగవానిఁ గనియె నధిప. 35

క. కని పెనిచెం దదనంతర
మున భూనాథుండు పనుపఁ బోయినకార్యం
బొనగూడుకతనఁ గ్రమ్మఱి
చనుదెంచెం దద్విభుండు సదనంబునకున్. 36

తే. నిజసమాగమసంభ్రమోన్నిద్రులగుచు
నింటివార లెదుర్కొన నేగుదెంచి
యాత్మభార్యాచరిత్రంబు లడుగఁ బొక్కి
ఖిన్నుఁడై యున్నవాని నీక్షించి యపుడు. 37

సీ. బెడఁగుఁజూపెడు నూనెముడిలోనుగా నంటఁ
గట్టిన వాసెనకట్టుతోడఁ
గస్తూరిపసుపు చొక్కటపుఁ జల్లనితావి
వెదచల్లు పుక్కిటి విడెముతోడ
నిసువుపై పసుపునూనియ బిడ్డలంటిన
చిటికమ్మికుఱుమాపుచీరతోడ
నొసటనందంబుఁ జెందు విభూతిరేఖపైఁ
బొంకంబుగను చుక్కబొట్టుతోడఁ

తే. గాన్పుసంతస మందు మొగంబుతోడ
నడరు మురిపంబుగులుకు నెన్నడలతోడఁ
గాంతిమతి వీఁడె నీముద్దుగాఱు తనయుఁ
డనుచుఁ జేతికి నీయఁగా నవ్విభుండు. 38

తే. కన్నులెఱ్ఱగా నెగాదిగఁ గన్గొని
యాడుగఱచి దీని నాఁటదానిఁ
జంపరాదుగా విసర్జించితి నటంచుఁ
బార్శ్వచరులఁ జూచి పలుకుటయును. 39

చ. కలకల నవ్వి యానెకద కాదనవచ్చునె నన్నువంటితో[మం
య్యలి విడనాడ నీయెడ నయారె సెబాసురె యింటివారి
దులమహిమంబుగాక నినుదూఱఁగఁబల్కఁ బనేమి బాపురే
కలియుగమాయటంచు నవి కాంతిమతీలలితాంగి వెండియున్.

మ. కల నిక్కంబగు నేయటన్న నిఁక నొంగాదంచు మాఱాడఁగాఁ
గలనా యింతకు వచ్చినప్పుడును బల్కన్నేర నాకాన్పుర
చ్ఛలకొక్కం గద యింక మానుదురె యీసాధ్వు ల్ననుం
దూఱఁగా, వెలయం దైవమెఱుంగుఁ గల్లనిజము ల్వేరాడఁ
గా నేమగున్. 41

సీ. నలుగు రుండినచోట నిలువఁగాఁ బెట్టి మా
టాడఁగాఁ గంటిరా యమ్మలార
ననువంటియాఁడుబిడ్డను గన్నవా రింతె
పలుకరే యేమియుఁ దెలియలేని
సబ్బిణు ల్మీరు మీచాటుమాటలు గదా
నానాథు మేలిగుణంబుఁ జెఱచె
దయ యింతలేక యెంతకు నెత్తుకొంటి ర
క్కట మిమ్ముఁ గన్నదిగాక తల్లి

తే. సూర్యుఁడా చూచుచున్నావె చోద్యపడక
యందఱును జేయుపాపపుణ్యంబు లెవరి
నడిగితివి ధర్మదేవతా యమ్మచెల్ల
వింత నావంటి దానికా యింతమాట. 42

తే. అని గయాళించుకొనుచు హస్తాంబుజముల
నలరుపాపని దురదుర నరిగి తొట్ల
లోనఁబడవైచి మొగమునఁ బూను గండు
తోడ బొమముడి నిగుడ నత్తో యజాక్షి. 43

క. మును రామునిమాటలకై
యనలము వెసఁ జొచ్చి వెడలి యలరిన సీతాం

గనకంటి నేను దక్కువె
చని కాళిక చెంత బాసలిపి గెలిచెదన్. 44

మ అనుచుం గ్రక్కున గేహము న్వెడల దాయాదు ల్మహా
సాధ్వివి,ట్లు నినుం జెరొక్కన మింక నీసడియె చాలుం జాలు
రమ్మంచు వెం,టనె రాఁగా నిది యేమొకో యనుచు నానా
మానవు ల్గుంపులై, కనుఁగొంచుం జను దేఱఁగా నడిచెఁ
దక్కాళీమహాస్థానికిన్. 45

సీ. తనవారు పిలువఁగా వినక బాసయొనర్పఁ
జనుటేటికో యని యనెడువారు
నాఁడుఁబుట్టువు చెడ్డదవుఁగదా యిటువంటి
యపకీర్తివచ్చెనే యనెడువారు
నపకీర్తివచ్చిన నడఁపక యింటివా
రగడు చేయుట దోస మనెడువారు
నగ దేమిచేసి రియ్యతివ తానే వారి
కారడి గల్పించె ననెడువారుఁ
తే. జూడవచ్చిన నచ్చుముచ్చో యెఱుంగ
కాడరా దేల యీపాప మనెడువారు
బయలుదేఱిన యపుడె యీపడఁతి జంత
యగుఁజుమా యనువారు నైరపుడు జనులు. 46

వ. వెండియుం దండోపతండంబులుగా మెందుకొని యాలో
కించు పురజనంబుల కోలాహలంబు విచారించి సంభ్రమా
శ్చర్యంబుగా నరిగి యూడిగంపుఁ బడఁతుల్కు విన్నవించిన
నన్నగరాధినాథుం డగు నరపాలుండు విస్మయంబున నగరు

వెడలి తత్కాల సన్నిహితు లగు పరిచారకులు గొలువం
జనుదెంచి. 47

క. తలతల మని కొండలు బ్ర
ద్దలవా రెడఁగలుగ జడియ ధరణీధవుఁ డ
క్కలకంఠిఁ జేరి యనునయ
ముల మరలమి సమ్మతించి ముందుగ నడిచెన్. 48

తే. అంతఁ దొలునాఁటి రాత్రి రహస్యభంగిఁ
గాంతిమతి తీర్చి నను బందుకట్టి యునికి
నేను నొకజోగి వాల్కంబుఁ బూని భద్ర
కాళి సన్నిధి నుంటి గింకరునిరీతి. 49

తే. అచ్చటికి వల్లభుండు ధరాధినాథుఁ
డాదిగా మూఁక వెంటరా నరుగుదెంచి
కాంతిమతి చేరి తత్కాళికాపదాబ్జ
ములకు వెస మ్రొక్కి లేచి నిశ్చలత నిలిచి. 50

తే. కదిపి ప్రజలార కంటిమి కాన మనక
చూడుఁడని పల్కి ధైర్యవిస్ఫురణ మెఱయ
జనవరునిఁ జూచి రాజ నాసత్య మిపుడు
విశద మగును పరాకని విన్నవించి. 51

క. నినునంటి భద్రకాళీ
యనయము విభునంటి యీమహాయోగివరే
ణ్యుని నంటినఁ గాక మఱె
వ్వని నంటిన శాస్తి చేయ వలయు న్నాకున్. 52

మ. అని యక్కాంతిమతీవధూటి పలుకం బ్రావిర్భవద్విస్మయం
బున సారెం దలయూఁపసాగె గిరికాంభోజాతీ తన్మార్థకం

పనము న్మెచ్చి రయొనర్చెనంచు నెదలన్భావించి పశ్యత్పురీ
జను లౌరౌరపతివ్రతా యనుచు మెచ్చన్నింగిముట్టన్రొదల్.

ఉ. అంత నృపాలుఁ డాలలనయంఘ్రులకుం బ్రణమిల్లి యామినీ
కాంతముఖి! యరుంధతివి కానక నీవయిఁ గాని పోని యీ
వింత ఘటించినట్టి యలివేణులనోరికి శాస్తిసేసి య
త్యంతయశంబు నిల్పితి కదా యిఁక నింటికి నేగఁగాఁ దగున్.

చ. అనవిని రానిసిగ్గునఁ బటాంచల మించుక వంచినట్టి మోము
నను మఱుంగుఁ జేయు కరము న్మృదుపాదపయోరుహ
ద్వయం,బున నెలకొన్న చూపు లొకపొంకము చూపఁగఁ
గొంకుమాట ల,త్యనుపమముగ్ధతాగతి వెలార్ప నడంకువ
చంద మేర్పడన్. 55

మ. అపవాదంబు పరిత్యజించుటకునై ప్రాణంబులే నిల్పితి.
న్నృప! యీభూప్రజకెల్లఁదండ్రివిగదానీముందఱంబాసచే
సి పరఖ్యాతి వహింపఁ గంటిఁ గద నీచిత్తంబు వచ్చెం గదా
యిపు డీపోఁడిమి చాలుఁ గాఁపురముపొందేలా విసర్జించె
దన్. 56

క. అని వెండియుఁ బలుతెఱఁగు
ల్గనఁబడఁగాఁ బల్కి ధరణికాంతునివచనం
బున కలికి మీఱఁజాలని
యనువున మేకొనియె నది గృహంబున కరుగన్. 57

మ. అపుడత్యుజ్జ్వలభూషణాంబరవిశేషాదుల్సమర్పించి యా
తపనీయాంగిని బల్లకి న్నిలిపి యుద్యత్పంచవాద్యధ్వను
ల్విపులాభ్రాంతర మెల్ల నిండవినయావిర్భూతిఁ దోడ్తెచ్చియా
నృపలోకేశ్వరుఁ డింటనిల్పచనియెం బ్రీతాంతరంగంబుతోన్.

క. అంతటఁ గాంతిమతీసతి
యింతంతనరాని ప్రేమ నిటు సనఁగా దే
శాంతర నానామనుజుల్
సంతసమున నెంచ మిగుల సన్నుతి సేకెన్. 59

క. అని యిట్లు పుష్పహాసుఁడు
ననుపమవైఖరుల విక్రమార్కున కెఱిఁగిం
చె నటంచుఁ జిలుక పలుక
న్వనజాప్తుం డెక్కెఁ బూర్వవసుధాధరమున్. 60

వ అప్పుడు ప్రభావతి మనోజరథవిఫలీకృతమనోరథయై యవరోధంబున కరిగి నిశాసమయం బగుటయు నవ్వసుంధరాపురందరసంగమానందంబు డెందంబునం గల్పించుకొని యనుభవించుచుం జనుదెంచు నచ్చంచలాక్షితో ననంతరకథావిధానంబు వినుమని శుకాగ్రగణ్యం డిట్లనియె. 61

క. అలవిక్రమార్కభూవరుఁ
డలఘుతరాద్భుతయుతాంతరంగుం డై య
వ్వలికథ యడుగంగఁ గుతూ
హలమున నాతనికిఁ బుష్పహాసుం డనియెన్. 62

తే. ఇందులకు నింత విస్మయం బేల విక్ర
మార్క! యిఁక మీఁదఁ గలకథ యవధరింపు
మేను బూర్వక్రమంబున దానియిల్లు
చేరి నిల్చితిఁ దద్రతిస్థితులఁ దెలఁగి. 63

తే. బలి యొసంగినఁ బూజలు సలిపి వేఁడు
కొనినఁ దత్కాంతిమతిమాయ మనమునందు

వాత్తుకొని యున్కచే మానదయ్యె నధిప
కాళికాదేవి నిజశిరగళకంపనంబు. 64

చ. అదిగని పౌరులెల్లను భయంబునఁ దత్పురనాథుఁ జేరి యా
యదన మహాపతివ్రత గుణాంచిత కాంతిమతీలతాంగి నే
ర్పొదవఁగ నిల్పిన న్నిలుపనోపు మఱెవ్వరిచేతఁ గానియ
ట్ట్యదితశివాశిరశ్చలన మోనృప యంచును విన్నవించినన్.

మ ఇదియానంచు నరేంద్రుఁ డందఱును దోనేతేరఁగా సర్వసౌ
ఖ్యదమౌ కాంతిమతీగృహంబు దరియంగావచ్చి ఫాలంబుఁద
త్పదములోన్కఁగ మ్రొక్కి యెట్లయిన నంబామూర్ధకంపంబు
మాన్పి దయం బ్రోవు మటంచు దైన్యగతి గాన్పింపంగఁ
బ్రార్థించినన్. 66

ఉ. ఆలలితాంగి కేళినిలయంబు కవాటము మాటుఁ జెంది భూ
పాలక యింటివా రిడిన బాముల రచ్చల కెక్కినంత యే
చాలదె యింకమీఁదను నిజంబుగ రట్టున కోర్చునంతకుం
దాళునె యీశరీరము వితావిత యెక్కడికేగోలి యక్కటా.

తే అరయఁ దోఁబుట్టుపైఁ గల్గు కరుణ నిందు
వచ్చి యీరీతి దేవరవారె యింత
ప్రార్థన మొనర్చుపట్లఁ గాదనఁగఁ దగునె
యైన నొకచిన్న విన్నప మవధరింపు. 68

క. భామాజనసామాన్యము
గా మది నన్నెంచు జనులు గనలేదు మొదల్
గామహిలోపలఁ గానని
నామహిమ మెఱుంగవలయు నరనాథమణీ. 69

తే. ఇలఁ బతివ్రత లగువారు గలిగిరేని
కాళి యొనరించు నిజశిరఃకంపనంబు
మాన్పు మని చాటఁ బనుపుము మానవేంద్ర
యప్పు డందఱి వగ తెలియంగవచ్చు. 70

క. అని యవ్వధూటి పలుక
న్మనుజకులేంద్రుండు మాఱుమాటాడఁగఁ గొం
కినవాఁడై భువిఁ జాటం
బనిచెం దద్వచనరీతిఁ బ్రకటముగాఁగన్. 71

తే. అంత రాజాజ్ఞ మీఱరాదంచు ధరణిఁ
గలుగుసతులెల్ల వచ్చి నిక్కమగుభక్తి
నెంత మ్రొక్కిన నంతంత కెచ్చుసాగె
ధూర్జటివెలందిమూర్ధవిధూననంబు. 72

తే. కాంతిమతిదక్క మనుజలోకమున నిఁకఁబ
తివ్రతలు లేరటంచు నుదీర్ణవచన
ముఖరులై జనులాడ నమ్ముదితలెల్ల
సిగ్గుపడి యేగి రప్పు డచ్చెరువుఁ జెంది. 73

ఉ. అంతట రాజమౌళి పునరాగతుఁడై ధరణీన్వధూటికా
సంతతిలోనఁ జూడ నొకసాధ్వియు లేదని యాత్మలోన సి
ద్ధాంత మొనర్చితిన్మముఁ గృతార్థులఁ జేయుమటంచు మ్రొక్కన
క్కాంతిమతీవధూటి యవుఁగాకని కాళిగృహప్రవేశయై.

తే. రాజు మొదలయినవారి దూరమున నునిచి
గర్భగృహమున కరిగి వేగమ కవాట
బంధన మొనర్చి గ్రక్కున భద్రకాళి
డాసి నిలుచుండి ధీరతాడంబరమున. 75

క. వామనసువచ్చుకై పడి
నేమెలఁగినఁ జూడలేక యెవ్వతెవే యీ
బూమెలు పన్నఁగ వలదిఁక
యీమేరన్నిలువకున్న నిట్టటుఁ జేతున్. 76

తే. అనినఁ దత్కాళి యెంతకైనను దెగించి
నట్టిదీజంత యేమి సేయంగఁ బూను
నోయనెడుభీతిఁ దలయూఁచు టుడిగినిలువఁ
దరుణి వాకిలి తెఱచి యందఱిని బిలిచె. 77

క. పిలిచిన నరపతి మొదలుగఁ
గలవారలు వచ్చి భద్రకాళీదేవిం
దిలకించి శిరగశకంపము
నిలుచుటకు న్విస్మయాదినిబిడాశయులై. 78

తే. కాంతిమతి భూతలమున సాక్షాత్కరించి
నట్టియయ్యాదిలక్ష్మిగా కరసిచూడ
మనుజకామినిగాదు సుమ్మనియు మఱియు
మఱియు మ్రొక్కిరి వినయసంభ్రమము లెనయ. 79

ఉ. ఆసమయంబున న్నరవరాగ్రణి భృత్యులు తెచ్చినట్టి సిం
హాసనమందు నవ్వికసితాంబుజలోచన నుంచి వైభవ
శ్రీసముదీర్ణవృత్తి నభిషేకము చేసి విశేషభూషణో
ద్భాసితచిత్రచేలము లపారముగాఁ గయికాన్క చేసి నా
నాసతు లెల్ల మ్రొక్కఁగ నొనర్చి యనేకకృతప్రణాముఁడై.

తే. సతులొనర్చి మహాపతివ్రత యటంచుఁ
బేరుపెట్టి యలంకృతవారణంబు

పై సమాసీనఁ గావించి పటహముఖ్య
భద్రవాద్యరవంబు లంబరము నిండ. 81

వ. ఇవ్విధంబున నక్కాంతిమతి నూరేగించి నిజగృహబహిర్భా
గంబున గజావరోహణంబు గావించిన యక్కాంతిమతిచేత
సాష్టాంగప్రణామపూర్వకంబుగా ననుజ్ఞాతుండై యానృ
పాలపురుషాతుం డరుగం దక్కినవారలను పాదపరా
గంబు ప్రసాదించి వీడ్కొలుపుచు నమ్మందగమన మంది
రాంతరంబునకుం బోయి. 82

తే. వరము లిచ్చు మహాపతివ్రత యటంచు
సేతుకాశీపురాంతరక్షితిజనంబు
లచ్చమగు భక్తిఁ గానుకలెచ్చి చూడ
వేళగానక యుండఁగా వెలసె నధిప. 83

క. అంతయుఁ గనుఁగొని యిఁక నీ
జంతన్నమ్ముదురె యెపుడు చంపునొ యనుచుం
జింతించి యళుకుఁ బాయక
యంతం ద్వర వెడలి కాశి కరిగితి నధిపా. 84

శా. గంగాభంగముల న్మునింగి నిగమగ్రామేశ్వరు న్విశ్వనా
థుం గీర్తించుచు మ్రొక్కి డుంఠిగజవక్త్రుం గొల్చి యంతం ద్రివే
ణిం గాయంబుఁ దొలంచి పూర్వకృతనిర్నిద్రాఘముల్వాసి నీ
రంగత్పూర్వకృపారసంబునకుఁ బాత్రంబైతి ధాత్రీశ్వరా!

క. ఆయద్భుతంబు మదిలోఁ
బాయ మనఁగ లేకయుంటిఁ బదపడి సభలో
నీయాశ్చర్యముఁ గని భూ
నాయక తద్విగుణ మగుట నవ్వుదయించెన్. 86

క. అని తెలుప విక్రమార్కుం
డనుపమ విస్మయతఁ బుష్పహాసుని మన్నిం
చి నితాంతవిభవసౌఖ్యం
బునమండెఁ న్వెంట వైశ్యభుజగద్వేణీ. 87

క అని యిట్లు చిలుక పలుకఁగ
విని మిక్కిలి వెఱఁగుచెంది వెసనంతటిలోఁ
దన చేతి గరలు కనఁబడఁ
జనియెఁ బ్రభావతి రహస్యసదనంబునకున్. 88

తే కోమటి మెఱుంగుసిబ్బెపుగుబ్బలాఁడి
యంతిపురమున కరిగి సాయంసమయము
గాంచి కైచేసికొని మహీకాంతసంగ
మాభిలాషంబుతోఁ జేర నరుగుదేర . 89

క. కనుఁగొని గుణసాగరుఁడో
వనితా చనియెదవె ధరణివల్లభుకడకుం
జను మిఁక నొకకథ విను మని
యనుచుం బలుకం దొడంగె నతివేడుకతోన్. 90

## ఇరువదియవకథ.

ఉ. అంగవసుంధరాభరణమై యొక పట్టన మందు మొందు మా
తంగతురంగసద్భటకదంబకతాంగతతు ల్చెలంగఁగా
మాంగళికాభిధాన మసమానముగా వహియించి యప్పురం
బంగదనామధేయవసుధాధిపుఁడేలు నవేలసంపదన్. 91

ఉ. ఆనరపాలమౌళి కపరాంగము కైవడి నొక్కమంత్రి మే
ధానిధినాముఁడై తగు నతండు నిజాంగన హాయమానకో

భానుతకాంత కాంత యను బాలికఁగాంచి దివంబుకేగ సం
తానముఁగోరి లోలయను తన్వివరించి రమించె నంతటన్. 92

ఉ. ఆలలితాంగి కంటికిఁ బ్రియంబగుసొమ్ము ధరించి సేవక
శ్రీలమరించి జిహ్వకురుచించు పదార్థము లాహరించి యే
వేళఁ బ్రసూనతల్పముల వేడుకమైఁ బవళింపఁ గల్గుటం
జాల మదించి జారజనసంగతికై తివురు న్మనంబునన్. 93

తే. ఇవ్విధంబున నవ్వార్ధి మేందువదన
యన్యసంభోగసుఖలేశ మబ్బ నేని
యాకసంబైన భేదించి యవలఁబోవు
నంతకుఁ దెగించియున్న యయ్యవసరమున. 94

క. వారింట దేవపూజా
కారిత్వముఁబూని వేదఖనియై వినుతా
చారణుఁడై సద్గుణనిధి
చారణుఁ డననొక్క బ్రహ్మచారి చెలంగున్. 95

క. ఈరీతినుండువానిం
జారణు లోపఱచి యొకనిశావేళఁ దమః
పూరితమగు నొకయింటం
జేరిచికొని యిష్టకామ్యసిద్ధిం గనియెన్. 96

క. కని యది మొదలుగఁ దద్రతి
ననుపమ సౌఖ్యాబ్ధి నోలలాడుచు మరునిం
దనబంటుగాఁగఁ దలఁపుచు
ఘనతరగర్వమునఁ గన్నుఁగానక మెలఁగెన్. 97

క. అంతఁ దనపతిసుత యగు
కాంతం బోషింప మఱచి చారణనిష్ఠ

స్వాంతత్వముఁ జెందిన త
త్కాంతామణి నడకలెల్లఁ గాంచిన యదియై. 98

తే. కాంత కాంతల యయ్యును జతుర యగుట
దీనికి భయంబు చూపినఁ గాని తనకుఁ
బోషణము లేదనుచు డెందమునఁ దలంచి
యోర్చికొనియుండి యంతట నొక్కనాఁడు. 99

చ. జనకునిఁ జేరి యాతనికి సంతసమయ్యెడు మాటలాడి సొం
పెనయఁగ నీవుగాక మఱి యింకొకతండ్రి గలండు నాకుఁ
బొ,మ్మని పలుకన్ వినిశ్చలతరాద్భుతుఁడై మదిఁ జెందు సంది
యం,బునఁ దలపోసి యాసచివపుంగవుఁ డెంతయు నాద
రంబునన్. 100

తే. ఇంక నొకతండ్రి గలఁడంటి విందువదన
యతనిఁ జూపెదవే యన్న నవ్వధూటి
మంచిదని రేయిచూపెద నంచుఁ బలికి
యవలికరిగిన నమ్మాట లాలకించి. 101

క. ఆలోలాంగన తనదు
శీలం బిది యెఱిఁగి పలికెఁ జెప్పఁగఁ బూనం
బోలు నని తలఁచి మిక్కిలి
జాలింబడి కాంతఁ బిలిచి సప్రియరీతిన్. 102

తే. అనునయించిన నబ్బాల యైన నేమి
నన్నుఁ బోషించెదేని యెంతయును దప్ప
దాల్తు నని పల్కె నింక నత్తరుణి జనక
భావసంశయ మెట్లు పాపంగవలయు! 103

క. అని పలికి యూరకుండినఁ
గనుఁగొని యూరుజపరోజగంధి విచారం
బొనరించి తెలియఁజాలక
వినిపింపుమటన్నఁ గీరవిభుఁ డిట్లనియెన్. 104

వ. అంత నిశాసమయం బగుటయు నక్షత్రానిధి విభావధీరిత తమఃపుంజం బగు కేళిమందిరంబున లోలాసమేతుండై యుండి యబ్బాలికం బిలిచి ద్వితీయజనకుం జూపుమనిన కాంత యత్యంతమౌగ్ధ్యంబుఁ దాల్చి తదీయచ్ఛాయం జూపిన నతండు నవ్వి లోలం జూచి యేతద్బాలికాలాపంబులకు నీయందు సందియంబుఁ జెందితి నని తద్వృత్తాంతం బంతయుఁ దెలిపి పతివ్రతాశిరోమణి వగు నీకిట్టిగుణంబులు పుట్టునే యని పలుకరించెంగావున నయ్యమాత్యకుమారికకుం గల నైపుణంబు గలిగినం గాక ధరణీభుజంగపుంగవునిసంగతికిం జనఁగూడునే యనునంతలోన నరుణోదయం బైనం బ్రభావతీలలితాంగి శుద్ధాంతంబున కరిగి క్రమంబున దినావసానం బగుటయు. 105

శా. పన్నీటంజలకంబులాడి తొగఖాఖాపాదుకాకాయపుం జిన్నెల్రా వ్రాసిన చీరెగట్టి యపరంజిం జిమ్ము నెమ్మేనిపై మిన్నుల్లగ్రిమ్మెడు సొమ్ముదాల్చి మహిభృన్నీనాంకజన్యక్రియా - సన్నద్ధత్వముఁ జెంద యందము రహించం జేర నేతెంచినన్.

క. అమ్మ ప్రభావతి రాజగృ
హమ్మున కరిగెదవె మంచి దరుగుదువు వినో
దమ్మగుకథ వినియెదె యని
కమ్మనిచక్కెరలు గురలఁగా నిట్లనియెన్. 107

## ఇరువదిరెండవ కథ.

మ. అవనీమండలమండనం బయిన యార్యావర్తదేశంబునం
దు విరాటుం డనురాజు ప్రోవఁ జెలువందుం భద్రకాఖ్యం
బుర,ప్రవరం బొక్కటి యందు విప్రకులపారావారవాలా
వాలం,బవ్వ సీతం డన దేవలాంకుఁ డొకఁ డర్థాపేక్షమై
వర్తిలున్. 108

సీ. సంతలోఁ బ్రత్తి బిచ్చము లెత్తి నూటాలు
వగల జన్నిదములు వడికి వడికి
నికటకాననభూములకు నేగి మట్టియా
కులు దెచ్చి విస్తరల్ గూర్చిగూర్చి
శాకపుబీజము ల్చల్లి బావులనీరు
చేది పోయుచుఁ బైరు చేసిచేసి
వేకువ నంగళ్ల విక్రయవేళల
జాతిన మిరియంబు లేఱియేఱి
తే. యన్నియును విక్రయించి భార్యాకుమార
ముఖ్యు లాఁకట మ్రొగ్గిన మొగముజూడఁ
డాసపడి యేమి కోరిన నాగ్రహించు
బందెములు ద్రెంచుకొని తద్విజన్మ ఖలుఁడు. 109

తే ఇట్లు గడియించి ధనమెల్ల నింట నునిచి
యతఁడు పరలోకమెనయఁ దదాత్మజుండు
గర్గుఁ డనువాఁడు కౌమారకలితుఁ డగుచుఁ
దరుణగాణిక్యవిహారణాదరణుఁ డగుచు. 110

సీ. జోగి జంగంబు లెచ్చుగఁ బల్కులకు వాఁడు
చెలరేఁగి·లంజముందులకుఁ జల్లి

తమకు వేసినవెన్కఁ దాఁ జరించినఁ బట్టి
యనుపకుండఁ దలార్ల కొసఁగి యొసఁగి
కొండెము ల్జెప్పక యుండ విరాటభూ
వరుని వాకిటి చనవరుల కిచ్చి
దర్పకాకారదాతలరాయ యని వెంటఁ
బడు బట్టువారికిఁ బాఱవైచి
తే. తగులుగా నిచ్చు పీఠమర్ద విటచేట
కులకును విదూషకులకు మేకోలు నడపి
తండ్రి గడియించినట్టి విత్తంబు వోవ
లోల్లగాఁడయ్యె నవ్విప్రవల్లభుండు. 111
తే. ఇవ్విధంబున లేమివహించి గర్గు
డప్పురము రోసి పరభూమి కరుగుచోటఁ
బ్రబలమగు నొక్క యగ్రహారమున నిలిచి
యతి పిపాసాబుభుక్షాతురాత్ముఁ డగుచు. 112
చ. సకలపురాణము ల్నిగమచర్య లెఱింగిన వైదికాఖ్యుఁడౌ
నొకగృహమేధి పిల్వఁగఁ దదుజ్జ్వలమందిరసీమఁ జేరి యిం
చుక తలవంచుచుం బెళుకుఁజూపులతో వెసఁబాద్యమిచ్చుత
న్ముకురకపోలఁగన్గొని కనుంగవకుం బ్రమదంబువొందఁగన్.
తే. పలికిఁ జాటుగ నిల్చి తప్పక మెఱుంగు
సొలపుఁజూపుల బెళికిపోఁ జూచుదారిఁ
దియ్యవిలుకానిఁ దెచ్చి ప్రతిష్ఠసేయఁ
గర్గుఁ డిష్టాన్నభుక్తి సోత్కంఠుఁడయ్యె 114
తే. అపుడు వైదికుఁ డాగర్గు నాదరించి
వానలజీయయ్యె రవి గ్రుంకవచ్చె నింక

నెందుఁ జనలేవు శయనింపు మిందె యనుచుఁ
దాను నాతఁడు సమయకృత్యములు దీర్చి. 115

ఆ. పవ్వళించిరంతఁ బనిదీర్చి దీపంబు
మలఁపి యద్దగోడ మఱుఁగు గాఁగ
వైదికునిసుధాంశువదనయు శయనించె
పచ్చవింటిరాయఁ డెచ్చరింప. 116

మ. గొనబుం బ్రాయము రూపసంపదయుఁ జేకూఁగల్గుటల్
మాటికిం, దనువీక్షించుట గర్గభూసురునిమీఁదం గోరుకు
ల్మల్లడు, ల్గొనఁగా నేఁడొకనాఁటిమాత్రమున కీలోలత్వ
మేలంచుఁ జెం,దినధైర్యంబునఁ గొంతసేపునకు నిద్రించె 117
న్వారాకాంక్షియై.

ఉ. గర్గుఁడు దానిమేనియధికవ్యతిరూపములు న్విలాసనై
రర్గళము ల్విలోకనపరంపరలుం దలపోసి చిత్తభూ
మార్గణభూమి నొంప నసమంబగు తామస మంకురింపఁగా
నిర్గతభీతి వైదికుఁడు నిద్రవహించుటఁ జూచి గ్రక్కునన్.

క. చని దానివీఁపుపైఁ గర
మునుప న్మేల్కాంచి యాతలోదరి నాథుం
డని యొగ్గ నతఁడు తద్రతి
దనిసి వెస న్శయనభూమిదండకు నరిగెన్. 119

క. అంతట నిశిసమయమునకు
నంతము గలుగుటయు గర్గుఁ డరుగం గని య
క్కాంత నిజాధిపుఁ గనుఁగొని
సంతసమున సిగ్గు సాధ్వసం బొనగూడన్. 120

చ. పదరితిరేమి రాత్రి నగుబాటని యెంచకవచ్చి యంతనే
యుదురె గృహంబులో నితరుఁ డున్కి యెఱుంగరె సిగ్గు
దాఁకదో, మది మగవారలైనను సమస్త మెఱింగినయట్టి
వారికే, దుది నొకవేళ నేమియును దోఁచదువో గద
యెంచి చూచినన్. 121

క. అనిన విని నేను నిశి మే
ల్కనినే లేదనుచు దానికాంతుం డిదిగ
ర్హనికృత్యమె కావలెనని
ఘనమైన జుగుప్సవొడమఁగాఁ గుత్సించెన్. 122

తే. అప్పు డన్నాతి యేరీతి నాత్మమాన
భంగమాచ్ఛాదితంబు చేయంగవలయు
ననఁ బ్రభావతి నన్నేమి యడిగె దవలి
కథ యెఱింగింపుమనిన శుకంబుఁ బలికె. 123

మ. అపుడమ్మానిని యధ్వనీనకృతథా ర్త్యప్రక్రియల్గాఁ దలంచి
పతిస్వాంత మెఱింగి మోసము జనించెం జూచితే యింక
మన్నిపుణత్వంబునఁ గాని యీవిభునిసందేహంబుపోదంచు
డెం,దపుఁదమ్మిందలపోసి యద్భుతరసానందంబుఁ గల్పించు
చున్. 124

ఉ. కంటిరె యెంతవింత కలగన్నపుడెల్లను మీరు వచ్చి న
న్నంటినయట్టులుండు నదియాఁగద రాతిరి మిమ్ముఁ బాసి
నే, నొంటిగఁ బవ్వళించుటకు నోపకచింతవహించ నంతలోఁ
గంటికి నిద్రవచ్చెఁ గలగంటి భవద్రతి గల్గినట్లుగాన్. 125

తే. వామహస్తము నురముపై వైచి నిదురఁ
జెందుతఱిఁ గానికల గందు రందు రెందు
నవ్విధంబునఁ బవళించి రైనకలయ
గంటి భవదీయకారుణ్యగరిమవలన. 126

క. అని పలుకు డానిమాటలు
విని నిశ్చయ మని తలంచె విభుఁ డోపద్మా
నన యంత నేర్పుగలిగిన
జనవచ్చు నటంచుఁ గీరచంద్రుఁడు పలికెన్ 127

ఇది ప్రథమభాగము

---

చెన్నపురి: శ్రీరామాప్రెస్సున ముద్రితము—1935.

# తప్పొప్పుల పట్టిక.

| పుట. | పంక్తి. | తప్పు. | ఒప్పు. |
|---|---|---|---|
| 23 | 2 | ధవము | ధనమూ |
| 26 | 19 | న్వచ్ఛ | స్వచ్ఛ |
| 51 | 18 | దురిటిల్లు | దురవిల్లు |
| 52 | 2 | ఉోర్మ్ముంజా | ఉోర్మ్మాచా |
| 65 | 22 | గంద | గండ |
| 76 | 23 | శేఖరుఁ | శేఖరు |
| 98 | 11 | నౌక్రుకీ | నౌక్రుకే |
| 150 | 9 | పతిపత్ని | పతివత్ని |
| 176 | 10 | నెప్పును | నెప్పులును |
| 222 | 17 | నోజనజాస్య | నోజలజాస్య |
| | 19 | సతుల | నతుల |
| 258 | 13 | వేసి | వేఁపి |
| 263 | 6 | మంచు | నుంచు |
| 280 | 18 | రసనముస్మే | రససముస్మే |
| 288 | 23 | సిందు | నందు |
| 309 | 7 | యవనీకాంతస | యవనికాంతరస |
| 312 | 4 | తనయుం | తనయ |
| | 8 | నడికొప్ప | నడికొప్పు |
| 314 | 14 | యెంచ | నెంచ |
| 335 | 15 | సాగిస | సాగిన |
| | 16 | గూలింయుంచు | గూలియంచు |
| 361 | 12 | గన్నెకలు | గన్యకలు |
| 370 | 14 | వాడఁబాటు | సౌడఁబాటు |
| 377 | 2 | పొంపు | సొంపు |
| 386 | 4 | మాధురీ | చాతురీ |
| | 6 | రాశికాం | రాశికాం |
| | 7 | మస్పురం | మద్భుతం |

# ఆంధ్రగ్రంథములు.

## పద్యకావ్యములు.

| | ప్రతి 1-కి రూ. | అ. |
|---|---|---|
| అచ్చ తెనుఁగురామాయణము, తిమ్మకవిప్రణీతము, శుద్ధప్రతి | 1 | 4 |
| డిటో కాలికోబైండు ... | 1 | 10 |
| అధ్యాత్మరామాయణము, క్రొత్తకూర్పు ... | 1 | 8 |
| అనంతునిఛందము, (ఛందోదర్పణము) ... | 0 | 14 |
| అనిరుద్ధచరిత్రము, కనుపర్తి అబ్బయామాత్యప్రణీతము | 0 | 8 |
| డిటో కాలికోబైండు ... | 0 | 14 |
| అప్పకవీయము, శ్రీగిడుగు రామమూర్తిపంతులుగారి విమర్శతో నున్నది ... | 2 | 8 |
| ఆముక్తమాల్యద. (విష్ణుచిత్తీయము) వావిళ్ల రామస్వామి శాస్త్రిగారివ్యాఖ్యానముతో మేలుకాగితములమీఁద చక్కఁగా మరల ముద్రించినారము ... | 4 | 0 |
| ఆదిపర్వముమాత్రము, పెద్దచ్చు. చిన్నసైజు ... | 1 | 8 |
| ఆనందరంగరాట్ఛందము, కాలికోబైండు ... | 1 | 8 |
| ఆంధ్రభాగవతము, పోతనామాత్యప్రణీతము, ఇదివఱకు ముద్రితమైనప్రతులకన్న అన్నివిధములబాగుగనున్నది | 5 | 8 |
| డిటో అత్యుత్తమప్రతి, 2 సంపుటములు ... | 7 | 8 |
| డిటో 3 సంపుటములు ... | 8 | 4 |

శ్రీమదాంధ్రభారతము, పద్యకావ్యము:—

అనేకవ్రాతప్రతుల సహాయమున చిరకాలమునుండి సంపూర్ణ పరిశ్రమతోఁ బరిష్కరింపఁబడినది. మేలుకాగితములపై స్ఫుటముగ అచ్చొత్తించి మంచికాలికోబైండు చేయఁబడియున్నది.

| | రూ. | అ. |
|---|---|---|
| 7 సంపుటముల ప్రతి ... | 14 | 0 |
| 3 సంపుటముల ప్రతి ... | 13 | 0 |

| | | ప్రతి 1-కి రూ. | అ. |
|---|---|---|---|
| ఆది, సభాపర్వములుగల సంపుటము | ... | 2 | 0 |
| అరణ్యపర్వము ,, | ... | 2 | 0 |
| విరాటోద్యోగపర్వములు ,, | ... | 2 | 0 |
| భీష్మద్రోణపర్వములు ,, | ... | 2 | 0 |
| కర్ణశల్యసౌప్తికస్త్రీపర్వములు ,, | ... | 2 | 0 |
| శాంతిపర్వము ,, | ... | 2 | 0 |
| ఆనుశాసనిక, అశ్వమేధ, ఆశ్రమవాస, మౌసల, మహాప్రస్థానిక, స్వర్గారోహణపర్వములుగల సంపుటము | | 2 | 0 |
| ఆదిపంచకము, ఒకటేసంపుటము | ... | 5 | 8 |
| యుద్ధపంచకము, స్త్రీపర్వముగల సంపుటము | ... | 3 | 12 |
| శాంతిసప్తకము | ... | 3 | 12 |
| ఆంధ్రనామసంగ్రహము, ఆంధ్రనామశేషము, సాంబనిఘంటువు—టీకానుక్రమణికాసహితము | | 0 | 12 |
| డిటో కాలికోబైండు | ... | 1 | 0 |
| ఆంధ్రదశరూపకము | ... | 0 | 8 |
| ఆంధ్రచంద్రాలోకము, సటీక | ... | 0 | 8 |
| ఉత్తరరామాయణము, కంకంటి పాపరాజప్రణీతము, గిల్టుబైండు | | 2 | 0 |
| ఉత్తరహరివంశము, నాచన సోమనాథకృతము | ... | 1 | 8 |
| కవిసంశయవిచ్ఛేదము, అడిదము సూరకవివిరచితము | | 0 | 6 |
| కవికర్ణరసాయనము (మాంధాతృచరిత్ర) | ... | 1 | 8 |
| డిటో మేలుప్రతి, కాలికోబైండు | ... | 1 | 14 |
| కవిరాజమనోరంజనము (పురూరవచరిత్ర), కనుపర్తి అబ్బయామాత్యప్రణీతము | ... | 1 | 4 |
| కళాపూర్ణోదయము, దళసరి కాగితములు | ... | 2 | 4 |
| కాశీఖండము, చెక్కనిమూర్పు | ... | 1 | 8 |
| డిటో కాలికోబైండు | ... | 1 | 12 |
| కృష్ణరాయవిజయము, కుమార ధూర్జటికృతము | ... | 0 | 8 |
| గోపీనాథరామాయణము, 2 సంపుటములు, శ్రీమద్రామాయణమూలక [illegible], కవనము మిక్కిలిసొంపు, టీక అవిరిక్తులము | | 7 | 8 |

UNIVERSITY OF HYDERABAD
LIBRARY
HYDERABAD ( A. P. )

T
Cl. No. 81 Acc. No. 29397
K52S

DATE DUE

DURATION OF LOAN — Not later than the last date stamped below, failing which fine as per Library Rules will be charged.

Reference
Not for circulation

UNIVERSITY OF HYDERABAD, LIBRARY

T Acc. No. 29397

Call No. 81 K52S

Author కదిరీపతినాయకు. P

Title శుక సప్తతి